సమావేశము - II
వాల్యూము - IV
నెం. 5

వెల : రూ. 21-00
28 నవంబర్, 2014
శుక్రవారము,
(శక సం. 1936,
అగ్రహాయణం - 37)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

1. సభా కార్యక్రమము : ... 1

ప్రకటన :

శాసనసభలో ప్రభుత్వ బిల్లులు ఆమోదించడం గురించి

2. ప్రభుత్వ బిల్లులు : ... 1

1. 2014, తెలంగాణ ఆగంతుక నిధి బిల్లు ( ఎల్. ఎ.బిల్లు నం. 1/2014)
(ఆమోదించబడినది)

2. 2014, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రాజెక్టుల ఆమోదము మరియు
స్వీయ ధృవీకరణ పద్దతి (టి.ఎస్. - ఐపాస్) బిల్లు (ఎల్ ఎ.బిల్లు నం. 2/2014)
(ఆమోదించబడినది)

3. సభా కార్యక్రమము : ... 37

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

4. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు ... 37

5. సభా కార్యక్రమము : ... 38

ప్రకటనలు

6. ప్రభుత్వ బిల్లు : ... 38

3. 2014, తెలంగాణ ద్రవ్య వినియమ బిల్లు (ఎల్ ఎ.బిల్లు నం. 3/2014)
( ఆమోదించబడినది)

7. రెండవ సమావేశపు గణాంక వివరములు పట్టిక ... 67

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా.వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు

## అధికార నివేదిక

## (రెండవ సమావేశము – పదకొండవ రోజు)

## శుక్రవారము, నవంబరు 28, 2014

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ ఛైర్మన్: ఈరోజు గవర్నమెంటు బిజినెస్ ఎక్కువగా ఉన్నందున క్వశ్చన్ అవర్‌ని రద్దు చేసి నేరుగా బిజినెస్‌లోకి వెళుతున్నామని సభ్యులకు తెలియజేస్తున్నాను. ఒక ఎనౌన్స్‌మెంటు ఉంది.

**సభా కార్యక్రమం**

**ప్రకటన**

**శాసనసభలో ప్రభుత్వ బిల్లులు ఆమోదించడం గురించి**

MR. CHAIRMAN: I am to announce to the House that I have received following message from the Hon'ble Speaker, Telangana Legislative Assembly:

"In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, I transmit a copy in each of the following Bills as passed by the Legislative Assembly on 27th November, 2014.

1. The Telangana State Industrial Project Approval and self-certification System (TS-iPASS) Bill, 2014 (L.A. Bill No.2 of 2014).

2. The Telangana Contingency Fund Bill, 2014 (L.A. Bill No.1 of 2014).

The above Bills will be taken-up today. The Members can give notice of amendments if any.

**ప్రభుత్వ బిల్లులు**

**1.2014, తెలంగాణ ఆగంతుక నిధి బిల్లు (ఎల్.ఎ బిల్లు నెం.1/2014)**

**(ఆమోదించబడినది)**

**<u>II. GOVERNMENT BILLS</u>**

**<u>L.A.BILL NO. 1 OF 2014</u>**

SRI K.T. RAMA RAO, MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT AND INFORMATION TECHNOLOGY (ON BEHALF OF THE MINISTER FOR FINANCE): (Sirisilla) Chairman Sir, I beg to move that:

"That the Telangana Contingency Fund Bill, 2014 (L.A. Bill No.1 of 2014)" be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved. Now, the Hon'ble Minister may explain the salient features of the Bill.

శ్రీ కె.టి. రామారావు: అధ్యక్షా, ఇదొక ఫార్మాలిటీ. గతంలో ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న కంటిన్‌జెన్సీ ఫండ్ ఇది. మన తెలంగాణ రాష్ట్ర తొలి బడ్జెట్ సెషన్‌లో ఉన్నాం కాబట్టి అధికారికంగా మనకి సంబంధించి కంటిన్‌జెన్సీ ఫండ్‌ని రెడీ చేసుకుని ఆమోదించవలసిన అవసరం ఉంది. నాకు తెలిసినంత వరకు ఇందులో పెద్దగా చర్చించదగ్గ విషయమంటూ ఏమీ లేదు. గౌరవనీయులు, పెద్దలందరూ సహకరించి తెలంగాణ కంటిన్‌జెన్సీ ఫండ్ బిల్లుని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్: (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, కంటిన్ జెన్సీ ఫండ్ బిల్లు ఒక ఫార్మాలిటీ అన్న విషయంలో to some exten మేము అగ్రీ అయినప్పటికీ... United Andhra Pradesh ఉన్నపుడు Contingency Fund క్రింద ఎంత ఉండేది, ఇప్పుడు మనం రూ.50కోట్లు పెట్టుకోవడానికి గల బ్యాక్‌గ్రౌండ్ ఏమిటి? Rs.50 crores is not sufficient అన్నది నా భావన. ప్రకృతి వైపరీత్యాల విషయానికి వస్తే మనకు ఎక్కువగా వరదలు లేకపోయినా కరవు వస్తోంది. Famine frequent గా వస్తోంది. ఆత్మహత్యలు జరుగుతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని కంటిన్‌జెన్సీ ఫండ్‌ని పెంచాల్సిన అవసరం ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నపుడు ఈ కంటిన్‌జెన్సీ ఫండ్ ఎంత ఉన్నదో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. టి. రామారావు: అధ్యక్షా, పెద్దలు గౌరవ ప్రతిపక్షనాయకులు చెప్పిన మాట వాస్తవం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నపుడు ఈ కంటిన్‌జెన్సీ ఫండ్ definitely రూ.50 కోట్ల కంటే ఎక్కువే ఉండేది. ఈ నిముషంలో దానికి సంబంధించిన నిర్దిష్ట సమాచారం నాదగ్గర లేదు. గత ఆంధ్రప్రదేశ్ విషయం చూస్తే అక్కడ తుఫానులు ఇతరత్రా ప్రకృతి వైపరీత్యాలు ఎక్కువగా ఉండి, పెద్ద రాష్ట్రం కాబట్టి ప్రకృతి వైపరీత్యాల వల్ల వారికున్న ఇబ్బందుల దృష్ట్యా పెద్ద ఎత్తున నిధులు కేటాయించిన మాట వాస్తవం. ఇప్పుడు రూ.50కోట్లు కేటాయించిన మాట కూడా వాస్తవం. ఈరోజు మధ్యాహ్నం అప్రోప్రియేషన్ బిల్లు ఉంది, ఆ విషయం పెద్దలకు కూడా తెలుసు. గౌరవ ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు, మంత్రివర్గ సహచరులు, ప్రభుత్వం మొత్తం కూడా కౌన్సిల్‌కి రాబోతోంది. ఈ మొత్తాన్ని నిర్దిష్టంగా పెంచాలనే ప్రతిపాదన వారికుంటే, ప్రభుత్వం దాన్ని కన్సిడర్ చేయడానికి సిద్ధంగా ఉంది. అప్రోప్రియేషన్ బిల్లులో you can take up the matter directly with the Hon'ble Chief Minister and the Finance Minister. I am merely proposing the Bill as such, దయచేసి సహకరించవలసిందిగా కోరుతున్నాను. ఇదొక అధికారిక ప్రక్రియలో భాగంగా, బడ్జెటులో భాగంగా మనం చేసుకుంటున్న కార్యక్రమం. సహకరించాలని పెద్దలను కోరుతున్నాను. ఫలానా మొత్తానికి నిర్దిష్టంగా పెంచాలనే ప్రతిపాదన చేస్తే తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి సహకరిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : బిల్లు పాస్ చేయడం కంటే ముందే మనం మాట్లాడుతున్నాం కనుక దాన్ని పెంచితే బాగుంటుందని నా ఉద్దేశ్యం. In principle, Contingency Fund is only a fund created out of Consolidated Fund, కన్సాలిడేటెడ్ ఫండ్‌లోంచి తీసుకుని దాన్ని క్రియేట్ చేస్తాం. దాంట్లో డిస్ప్యూట్ లేదు. దాన్ని గవర్నర్ పరిధిలో పెడతాం, but that has to be made good again. రూ. 50కోట్లన్నా, రూ.100కోట్లన్నా, రూ.200కోట్లన్నా అది అలా ఉండాల్సిందే. ఖర్చు పెట్టిన తర్వాత రీయింబర్స్ చేయాలి. ఇప్పుడు రూ.200కోట్లు పెడితే బాగుంటుందని నా ఉద్దేశ్యం .

శ్రీ కె.టి.రామారావు: అధ్యక్షా, గౌరవ పెద్దలకి తెలుసు, ఈ బడ్జెట్ కేవలం మార్చి 31 వరకు మిగిలిపోయిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించినదని. ఈ పది నెలల కాలానికి మాత్రమే ఈ బడ్జెటు పెట్టుకున్నాం. ఈరోజు నవంబర్ 29, నవంబర్ కూడా అయిపోతోంది. మిగిలింది కేవలం డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి. ఈ మూడు మాసాలు మాత్రమే మిగిలాయి. మూడు మాసాల కోసం మాత్రమే ఈ కంటిన్‌జెన్సీ ఫండ్, ఖర్చు పెట్టాలనుకున్నా కేవలం ఈ మాసాలలోనే పెట్టాలి. రాబోయే బడ్జెట్ సెషన్ ఫిబ్రవరిలో ప్రారంభమవుతుందని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. యల్‌ఓపి గారు చెప్పినట్లుగా రూ.200కోట్లకి పెంచడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అయితే ఈ బడ్జెటు కాలం మూడు మాసాలు మాత్రమే ఉంది కాబట్టి ఇది సరిపోతుందన్నది నా భావన. రాబోయే బడ్జెటులో కంటిన్‌జెన్సీ ఫండ్‌ని పెంచే దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తెలియజేస్తూ, దయచేసి పెద్దలందరూ సహకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు చెప్పినట్లు ఇది చాలా ముఖ్యమైన అంశం. First Telangana State ÌZ unforeseen expenditure చాలా వస్తుంది. దీనికి అమెండ్‌మెంట్స్ తీసుకురావడం బాగుండదు కానీ ఇంకా పెంచవలసిన అవసరం ఉంది. మేమందరమూ ఒకే అభిప్రాయంతో ఉన్నాం, బిల్లు పాస్ చేసే సమయంలో పెంచుతున్నామనే వాక్యాన్ని చేర్చమని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ కె.టి. రామారావు: వచ్చే బడ్జెట్ సెషన్ ఎక్కువ దూరంలో లేదు, ఫిబ్రవరిలో ఉంది కాబట్టి at that time the government is committed to enhance Contingency Fund.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: బడ్జెట్ ఎలోకేషన్‌లో ఎడ్జస్ట్ చేయడమన్నది వేరే విషయం. నేను అన్నదేమంటే in principle enhance చేస్తే బాగుంటుందని చెప్పాను. మన గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పినా, ఎవరు చెప్పినా unforeseen expenditure చాలా వస్తుంది. రూ.50కోట్లు నామమాత్రం. కాబట్టి పెంచినట్లుగా ప్రకటించండి. రీఅప్రోప్రియేషన్‌కి ఎలా వస్తారో, ఆ రూల్ పొజిషన్ ఏమిటో నాకు తెలియదు. పెంచాలన్నదే నా ఇన్‌టెన్షన్.

SRI D. SRINIVAS@ We are asking for increasing it. న్యాయంగా మాట్లాడితే, ఇది మూడు మాసాలు కనుకే మేము రూ.200కోట్లు అంటున్నాం. ఫిబ్రవరిలో బడ్జెట్ వేరుగా ఉంటుంది. వాళ్లకి వాళ్లే పెంచితే సంతోషం. ఇప్పటికి మాత్రం అందులో రూ.200కోట్లు ఇన్‌క్లూడ్ చేయండి. ఇన్‌క్లూడ్ చేయడానికి మీకేమి ఇబ్బంది ఉంది? Let the stand of the Council is known.

SRI K.T. RAMA RAO: I request the Leader of the Opposition. As I have requested and as I have appealed, the Assembly has already passed the bill with Rs.50 Crores Contingency Fund. Now, the Bill has come to the Council for consideration. We will definitely take the views of the Council as also the view of Leader of the Opposition and then we will consider it. This is the first budget session in the State of Telangana. ఇది కేవలం ఈ ఆర్థిక సంవత్సరంలో

మిగిలిన మూడు మాసాలకి మాత్రమే. రూ.50కోట్లు సరిపోతుందన్నది ప్రభుత్వ భావన. వాళ్లు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని రాబోయే బడ్జెట్ సెషన్‌లో కంటిన్‌జెన్సీ ఫండ్‌ని పెంచుతాం, దయచేసి ఈ బిల్లు పాస్ కావడానికి సహకరించవలసిందిగా కోరుతున్నాను. ఈరోజు కౌన్సిల్‌లో మధ్యాహ్నం వచ్చే ద్రవ్య వినిమయ బిల్లు సమయంలో ఈ ప్రతిపాదనని గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు ఆర్థిక శాఖా మంత్రిగారి దృష్టికి తీసుకెళతామని తెలియజేస్తూ, మోషన్ మూవ్ చేయడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్: అక్కడికి ర్యాటిఫికేషన్‌కి పోవలసి వస్తే పోనీయండి. We are not worried. కౌన్సిల్ ఆలోచన ఏమిటన్నది ప్రజలకి తెలియాలి కదా! రూ.50 కోట్లు పెట్టి అక్కడ బిల్లు పాస్ అయితే కానివ్వండి, కాని దాన్ని సవరించి రూ.200కోట్లు పెట్టి ఇక్కడ బిల్లు పాస్ చేస్తామంటేనే మేము ఒప్పుకుంటాం .

శ్రీ కె.టి. రామారావు: అధ్యక్షా, అప్రోప్రియేషన్ బిల్లు ఎంతో దూరంలో లేదు, once the Appropriation Bill comes to the House, గౌరవ ముఖ్యమంత్రిగారు, ఆర్థికమంత్రిగారు, మొత్తం ప్రభుత్వమంతా ఇక్కడే ఉంటుంది. మాకేమీ భేదాభిప్రాయం లేదు. వారి అభిప్రాయం కూడా రికార్డు చేయండి. అధ్యక్షా ఒకవేళ మీరు ఈ కంటిన్‌జెన్సీ ఫండ్ విషయంలో పర్టిక్యులర్‌గా ఉంటే గౌరవ ముఖ్యమంత్రిగారికి ఆవిషయాన్ని తెలియజేస్తాం. అప్రోప్రియేషన్‌లో రీఅప్రోప్రియేషన్ చేసుకోవడానికి మనకు అవకాశం ఉంటుంది. ఈ విషయంలో ఇంత చర్చ అవసరం లేదని నా భావన. దయచేసి పెద్దలు సహకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్: రీ అప్రోప్రియేషన్‌లో ఏమి జరుగుతుందన్నది కాదు. కౌన్సిల్‌లో పెట్టే బిల్లులో we insist that it should be included.

శ్రీ పొట్ల నాగేశ్వరరావు: (స్థానిక సంస్థలు) సార్, కొత్త రాష్ట్రంలో మొట్టమొదటి సంవత్సరం ప్రభుత్వానికి కరువు సమస్య వచ్చింది. డ్రై స్పెల్స్ ఈ ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించిన పరిస్థితి ఉంది. ప్రకృతి వైపరీత్యాలకు రెండే రెండు సీజన్లు, అవి ఒకటి – వర్షాకాలం, రెండు–ఎండాకాలం. రావలసిన టైము ముందు ఉంది. Harvesting season అయిపోయిన తర్వాత రైతాంగం ఇబ్బందులు ఏమిటి, రాష్ట్ర ప్రజల కష్టాలు ఏమిటి, తాగు నీటి సమస్యలు ఏమిటో అర్థమవుతాయి. మూడు నాలుగు నెలలు ఉన్నప్పటికీ కూడా contingency fund requirement కి appropriate time ఈ మూడు నాలుగు నెలలే. అదే appropriate time. పెద్ద భేషజాలకు పోనవసరం లేదని అనుకుంటున్నాను. Contingency fund ని పెంచడానికి ఇబ్బంది లేదు. మిగిలితే ఎలాగూ రీఅప్రోప్రియేషన్‌కి వస్తుంది, అందువల్ల పెంచడంలో నష్టం లేదని నా భావన.

శ్రీ కె.టి. రామారావు: రూ. 50కోట్లు కంటిన్‌జెన్సీ ఫండు క్రింద పెట్టిన మాట వాస్తవం. కేవలం ఇదే గాకుండా ఈ బడ్జెటులో marketing intervention fund ఉంది, గౌరవ ముఖ్యమంత్రి గారి వద్ద ఉండే యస్‌డియఫ్ కి రూ.500కోట్లు కేటాయించడం జరిగింది. నిధుల విషయంలో ఏ ఇబ్బందీ తలెత్తదు. వారు అంటున్నట్లుగా ఏవైనా ఇబ్బందులు వస్తే ఎదుర్కోవడానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉంది. కంటిన్‌జెన్సీ ఫండ్ గతంలో ఉంది, ఇప్పుడూ వుంది, లాంఛనంగా వాడుకోవడానికి వెసులుబాటు కలిగేలా దయచేసి ఈ బిల్లు పాస్ కావడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

—interruption—

MR. CHAIRMAN: The question is:

"That the Telangana Contingency Fund Bill, 2014 (L.A. Bill No.1 of 2014)" be taken into consideration.

(PAUSE)

The motion is carried and the Bill is considered.

**<u>Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title:</u>**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title" do stand part of L.A. Bill No.1 of 2014.

(PAUSE)

The motion is carried and the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the L.A.Bill No.1 of 2014.

SRI K.T. RAMA RAO, MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT AND INFORMATION TECHNOLOGY (ON BEHALF OF THE HON'BLE MINISTER FOR FINANCE):

Chairman Sir, I beg to move that:

"That the Telangana Contingency Fund Bill, 2014 (L.A. Bill No.1 of 2014)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Telangana Contingency Fund Bill, 2014 (L.A. Bill No.1 of 2014)" be passed.

(PAUSE)

The motion is carried and the Bill is passed.

—interruption—

(Members from Indian National Congress party rushed to the Well and started raising slogans 'we want division' 'we want division'….)

### 2. **2014, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రాజెక్టుల ఆమోదము మరియు స్వీయ ధృవీకరణ పద్ధతి (టి.ఎస్.-ఐపాస్) బిల్లు (ఎల్.ఎ.బిల్లు నం.2/2014) (ఆమోదించబడినది)**

**<u>L.A.BILL NO. 2 OF 2014</u>**

SRI K.T. RAMA RAO, MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT AND INFORMATION TECHNOLOGY (ON BEHALF OF THE HON'BLE CHIEF MINISTER): Chairman Sir, I beg to move that:

"That the Telangana State Industrial Project Approval and self-certification System (TS-iPASS) Bill, 2014 (L.A. Bill No.2 of 2014) be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved. Now, the Hon'ble Minister may explain the salient features of the Bill.

శ్రీ కె.టి. రామారావు: సార్, ఈరోజు తెలంగాణా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన Telangana State Industrial Project Approval and self-certification System (TS-iPASS) Bill, 2014 ని ఇక్కడ ప్రజెంట్ చేయడానికి నాకు అవకాశం లభించినందుకు నేను సంతోషంగా ఫీల్ అవుతున్నాను. ఈ ముఖ్యమైన బిల్లుకి సంబంధించి గౌరవ పెద్దలందరూ సహకరించి, ఈ బిల్లులోని ముఖ్యమైన అంశాల మీద మనమందరమూ ఒకసారి చర్చించవలసిన అవసరం ఉంది. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈరోజు పారిశ్రామికంగా అభివృద్ధి చెందే క్రమంలో, అభివృద్ధిలో ముందడుగు వేసే క్రమంలో ఒక కొత్త రకమైన ఆలోచనతో ముందుకు పోవాలని ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం invent, incubate, incorporate అనే నినాదంతో బ్రహ్మాండమైన కొత్త పాలసీని తీసుకరావడం జరిగింది. ఆ క్రమంలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో ఈ రాష్ట్రంలో ఉన్న బిజినెస్ బాడీస్‌తో – సిఐఐ కావచ్చు, ఫిక్కీ కావచ్చు, అసోఛమ్ కావచ్చు, మహిళా పారిశ్రామికవేత్తలు కావచ్చు, వీరితో గౌరవ ముఖ్యమంత్రిగారు దాదాపు ఐదారు గంటల పాటు ఒక interactive session పెట్టుకుని ఈ పారిశ్రామిక విధానాన్ని రూపొందించామని తెలియజేస్తున్నాను. నిన్ననే మన శాసనసభలో ఈ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

(ఈ సందర్భంగా –గౌరవ ఛైర్మన్ సలహా మేరకు వెల్‌లో ఉన్న కాంగ్రెస్ సభ్యులు తమ సీట్లకి వెళ్లి ఆసీనులయ్యారు.)

అధ్యక్షా, ఈరోజు ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుల కోసం రాష్ట్రాలు, దేశాలు ఒకరితో ఒకరు పోటీ పడుతున్నారు.

**10.20 ఉ.** ఈరోజు Telangana State Industrial Policy ఏదైతే ఉన్నదో దానికి సంబంధించి కొన్ని ముఖ్యమైన అంశాలను సభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఆ క్రమంలో.......

మిస్టర్ ఛైర్మన్ : మంత్రి గారు ఒక్క నిమిషం.

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, నేను మీతో ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ హౌజ్‌లో డెమోక్రసీ ఉండవలసిన అవసరం ఉంది. మేము division కి insist చేశాము. మేము కాదని అనలేదు.

(పాలక పక్ష సభ్యులు బిల్లు పాసయిందని తమ, తమ సీట్లలోనుండి మాట్లాడారు.)

ఎట్లయితదండి. ఇలా చేసుకోవాలంటే బాగానే. డివిజన్ అని మేము insist చేసినప్పుడు, opposition parties demanded for division. ఈ రకంగా డివిజన్ గురించి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకపోతే మేము హౌజ్‌లో ఉండడం అనవసరం. పొమ్మనలేక కూర్చోడానికా.....

మిస్టర్ ఛైర్మన్ : బిల్లు పాస్ అయ్యాక డివిజన్ ఎక్కడ ఉంటుంది?

శ్రీ డి.శ్రీనివాస్ : లేదు, లేదు తప్పు అది.

మిస్టర్ ఛైర్మన్ : ఇండస్ట్రీ పాలసీ మీద మాట్లాడండి.

శ్రీ డి.శ్రీనివాస్ : మొదటిది అయిపోవాలి కదా. మీరు మొదటి బిల్లు పాస్ అంటున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : మొదటి బిల్లు పాస్ అయింది కదా. ఇంకా దానిగురించి చర్చ లేదు.

శ్రీ డి.శ్రీనివాస్ : మొదటి బిల్లు పాస్ ఎట్లయితది?

మిస్టర్ ఛైర్మన్ : మీరు సీనియర్ నాయకులు మీకు నేను చెప్పాలా?

మిస్టర్ ఛైర్మన్ : బిల్లు పాస్ అయింది. ఇండస్ట్రియల్ పాలసీ మీద మాట్లాడండి.

(గౌరవ ప్రతిపక్ష సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి, శ్రీ ఎం.ఎస్. ప్రభాకర రావు, శ్రీ ఎం. రంగారెడ్డి మరియు ఇతర సభ్యులు పోడియం వద్దకు వచ్చి "we have to save democracy, గొంతు నొక్కాలని చూడకండి" అని నినాదాలు చేయసాగారు. )

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన పెద్దలు. వారు మంత్రిగా సుదీర్ఘ కాలం పని చేసిన పెద్దలు. వారికి అన్ని విషయాలు తెలుసు. వారు ప్రభుత్వంలో ఉండంగా వారి హయాంలోనే వందల కొద్ది బిల్లులు పాస్ అయ్యాయి. ఈరోజు సాధారణంగా మూజువాణి ఓటుతో ఎన్నో బిల్లులు, ఎన్నో సందర్భాల్లో పాసయిన సంగతి వారికి తెలుసు. ఈరోజు contingency కి సంబంధించిన 2014 బిల్లు వాయిస్ ఓటుతో పాసయిందని తమరు ఛెయిర్ నుంచి స్పష్టంగా ప్రకటించిన తరువాత ఈ రకంగా చేయడం అనేది భావ్యం కాదు. బిల్లు పాసయిన తరువాత దాని గురించి insist చేయడమనేది భావ్యం కాదు, కరెక్ట్ కాదు. దయచేసి పెద్దలు వారు సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వారు దానితోపాటు ఈరోజు కౌన్సిల్ దృష్టికి, కౌన్సిల్ consideration కి ఒక ముఖ్యమైన ఇండస్ట్రియల్ పాలసీ బిల్లు వచ్చింది. దానికి సంబంధించి చర్చించడానికి వారిని ముందుకు రావలసిందిగా కోరుతున్నాను. డివిజన్ కావాలంటే ఇంకా అప్రాప్రియేషన్ బిల్లు ఉంది, దానితోపాటు ఇండస్ట్రియల్ పాలసీ బిల్లు ఉంది. మిగతా బిల్లులు చర్చకు వచ్చినప్పుడు ఖచ్చితంగా డివిజన్ గురించి వారు మాట్లాడవచ్చు. దయచేసి వారిని సహకరించవలసిందిగా కోరుతున్నాను. ఒకసారి బిల్లు పాసయింది, రిజల్యూషన్ పాసయిందని తమరు అనౌన్స్ చేసిన తరువాత ఇంకా దానిమీద పట్టుపట్టడం సమంజసం కాదు. పెద్దలు సహకరించాలని కోరుతున్నాను.

(interruption)

MR. CHAIRMAN: The House is adjourned for half an hour.

(The House then adjourned at 10.23 a.m. for half-an-hour, among din)

**10.40 ఉ.**

(విరామానంతరం సభ తిరిగి ఉ.10.54 ని.లకు ప్రారంభమైంది.)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

మిస్టర్ ఛైర్మన్ : ఇండస్ట్రియల్ పాలసీకి సంబంధించిన చర్చను కొనసాగించండి.

శ్రీ కె. తారకరామారావు : అధ్యక్షా, తమరికి విన్నవించినట్లుగా...

(ఈ నేపథ్యంలో సభ్యులు సర్వశ్రీ డి. శ్రీనివాస్, అరికెల నర్సారెడ్డి, మహ్మద్ అలీ షబ్బీర్, ఎం.ఎస్. ప్రభాకర్‌రావు, ఎం. రంగారెడ్డి, పొంగులేటి సుధాకర్ రెడ్డి తదితరులు తమ తమ స్థానాలలో లేచి నిలబడి తమకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వమని ఛైర్మన్‌ని కోరసాగారు.)

శ్రీ కె. తారకరామారావు : మొత్తం భారతదేశంలోనే తమకు విన్నవించినట్లుగా చాలా ప్రతిష్టాత్మకమైన, అద్భుతమైన పారిశ్రామిక విధానాన్ని దేశంలోనే 29వ రాష్ట్రం అయినటువంటి .....

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారు, దయచేసి ఒక్క నిముషం. (L.A.Bill No.1 of 2014ను ప్రస్తావిస్తూ)... ఒకసారి బిల్లు పాస్ అయిన తరువాత సభ్యులు ఇలా చేయడం సరైంది కాదు. ఛైర్ మీద ఏమైనా గౌరవం ఉంటే, దయచేసి సభ్యులు కో–ఆపరేట్ చేయండి. మీరు ఇండస్ట్రియల్ బిల్లుకు సంబంధించి మాట్లాడండి. ఆ బిల్లు పాస్ అయిపోయింది... Please carry on...

(అంతరాయం)

శ్రీ కె. తారకరామారావు : అధ్యక్షా, గౌరవ పెద్దలు వారికి అన్ని విషయాలు తెలుసు. రాజకీయాలలో ఎప్పుడూ అనేక విషయాలు ఉంటాయి. రాజకీయాలలో ఎన్నికల ముందు, ఎన్నికల వరకూ రాజకీయ పక్షాలు ఉంటాయి తప్ప, మళ్ళీ నాలుగున్నర సంవత్సరాల తరువాత ఎన్నికల ......

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: డెమొక్రసీలో రాజకీయాలకు అభ్యంతరం లేదు. గౌరవ సభ్యులు బిల్లును ప్రొటెస్ట్ చేయండి....

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, మేము ప్రొటెస్ట్ చేస్తాము, కానీ మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

శ్రీ కె. తారకరామారావు : అధ్యక్షా, ప్రతిపక్షాలు ప్రజల తరఫున ఉండి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దిశగా ఆలోచించాలి తప్ప ఎప్పుడూ రాజకీయాలంటే అది కరెక్టు కాదు. దయచేసి అందరూ సహకరించాలని కోరుతున్నాను. చాలా ముఖ్యమైన బిల్లు సభ ముందుకు వచ్చింది. ఇది తెలంగాణా రాష్ట్ర పారిశ్రామిక విధానానికి సంబంధించినది. దయచేసి అందరినీ కోరేది ఒకటే, ఈ బిల్లుకు సంబంధించిన చర్చలో పాల్గొనండి. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి మీ సూచనలు, సలహాలు ఇవ్వండి. గౌరవ ఛైర్మన్‌గారు ఇచ్చిన ఆదేశాలను గౌరవించండి. ఛైర్మన్‌గారి పట్ల గౌరవంతో ముందుకుపోవాలని, ఈ సభ గౌరవాన్ని కాపాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి, మమ్మల్ని ప్రొటెక్ట్ చెయ్యరా?

మిస్టర్ ఛైర్మన్ : మిమ్మల్ని ప్రొటెక్టు చేయడానికి నాకు ఏమీ అభ్యంతరం లేదు కానీ, పాస్ అయిన బిల్లు మీద మాట్లాడతామంటే, అది పద్ధతి కాదు. ఛైర్ మీద ఏమైనా గౌరవం ఉంటే, పాస్ అయిపోయిన బిల్లు మీద మాట్లాడవద్దు.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, మేము గౌరవప్రదంగా మీ దృష్టికి తెస్తున్నాము. మూజువాణి ఓటు తీసుకున్న తరువాత చాలా సందర్భాలలో మీరు అసెంబ్లీలో అయినా, పార్లమెంటులోనైనా చూసినట్లయితే, డివిజన్ అయినతరువాత అపోజిషన్ వాళ్ళ నిర్ణయాలను కూడా తీసుకున్నారు. కనుక ఈ రకంగా పాస్‌చేసుకుని పోతామంటే, అపోజిషన్ పార్టీ ఉండి లాభం లేదు. దయచేసి మీరు డివిజన్‌కి ఒప్పుకోండి. డివిజన్‌కి ఒప్పుకున్నాక మీరు బిల్లు పాస్ చేసుకోండి, దానికి మేము ఏమీ వద్దనడం లేదు కదా?

(ఈ నేపథ్యంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఎం.రంగారెడ్డి, ఎం.ఎస్. ప్రభాకరరావు తదితరులు తమ స్థానాలలోనే నిలుచుని we want division అంటూ నినాదాలు చేయసాగారు.)

శ్రీ కె. తారకరామారావు : అధ్యక్షా, నేను స్పష్టంగా చెప్పాను. ఇప్పటికే ఒక బిల్లు పాస్ అయిపోయి, రెండవ బిల్లు ప్రారంభమైంది. ఆ బిల్లుకు సంబంధించి గౌరవ సభ్యులు చర్చలో పాల్గొనకుండా, ముగిసిపోయి, పాస్ అయిపోయిన బిల్లు మీద ఓటింగుకు పట్టుబడడం ఏ రకంగానూ సమంజసం కాదు.

(తీవ్ర అంతరాయం)

వారి గౌరవానికి కూడా ఇది ఏరకంగా తగినది కాదు. వారు చాలా అనుభవజ్ఞులు, పెద్దలు. వారికి నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది చాలా ముఖ్యమైన పారిశ్రామిక విధానానికి సంబంధించింది కాబట్టి దీనిపై చర్చలో పాల్గొనండి. ఈ చర్చ ఇప్పటికే ప్రారంభమయింది. ఒక బిల్లుమీద చర్చ ముగిసిపోయి, వేరొక బిల్లు ప్రారంభమైన తరువాత ముగిసిపోయిన బిల్లుకు సంబంధించి గౌరవ సభ్యులు పట్టుబట్టడం వారి గౌరవానికే మంచిది కాదని కోరుతూ, పారిశ్రామిక విధానానికి సంబంధించి ఈ బిల్లుమీద చర్చలో పాల్గొని ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వవలసిందిగా పెద్దలను కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, మా రిక్వెస్టును మీరు అంగీకరించనందుకు, మా డెమొక్రటిక్‌రైట్‌ను నొక్కేస్తున్నారు కనుక, I will protest, we are walking out. ఎందుకంటే, బిల్లుకు సంబంధించి అన్ డెమొక్రటిక్ ప్రాసెస్ మంచిది కాదు. అందరి అభిప్రాయాలను తీసుకోవాలి. ఏది ఏమైనప్పటికీ బిల్లు పాసయిపోయిందని అంటున్నారు కనుక కాంగ్రెస్ పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాము.

(ఈ దశలో కాంగ్రెస్ సభ్యులు సర్వశ్రీ డి. శ్రీనివాస్, మహమ్మద్ అలీ షబ్బీర్, ఎం. రంగారెడ్డి, టి. సంతోష్‌కుమార్, ఎం.ఎస్.ప్రభాకర్ రావు తదితరులు షేమ్, షేమ్ అంటూ సభనుంచి వాకౌట్‌చేశారు.)

శ్రీ అరికెల నర్సారెడ్డి : (స్థానిక సంస్థలు) అధ్యక్షా, డివిజన్‌కు అవకాశం ఇవ్వాలి. ఎందుకంటే, న్యాయంగా ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశం ఇవ్వాలి. అవకాశం ఇచ్చిన తరువాత బిల్లు పాస్‌చేసుకోవాలి. మీకు మెజారిటీ ఉన్నదనో, లేకపోతే బలం ఉన్నదనో పాస్ చేసుకోవడం కరక్టు కాదు. కాబట్టి, మూజువాణీ ఓటుకు మీరు ఒప్పుకోనందుకు మేము కూడా (తెలుగుదేశం తరఫున) వాకౌట్ చేస్తున్నాం.

(ఈ దశలో తెలుగు దేశం సభ్యులు శ్రీ అరికెల నర్సారెడ్డి, పోట్ల నాగేశ్వరరావులు సభ నుంచి వాకౌట్‌చేశారు.)

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారూ... చర్చ కొనసాగించండి.

శ్రీ కె. తారకరామారావు : అధ్యక్షా, ఇండస్ట్రియల్ పాలసీకి సంబంధించి, భారతదేశంలో ఒక అత్యుత్తమ విధానాన్ని తీసుకురావాలనే సంకల్పంతో, ఇన్నోవేట్, ఇంక్యుబేట్, ఇన్‌కార్పొరేట్ అనే నినాదంతో, తెలంగాణాలో పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలనే ఒక దృఢ సంకల్పంతో చాలా బ్రహ్మాండమైన క్రొత్త విధానాన్ని ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అందులో మౌలికమైన, నూతన మార్పులు చేయడం జరిగింది. అందులో ముఖ్యమైనది, ఈ రోజు భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఎవరైనా పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలను ప్రారంభించాలనుకుంటే, వారికి అవకాశాలు కల్పిస్తూ, సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానాన్ని రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిందని సగర్వంగా, సంతోషంగా ప్రకటిస్తున్నాను. దీనిలో భాగంగా స్వయంగా ఎవరైనా పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చి, పరిశ్రమలను నెలకొల్పేందుకు స్వయం ధృవీకరణ పత్రాలు ఇచ్చి, ప్రభుత్వం తీసుకునే నియమాలకు కట్టుబడి ఉంటామని చెపుతూ వారు ముందుకు రావలసి ఉంటుంది.

(ఈ దశలో కాంగ్రెస్, తెలుగుదేశం సభ్యులు తిరిగి సభలోకి వచ్చి తమ తమ స్థానాలలో కూర్చున్నారు.)

మొట్టమొదటిసారిగా right to clearances చట్టాన్ని కూడా తీసుకురావడం జరిగింది. ఈరోజు ఎవరైనా పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులకు వచ్చినప్పుడు వారు ఆఫీసులు, అధికారుల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా ఉండాలంటే, అవినీతిరహితంగా పరిశ్రమలను నెలకొల్పుతూ, సింగిల్ విండో వ్యవస్థ ద్వారా రావాలంటే ఈ రైట్ టు

క్లియరెన్సెస్ అనేది తప్పకుండా ఒక చట్టం ద్వారా తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ రోజున అనుమతులకు సంబంధించి giving a clearance and giving a permission is not a favour, but it is our slogan. There are always multiple windows behind a single window అనే నినాదంతో ఖచ్చితంగా పరిశ్రమలకు ఉపాధి కల్పనకు ఊతమివ్వాలనే ఉద్దేశ్యంతో ఈ రోజు రైట్ టు క్లియరెన్సెస్ అనే చట్టాన్ని కూడా తీసుకురావడం జరిగింది.

**11.00 ఉ.** అదేవిధంగా, సింగిల్ విండో చట్టానికి సంబంధించి చూస్తే.. సింగిల్ విండో గతంలో కూడా ఉంది. చాలామంది పారిశ్రామికవేత్తలను కలిసినప్పుడు సింగిల్ విండో పేరుకే ఉంది కాని, there are multiple windows behind Single Window అని మాతో వారు స్వయంగా అన్నారు. అంటే అది కనబడడానికి సింగిల్ విండో విధానంగానే కనబడుతుంది కాని, దాని వెనుక పది విండోస్ ఉంటాయి, మళ్లీ రకరకాల కార్యక్రమాలు చేయాల్సి ఉంటుంది. ఆ పద్ధతి పోవాలి. నిజమైన సింగిల్ విండోగా ఉండాలని వారు కోరారు. దానిలో భాగంగానే ఈ రోజు మెగా ప్రాజెక్టులకు సింగిల్ విండో విధానంలో 15 రోజులలో స్పష్టత ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక సంచలనాత్మకమైన నిర్ణయాన్ని తీసుకుంది. దానితో పాటు Right to clearance అనే చట్టం కింద రాష్ట్రస్థాయిలో కాని, జిల్లాస్థాయిలో కాని 30 రోజులలో అనుమతులు ఇవ్వబోతున్నాము. మెగా ప్రాజెక్టులకైతే డైరెక్ట్‌గా ముఖ్యమంత్రి కార్యాలయానికి అనుసంధానంగా ఒక మానిటరింగ్ సెల్‌ను కూడా ఏర్పాటుచేసుకోబోతున్నాము. దానిలో భాగంగా ఎవరైనా మెగా ప్రాజెక్టులు నెలకొల్పడానికి ముందుకు వచ్చినట్లయితే వారిని ఆహ్వానించడానికి ఎయిర్‌పోర్ట్‌కు నేరుగా ముఖ్యమంత్రిగారి వద్ద ఉన్న మానిటరింగ్ సెల్‌లోని ప్రోటోకాల్ అధికారి పోయి, వారిని రిసీవ్ చేసుకుని, బ్రహ్మాండంగా తోడ్కొని వచ్చి ముఖ్య కార్యదర్శిగారి వద్దకు, ముఖ్యమంత్రిగారి వద్దకు తీసుకుని వచ్చి వారి వద్ద నుండి వివరాలు సేకరించి, పూర్తిస్థాయిలో పెట్టుబడి వివరాలు, ఎన్ని వందల ఉద్యోగాలు ఆ పరిశ్రమ ద్వారా వచ్చే అవకాశం ఉంది, వారు ప్రభుత్వం నుండి కోరుతున్న ప్రోత్సాహకాలేంటి మొదలైన వివరాలను సేకరించి, అన్ని కూడా అర్థం చేసుకుని, వారు ఏ ఇతర ఆఫీసుల చుట్టూ తిరగకుండా, ఏ ఇతర ఆఫీసులతోకాని, ఆఫీసర్లతో కాని వారు ఇంటర్‌ఫేస్ అయ్యే అవసరంలేకుండా ఒక నోడల్ పాయింట్ పర్సన్‌ను వారికి అపాయింట్ చేసి వారికే బాధ్యతను కట్టబెడుతూ, 15 రోజులలో పూర్తిస్థాయిలో అనుమతులతో వారిని ఆహ్వానించి వెంటనే పరిశ్రమను ప్రారంభించుకునే విధంగా ఒక విప్లవాత్మకమైన కార్యక్రమానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నోడల్ ఆఫీసర్, నోడల్ వ్యవస్థ ఏదైతే ఉన్నదో అది సింగపూర్‌లో ఉంది. సింగపూర్‌లో Economic Development Board(EDP) ఉంది. అక్కడ నోడల్ అథారిటీ, నోడల్ ఏజెన్సీ ఉంది. దానిలో భాగంగా పర్మిషన్స్ ఇచ్చే విధంగా ఈ ప్రక్రియను సులభతరం చేయడానికి ఈ రకమైన కార్యక్రమాలు చేస్తున్నాము. ఇంతకుముందు నేను చెప్పినట్టు.. ముఖ్యమంత్రిగారు ఐదు నుంచి ఆరు గంటలపాటు ఒక ఇంటరాక్టివ్ సెషన్‌లో కూడా పాల్గొన్నారు. వివిధ ఇండస్ట్రీ బాడీస్ అంటే సిఐఐ, ఫిక్కీ, అసోచామ్, డిక్కీ, దళిత్ ఎంటర్‌ప్రెన్యూర్స్, మహిళా పారిశ్రామిక వేత్తలు మొదలైన వారితో ఒక ఐదారు గంటలపాటు సుదీర్ఘంగా చర్చించిన తరువాత వారి నుండి వచ్చిన ఇన్‌పుట్స్‌ను కూడా ఆహ్వానించి, ఒక భాగస్వామ్య పద్ధతిలో మనం ఈ విధానాన్ని రూపొందించడం జరిగింది. ఈ విధానాన్ని వారితో చర్చించిన తరువాత వారిచ్చిన సలహాలు, సూచనలు కూడా స్వీకరించి, క్రోడీకరించి మనం దీనిని తీసుకున్నాము. Innovate, incubate, incorporate అనే నినాదంతో మినిమమ్ ఇన్‌స్పెక్షన్ మరియు మాక్సిమమ్ ఫెసిలిటేషన్. మినిమమ్ ఇన్‌స్పెక్షన్ అంటే వారేదైనా ఉల్లంఘనలకు పాల్పడితే చూస్తూ ఉంటామని కాదు. ఖచ్చితంగా సెల్ఫ్ సర్టిఫికేషన్‌లో కూడా మనం చెక్ అండ్ బాలెన్స్ పెట్టుకున్నాము. కొన్ని కొన్ని సందర్భాలలో కొంతమంది పారిశ్రామికవేత్తలు కూడా ఉన్నవి లేనట్టుగా, లేనివి ఉన్నట్టుగా చూపెట్టే ప్రమాదం కూడా ఉంది. ఎందుకంటే స్వీయ ధ్రువీకరణ పత్రాలు ఇచ్చినప్పుడు సెల్ఫ్ అటెస్టేషన్ అన్నప్పుడు, సెల్ఫ్ సర్టిఫికేషన్ అన్నప్పుడు తప్పకుండా కొన్ని సందర్భాలలో ఆ ఇబ్బంది కూడా తలెత్తే అవకాశం వుంది కాబట్టి, ఒకవేళ వారు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చినా, ఒకవేళ వారు మనల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినా వారి మీద కూడా చర్య తీసుకునే విధంగా ఈ యాక్ట్‌లో పొందుపరచబడింది. దానితోబాటు Right to clearance. ఎవరైనా అధికారి 15 రోజుల స్టిప్యులేటెడ్ పీరియడ్‌లో క్లియరెన్స్ ఇవ్వకపోతే, ఎందుకు, ఏ కారణం చేత ఇవ్వలేదని స్పష్టంగా తెలియచేయాల్సి ఉంటుంది. అయితే పరిశ్రమలను ఈ బిల్లులో 4 కేటగిరీల కింద విభజించుకున్నాము. గ్రీన్, ఆరెంజ్, రెడ్1 మరియు రెడ్ 2 కింద మనం ఆ నాలుగు కేటగిరీలకు కలర్ కోడింగ్ పెట్టుకున్నాము. రాష్ట్రంలో గతంలో నెలకొల్పిన పరిశ్రమలు గాని, నెలకొల్పబోయే పరిశ్రమలు గాని చూస్తే.. దాదాపు 90 శాతం పరిశ్రమలకు కేవలం రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, రాష్ట్రప్రభుత్వ అనుమతులు సరిపోతాయి. కేవలం 10 శాతం పరిశ్రమలకు మాత్రం కేంద్రప్రభుత్వ అనుమతులు కూడా అవసరం అవుతాయి. గ్రీన్ గాని, ఆరెంజ్ గాని, రెడ్-1 గాని రాష్ట్రస్థాయి అనుమతులతో మనం

ప్రారంభించుకోవడానికి అవకాశం ఉంది. ఆ రకంగానే ముందుకు వెళ్లతాము. అయితే రెడ్-2 కి సంబంధించి మాత్రం కేంద్రప్రభుత్వ అనుమతులు అవసరం. దానిని కో-ఆర్డినేట్ చేయడానికి కూడా కేంద్రప్రభుత్వంతో సమన్వయం చేసుకోవడానికి మనం ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని తయారుచేసుకోబోతున్నాము. ఒకసారి పరిశ్రమలలోని ముఖ్యమైన అంశాలను మనం చూసినట్లయితే.. ఈ సభ ముందుకు వచ్చిన ఇండస్ట్రియల్ పాలసీలో ప్రధానంగా రాష్ట్రప్రభుత్వం ఫోకస్ చేసింది. చాలా పెద్ద ఎత్తున దృష్టి కేంద్రీకరించింది. పూర్తిస్థాయిలో అవినీతిని అరికట్టే దిశగా Zero tolerance to corruption అనే నినాదంతో మనం ముందుకు పోతున్నాము. అందులో భాగంగా ఒక వైపు పరిశ్రమలు నెలకొల్పేవారికి శాంతియుత వాతావరణంలో భద్రతతో కూడిన, ప్రగతిశీలంగా ఉండే బిజినెస్ ఎన్విరాన్మెంట్‌ను ప్రమోట్ చేయాలనే ఉద్దేశ్యంతో ముందుకు పోబోతున్నాము. పారిశ్రామికీకరణ అంటే కేవలం కొన్ని ఉన్నత వర్గాలకు, బాగా ఉన్నవారికి మాత్రమే పరిమితం కాకూడదు. సమాజంలోని అన్ని వర్గాలకు భాగస్వామ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో, ఆలోచనతో ప్రభుత్వం ముందుకు పోబోతుంది. అందులో భాగంగా దళిత పారిశ్రామిక వేత్తలకు, గిరిజన పారిశ్రామిక వేత్తలకు, మహిళా పారిశ్రామికవేత్తలకు, అంగవైకల్యంతో బాధపడుతున్నవారికి, వారందరికి సంబంధించి కూడా ప్రత్యేకమైన ప్రోత్సాహకాలు ఇవ్వాలని ఈ పాలసీలో భాగంగా నిర్ణయం తీసుకున్నాము. అదే విధంగా మన రాష్ట్రానికి సంబంధించి 14 ప్రధానమైన పరిశ్రములను గుర్తించాము. 14 థ్రస్ట్ ఏరియాలుగా గుర్తించాము. ఈ రోజు లైఫ్‌సైన్సెస్, బయోటెక్నాలజీ, అదే విధంగా హైదరాబాదులో పెద్ద ఎత్తున కేంద్రీకరించబడిన ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీ, ముఖ్యంగా , బల్క్‌డ్రగ్స్, బయోటెక్నాలజీ ఇంకా ఎమర్జింగ్ టెక్నాలజీలైన నానో టెక్నాలజీలలో లైఫ్‌సైన్స్‌లో అన్నింటిలో కూడా పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. ఈ 14 థ్రస్ట్ ఏరియాలలో ఐటి హార్డ్‌వేర్‌కి సంబంధించి, అదేరకంగా మెడికల్ డివైజెస్ కమ్యూనికేషన్ ఎక్విప్‌మెంట్‌కి సంబంధించి కూడా ఒక థ్రస్ట్ ఏరియాగా గుర్తించాము.

సాఫ్ట్‌వేర్ రంగంలో మనం భారతదేశంలో రెండవ స్థానంలో ఉన్నాము. కాని హార్డ్‌వేర్ రంగంలో మనం ఇంకా చాలా పురోగతి సాధించే అవకాశం ఉంది. అదే రకంగా మెడికల్ డివైజెస్ మ్యానుఫ్యాక్చురింగ్ గాని, కమ్యూనికేషన్స్‌గాని Make in India అని కేంద్రప్రభుత్వం మరియు ప్రధానమంత్రిగారు చెబుతున్నారు. మన గౌరవ ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో Make in India but, make in Telangana అనే నినాదంతో ముందుకు పోతున్నాము. ఈ రోజు హైదరాబాదు ఎన్నో రంగాలలో పురోగతి సాధించే అవకాశం ఉంది. గత ఐదు పది సంవత్సరాలుగా, ముఖ్యంగా గత ఐదు సంవత్సరాలుగా పారిశ్రామిక పెరుగుదల మందగించిన మాట వాస్తవం. దానికి మూడు కారణాలను గుర్తించాము. 1. రాజకీయంగా ఆనాడున్న అస్థిరత 2. నిర్ణయాలు తీసుకునేప్పుడు దేశంలో కాని, ప్రపంచంలో కాని రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీపడుతున్నప్పుడు, దేశాలు ఒకరితో ఒకరు పోటీపడుతున్నప్పుడు చాలా త్వరితగతిన క్రియాశీలకంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది. ఉదాహరణకు ఆనాడు పశ్చిమ బెంగాల్ నుండి టాటా మోటార్స్ వేరే రాష్ట్రానికి తరలిపోవాలని నిర్ణయం తీసుకున్నప్పుడు, అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మేల్కోనే లోపల అప్పుడున్న గుజరాత్ రాష్ట్రం వెంటనే స్పందించి వారికి ఎర్రతివాచి పరిచి, మీరు మా దగ్గరకి రండి, మీకు ఏమి కావాలంటే అది ఇస్తాముని చెప్పడంతో అక్కడ టాటా మోటార్స్ పెట్టుకున్నారు. ఆ రకమైన క్రియాశీలంగా వ్యవహరించే నాయకత్వం, నిర్ణయాత్మకంగా వ్యవహరించే నాయకత్వం తప్పకుండా పారిశ్రామిక విధానంలో ఒక కీలకభాగం కాబోతున్నది. ఈ రోజు రాష్ట్రంలో, కేంద్రంలో పొలిటికల్ స్టెబిలిటీ పూర్తిస్థాయిలో ఉన్నది. అదేవిధంగా రాజకీయంగా, నిర్ణయాత్మకమైన నిర్ణయాలు తీసుకునే ముఖ్యమంత్రిగారు చంద్రశేఖర్‌రావు గారి రూపంలో మనకున్నారు కాబట్టి తప్పకుండా మాకు విశ్వాసం ఉంది. రాబోయే ఐదేళ్లలో ఈ అత్యుత్తమమైన పారిశ్రామిక విధానంతో బ్రహ్మాండమైన పురోగతి సాధిస్తారనే విశ్వాసం కూడా ఉంది. మనం గతంలో ఐటి, ఫార్మా మాత్రమే కాకుండా కొత్తకొత్త రంగాలలో కూడా మనం పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాము. అందులో మరీ ముఖ్యమైనది ఏరోస్పేస్ రంగం. ఏరోస్పేస్‌లో హైదరాబాదుకు అపారమైన అవకాశాలున్నాయి. ఎందుకంటే హైదరాబాదులో 30 పై చిలుకు రక్షణ రంగ సంస్థలు, 30 వేలకు పై చిలుకు ఉద్యోగులతో చాలా కీలకమైన పని ఈరోజు హైదరాబాదు వేదికగా జరుగుతుంది. ఒక ఎకో సిస్టమ్ ఏరోస్పేస్‌కి సంబంధించి ఇప్పటికే ఉన్నది. కేంద్ర ప్రభుత్వం కూడా ఒక నిర్ణయం తీసుకుంది. 49 శాతం FDI ని ఏరోస్పేస్ రంగంలో కూడా ఆహ్వానించాలనే నిర్ణయం తీసుకుందో దానికి అనుగుణంగానే చర్యలు తీసుకోబోతున్నాం. ఏరోస్పేస్ రంగంలో కూడా చాలా ఉపాధి అవకాశాలు ఉన్నాయి. మాన్‌ఫ్యాక్చరింగ్ రంగంలో గాని, అక్కడ సర్వీసెస్ రంగంలో గాని ఉపాధి అవకాశాలను క్రియేట్ చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు పోతున్నాము. దానిలో భాగంగా మనం ఇప్పటికే ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమాలు కూడా నిర్వహించామని మీకు ఈ

సభ ద్వారా తెలియజేస్తున్నాను. ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా మీటింగు మొన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారు, గౌరవ పౌర విమానయానశాఖ మంత్రిగారి నేతృత్వంలో హైదరాబాదులోనే జరిగింది. దానితోపాటు ఏరోస్పేస్ ఎగ్జిబిషన్, ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ కూడా మొన్ననే మూడురోజుల పాటు హైదరాబాదులో జరిగింది. ఆ సమావేశానికి గౌరవ ముఖ్యమంత్రిగారితో పాటు దాదాపు 200 మంది వివిధ దేశాలకు చెందిన ఏరోస్పేస్ రంగ నిపుణులు, పారిశ్రామిక వేత్తలు కూడా ఇక్కడున్న అవకాశాల కోసం వచ్చారు. మన హైదరాబాదు రంగాన్ని చూసినట్లయితే ఈ రోజు Maintenance, Repair and Overhaul (MRO) అంటారు. దీనిక్రింద రెండు SEZ లు ఉన్నాయి. మొదటిది GMR ఆధ్వర్యంలో ఒక SEZ ఉంది, రెండవది ఆదిభట్లలో ఉంది. మరో రెండు ఏరోస్పేస్ సెంటర్లను ప్రభుత్వం నెలకొల్పుతోంది. ఇబ్రహీం పట్నం నియోజక వర్గంలోని ఎలిమినేడు గ్రామంలో 600 ఎకరాలలో ఒకటి ఏర్పాటు చేయడానికి నిర్ణయించుకున్నాం. హైదరాబాదు నగరానికి ఉత్తరాన మరో ఏరోస్పేస్‌ను ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. తెలంగాణా రాష్ట్రానికి ఉన్న మరో మంచి అవకాశం ఇప్పటికే ఉన్న SEZలు కాకుండా మనకు బేగం పేటలో ఒక ఎయిర్‌పోర్టు ఉంది. ఏ ఏరోస్పేస్ రంగానికి సంబంధించి ఏ కంపెనీ అయినా ముందుకు వస్తే మనం అక్కడ వారికి అవకాశం కల్పించవచ్చు. Ground Field Airport కావాలంటే వరంగల్ జిల్లా మామునూరులో ఎయిర్ స్ట్రిప్ ఉంది. మనకు కావాలంటే దానిని ఉపయోగించుకోవచ్చు. ఇండస్ట్రీస్ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ప్రదీప్ చంద్ర గారి నేతృత్వంలో చాలా కంపెనీలతో ఏరోస్పేస్ రంగానికి సంబంధించి సంప్రదింపులు ప్రారంభించాము. చాలామంది పెట్టుబడులతో ముందుకు వస్తారనే ఆశాభావంతో ఉన్నాం. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారి సారధ్యంలో మొట్టమొదటిగా ఏరోస్పేస్ రంగాన్ని మనం ఆహ్వానించాము. TATA advance system వాళ్లు గౌరవ ముఖ్యమంత్రిగారి సమక్షంలో డార్నియర్ ఎయిర్‌క్రాఫ్ట్, రువాగ్ అనే సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. దానితోపాటు ఫుడ్ ప్రాసెసింగ్, న్యూట్రిషన్, ఆటోమొబైల్స్, ఫారెన్ ఎక్విప్‌మెంట్ అండ్ ట్రాన్స్‌పోర్టు వెహికల్స్‌కి సంబంధించి కూడా ప్రాధాన్యతలుగా తీసుకుంటున్నాము. జహీరాబాదులోని NIMZ చూసినట్లయితే.. మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీ ఇప్పటికే తన పరిశ్రమను ప్రవేశపెట్టింది. త్వరలోనే ఒక లక్ష ట్రాక్టర్లను ఉత్పత్తి చేయబోతోంది. ఈ రోజు కేవలం ఒక పెద్ద పరిశ్రమ రావడంతోనే సరిపోదు. ఆ పెద్ద పరిశ్రమకు అనుబంధంగా ఉండే అనుబంధ పరిశ్రమలను కూడా నెలకొల్పే దిశగా, వాటిల్లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా, స్థానిక పారిశ్రామిక వేత్తలు ఎదిగే దిశగా మనం పురోగమించాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగానే జహీరాబాదు లోని NIMZ, ఇతర ప్రాంతాలలో నెలకొల్పబోతున్న కొత్త పరిశ్రమలు గాని, అనుబంధ పరిశ్రమలు ఒకేచోట ఒక సమూహంగా ఏర్పాటు చేయాలనే ఒక ఆలోచనలో కూడా ప్రభుత్వం ఉంది. దీనితోపాటు టెక్స్‌టైల్స్ రంగంలో, లెదర్ అండ్ అపారల్ అండ్ రిలేటెడ్ ప్రోడక్ట్సు రంగానికి సంబంధించి కూడా అపారమైన అవకాశాలున్నాయి. తమిళనాడు రాష్ట్రంలో తిరుపూర్, ఎన్నూర్‌లు టెక్స్‌టైల్ రంగంలో ఎన్నో రకాలుగా పురోగతిని సాధించాయి. రాష్ట్రంలో టెక్స్‌టైల్ రంగంలో ప్రభుత్వం ఇప్పటికే వరంగల్ పట్టణం సమీపంలో ఒక పార్కు ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించింది. దానిలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కలుగజేయడానికి అవకాశం ఉంది. రాష్ట్రంలో మొత్తం 60 వేల మరమగ్గాలు ఉంటే ఒక్క సిరిసిల్లలోనే 38 వేల పవర్‌లూమ్స్ ఉన్నాయి. అక్కడకూడా టెక్స్‌టైల్ పరిశ్రమకు మరింత ఊతం ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం గుర్తించింది. దాంతోపాటు ప్లాస్టిక్, పాలిమర్స్, ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ అండ్ డొమెస్టిక్ అప్లయెన్సెస్ లాంటివి చైనా మరియు ఇతర దేశాలనుండి దిగుమతి చేసుకుంటున్నాము. కానీ ఈ రంగాలలో మన దగ్గరనే ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉంది. కేంద్రప్రభుత్వం Make In India అని ఇచ్చిన నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని మరిన్ని ప్రోత్సాహకాలు సాధించుకుని ముందుకు పోయే దిశగా పోవాల్సిన అవసరం ఉంది. మన రాష్ట్రంలో ఇప్పటికే కేంద్రప్రభుత్వంచే గుర్తించబడ్డ 900ల ఎకరాలలో రెండు ఎలక్ట్రానిక్ మానుఫ్యాక్చరింగ్ క్లస్టర్స్ శంషాబాదు ఎయిర్‌పోర్టుకు అతి సమీపంలో ఉన్నాయి. అక్కడ కూడా అపారమైన ఉపాధి అవకాశాలు కల్పించే ఆలోచన రాష్ట్రప్రభుత్వానికి ఉంది. దీనితోపాటు ఇంజనీరింగ్ అండ్ క్యాపిటల్ గూడ్స్ విషయంలో కూడా తయారీ పరిశ్రమలలో పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశాలు కూడా ఉన్నాయి. దాంతోపాటు మనకు ఒక జెమ్స్ పార్కు ఉంది. దానిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి జెమ్స్ అండ్ జ్యూయలరీ విషయంలో కూడా కొత్తపుంతలు తొక్కుతున్న నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకువచ్చి డిజైన్ అవకాశాలను, ఇతరత్రా అవకాశాలను ఉపాధి కల్పనకు వీలుగా వినియోగించుకునే ఆలోచనలో రాష్ట్రప్రభుత్వం ఉంది. దాంతోపాటుగా,Waste Management and Green Technologies, Renewable Energy and Solar Parks ను ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంది. మనకు కొంత విద్యుత్ సమస్య ఉన్న మాట అందరికీ తెలుసు. మనం ఈ సభలో కూడా విద్యుత్ సమస్య మీద పలుమార్లు చర్చించుకున్నాం. అందులో భాగంగా ఈ రోజు సోలార్, విండ్ పవర్, రెన్యూవబుల్ ఎనర్జీకి

సంబంధించిన ఇతర ప్రత్యామ్నాయ అవకాశాలు పట్ల రాష్ట్రప్రభుత్వం సానుకూలంగా ఉంది. మొన్ననే 500 మెగావాట్ల సోలార్ ఎనర్జీకి సంబంధించి బిడ్లు పిలిస్తే దాదాపు 1850 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి చాలామంది పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. ఈ విధంగా మొత్తం దేశంలోనే యావరేజ్ ధరను తీసుకున్నట్లయితే చాలా తక్కువ ధరకు సోలార్ ప్లాంట్లను నెలకొల్పడానికి ఎంతోమంది పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారు కాబట్టి దానిని కూడా ఒక ప్రాధాన్యత కలిగిన రంగంగా గుర్తించాము. దాంతోపాటు Mineral and Food Based Industries. తెలంగాణాలో సహజవనరులు అపారంగా ఉన్నాయి. జిల్లా వారీగా చూస్తే సింగరేణి లాంటి అద్భుతమైన బొగ్గుగనులు, సున్నపురాయి, ఐరన్‌ఓర్, ఎటుచూసినా రకరకాల సహజవనరులు తెలంగాణా వ్యాప్తంగా ఉన్నాయి. వీటన్నింటిని కూడా వినియోగంలోకి తీసుకువచ్చి బ్రహ్మాండమైన ఉపాధి అవకాశాలు కల్పించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

Transportation and logistics - తెలంగాణాకు సముద్రతీరం లేదు. కానీ, రేపు ఎగుమతి, దిగుమతులు చేయాలంటే సముద్రమార్గం ఖచ్చితంగా తెలంగాణాకు కావాలి. కొన్ని డ్రైపోర్టులు, లాజిస్టిక్ పార్కుల దిశగా కూడా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కొన్ని చర్చలు జరిపాము. బందరు పోర్టులో కొంత భాగం తెలంగాణా రాష్ట్రానికి ఇచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తున్నాము. భవిష్యత్తులో మనం ఉత్పత్తి చేసే వస్తువులు, దిగుమతి చేసుకునే వస్తువులు తెచ్చుకోవడానికి అవకాశం ఉండే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. పెద్ద పెద్ద పరిశ్రమలకే గాక చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు కూడా ఎర్ర తివాచీ పరిచి, మంచి ఎట్రాక్టివ్ ఇన్‌సెంటీవ్ పాలసీని ఈ యాక్ట్‌లో రూపొందించడం జరిగింది. దాంతోపాటు అనుబంధ పరిశ్రమలకు కూడా ఈ యాక్ట్‌లో ప్రకటించడం జరిగింది. దళిత, గిరిజన, మహిళ, వికలాంగ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రత్యేకమైన ప్రోత్సాహకాలు ఈ చట్టంలో కల్పించడం జరిగింది. దళితులు గిరిజనులకు సంబంధించి.. ప్రభుత్వాలు ఎన్ని సార్లు చెప్పినా, చివరికి బ్యాంకులు ఏదో ఒకరూపంలో మోకాలు అడ్డుపెడతాయనే ఒక అపప్రధ మన రాష్ట్రంలో ఉంది. అందుకే గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుని రూ.200కోట్ల మార్జిన్ నిధులను దళితుల కోసం ప్రభుత్వమే చెల్లించే దిశగా నిర్ణయం తీసుకుని ఔత్సాహిక దళిత, గిరిజన పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతోంది. చిన్న తరహా పారిశ్రామిక వేత్తలు వారి ఉత్పత్తులను వారే మార్కెటింగ్ చేసుకోవడం కష్టం. వారికి మార్కెటింగ్ సదుపాయాల్ని ప్రభుత్వమే కల్పించాలనే ఆలోచనలో ఉన్నాము.

ప్రత్యేకమైన అస్థిత్వం కలిగిన కళారూపాలు ఎన్నో తెలంగాణలో ఉన్నాయి. నిర్మల్‌లో హ్యాండీక్రాఫ్ట్స్, పెంబర్తిలోని కళాకారులు తయారు చేసే కళాఖండాలు, కరీంనగర్‌లో ఫిలిగ్రీ వర్క్. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి. గద్వాల్, పోచంపల్లి, సిరిసిల్ల లాంటి ప్రదేశాలలో వృత్తి కళాకారులు నైపుణ్యంతో చేసే కళాఖండాలకు మార్కెటింగ్ చేసే విషయంలో, ప్రమోట్ చేసే విషయంలో రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు పోతోంది.

**11.20 ఉ.** కొత్తగా పరిశ్రమలు నెలకొల్పబోయే వారికి మూడు ప్రధానాంశాలున్నాయి. ఒకటి – ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలు, రెండు– ప్రభుత్వం వైపు నుంచి వచ్చే వెసులుబాటు భూముల రూపంలో, నీళ్లరూపంలో; మూడు– ఎనర్జీ/కరెంటు . ఈ మూడింటికి సంబంధించి నిర్దిష్టమైన ఆలోచనతో ప్రభుత్వం ముందుకుపోతోంది. భూమి విషయంలో ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా సర్వే చేశాం. ఇండస్ట్రీస్‌కి అనుకూలంగా, పరిశ్రమలు నెలకొల్పడానికి తెలంగాణ వ్యాప్తంగా 2.35లక్షల భూమి ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది. ఆ భూములను ఎ, బి, సి అని మూడు కేటగిరీలుగా విభజించడం జరిగింది. జిల్లాల వారీగా, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తే వారు రెవెన్యూ డిపార్టుమెంటు చుట్టూ తిరిగే అవసరం లేకుండా 2.35లక్షల ఎకరాల భూమిని తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్‌కి బదలాయింపు చేస్తున్నాం. ల్యాండ్‌పరంగా చూస్తే దేశంలో ఒక ప్రముఖ సంస్థగా టియస్ఐఐసి ని తీర్చిదిద్దాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. అవసరమైతే ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుని 15, 30 రోజులని ఏదైతే కాలపరిమితిని పాటిస్తున్నామో, భూమి వల్ల గానీ ఇతరత్రా ప్రభుత్వపరమైన చిక్కుల వల్ల జాప్యం కాకుండా ఈ కార్యక్రమం చేయబోతున్నాం. నీటికి సంబంధించి తెలంగాణ వాటర్ గ్రిడ్ లోని పదిశాతం నీటిని ఇండస్ట్రీస్ కోసం ఇయర్‌మార్క్ చేసుకున్నాం, ఇరిగేషన్ ప్రాజెక్టులలోని పది శాతం నీటిని ఇండస్ట్రీస్ కోసం ఇయర్‌మార్క్ చేసి పెట్టుకున్నాం. ఈ ల్యాండ్ ఎలాట్‌మెంటుకి సంబంధించి గతంలో చాలా కార్యక్రమాలు జరిగాయి. ఇప్పుడు వాటి జోలికి పోను. కానీ ఈసారి మాత్రం చాలా పారదర్శకంగా అవినీతిరహితంగా భూమి కేటాయింపులు జరగాలని, minimal intervention తో జరగాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఒకసారి ఒక పారిశ్రామికవేత్త రాష్ట్రానికి వచ్చిన తర్వాత పది సార్లు ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ, మంత్రుల చుట్టూ చక్కర్లు కొట్టడం మొదలుపెడితే రకరకాల అవినీతికి తావిచ్చే అవకాశం ఉందనే ఉద్దేశ్యంతో Right to Clearance చట్టాన్ని రూపొందించి, 15రోజుల్లోనే అనుమతులు ఇవ్వాలని, కష్టతరమైనప్పటికీ ఇచ్చి తీరాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. దానికి

అనుగుణంగా అవినీతిరహితంగా, పారదర్శకంగా ముందుకు పోవాలనే ఆలోచనతో పారిశ్రామిక విధానంలో ఆ అంశాన్ని పొందుపరచాం.

పరిశ్రమలు ఎక్కడైతే ఉంటాయో వాటికి సంబంధించిన ఉద్యోగులు కూడా అక్కడే ఉండే విధంగా వారికి హౌసింగ్ సదుపాయం గురించి కూడా ఒక ఆలోచన విధానాన్ని మన బిల్లులో పెట్టడం జరిగింది. దీంతోబాటు మరొక ప్రధాన సమస్య అయిన ఉపాధి కల్పనకి సంబంధించిన అంశాన్ని గౌరవనీయులు నాగేశ్వర్ గారు, పెద్దలు డి .శ్రీనివాసులు గారు, చాలా మంది ప్రస్తావించారు. ఉపాధి కల్పనకి ప్రధానమైన అవరోధం నాణ్యత లేని విద్య. ఇంజినీరింగ్ కానీ, యంబిఏ కి సంబంధించి గానీ మనం డిగ్రీలు ఇస్తున్నాం. కానీ ఇండస్ట్రీస్‌లో పని చేయడానికి అవసరమైన నైపుణ్యాలను మన యువతీ యువకులు సంతరించుకోలేకపోతున్నారనే భావన మాలో ఉంది. వాళ్లని ఋఖీఢ్టుఊడ ట్చుఛీడగా తీర్చిదిద్దాలి. దాంట్లో భాగంగా ఉపాధి కల్పనకి స్కిల్ డెవలప్‌మెంటు టేకప్ చేయాలని నిర్ణయించాం. ఆయా రంగాలకు సంబంధించిన వివిధ మంత్రిత్వ శాఖలతో ఇప్పటికే సంప్రదింపులు ప్రారంభించాం. అన్నింటికీ అనుసంధానం చేస్తే ఉపాధి కల్పనతోబాటు స్కిల్ డెవలప్‌మెంటు మీద ఫోకస్ చేయడం ఈ కార్యక్రమంలో ఉంటుంది. ఇప్పటికే మన రాష్ట్రంలో కొన్ని ఐలాస్ ఉన్నాయి, ఇండస్ట్రియల్ పార్కులకి లోకల్ బాడీస్ స్టేటస్ ఇవ్వబోతున్నాం. కొన్ని ఇండస్ట్రీస్‌కి లోకల్ బాడీస్ స్టేటస్ ఇవ్వాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. దాని ద్వారా self-sufficient model లో ముందుకు పోవాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన బిల్లులో షెడ్యూల్–94, క్లాజ్–1 క్రింద చాలా స్పష్టంగా చెప్పారు. అందులో – ఆంధ్రప్రదేశ్ మరియు కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాలకు సమాన స్థాయిలో ట్యాక్స్ ఇన్సెంటివ్స్ ఇస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. ఆదిశగా ఇప్పటికే మన ప్రభుత్వం సంప్రదింపులు ప్రారంభించింది. తక్షణమే ట్యాక్స్ ఇన్సెంటివ్స్ ఇవ్వాలని కోరాం . ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడైతే ట్యాక్స్ ఇన్సెంటివ్స్ ఇవ్వాలో అప్పుడే మనకు కూడా ఇవ్వాలని కోరాం, అప్పుడు మనం మరింత వేగంగా పరిశ్రమలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంది. మన రాష్ట్రంలో Industrial growth కి అవరోధంగా మారిన కొన్ని మాసిపోయిన చట్టాలున్నాయి, వాటిని పునఃసమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. పరిశ్రమలను స్థాపించడంలో కార్మిక చట్టాలను ఉల్లంఘించాలనే ఆలోచన లేదు. కార్మిక చట్టాల క్రింద కార్మికులకు కనీస వేతనాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా ఉపాధి కల్పనకి మరింత ఊతం ఇచ్చేలా ప్రభుత్వం ముందుకు పోతోంది. దీంట్లో భాగంగా పారిశ్రామీకరణకి అవరోధంగా మారిన చట్టాలను పునఃసమీక్షించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

తెలంగాణాలో వెనుకబడిన మహబూబ్‌నగర్, ఆదిలాబాదు మరియు ఇతర జిల్లాలను ఎంకరేజ్ చేయాలనే ఉద్దేశ్యంతో కొన్ని Industrial Corridors ని ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. దీంట్లో భాగంగా హైదరాబాదు నుంచి వరంగల్ వరకు, హైదరాబాదు నుంచి మహబూబ్‌నగర్ వరకు, హైదరాబాదు నుంచి నాగ్‌పూర్, హైదరాబాదు నుంచి మంచిర్యాల వరకు industrial corridorsని ఇప్పటికే గుర్తించాం. దశల వారీగా వీటిని చేపట్టబోతున్నాం .

కొన్ని కొత్త ఇనీషియేటివ్స్‌ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటోంది. ఏ రంగంలోనైతే మనం dominant force గా ఉన్నామో, ఉదాహరణకి ఫార్మాస్యూటికల్స్‌లో, దానికి సంబంధించి ఫార్మా సిటీని నిర్మించాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. ఐదు వేల నుంచి ఆరు వేల ఎకరాలలో, హైదరాబాదు సమీపంలో ఈ ఫార్మాసిటీని / ఒక కెమికల్ సిటీని పూర్తి స్థాయి మౌలిక వసతులతో రాష్ట్ర ప్రభుత్వమే డెవలప్ చేస్తూ, effluents ని ట్రీట్ చేసి పూర్తి స్థాయిలో కాలుష్యాన్ని అరికట్టడానికి ఆ ప్లాంట్ల మీద దృష్టికి కేంద్రీకరిస్తూ, కాలుష్య నియంత్రణకి pro-active గా చర్యలు తీసుకుంటూ, ఆ చుట్టు ప్రక్కల ఉండే గ్రామాల ప్రజలు, పేద ప్రజలకు ఇబ్బంది లేకుండా Zero effluent release plants ని encourage చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. దీంతోబాటు food processing రంగం – మీకు తెలుసు, ఈరోజు తెలంగాణాలో అద్భుతమైన అవకాశాలు సీడ్ ప్రొడక్షన్‌లో ఉన్నాయి. ఇక్కడ ఉండే డిఫరెంట్ సాయిల్స్, సమశీతోష్ణ వాతావరణం వల్ల ఇక్రిశాట్ వంటి అంతర్జాతీయ సంస్థలు తెలంగాణాలో ఉన్నాయి. సీడ్ ప్రొడక్షన్‌లో తెలంగాణాలో అపారమైన అవకాశాలున్నాయని రాష్ట్రప్రభుత్వం గుర్తించింది. అందులో భాగంగా ఈరోజు తెలంగాణాని Seed bowl of India గా తయారుచేయడానికి, సీడ్ ప్రొడక్షన్‌కి ఊతమివ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.సెక్టార్‌వైజ్‌గా పాలసీలు తీసుకరావాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఉదాహరణకి మా ఐటి సెక్టారులో ఒక ఐటి సెక్టార్ పాలసీ, అదే విధంగా ఎయిరోస్పేస్ పాలసీ, టెక్స్‌టైల్ పాలసీ, ఈ రకంగా సెక్టార్‌వైజ్ పాలసీలను తీసుకురావాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఈరోజు ప్రక్క రాష్ట్రాలతో పోటీ పడేటప్పుడు తప్పకుండా అన్ని రకాలుగా ట్యాక్సేషన్ విషయంలో ప్రభుత్వం ఒక ఆలోచనతో ఉండవలసిన అవసరం ఉంది. ప్రక్క రాష్ట్రాలతో పోటీ పడుతున్నపుడు వ్యాట్, ఇంటర్ స్టేట్ ట్యాక్సెస్ విషయంలో రేషనలైజేషన్ చేయాలని, పారిశ్రామిక విధానంలో ఉపాధి కల్పనకు ఊతం ఇచ్చే కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకోవాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. అన్ని రకాలుగా ఆలోచించి, Industrial bodies తో, చాలా మంది పెద్దలతో సంప్రదించి, ఈరోజు ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకరావడం జరిగింది.

గౌరవ సభ్యులకు నేను చేసే విజ్ఞప్తి ఒకటే. ఈ ప్రభుత్వం చేపట్టిన మన ఊరు–మన ప్రణాళికకార్యక్రమాన్ని చూసినా, ఇతరకార్యక్రమాలు చూసినా, ఒక collaborative style of functioning లో అంటే భాగస్వామ్య పద్ధతిలో ప్రభుత్వాన్ని నడపాలనే ఉద్దేశ్యంతో వీటిని రూపొందించడం జరిగింది. కొత్త రాష్ట్రాన్ని కొత్త పుంతలు తొక్కిస్తూ అన్ని రంగాల అభివృద్ధిలో శరవేగంతో ముందుకు పోవాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది. ఈ collaborative style of functioning లో ఎవరు మంచి సూచనలు ఇచ్చినా స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సలహాలు, సూచనలు, నిర్మాణాత్మకమైన విమర్శలు అన్నింటినీ కూడా ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. నిన్న రాత్రి ఒంటి గంట వరకు శాసన సభలో అన్ని పద్దుల మీదా చర్చ జరిగింది. నిన్న రాత్రి ఒంటి గంట వరకూ పది మంది మంత్రులం శాసనసభలోనే ఉన్నాం . సభ్యులు అడిగిన ప్రతి ప్రశ్నకీ ఓపిగ్గా సమాధానాలు ఇవ్వడం జరిగింది. మొదటి బడ్జెట్ సెషన్‌లోనే ఈ విధానాన్ని రూపొందించుకుని, రాబోయే రోజుల్లో ఇండస్ట్రీ ప్రమోషన్ కోసం కొన్ని అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఇండస్ట్రీ ప్రమోషన్ అంటే ఒక డాక్యుమెంటు రూపొందిస్తే సరిపోదు. దీన్ని ప్రమోట్ చేయడానికి వివిధ రాష్ట్రాలలో, వివిధ నగరాలలో, వివిధ దేశాలలో ఈ పాలసీని ప్రమోట్ చేస్తూ పెట్టుబడులను కూడా ఆహ్వానించవలసిన అవసరం ఉంది. దీని కోసం గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పటికే ఆలోచించారు. రాబోయే బడ్జెట్ సెషన్ లోపల గానీ, తర్వాత గానీ మొత్తం ప్రపంచ వ్యాప్తంగా ఉండే తెలంగాణ పౌరులు–ఇతర దేశాలు, ఖండాంతరాలలో ఎవరైతే ఉన్నారో వారందరినీ కూడా ఆహ్వానించి, ప్రవాస తెలంగాణ దివస్‌ని దానికి జోడిస్తూ, పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆహ్వానించడానికి ఒక Investors Summit ని ఏర్పాటు చేయాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. కాబట్టి గౌరవ సభ్యులను కోరుతున్నాను, నిర్మాణాత్మకమైన సూచనలతో ఈ బిల్లుని ఏకగ్రీవంగా పాసు చేసే దిశగా సహరించండి. రాజకీయంగా ఎన్ని విభేదాలున్నప్పటికీ, రాజకీయంగా పరస్పరం విమర్శించుకోవడానికి ఎన్నో వేదికలున్నాయి, కానీ ఇలాంటి ముఖ్యమైన బిల్లు సభ ముందుకి వచ్చినపుడు మాత్రం గౌరవ పెద్దలందరూ నిర్మాణాత్మకమైన సూచనలు ఇచ్చి, ఈ బిల్లులో ఏమి చేస్తే ప్రజలకి, రాష్ట్రానికి ఇంకా మేలు జరుగుతుందో చెప్పండి. ఎంతోమంది త్యాగాలతో ఏర్పడిన ఈ తెలంగాణకి ఏమి చేస్తే లాభం చేకూరుతుందో చెప్పండి. ప్రజలు కోటి ఆశలు పెట్టుకున్న ఈ తెలంగాణ రాష్ట్రాన్ని శరవేగంగా అభివృద్ధి దిశలో నడిపించడానికి ఏ చర్యలు వీలవుతాయో సూచనలు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం చాలా సుముఖంగా భాగస్వామ్య పద్ధతిలో ప్రభుత్వాన్ని నడపడానికి, ఈ బిల్లుని రూపొందించడానికి ముందుకు వస్తోందని తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను, జైహింద్.

శ్రీ యం. రంగారెడ్డి: (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, అసలు ఇది కెటిఆర్ గారి మైండుతో వచ్చిన industrial policy లా లేదు. నేను పర్సనల్‌గా వారి విధానాన్ని అబ్జర్వ్ చేస్తున్నాను. రొటీన్‌గా మాట్లాడుతున్న పాలసీలా ఉంది. ఈ పాలసీలో ఏమైనా కొత్తదనం ఉందా? 60సంవత్సరాలు పోరాటం చేసిన ఈ గడ్డకి ఇందులో కొత్తదనం ఏమైనా ఉందా? నిజానికి ఆ పాలసీని కూడా నేను చదవలేదు. వారు చెప్పింది పూర్తిగా విన్నాను. 2.35లక్షల ఎకరాల భూమి తెలంగాణ అసెట్. ఈ అసెట్‌ని ఎవరికిస్తున్నాం? ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుకి ఇస్తున్నాం. ఈరోజు మన రోల్ ఏముందిక్కడ? ఇంతకు ముందు ప్రభుత్వాలు ఏమి చేశాయి? 100కి 99శాతం పరిశ్రమల వాళ్లు మన వనరులు, మన భూములను చూపించి పెట్టుబడులు పెట్టుకున్నారు. ఇప్పుడు సేమ్ పాలసీని కాపీ కొడుతున్నాం . 1: 4 అంటే రూపాయిలో ఇరవై ఐదు శాతం పెట్టుబడి మనం పెట్టాలి, ఆ 1:4 లో ల్యాండు కూడా మనదే ఉంది. మీరు పెట్టిన పాలసీ వల్ల మన పారిశ్రామికవేత్తలు పెట్టుబడి పెట్టే అవకాశం ఉందా? 2.35లక్షల ఎకరాలు దళితులకు ఇవ్వండి, ఆ 2.35లక్షల ఎకరాలు మన అసెట్ సార్. We are giving it to the industries. 2.35లక్షల ఎకరాలను ఈక్విటీ క్రింద కన్వర్ట్ చేయండి. యూనివర్శిటీలో ఉండి పోరాడిన యోధులకు ఈక్విటీ క్రింద ఎనౌన్స్ చేసి, తర్వాత దాన్ని మళ్లీ మీరే తీసుకోండి. సమైక్యాంధ్రలో ఇరిగేషన్ మీద లక్షల కోట్లు ఖర్చు చేశారు, ఒక టిప్పర్, ఒక క్రేన్ కొనే అధికారం మనకి లేదు. దీనికి రెండు కారణాలు, ఒకటి– సెక్యూరిటీ, రెండు– ఈక్విటీ. 2.35లక్షల ఎకరాలలో పరిశ్రమలు పెట్టడానికి వస్తున్న వారికి మీరు రెడ్ కార్పెట్ వేస్తున్నారు. ఆ రెడ్ కార్పెట్ మీద మన వాళ్లు పని చేయకూడదా? మన కొత్త జనరేషన్ వాళ్లు పని చేయకూడదా? వెంకటస్వామి కొడుకు వివేకానంద ఉన్నారు, ఆయన రాజకీయ పార్టీలో కూడా ఉన్నారు, ఆయన ఒక దళితుడైనా ఇండస్ట్రీ పెట్టారు. భారతదేశంలో ఆయనొక ముఖ్యమైన పారిశ్రామికవేత్తగా ఎదిగారు. ఎలా ఎదిగారు? వారికి ఈక్విటీ, సెక్యూరిటీ ఉంది కాబట్టి. దాని గురించి మాట్లాడకుండా పాలసీ చదివితే ఏమి ప్రయోజనం? డబ్బులున్న వాళ్లంతా ఇక్కడికి వచ్చేసి ఇప్పటికే మన సదుపాయాలన్నీ వాడుకుంటున్నారు. కెటిఆర్ గారిని ఒకసారి డీప్‌గా స్టడీ చేయమనండి. 1978లో ఎపిఐడిసి నుంచి ఈక్విటీ తీసుకున్న మన పారిశ్రామికవేత్తలలో 99.9శాతం ఆంధ్రా వాళ్లే. వాళ్లేమి చేశారు, ప్రభుత్వం నుంచి సెక్యూరిటీ, ఈక్విటీ తీసుకున్నారు. ఈరోజు

వాళ్లు రూ.50లక్షల కోట్లు, రూ. 100లక్షల కోట్లకు ఎదిగారు. మన వాళ్లు ఆవిధంగా ఎదగకూడదా? పాలసీ తెచ్చింది మన వాళ్ల కోసం . భూములు మనం ఇస్తున్నాం, నీరు మనం ఇస్తున్నాం, విద్యుత్ మనమే ఇస్తున్నాం, పెట్టుబడి మనమే ఇస్తున్నాం, పరిశ్రమలు వాళ్లే పెడతారా? మన వాళ్లు పెట్టలేరా? ఒక ఉదాహరణ కోసం చెబుతున్నాను. రూ.5కోట్ల వరకు ఇక్కడి ప్రాంతం వాళ్లు పరిశ్రమ పెడితే, ఆ ల్యాండుని ఈక్విటీ క్రింద కన్వర్ట్ చేస్తాం, ఆవిధంగా కన్వర్ట్ చేసిన దాన్ని సెక్యూరిటీ క్రింద చేస్తామని చెప్పండి. రూ.5లక్షల కోట్లంటే లక్షమంది ఎంటర్‌ప్ర్యూనర్స్ వస్తారు. ఇక్కడ మనకు వనరులున్నాయి, నీరుంది, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ క్లైమేట్ ఉంది, కేవలం 45రోజులు మాత్రమే 35డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుంది, అన్ని వేళలా పని చేయవచ్చు. ఈ విధంగా ప్రపంచంలో ఎక్కడా లేదు, this is God's gift. దీన్ని ఉపయోగించుకోలేకపోతున్నాం. ఏ పరిశ్రమనైనా తీసుకోండి. ఈరోజు హోటల్ ఇండస్ట్రీ పెడతారు, వారికి ఈక్విటీ, సెక్యూరిటీ ఎవరిస్తారు? పెట్టుబడి, ఈక్విటీ, సెక్యూరిటీ మీద ప్రభుత్వం ఒక పాలసీని తీసుకురావాలని కోరుతున్నాను. ఇంతకు ముందు రామారావుగారు మాట్లాడుతూ దాని గురించి ఆలోచిస్తామన్నారు. సాఫ్ట్‌వేర్ సెక్టారుంది. ఇక్కడి పిల్లలు ఎంటెక్, ఎంఫిల్, పిహెచ్.డి. లు చేసి కూడా నిరుద్యోగులయ్యారు. వాళ్లకి ల్యాండుని ఈక్విటీ క్రింద ఇవ్వండి. పెట్టుబడి కూడా పెట్టనవసరం లేదు, మన ల్యాండ్ ఈక్విటీ అవుతుంది, పెట్టుబడి అవుతుంది. బ్యాంకింగ్ పాలసీ ప్రకారం 1:4 అంటే 25శాతం మనం పెట్టాలి. దానికి సరిపడ భూమి ఉంటుంది. దీంట్లో ఎవ్వరూ అవినీతికి పాల్పడే అవకాశం లేదు. అది గవర్నమెంటు ఈక్విటీ అవుతుంది. ఆ గవర్నమెంటు ఈక్విటీని ఇంకొక ఎంటర్‌ప్ర్యూనర్‌కి ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఈవిధంగా చేస్తారని ఎక్స్‌పెక్ట్ చేశాం . ఇంతకు ముందు పది బడ్జెట్‌లు పెట్టాం, ఆ టేపు తెచ్చి చూడండి, దానికి ఇప్పుడు మనం పెట్టిన బడ్జెటుకి తేడా ఏమైనా ఉందేమో చూడండి. ఇది పూర్తిగా కొంతమంది చేతుల్లోకి పోవడానికి పెట్టింది మాత్రమే. దీన్ని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం.

ఈరోజు దళితులు, దళితులు, దళితులని అంటున్నారు కదా, ఒకపదివేల మంది దళితులకు ఈక్విటీ ప్రకటించండి. మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్ ఇస్తామంటున్నారు, వాళ్లకి 12శాతం ఈక్విటీ పెడతామని చెప్పండి, మేము చప్పట్లు కొట్టి మీవెంట ఇస్తాం . అలా చేస్తే 12లక్షల మంది ఈక్విటీ ఓనర్స్ అవుతారు. వాళ్లకి మనం ఏ మెహర్బానీ చేయనవసరం లేదు, వాళ్లే మనల్ని పిలుస్తారు. లక్షమందికి ఈక్విటీ పార్టిసిపేషన్ ఇస్తామని ప్రభుత్వపరంగా ఎనౌన్స్ చేయండి. Otherwise, we oppose this Bill.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, ఈరోజు కౌన్సిల్‌లో నూతన పారిశ్రామిక విధానానికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఈ రాష్ట్రంలో పరిశ్రమలు రావాలంటే, పెట్టుబడులు రావాలంటే ఒకసింగిల్ విండో సిస్టం ఉండాలని, ఈ రాష్ట్రంలో తక్కువ సమయంలో అవినీతి రహితంగా పర్మిషన్స్ ఇస్తున్నారు, ఈ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకి అనుకూలంగా ఉందని ఈ బిల్లుని తీసుకురావడం జరిగింది. నేను ఈ బిల్లుని స్వాగతిస్తున్నాను, ప్రభుత్వానికి పూర్తిగా మద్దతు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, సింగిల్ విండో సిస్టంని తీసుకొచ్చినందుకు మనస్ఫూర్తిగా ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. సింగిల్ విండో సిస్టం ఖచ్చితంగా రావాలి. అనేకమంది పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. పర్మిషన్స్ కోసం మంత్రులు, ప్రభుత్వాలు, ఎమ్మెల్యేలు, పైరవీకారులు, ముఖ్యమంత్రుల చుట్టూ తిరిగినా చివరికి తమరికి అనుకూలమైన వారికే పర్మిషన్స్ ఇచ్చిన సందర్భాలు ఈ దేశంలో ఉన్నాయి. కానీ ఈరాష్ట్రంలో అటువంటి పరిస్థితి రాకూడదని కోరుకుంటున్నాను. వారం, రెండు వారాలలో పర్మిషన్స్ వస్తాయని బిల్లులో చెబుతున్నారు. ఇది తు.చ.తప్పకుండా జరగాలని నేను మనసారా కోరుకుంటున్నాను. ఆవిధంగా జరిగినప్పుడే ఈ రాష్ట్రంలో పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంటుంది. త్వరగా అనుమతులు రావడం, పరిశ్రమలు ఏర్పాటు చేయడం రెండూ ముఖ్యమైన విషయాలు . అనుమతులకు సంబంధించి ఒక ఈజీ సిస్టం తీసుకురావాలని మీరొక ఆలోచన చేస్తున్నారు, ఇదొక మంచి పరిణామం. ఎక్కడెక్కడ ఇండస్ట్రియల్ కారిడార్స్ వస్తున్నాయి? ఏఏ కారిడార్స్‌లో ఏఏ పరిశ్రమలు పెట్టబోతున్నారో ప్రభుత్వం డిక్లేర్ చేయాలి.

అధ్యక్షా, ఈరోజు గుజరాతుని ఆదర్శంగా తీసుకుంటున్నాం. దేశంలో ఎవరు మాట్లాడినా గుజరాతు గురించి చెబుతున్నారు. గుజరాతు అభివృద్ధి చెందిన రాష్ట్రం, అక్కడ ప్రైవేటు ఎంప్లాయిమెంటు బాగా వచ్చింది కాబట్టి దాన్ని ఆదర్శంగా తీసుకోవడం జరుగుతోంది.

**11.40 ఉ.** గుజరాత్ రాష్ట్రాన్ని కూడా తీసుకొని తెలంగాణ రాష్ట్రం మొట్టమొదటి ప్రభుత్వం కాబట్టి ఈ రాష్ట్రంలో కూడా పరిశ్రమలు రావడం అవసరం. కానీ, గుజరాత్‌కు తెలంగాణ ప్రాంతానికి కొంత తేడా ఉంది. గుజరాత్‌లో ఉండేటువంటి పరిస్థితులు వేరు, ఎందుకంటే అక్కడ పంట పండే భూమి ఎక్కడా లేదు. కానీ, మనది వ్యవసాయ ఆధారిత రాష్ట్రం. తెలంగాణ ప్రాంతంలోని నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో అనేకమైనటువంటి వ్యవసాయ ఉత్పత్తులు చేసుకునే అవకాశం ఉంది. గుజరాత్‌లో ఉన్నటువంటి ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురండి దానిని

నేను మనసార స్వాగతిస్తాను. కానీ పరిశ్రమలు మాత్రం గుజరాత్ పద్ధతిలో వస్తే వ్యవసాయ భూములు అక్కడ లేవు కాబట్టి, అక్కడ సముద్రం ఉంది కాబట్టి, ఆయిల్ ఇండస్ట్రీస్ గాని, ప్లాస్టిక్ ఇండస్ట్రీస్ గాని ఎక్కువ వచ్చే అవకాశాలు ఉన్నాయి కాబట్టి అక్కడ ఉండేటువంటి పరిస్థితులు వేరు. కానీ మనది వ్యవసాయం మీద ఆధారపడుతున్నటు వంటి రాష్ట్రం. ఉదాహరణకు, మన రాష్ట్రంలో NSF చక్కెర ఫ్యాక్టరీ, మన రాష్ట్రంలో చెరుకు పండినటువంటి జిల్లాలైన నిజామాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల్లో చెరుకు ఎక్కువగా పండుతున్నటువంటి పరిస్థితి.

ఆసియా ప్రాంతంలో మొట్టమొదటి చక్కెర ఫ్యాక్టరీ నిజామాబాద్ షుగర్ ఫ్యాక్టరీ. ఈరోజు అది మూతపడే పరిస్థితికి వచ్చింది. దానిమీద ఈ ప్రభుత్వ పాలసీ ఏమిటి? ఈ ప్రభుత్వ విధానం ఏమిటి? కొన్ని ప్రభుత్వాలు గతంలో 49:51 శాతంతో ఆరోజు అనుమతులివ్వడం జరిగింది. ఆ నిర్ణయం అలా తీసుకోవడం వల్ల కనీసం ఆ యొక్క ఫ్యాక్టరీ ఇప్పటికీ live లో ఉందని నేను భావిస్తున్నాను.

కొందరు ఆ విధానాన్ని తప్పు పట్టవచ్చు, కానీ నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మనం ఎప్పుడైతే విధానాన్ని తప్పు పడుతున్నామో మన పాలసీ ఏమిటనేది చూడాలి.ఈరోజు నేను భావిస్తున్నది ఏమంటే ఒక ఇండస్ట్రీ పాలసీ ప్రభుత్వం ప్రవేశపెడుతుంది. దానిలో మన ప్రాంతంలో ప్రభుత్వ పరంగా ఉన్నటువంటి పరిశ్రమల మీద క్లారిటీ ఇస్తుందేమో అని నేను ఆశించాను.

దాదాపు 11రోజుల నుండి NSF మరియు NCSF ల మీద నా ప్రశ్న వేస్తూనే వస్తున్నాను దానిని వాయిదా వేసుకుంటూనే పోతున్నారు. కనీసం దీని ద్వారానైనా గౌరవ మంత్రి వర్యులు కెటిఆర్ ఇక్కడ ఉన్నారు కాబట్టి NSF మరియు NCSF మీద ప్రభుత్వ పాలసీ డిక్లేర్ చేస్తారని ఆశిస్తున్నాను. ఆ రెండు ఫ్యాక్టరీల పాలసీల విషయమై 15 రోజుల్లో నిర్ణయం చేయకపోతే రన్నింగ్‌లో ఉన్నటు వంటి NSF ఫ్యాక్టరి కూడా మూతపడే అవకాశం ఉంది. ఏదో ఒకటి మీకు నచ్చిన పాలసీ ఏదైనా తీసుకోండి, ప్రభుత్వం take over చేసి నడిపిస్తుందా, లేకపోతే ఇప్పుడు ఉన్నటువంటి పద్ధతుల్లో నడిపియాలని అనుకుంటున్నారా అనే నిర్ణయాల మీద ప్రభుత్వం తరఫున సమాధానం వస్తుందని ఆశిస్తున్నాను.

దేశంలో ఎంతైతే పసుపు పండుతుందో అంతే పసుపులో 50 శాతం పసుపు మన రాష్ట్రంలో ముఖ్యంగా ఉత్తర తెలంగాణాలో పండుతుంది. అలాగే మొత్తం తెలంగాణాలో ఎంతైతే పసుపు పండుతుందో దానిలో 90శాతం పసుపు నిజామాబాద్ మరియు కరీంనగర్ జిల్లాల్లోనే పండుతుంది. పసుపు చాలా ప్రాంతాలకి ఎగుమతి అవుతుంది.

పరిశ్రమల పాలసీలో వ్యవసాయానికి సంబంధించిన పరిశ్రమలకి ఒక ప్రత్యేకమైన దృష్టి పెట్టి software, hardware, bio technology, pharmacy తదితర పరిశ్రమలకు సంబంధించి కూడా చెప్పారు అవి కూడా రావాలి ఎందుకంటే, అనేకమంది ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులు నిరుద్యోగులుగా ఉన్నారు. వాటికి నేను అభ్యంతరం ఏమి చేయడం లేదు. హైదరాబాద్ కూడా software లో చాలా ముందున్నటువంటి పరిస్థితి ఉంది. కాబట్టి దీనిని continue చేస్తూ, ఏలాగైతే software కంపెనీలకు సబ్సిడీలు ఇచ్చి ఆహ్వానిస్తున్నామో వాటితోపాటు మనది వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కాబట్టి మన రాష్ట్రంలో ఎవరైనా పసుపుకు సంబంధించి పరిశ్రమలు పెడతామని ముందుకు వస్తే వాటికి ప్రత్యేకమైన సబ్సిడీలు అనౌన్స్ చేయండి. మన రాష్ట్రంలో వరికి ఉన్న గిట్టుబాటు ధర ఉంది కాని పసుపుకు లేదు. కాబట్టి పసుపుకు సంబంధించిన ఒక బోర్డును పెట్టాలని అనేకసార్లు డిమాండు చేయడం జరిగింది. కాని పసుపు బోర్డు ఏర్పాటు చేయాలంటే అది రాష్ట్ర పరిధిలో లేదు. దానికి కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా నిర్ణయం తీసుకోవాలి. కాబట్టి ఆయొక్క పసుపు బోర్డు రావడానికి పాలకపక్షం, ప్రతిపక్షం అందరం కలిసి కృషిచేయాలని కోరుకుంటున్నాను. ఆ విషయంలో ప్రభుత్వానికి సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను.

Turmeric Board వస్తే తప్ప, పసుపుకి గిట్టుబాటు ధర వచ్చే అవకాశం లేదు. కాబట్టి, Board వస్తే మన తెలంగాణ బ్రాండ్ ఇమేజి కూడా పెరుగుతుంది, రాష్ట్రంలో ఉండేటువంటి యువకులకు ఉద్యోగాలు వస్తాయి, రైతులకు గిట్టుబాటు ధర వస్తుంది.

తెలంగాణలో అత్యధికంగా శ్రీరాం సాగర్ ప్రాజెక్టు, నిజాం సాగర్ ప్రాజెక్ట్ నుండి వచ్చే నీటితో వరి పంట మీద ఆధారపడినటువంటి జిల్లాలున్నాయి. ఆ వరితో బియ్యం ఎక్కువ వస్తాయి. దానితో ఎక్కువగా rice industries వచ్చే అవకాశం ఉంది. అందుకని, రైసుకు సంబంధించిన పరిశ్రమలకు ప్రత్యేకమైన సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహించండి. విద్యుత్ సబ్సిడీ ఇస్తరా? ఇంకేమైనా గ్రాంటు ఇస్తరా అనేది తెలియదు గాని ఆవిధంగా వరికి సపోర్టు చేస్తే, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి తూర్పు, పశ్చిమ గోదావరి గురించి మాట్లాడు కుంటున్నాము వరి విషయంలో. కాని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలు కలుపుకున్నప్పటికీ నిజామాబాద్ జిల్లా వరి పండించడంలో మొట్టమొదటి జిల్లాగా వస్తుంది. కాబట్టి ఇటువంటి పరిశ్రమలు రావడానికి ఎక్కువ ప్రాధాన్యతనివ్వండి.

అలాగే మన రాష్ట్రంలో వరి, పసుపే కాకుండా మన దగ్గర మక్కలు కూడా ఎక్కువగా పండుతాయి. Maize కి సంబంధించి మన దగ్గర మహబూబ్ నగర్‌లో గాని, నిజామాబాద్‌లో గాని రెండు, మూడు పరిశ్రమలున్నాయి. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రం

తీసుకున్నప్పటికీ మేజ్ ఎక్కువగా మహబూబ్ నగర్, నిజామాబాద్, కరీంనగర్ మరియు మెదక్ జిల్లాలలోనే పండుతుంది. కాబట్టి వాటికి సంబంధించిన పరిశ్రమలు రావడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆశిస్తున్నాను.

వరి, పసుపు, మేజ్ మరియు చెక్కరకు సంబంధించి ఏవైతే అనుబంధ పరిశ్రమలు ఉన్నాయో వీటికి ఎక్కువ ప్రోత్సాహం ఇస్తే తప్ప మన రాష్ట్రం బాగుపడే అవకాశం లేదు. ఎందుకంటే వీటివల్ల మన రైతంగం మరియు నిరుద్యోగులు బాగుపడే అవకాశం ఉందని ప్రభుత్వానికి సూచనగా తెలియజేస్తున్నాను.

మంత్రి గారు ఇచ్చినటువంటి దానిలో సీడ్స్ గురించి కూడా తెలియజేయడం జరిగింది. మక్కలు, సజ్జలు, వరి, సోయాబీన్స్ వంటి విత్తనాలు పండించేందుకు మన దగ్గర వాతావరణం చాలా అనుకూలంగా ఉంటుంది. వీటికి డ్రై ల్యాండ్స్ చాలా ఉపయోగపడతాయి. అదేవిధంగా బోర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు అవకాశం ఉంది. గుజరాత్‌కైనా, రాజస్థాన్‌కైనా, మధ్యప్రదేశ్‌కైనా, ఉత్తరప్రదేశ్‌కైనా మనదగ్గర ఉన్నటువంటి నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల నుండి విత్తనాలు ఎగుమతి చేసే పరిశ్రమలు ఉన్నాయి. అందుకని ఈ విత్తనాల పరిశ్రమలు పెట్టేవారికి సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహించినట్లయితే, సామాన్యుడిని ప్రోత్సహించినట్లు అవుతుంది. టాటాకో, బిర్లాకో వంద ఎకరాలో, వెయ్యి ఎకరాలో కట్టబెట్టేసి లక్షల కోట్లు writeoff చేసే పరిస్థితి తీసుకువచ్చే బదులు అలాగే ఇప్పుడు హైదరాబాద్ చుట్టూ పరిశ్రమలకు భూములిచ్చారని గగ్గోలు పెడుతున్న పరిస్థితి ఉంది. ఎందుకంటే వేల ఎకరాలు ధారాదత్తం చేశారు. పరిశ్రమల వారు వేల కొద్దీ ఉద్యోగాలిస్తామని చెప్పారు. కాని ఈరోజు అవేమి జరగడం లేదు. పరిశ్రమల పేరు మీద భూములు తీసుకొని అపార్టుమెంట్లు నిర్మించుకునే పరిస్థితి, రియల్ ఎస్టేట్ రూపంలో అమ్ముకునే పరిస్థితి దాపురించింది.

హైదరాబాద్ చుట్టూ భూములున్న మాట వాస్తవమే, అవి కూడా పంట పండనటువంటి భూములున్నమాట వాస్తవమే. ఉన్నాయి కదా అని పెద్ద, పెద్ద వ్యాపారస్తులకు భూములను అప్పజెబితే, మనం ఏదైతే అగ్రిమెంట్ ద్వారా ఇస్తున్నామో, ఆ అగ్రిమెంట్‌కి అనుకూలంగా వేయి ఉద్యోగాలిస్తారా? రెండువేల ఉద్యోగాలిస్తారా? ఎంత పెట్టుబడి పెడతారు? ఎంత ప్రొడక్షన్ చేస్తారు. ఆవన్నీ కూడా ప్రభుత్వం చూడవలసిన అవసరం ఉంది.

గత ప్రభుత్వాలు కాగితం మీద ఏవో అనుమతులిచ్చారు. కాని ప్రాక్టికల్‌గా లేవనే విషయాన్ని మనం ప్రతి సభలో మాట్లాడుతున్నాం. రేపు రాబోయే రోజుల్లో కూడా కొత్త రాష్ట్రం, ప్రభుత్వం వచ్చినప్పటికీ పాత రోజుల్లాగా వారికి భూములు కట్టబెడుతామని కట్టబెట్టేస్తే, మళ్లీ రేపు ప్రొద్దున వారు రియల్ ఎస్టేట్ చేసి అమ్ముకునే పరిస్థితి చేస్తే, ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. కాబట్టి అటువంటి చెడ్డపేరు రాకుండా ఉండాలనే పరిస్థితిని నేను మనసారా కోరుకుంటున్నాను. మనకు పరిశ్రమలు రావాలి, మీరు భూములివ్వండి కాని categorically గా ఆలోచించి ఇవ్వవలసిన అవసరం ఉంది. ఎవరైతే పరిశ్రమలు స్థాపిస్తామని భూముల కొరకు ప్రభుత్వం వద్దకు వస్తున్నారో వారి చరిత్ర విషయమై గతంలో వీరు ఏమి చేశారు? వారి ట్రాక్ రికార్డు ఏమిటి? వీరు ఇంతవరకు ఏమి చేశారనేది ప్రభుత్వం తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

గతంలో వారి ట్రాక్ రికార్డు ఏమి చూడకుండానే వారికి పరిశ్రమలు స్థాపించడానికి భూములిచ్చిన దాఖలాలున్నాయి. వారికి పరిశ్రమలో అనుభవం లేకుండానే రియల్ ఎస్టేట్ చేసుకుందామనే ఆలోచనతోనే వారు అప్లికేషన్ పెట్టుకున్నారు. ఈరోజు మనం దాని గురించి మాట్లాడుకుంటున్నాం. ఆ పరిస్థితి రేపు ఈ ప్రభుత్వంలో ఈ రాష్ట్రంలో రాకూడదని నేను కోరుకున్నాను. ఖచ్చితంగా ట్రాక్ రికార్డు చూసి వారికి అనుభవం ఉంటే తప్ప, వారికి భూములివ్వాలి, ఆహ్వానించాలి తప్ప, లేకుంటే లేదు.

అలాగే, ఎవరైనా పరిశ్రమలు పెట్టాలంటే వారిని దొంగలుగానో, ఛీటర్స్‌గానో చూడకూడదు. అందరినీ ఆవిధంగా చూడడానికి వీలు లేదు. కొందరు మంచి పరిశ్రమలు పెట్టే వారు ఉన్నారు. వారివల్ల మనకు మంచి పేరు వచ్చే అవకాశం ఉంది, ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. సింగిల్ విండో సిస్టమ్‌లో కొత్త విధానాన్ని తీసుకువచ్చారు. 15 రోజుల్లో గాని, రెండు వారాల్లో గాని పరిశ్రమలకు అనుమతులిస్తామని చెబుతున్నారు. ఇది మంచిది అయినప్పటికీ కూడా ఉదాహరణకు నేను ఒక పరిశ్రమ పెట్టుకుంటానని అప్లికేషన్ పెట్టుకున్నప్పుడు ఆ పరిశ్రమ యొక్క పొజీషన్ ఏమిటి? ఆ పరిశ్రమకు ఉన్న అర్హతలు ఏమిటి? ఆ పరిశ్రమ ఏ ప్రాంతంలో ఇవ్వాలి? సపోజ్ నిజామాబాద్‌లో ఒక పరిశ్రమ పెట్టుకోవాలని అప్లికేషన్ పెట్టుకున్నప్పుడు, ఆ జోన్‌లో ఆ పరిశ్రమకు అనుమతి ఇవ్వాలా? దానికి ఏమైనా pollution సమస్య వస్తుందా? అందులోనుండి వచ్చే కెమికల్స్‌తో ఇంకేమైన సమస్య వస్తుందా? అనే విషయాలు ప్రభుత్వం ముందే ఆలోచించాలి. ముందే ఎందుకు ఈమాట చెబుతున్నానంటే నిన్నగాకమొన్నకూడా మనకు వీటికి సంబంధించిన ప్రశ్నలు వచ్చాయి. ఉదాహరణకు సభ్యులు శ్రీ కర్నె ప్రభాకర్ గారు ఒక పరిశ్రమ గురించి చెప్పడం జరిగింది. దాదాపు వంద బోర్లు వేసి దానిలో కెమికల్స్ అంతా నింపేస్తున్నారు, దానివల్ల గ్రౌండ్‌వాటర్‌కి సమస్య వస్తుంది. ఇటువంటి కెమికల్ పరిశ్రమలకు ఎక్కడంటే అక్కడ అనుమతులిచ్చి దానివల్ల అక్కడున్నటువంటి ప్రజలకు, వాటి వాసన పీల్చి ప్రజలు చనిపోయిన

పరిస్థితి వచ్చింది. కెమికల్ పరిశ్రమలకు అనుమతులిచ్చే ముందు వారికి ఎన్ని ఎకరాలివ్వాలి? పొల్యూషన్ ఏవిధంగా కంట్రోల్ చేసుకొంటున్నారు? పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థ పదార్థాలను ఏమి చేస్తున్నారు? అనే అన్ని విషయాలను పరిశీలించాకనే ప్రభుత్వాలు పరిశ్రమలకు అనుమతులివ్వాలి.

ఒక్కసారి పరిశ్రమలకు అనుమతులిచ్చాక మళ్లీ వారిని సతాయించే అవకాశం ఉండకూడదు. ఎప్పుడైతే వారిని సతాయించే అవకాశం వస్తుందో ప్రభుత్వానికి, అప్పుడు పరిశ్రమలు పెట్టే వారు భయపడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం గుడ్డిగా సంతకాలు చేసి పరిశ్రమలకు అనుమతులిచ్చాక వారు వంద కోట్ల రూపాయలతో పరిశ్రమ స్థాపించాక ఏదైనా ఇబ్బంది ఉన్నదని మామూలు నాయకుని ద్వారానో, మరో వ్యక్తి ద్వారానో పిటీషన్ ఇచ్చినంత మాత్రాన మూసేసే పరిస్థితికి వస్తే వారిని ఎవరు కాపాడుతారు.

ఎవరైతే పరిశ్రమలు స్థాపించాలని వస్తారో, ఖచ్చితంగా నియమ నిబంధనలు అనుసరించాకే వారికి అనుమతులివ్వాలి. సింగిల్ విండో సిస్టమ్ ఉన్నది గదా అని పేరు కోసం నాలుగైదు రోజుల్లో అనుమతులిస్తున్నామని చెప్పి ఇవన్ని ఏమి చూడకుండా ఇస్తే రేపు ప్రొద్దున సమస్యలు వస్తాయి. కాబట్టి, టెక్నికల్ పర్సనల్స్‌తో పరిశ్రమలు పెట్టే వారు ఏ, ఏ పరిశ్రమలు స్థాపించడానికి వస్తున్నారు. ఆయా పరిశ్రమలకు ఉన్నటువంటి గైడ్‌లైన్స్ ఏమిటి? అనేవి గమనంలోకి తీసుకొని వాటికి అనుమతులివ్వాలి. అదేవిధంగా అనుమతులిచ్చినప్పుడు ప్రభుత్వం తరపున వారికి సేఫ్టీలో కూడా ఇవ్వాలని తెలియజేస్తున్నాను.

Software, Hardware పరిశ్రమలు రావాల్సిందే కాని, వ్యవసాయానికి సంబంధించిన అనుబంధ సంస్థలకు ఎక్కువ సబ్సిడీ ఇచ్చి వాటిని మీరు ప్రోత్సహిస్తే రైతులకు ఉపయోగం ఉంటుంది. ఉద్యోగాలు వస్తాయని తెలియజేస్తున్నాను. ఇప్పుడు ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ప్రభుత్వం సవరణలు చేస్తుందని ఆశిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) అధ్యక్షా, కొత్త తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ కావాలనే కాంక్షతోటి సుమారు 14 సంవత్సరాల నుంచి తెలంగాణే శరణ్యం లేకపోతే అరణ్యం అని భావించి తెలంగాణ మూల, మూలానా పర్యటన చేసి ఏ ప్రాంతంలో ఏ, ఏ వనరులున్నాయనే భావనతోటి కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెట్టినందుకు గౌరవ మంత్రివర్యులు శ్రీ కె.తారక రామారావు గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ఎందుకంటే ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే ఆ ప్రాంతంలో ఉండేటువంటి వాతావరణం మీద ఆధారపడి ఉంటుంది ఆ ప్రాంతం యొక్క అభివృద్ధి. పెద్దలు రంగారెడ్డి గారు అన్నట్లుగా ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి రీతిగా తెలంగాణ ప్రాంతం దక్కన్ పీఠభూమిలో ఉంది. అంతే కాకుండా వాతావరణం కూడా ఏ ప్రాంతంలో లేనటువంటి అనువైన ప్రాంతం తెలంగాణ రాష్ట్రంలో ఉండేటువంటి ప్రాంతం. అందుకొరకు ఈ ప్రాంతానికి అనుగుణంగా ఉండేటువంటి రీతిగా పారిశ్రామిక విధానం ఉన్నట్లయితే ప్రపంచంలో ఉండేటువంటి పారిశ్రామిక వేత్తలందరు కూడా ఆకర్షితులై ఇక్కడ పరిశ్రమలు పెట్టేటువంటి అవకాశం ఉంటుందని భావించి తదనుగుణంగా కొత్త పారిశ్రామిక విధానాన్ని ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగింది.

దానిలో ప్రధానంగా మొదటి నుంచి కూడా మా ఎన్నికల ప్రణాళికలో పొందుపరచినట్లుగా అవినీతి రహితమైన పరిపాలన ఉండాలనే ఉద్దేశ్యంతోటి ఎక్కడి నుండి వచ్చిన పారిశ్రామికవేత్తలకైనా మా ప్రాంతంలో పరిశ్రమలు పెట్టినట్లయితే ఒక్క పైసా కూడా ఖర్చు కాకుండా మీరు శంశాబాద్ విమానాశ్రయంలో దిగితే నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి వచ్చి కూర్చుంటే అక్కడనే మీకు లైసెన్స్ చేసే అధికారి ఉంటది, ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టడానికి వీలు లేదు ఆ విధానాన్ని మేము అవలంబిస్తున్నామనే రీతిగా ఏదైతే చెప్పామో, ఆ చెప్పినటువంటి విషయమే ఈరోజు బిల్లులో ప్రస్ఫుటం అయిందనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అంతే గాకుండా మనం గతంలో చూశాం. రెడ్ టేపిజమ్‌తో ఎన్నో పరిశ్రమలు పెట్టడానికి వచ్చినప్పటికీ అధికారుల్లో అలసత్వం ఉండుటవల్ల, రాజకీయ జోక్యం ఉండడం వల్ల ఎవ్వరు కూడా మన ప్రాంతంలో పరిశ్రమలు పెట్టడానికి ఉత్సాహం చూపలేదు. మీకు తెలుసు కావచ్చు గత 50 సంవత్సరాల క్రితం ఈ హైదరాబాద్ వాతావరణానికి అనుగుణంగా ఉందనే ఉద్దేశ్యంతోనే పెద్ద, పెద్ద భారీ పరిశ్రమల లాంటివైన ఆ HEL, IDPL, HCL పరిశ్రమలను చూడండి. అంతే కాకుండా మన దగ్గర ఉన్నటువంటి మిథాని లాంటి పరిశ్రమలు వచ్చినటువంటి ఉదంతం ఉన్నది.

**12.00 ము.** కానీ, దురదృష్టం ఏమిటంటే, ఈరోజు మనకు సీమాంధ్ర ప్రభుత్వాలు ఉండడం వల్ల ఆ పరిశ్రమలన్నింటినీ నిర్వీర్యం చేసి, నిరాధారంగా ఉండే పరిస్థితిని ఆ ప్రభుత్వాలు తీసుకువచ్చాయి. అందుకొరకే ఈ రోజు మన రాష్ట్రానికి అనువైన రీతిగా మనకు నూతన పారిశ్రామిక విధానం ఉన్నట్లయితే, తప్పకుండా అందరూ ఇక్కడ పెట్టుబడులు పెడతారనే ఉద్దేశ్యంతో ఇంత అనువైన ఈ విధానాన్ని ప్రవేశపెట్టినందుకు మా ప్రభుత్వ అధినేత అయిన శ్రీ కేసీఆర్ గారిని మరొకసారి అభినందిస్తున్నాను.

మరొక అంశం ఏమిటంటే, తెలంగాణా ఉద్యమంలో ఎక్కువగా ప్రవాస భారతీయులు కూడా పాల్గొన్నారు. మన ప్రాంతాన్ని బంగారు తెలంగాణా చేయాలంటే మాత్రం మేము కూడా భాగస్వాముల మవుతామనే ఉద్దేశ్యంతో ముందుకు వస్తున్నారు. ఆ ఉద్దేశ్యంతో వారిని ఆకర్షించే రీతిగా, ఇతర దేశాలలో ఉన్న తెలంగాణా విద్యార్థులందరికీ విదేశాలలో పనిచేసే అవకాశం రాబట్టి ఆ దేశాలలో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం నూతనంగా రాష్ట్రం ఏర్పడడం వలన ఈ తెలంగాణా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే కాంక్షను వారు వెలిబుస్తూ వచ్చారు. కాబట్టి, దానికి అనుగుణంగా ఉండే రీతిగా పారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెట్టమని అడుగుతూ వచ్చారు. అందుకొరకే వారికనుగుణంగా ఉండే రీతిగా ఈరోజు మెగా ప్రాజెక్టులు, భారీ, మధ్య, చిన్న తరహా పరిశ్రమలు, సూక్ష్మ పరిశ్రమలు మొదలైనవి మన రాష్ట్రంలో పెట్టే పరిస్థితులు వస్తున్నాయి. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టిన పరిశ్రమలకు ఎటువంటి రాయితీలు ఇచ్చారో ఒకసారి మనం ఆలోచిస్తే తెలుస్తుంది. ప్రస్తుతం నూతన పారిశ్రామిక విధానంలో ఎటువంటి రాయితీలు ఇస్తున్నామో స్పష్టంగా ఇందులో పొందుపరచాము. పెద్దలు ఎం. రంగారెడ్డిగారు ఈక్విటీ, సెక్యూరిటీ గురించి చెప్పారు. మన ప్రాంతంలో పెట్టుబడులు పెడుతున్న దళిత వర్గాలకు చెందిన పారిశ్రామికవేత్తల సంఘానికి సంబంధించిన ప్రధాన కార్యదర్శి స్వయంగా నాతో–ఈ పారిశ్రామిక విధానాన్ని చూసిన తరువాత ఇంతకన్నా గొప్ప పారిశ్రామిక విధానం ప్రపంచంలో ఎక్కడా ఉండదనే మాటను చెప్పారు. కాబట్టి, మన రాష్ట్రాన్ని అభివృద్ధి పరచాలనే ఉద్దేశ్యంతో ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ, మహిళలకు కూడా ప్రాధాన్యం ఇచ్చేవిధంగా వారికి రాయితీలు ఇస్తున్నట్లుగా ఇందులో పొందుపరచాము. అంతేగాకుండా, ఈరోజు నిర్దిష్టమైన పరిశ్రమలకు అనుమతుల విషయమై సరికొత్త పంథాను అవలంబిస్తున్నాము. ఎవరైనా పారిశ్రామిక వేత్తలు ఇక్కడ పరిశ్రమలను నెలకొల్పాలనే ఆలోచన చేస్తే, వారికి ఎటువంటి ఆస్కారం లేకుండా రాజకీయ అవినీతిని అంతం చేస్తామనే మాట చెప్పాము కాబట్టి, దానికనుగుణంగానే ఈరోజు అధికారులకే పూర్తి బాధ్యత ఇచ్చామనే మాట చెపుతున్నాము. ఏ అధికారి అయినా ఎక్కడైనా అవినీతి చేస్తే వారి భరతం పడతామనే మాటే కాకుండా, ఆ రకంగా క్రొత్త విధానాన్ని మా పారిశ్రామిక విధానంలో పొందుపరచామనే మాటను కూడా చెపుతున్నాను. ఈ పరిశ్రమలకు భారీగా రాయితీలు ఇవ్వాలి. పెద్దలు అరికెల నర్సారెడ్డి గారు, ఎం. రంగారెడ్డిగారు పై అంశాలను గమనించాలి. ఏ ప్రాంతానికి అనుగుణంగా ఉండే రీతిగా అటువంటి పరిశ్రమలు పెట్టేటట్లుగా అందుకు అనువైన పరిస్థితులను కల్పిస్తున్నాం. గౌరవ సభ్యులు అన్నట్లుగా నిజామాబాద్, కరీంనగర్ మొదలైన ప్రాంతాలలో వ్యవసాయానికి అనుబంధంగా ఉండే పరిశ్రమలు పెట్టేటట్లుగాను, వాటికి రాయితీలు ఇస్తే బావుంటుందనే విషయాన్ని కూడా ఈ విధానంలో పొందుపరచారనే విషయాన్ని కూడా తమ ద్వారా తెలియజేస్తున్నాను. అలాగే, ఈరోజున వస్త్ర పరిశ్రమకు సంబంధించి గద్వాల్, పోచంపల్లి మొదలైన వాటితోపాటు వరంగల్‌లో నూతన టెక్స్‌టైల్ ప్రాజెక్టును క్రొత్త ఒరవడితో ఉండే రీతిగాను, పారిశ్రామిక కారిడార్లను ఏర్పాటు చేసి, తదనుగుణంగా చిన్న చిన్న పారిశ్రామిక – వేత్తలను అభివృద్ధిపరచేవిధంగా ఈ విధానంలో పొందుపరచారని తమద్వారా తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు గమనించినట్లయితే, వారి హయాములో ఎన్నడైనా ఇటువంటి అంశాలు ఉన్నాయా? ఎన్నడైనా నిర్ణీత వ్యవధిలో మంజూరు చేసేటటువంటి వ్యవస్థ మీ కాలంలో ఏమైనా ఉన్నదా?

(అంతరాయం)

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, సభ్యులు మాట్లాడేటప్పుడు బిల్లు బావున్నదని అభినందించడంలో మాకు ఏమీ అభ్యంతరం లేదు. ఎందుకంటే అధికార పార్టీ అభినందించవచ్చు. మేము కూడా స్వాగతిస్తున్నాము, అందులో ఎటువంటి కాంట్రవర్సీ లేదు. కానీ, మీరు మమ్మల్ని కోట్ చేస్తూ, మాకు రిప్లై ఇచ్చే అవకాశం మీకు లేదు. ఎందుకంటే, మేము కూడా సభ్యులమే, మీరు కూడా సభ్యులే. రిప్లై అయితే మంత్రిగారు ఇస్తారు. ఎందుకంటే, ఆయన మేము చెప్పిన అంశాలన్నీ వ్రాసుకున్నారు. మంత్రిగారు ఏమన్నా మారుస్తారా, లేక అలాగే చెప్తారా అనేది వారి ఇష్టం. ప్రతిదానికీ సభ్యులు లేచేసి, ముఖ్యమంత్రిగారు, ఆర్థికమంత్రిగారు ఇచ్చే రిప్లై సుధాకర్ రెడ్డిగారు ఇస్తే అది కరెక్టు కాదు. సభ్యులు ఏ విషయాన్నైనా చెప్పవచ్చు, ఆయనను చెప్పమనండి. మేము ఏమీ కాదనడం లేదు. ఈ ప్రభుత్వానికి చప్పట్లు కొట్టించే ప్రయత్నం చేయండి, మీరు సపోర్టు చేయండి. బాగున్నదని చెప్పండి, అందులో మాకు ఏమీ అభ్యంతరం లేదు. ఎందుకంటే, మనం ఏం మాట్లాడుతున్నామో ప్రజలు గమనిస్తున్నారు. సభ్యులు ఆ విధంగా మాట్లాడడం మాత్రం కరెక్టు కాదు. ఇక్కడ మంత్రిగారు ఉన్నారు, ఆయన రిప్లై ఇస్తారు, మేము ఆయన్ని స్వాగతిస్తున్నాం.

శ్రీ ఎం. రంగారెడ్డి : అధ్యక్షా, శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిగారు నన్ను విమర్శిస్తే నాకేమీ చిన్నతనం కాదు. మా ప్రభుత్వాన్ని పాత ప్రభుత్వాలని విమర్శిస్తే మాకేమీ చిన్నతనం కాదు. మేము అనేదేమిటంటే, 20 లక్షల ఎకరాలు ఈక్విటీ క్రింద ప్రభుత్వానికే ఉంటుంది కాబట్టే దానికి మంత్రిగారు సమాధానం చెపుతారు, కానీ మా సుధాకరన్నే అన్ని చెపుతున్నారు.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, అసెంబ్లీలో నర్సారెడ్డి పార్టీ, కాంగ్రెస్ పార్టీ యునానిమస్‌గా అందరూ

పారిశ్రామిక బిల్లును సపోర్టు చేశారు. అందుకు భిన్నంగా ఈ సభ్యులు ఎందుకు ప్రవర్తిస్తున్నారో మాకు ఏమీ అర్థం కావడం లేదు.

మిస్టర్ ఛైర్మన్ : వాళ్లు సపోర్టు చేయమని అనలేదు కదా !

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, మేము ఎప్పుడూ ఈ బిల్లును స్వాగతిస్తున్నామనే చెప్పాము కానీ, వ్యతిరేకిస్తున్నామని చెప్పలేదు. ఈ బిల్లును మేము స్వాగతిస్తూనే, ఇందులో ఫలానా చర్యలు తీసుకోవాలని చెప్పాము. మన రాష్ట్రం వ్యవసాయం మీద ఆధారపడ్డ రాష్ట్రం కాబట్టి, పరిశ్రమలను పెట్టడంలో మనం గుజరాత్ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవచ్చు. ఆ పరిశ్రమలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఆ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవచ్చు. కానీ, గుజరాత్ రాష్ట్ర పరిస్థితులు వేరు, మన రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు వేరు. గుజరాత్‌లో పంటలు పండవు, సముద్రం ఉన్నది. మనది వ్యవసాయం మీద ఆధారపడ్డ రాష్ట్రం కాబట్టి, ఎన్ఎస్ఎఫ్ షుగర్ ఫ్యాక్టరీ, మేజ్, టర్మరిక్ మొదలైన పరిశ్రమలు రావాలనీ, దానికి ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పాము తప్ప, దానిని మేము వ్యతిరేకించినట్లు కాదు.

మిస్టర్ ఛైర్మన్ : పాతూరి సుధాకర్ రెడ్డిగారు పాలసీ మీద మీ అభిప్రాయం చెప్పండి. దానిమీద చర్చించండి.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, నేను ఉపోద్ఘాతంలో మాయొక్క వైఖరి ఏమిటో చెప్పాను. ఇక బిల్లుకు సంబంధించిన అంశాల గురించి చెపుతాను. అందులో ప్రధానంగా పరిశ్రమల అనుమతులలో సరికొత్త పంథాను అవలంబిస్తున్నామనే మాట చెప్పారు. ఎవరైనా పారిశ్రామికవేత్తలు హైదరాబాదుకు విచ్చేస్తే, వారికి అనువైన ప్రాజెక్టు రిపోర్టును సమర్పిస్తే, ఒక నిర్ణీత గడువు లోపల మేము అనుమతిస్తాము. ఆ అనుమతి ఇవ్వడంలో జాప్యం అయినట్లయితే, వారు అనుమతించినట్లుగానే భావించి పరిశ్రమలను ప్రారంభించుకోవచ్చు అన్నట్లుగా కూడా ఈ బిల్లులో పొందుపరచారు. అందుకొరకే కొత్త పంథాలో ఈ విధానాన్ని ప్రవేశపెట్టారనే మాటను పొందుపరుస్తున్నాను. అంతేగాకుండా, భారీగా రాయితీలు, ప్రోత్సాహకాలు కూడా ఇస్తున్నాము. వాటిల్లో గౌరవసభ్యులు అన్నట్లుగా ఈక్విటీ విషయంలో కూడా ఎస్సీలకు గతంలో ఉన్న రీతిగా కాకుండా, వారి జనాభా ప్రాతిపదిక ఆధారంగా చేసుకుని ఎక్కడ పారిశ్రామిక కారిడార్ ఉన్నా, అక్కడ వారికి ఇచ్చే రాయితీలో సుమారు 15.4 శాతం చొప్పున వారికి కేటాయిస్తున్నాము. అలాగే ఎస్టీలకు వారి జనాభా ప్రాతిపదిక ఆధారంగా 9.3శాతం భూమిని కేటాయించి, వారికి రాయితీలు ఇస్తున్నాము. వారు పరిశ్రమలను పెట్టుకోవడానికి అనుగుణంగా ఉండే రీతిగా షెడ్లను ఏర్పాటు చేస్తున్నారు. చిన్న చిన్న పారిశ్రామికవేత్తలందరినీ ప్రోత్సహించడానికి గతంలో కుషాయిగూడ, మేడ్చల్‌లో ఆ విధంగా కేటాయింపులు చేసి, తదనుగుణంగా వారిని ప్రోత్సహించిన ఉదంతాలు ఉన్నాయి. గత అనుభవాలను పురస్కరించుకునే ఆ కేటాయింపులలో ఏ విధంగా ప్రోత్సాహకాలు ఉంటాయో, వాటికనుగుణంగా, జనాభాలో ఈక్విటీ ప్రకారం వారికి ఎంత వాటా రావాలో అంత స్థలాన్ని కూడా కేటాయిస్తున్నారని తమ ద్వారా తెలియజేస్తున్నాను. గతంలో మహిళలకు ఎక్కడా ప్రోత్సాహకాలు లేకుండా ఉండేవి. ఈ నూతన పారిశ్రామిక విధానంలో మహిళలకు ప్రత్యేకంగా 10 శాతం చొప్పున ప్రోత్సాహకాలను పొందుపరుస్తున్నాం. నూతనంగా పరిశ్రమలను పెట్టేవారికి ఒక కండీషన్ పెట్టాము. గతంలో భారీ పరిశ్రమలకు ఎటువంటి కండీషన్లు లేకుండా రాయితీలు ఇచ్చినప్పటికీ కూడా ఈసారి మాత్రం రూ.200కోట్లు పెట్టుబడి పెట్టే పారిశ్రామికవేత్తలకు స్థానికంగా ఉండే ప్రజలకు వెయ్యిమందికి తప్పనిసరిగా ఉపాధి కల్పించేటట్లుగా హామీ ఇవ్వాలనే కండీషన్‌ను కూడా ఇందులో పొందుపరచాము. తద్వారా ఎంతోమంది హర్షించే పరిస్థితిని తీసుకువచ్చాము. విధాన నిర్ణయాలలో కూడా రాజకీయ జోక్యం ఉండకూడదని, మేము ఎన్నికలలో చెప్పినట్లుగా, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక మేము చెప్పినట్లుగానే ఎన్నికల ప్రణాళికలో పొందుపరచినట్లుగా రాజకీయ అవినీతి ఉండకూడదనే ధోరణితో రాజకీయ జోక్యం లేకుండా అధికారులను జవాబుదారీ చేస్తూ, వారే పూర్తిబాధ్యత వహించేటట్లుగా వారికే బాధ్యత అప్పగించే పరిస్థితిని ఈనాడు తీసుకువచ్చాం. అవినీతి, అక్రమాలకి పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధిస్తామనే మాటను కూడా ఈ బిల్లులో పొందుపరచడం ఎంతో ముదావహమైన విషయం. గతంలో ఎక్కడా ఏ అధికారికి శిక్షలు విధించిన ఉదంతాలను మనం చూడలేదు. కాబట్టి, ఖాయిలా పడిన పరిశ్రమలను ఎన్నో చూశాము. అవి ఎవరి వలన ఇలా ఖాయిలా పడే పరిస్థితి, జవాబుదారీ లేని పరిస్థితి వచ్చింది. ఇప్పుడు మాత్రం నిర్దిష్టంగా రాజకీయజోక్యం ఉండడం లేదు కాబట్టి, అధికారులనే తప్పనిసరిగా బాధ్యత వహించేటట్లుగా, వారు జవాబుదారీ ఉండేటట్లుగా కఠినమైన చర్యలు తీసుకుంటామనే ఈ అంశాన్ని బిల్లులో పొందుపరచడం చాలా సంతోషదాయకమని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

పెద్దలు చెప్పినట్లుగా ప్రస్తుతం మనకు విద్యుత్తు సమస్య ఎక్కువగా ఉన్నది. ఒకవేళ పెద్ద పరిశ్రమలు వస్తే, వాటికి విద్యుత్తులో రాయితీలు ఇచ్చే ఉద్దేశ్యంతో ఈనాడు యూనిట్‌కు ఒక రూపాయి రాయితీ ఇచ్చే విధానాన్ని కూడా ఈ బిల్లులో పొందుపరడం వల్ల చాలామంది పారిశ్రామికవేత్తలకు ఎంతో ఉత్సాహం కలుగుతోంది. నేను ఈ మధ్య నాచారం వెళ్ళి చూస్తే, అక్కడ విద్యుత్ కొరత హాలిడేస్

ఎక్కువ ఏర్పడుతున్నాయని, దీనిని ఎలా అయినా సరిచేసి, విద్యుత్తును అందించాలని చిన్న పరిశ్రమల వారు చెపుతున్నారు. తదనుగుణంగానే యూనిట్‌కు ఒక రూపాయి రాయితీ ఇచ్చేట్లుగా, ఈ విధానంలో పొందుపరచడం ఎంతో ముదావహమైనది.

అంతేగాకుండా, చాలా పరిశ్రమలకు నీటి సదుపాయాలు ఎక్కువ ఉండడం లేదని అంటున్నారు. ఈరోజున నూతన ప్రభుత్వం వాటర్ గ్రిడ్‌ను ఏర్పాటు చేసి, అన్ని పరిశ్రమలకు నీటి సౌకర్యం కల్పిస్తున్నాము. ప్రతి ఇంటికీ కుళాయి తిప్పితే నీరు వచ్చే సౌకర్యం చేస్తున్నాం. ఎక్కడ వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేసినా, అదే సౌకర్యాన్ని 10 శాతం నీరు పరిశ్రమలకు వచ్చేటట్లుగా ఈ బిల్లులో పొందుపరచడం సరైన నిర్ణయమని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అలాగే పరిశ్రమలకు సంబంధించి విద్యుత్తు కొనుగోళ్ళలో ఎటువంటి ఆంక్షలు లేకుండా చేస్తున్నాము. గతంలో విద్యుత్తు కొనుగోలు చేసినప్పుడు పరిశ్రమలకు సంబంధించి ఎన్నో ఆంక్షలు ఉండేవి. ఇప్పుడు ఈ బిల్లులో ఎటువంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసేటట్లుగా, పరిశ్రమలను ప్రోత్సహించేటట్లుగా, ఆ విధానాన్ని ఇందులో పొందుపరచడం ఎంతో ముదావహమైన విషయమని సంతోషంగా మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ మార్పు చాలా విప్లవాత్మకమైనది. అసలు ప్రపంచంలో ఎవరూ ఊహించని రీతిగా, ప్రపంచంలో ఉన్న పారిశ్రామిక వేత్తలందరూ కూడా ఈ తెలంగాణా రాష్ట్రం ఎలా ఉంటుంది? ఈ రాష్ట్రం ఏర్పడినాక పరిశ్రమలు ఏ విధంగా ఉంటాయనే ఆలోచనతో ఉన్నారు. ఎందుకంటే, ఇక్కడ మౌలిక వనరులు ఉన్నాయి, వాటిని వినియోగించుకునేటట్లుగా ఈ పారిశ్రామిక విధానం వచ్చింది. ప్రపంచ ప్రజలందరూ కూడా టి.వి.లకు అతుక్కుపోయి చూస్తున్నారు. ఈ విధానం ఎలా ఉండబోతోందనే విషయాలు ప్రజలకు తెలియవలసినవసరం ఎంతైనా ఉన్నది. మా ప్రభుత్వం నభూతోనభవిష్యతి అనే రీతిగా ఈ నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెట్టింది కాబట్టి, ఈ రోజు మా మంత్రులందరూ హర్షించేటట్లుగా మా సభ్యులందరూ కూడా పార్టీలకు అతీతంగా సహకరిస్తామనే మాట చెపుతూ వచ్చారు. అందుకొరకే ఇన్ని రకాల రాయితీలు, ప్రోత్సాహకాలు ఇస్తున్న విధానం గురించి మీ ద్వారా నాలుగు మాటలు చెప్పదలచుకున్నాను. మేము ఎన్నో సంవత్సరాల నుంచి కడుపుకట్టుకుని పనిచేస్తున్నాం. అందుకొరకు ఈ విధానం గురించి ప్రజలకు తెలియచెప్పవలసిన బాధ్యత మాపైన ఉంటుంది.

ఈ విధానంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలు, మహిళల కొరకు ప్రోత్సాహకరంగా ఉండే రీతిగా మరియు అదనపు ప్యాకేజీలు ఇచ్చే విధానం గురించి అందరం హర్షిస్తున్నాం. 9 జిల్లాలలో పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేస్తున్నాము. ఎందుకంటే, మొత్తం 10 జిల్లాలలో హైదరాబాదు జిల్లా పూర్తి అయిపోయింది. మిగిలిన 9 జిల్లాలలో పరిశ్రమలకు అనుకూలంగా ఉన్న భూమిని నిర్ధారణ చేసి కేటాయించే పరిస్థితి వచ్చింది. అలాగే హైదరాబాదు నుంచి నాగపూర్ వరకు పారిశ్రామిక కారిడార్లను ఏర్పాటుచేస్తున్నాము. రైలు, రహదారుల సదుపాయాలు, వాటిని ఆధునీకరించేట్లుగా, పరిశ్రమలకు సులభతరంగా ఉండే రీతిగా ఈ పారిశ్రామిక విధానంలో పొందుపరచడం జరిగింది. నిజామాబాద్‌లో, ఆదిలాబాద్‌లో పరిశ్రమలను పెట్టదలచుకుంటే వాటికి ఎక్కడ నుంచైనా కనీసం రెండు గంటలలోపల నిర్ణీత ప్రాంతానికి చేరేటట్లుగా ఆ రహదారులను విస్తరించే కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు.

ప్రత్తి పండించే రైతులకు గిట్టుబాటుధర లేకపోవడం వల్ల, వాళ్ళు నానా అవస్థలు పడుతున్నారు. మన ప్రాంతంలోనే కాటన్‌కు సంబంధించిన పరిశ్రమలు ఏర్పడినట్లయితే, రైతులకు కూడా గిట్టుబాటు ధర వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి, అటువంటి పరిశ్రమలను నెలకొల్పడానికి అనువైన ప్రాంతాలను గుర్తించి, టెక్స్‌టైల్ రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రస్తుత విధానం ఎంతో సరైనదని తమ ద్వారా మనవిచేస్తున్నాను. తదనుగుణంగానే వరంగల్‌లో కూడా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేస్తున్నారు.

పారిశ్రామికవాడలలో చిన్న చిన్న పరిశ్రమలకు 40 శాతం వరకు భూమిని కేటాయించే విధానం ఉన్నది. గతంలో మనం భారీ పరిశ్రమలను చూశాం, వాటి వల్ల అనుబంధ పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందాయి. ఈనాడు మన నగరంలో బిహెచ్ఇఎల్ వల్ల పటాన్‌చెరువు, సంగారెడ్డి ప్రాంతాలు అభివృద్ధి చెందినట్లుగా గమనిస్తున్నాం. అలాగే, జహీరాబాద్‌లో ట్రాక్టర్ పరిశ్రమ రావడం వల్ల, ఆ ప్రాంతం అంతా పారిశ్రామికంగా అభివృద్ధి చెందే అవకాశం వచ్చింది. గతంలో ఏ జిల్లాకు వెళ్ళినా వనరులు, వసతులు ఉన్నాయి కాని, తదనుగుణంగా పారిశ్రామిక విధానం స్పష్టంగా లేకపోవడం వల్ల, పారిశ్రామికవేత్తలందరూ ఇక్కడకు రాలేకపోయారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఈ క్రొత్త విధానం వల్ల వారందరూ ఆకర్షితులై ఇక్కడ పరిశ్రమలను నెలకొల్పడానికి ఉత్సుకత చూపిస్తున్నారు. నిన్న రాత్రే నాకు ఒక ఎన్ఆర్ఐ ఫోన్ చేసి, ఈ పారిశ్రామిక విధానం చాలా బాగున్నదని, ఇంతవరకూ అమెరికా, జర్మనీ, జపాన్‌లో పెట్టుబడులు పెడుతూ వచ్చామని, ఇప్పుడు మాత్రం మా జన్మభూమికి, మాతృ భూమికి సేవచేసే అవకాశం వచ్చిందని, తెలంగాణా రాష్ట్రంలో పెట్టుబడులు పెడతామని అన్నారు. దానికనుగుణంగానే ఈనాడు తెలంగాణా రాష్ట్రంలో ఎన్ఆర్ఐలు అందరూ విచ్చేసి పెట్టుబడులు పెట్టి, మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసి బంగారు తెలంగాణా కాకుండా వజ్రాల తెలంగాణా అయ్యేట్లుగా ఈ నూతన పారిశ్రామిక విధానాన్ని

ఏర్పాటు చేయడం జరిగింది. ఆ విధంగా ఉండే రీతిగా రాయితీలు ఇస్తూ, ఈరకమైన సౌకర్యాలు కల్పిస్తున్నాం.

ప్రతి జిల్లా కేంద్రం నుంచి రాజధానికి రహదారులు, హైస్పీడు రైలు మార్గాలను అనుసంధానం చేసే కార్యక్రమాన్ని చేస్తున్నాం. వరంగల్ కేంద్రంగా కొన్ని పరిశ్రలను ఏర్పాటు చేయడం ద్వారా క్రొత్త ఫార్మాసిటీని నిర్మిస్తున్నాం. నల్గొండ జిల్లాలో ఫార్మా కంపెనీలను ఏర్పాటు చేయడం వల్ల అందులో వచ్చే వ్యర్థపదార్థాలు నీటిని కలుషితం చేయడం వల్ల, నీరు, భూమి, వ్యవసాయ పదార్థాలు కూడా కలుషితమయ్యే పరిస్థితి వచ్చింది. ఆ రకంగా జరగకుండా పకడ్బందీగా పరిశ్రమలను నెలకొల్పి, ప్రత్యేకమైన ఫార్మా సిటీని ఏర్పాటు చేస్తున్నాం.

**12.20 మ.** చిన్న తరహా పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వచ్చేవారికి, వారిని అభివృద్ధిలోకి తీసుకురావడానికి వారికి ఋణ సహాయం అవసరం. అ విధంగా లోన్ ఫెసిలిటీ గురించి ఇందులో పొందుపరచడం పట్ల మేమందరం గర్విస్తున్నాం అధ్యక్షా. అదే విధంగా ఖాయిలా పడిన పరిశ్రమల గురించి ఇందులో చెప్పడం, వాటికోసం ఒక ప్రత్యేకమైన నిధిని ఏర్పరచినట్లు ఇందులో పేర్కొనడం , అలాగే పారిశ్రామిక వాడలలో దొంగలనుంచి రక్షణ కల్పించేటట్లుగా , జాతీయ, అంతర్జాతీయ ప్రదర్శనలలో పాల్గొనేవారికి, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇచ్చినట్లయితే, వివిధ దేశాలయొక్క ఇన్‌పుట్స్‌ని గమనించి, ఆ మెకానిజంని ఇక్కడ పెట్టినట్లయితే, మనం కూడా ఎక్కువ ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుంది. ఎక్కువ వృద్ధిరేటు సాధించాలంటే ఇతర దేశాలలో ఉండే విధానాలను అనుసరించవలసి ఉంటుంది. కాబట్టి అటువంటి ప్రదర్శనలలో పాల్గొనాలనుకునేవారికి రాయితీలు కల్పించిన ఉదంతం ఉన్నది. అదేవిధంగా పది జిల్లాలలో మహిళల కోసం 1,2 పారిశ్రామికవాడలు నిర్మాణం చేస్తామని ఒక మాట చెప్పారు. ఇంతవరకు మహిళలకు ఎక్కడా ఇటువంటి ప్రోత్సాహం లభించలేదు. ఇక్కడ మాత్రం ఈ బిల్లులో స్పష్టంగా పొందుపరిచారు. అంతేకాకుండా, స్కిల్ డెవలప్‌మెంటు, అంటే మన దగ్గర ఉండేవారికి నాణ్యత లేదనే ఒక అపప్రద ఉంది. అలా జరగకుండా ఈవేళ ఎస్.సి. ఎస్.టి, మైనారిటీ వారు, పరిశ్రమలు పెట్టాలంటే, వారిలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి, వారికి సరైన శిక్షణను ఏర్పాటుచేసే సౌకర్యాన్ని ఈ విధానంలో ప్రతిపాదించడం జరిగింది అధ్యక్షా. వారికి స్కిల్ డెవలప్‌మెంటు ట్రైనింగు ఇచ్చి, తదనుగుణంగా వారిని ప్రోత్సహించే కార్యక్రమం ఇందులో పొందుపరిచాం. వారికి అవసరమైన ఆర్థిక సహాయం ఇస్తున్నాము. అదే విధంగా మన ప్రాంతంలో ఆదిలాబాద్ జిల్లాలో నిర్మల్, వరంగల్ జిల్లాలో పెంబర్తి, నల్గొండ జిల్లాలో పోచంపల్లి, మహబూబ్ నగర్ జిల్లాలో గద్వాల్, అక్కడ ఉండేటటువంటి హాండిక్రాఫ్ట్స్ ఈవేళ పూర్తిగా నిర్వీర్యమయ్యేటటువంటి పరిస్థితి వచ్చింది. ఆ కళాకారులని ప్రోత్సహించి, ఎన్నో రకాలుగా రాయితీలు కల్పించి, టి. హార్టికల్చర్ అనే మాట ఇందులో పొందుపరచడం ఎంతో సంతోషింపదగిన విషయం. ఎవరికైనా గాని, పన్నుల భారం పడకుండా, చట్టాలను సమీక్షించి, ఎక్కడైతే ప్రోత్సాహకరంగా లేదో, వాటిని కూడా సవరించాలి. దీనివలన ఈరోజు పరిశ్రమలన్నీ తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితి ఉంది. ప్రపంచంలో ఉండే పారిశ్రామికవేత్తలంతా తెలంగాణకు ఎప్పుడు పోదామా, ఆ రాష్ట్రాన్ని ఎప్పుడు అభివృద్ధి చేద్దామా అనే కాంక్షతో ఉన్నారు. పారిశ్రామికవాడలలో మురుగునీటి శుద్ధి యంత్రాలు, అంతర్గత వసౌలిక సదుపాయాలు ఏర్పాటుచేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. ఈ రోజు పెద్దపెద్ద కంపెనీలు బి.హెచ్.ఇ.ఎల్. ఇసిఐఎల్, హెచ్.సి.ఎల్. వంటి చోట్ల కార్మికులకు గృహవసతి లేదు. గృహ నిర్మాణాలు కూడా చేపట్టి, సరైన రీతిలో వారికి అందరికి హౌసింగ్ ఫెసిలిటి ఇచ్చేటట్లుగా ఇందులో పొందుపరచడం ఎంతో ముదావహమైన విషయం. ఈ బిల్లుకు సంపూర్ణంగా మద్దతు పలుకుతూ, ఎటువంటి సవరణలు లేకుండా, తక్షణమే దీనిని ఆమోదించి, అమలుచేయగలరని ఆశిస్తున్నాను.

డా.కె.నాగేశ్వర్: (పట్టభద్రుల నియోజక వర్గం) అధ్యక్షా, తెలంగాణ పారిశ్రామికీకరణకు ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆహ్వానిస్తున్నాను. అదే సమయంలో కొన్ని సూచనలు చేయమని చెప్పారు ఈ విధానంలో మంచి అంశాలను శ్రీ సుధాకర్ రెడ్డి గారు ఆల్‌రెడీ చెప్పారు. మీరు కొత్తగా పరిశ్రమలను పెడతాం, కొత్తగా పెట్టుబడులను ఆకర్షిస్తాం అని చెప్పారు. సంతోషం. ఎందుకంటే భారతదేశ ఆర్థికాభివృద్ధి పేట్రన్‌ను విశ్లేషిస్తే, ఇండియాలో ఉన్న ఎకనామిక్ గ్రోత్‌లో ఉన్న స్ట్రక్చరల్ ఇంబాలెన్సెస్‌ను పరిశీలిస్తే, సర్వీసెస్ సెక్టారు మాత్రమే అభివృద్ధి వ్యవసాయము మరియు పరిశ్రమల రంగాలు బలహీనంగా ఉండడం వలన, భారతదేశ ఆర్థికాభివృద్ధి ఫలాలు ప్రజలందరికి దక్కడం లేదు. మనకు భారతదేశంలో ఇప్పటికి కూడా మొత్తం జి.డి.పిలో 15 శాతం మాత్రమే మాన్యుఫాక్చర్ సెక్టార్ నుంచి వస్తోంది. అదే చైనాలో 34 శాతం, థాయ్‌లాండ్‌లో 54 శాతం వస్తోంది. అందువల్లే ఈ ఎకనామిక్ ఇంబాలెన్సెస్‌ను సరిచేయడానికి పరిశ్రమలను ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. పరిశ్రమలు రాకుండా ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదు. అయితే కొత్త పరిశ్రమలను ప్రోత్సహించే ముందు ఇప్పుడున్న పరిశ్రమల సంగతి ఏమిటి, దెబ్బతిన్న పరిశ్రమలకు ఉదాహరణకు ఆజంజాహి మిల్సు, డిబిఆర్ మిల్స్ ఇలా అనేక పరిశ్రమలు దెబ్బతిన్నాయి. ఇలాంటి వాటిని పునరుద్ధరించడానికి ఉన్న అవకాశాలు ఏమిటి? వీటిని రివైవ్ చేయడం

కూడా ఇండస్ట్రియల్ పాలసీలో ఒక ప్రధాన అంశంగా తీసుకోవాలి. ఉదాహరణకు వరంగల్ జిల్లా, కమలాపూర్‌లో ఏ.పి. రేయాన్స్ అనే ఫ్యాక్టరీ ఉంది. ఇక్కడ ఉడ్ పల్ప్‌ను తయారుచేస్తారు. దీనిని గ్రాసిమ్ ఇండస్ట్రీవారు కొనుక్కుంటారు. దాన్నుంచి దారం తీసి, గ్వాలియర్ సూటింగ్సులో వాడుతారు. కేంద్రప్రభుత్వం ఈ ఉడ్ పల్ప్‌ను దిగుమతి చేసుకోడానికి అనుమతిస్తూ, సుంకాలన్నిటిని తగ్గించింది. దాంతో గ్రాసిమ్ ఇండస్ట్రీ మన కమలాపూర్‌లో ఉన్న ఇండస్ట్రీ నుంచి కాకుండా, విదేశాలనుంచి దిగుమతి చేసుకోవడం మొదలుపెట్టడంతో, ఇవ్వాళ ఆ రేయాన్స్ పరిశ్రమ ఇప్పటికే మూతపడింది. దాదాపు 1800 మంది కార్మికులు జీవనాధారం కోల్పోయారు. కమలాపూర్‌లో 8,500 మంది ఉన్నారు. వాళ్లంతా ఇందిరాపార్కుకి వచ్చి దర్నా చేయడం జరిగింది. నేను కూడా అందులో పాల్గొన్నాను. వారి గోడు వినిపించుకునే వాడే లేడు. మనం కొత్తగా పరిశ్రమలు పెట్టాలనే తాపత్రయము, ప్రయత్నాన్ని ఆహ్వానిస్తూనే, మరి ఇప్పటికే ఉన్న పరిశ్రమలని ఎందుకు కాపాడుకోలేం అని ఆలోచించాలి. ఆ ప్లాంటుకి నేను వెళ్లాను. ఒక చిన్న మాడిఫికేషను చేస్తే, అది పేపర్ ప్లాంటుగా మారిపోతుంది. కాపర్ గ్రూప్ చిన్న గ్రూప్ ఏమీకాదు, దివాళా తీసినది కాదు. వారిని పిలిపించి మాట్లాడండి. భద్రాచలం పేపర్‌బోర్డు వాళ్లు పేపర్ ప్లాంటు పెడతామంటున్నారు. పోని వాళ్లకన్నా దీనిని అప్పగించండి. ఈ ఉన్న పరిశ్రమకాస్తా మూతపడితే, వరంగల్‌లో పరిశ్రమే ఉండదు. ఉన్న ఆజంజాహి మూతపడింది. మీరు టెక్స్‌టైల్ పార్కులు కొత్తగా పెడతామంటున్నారు. ఆహ్వానిస్తున్నాను, మరి ఉన్న టెక్స్‌టైల్ పరిశ్రమ మూతపడితే, దీనిసంగతి ఏమిటి, నేను ఒక్క ఉదాహరణే చెప్పాను. ఇలాంటివి అనేకం ఉన్నాయి. మన గద్వాల ఒకప్పుడు ఎంతో పేరున్నది. ఈ రోజు అక్కడి పరిస్దితి ఏమిటి? గద్వాల నుంచి నారాయణ్‌ఖేడ్ వరకు బ్రహ్మాండమయిన టెక్స్‌టైల్ పరిశ్రమలున్నాయి. అందుకని, రివైవల్ ఆఫ్ గద్వాల్ , అంటే గద్వాలకు ఆ గ్లోరీని తీసుకువస్తాం, గద్వాలకు పునర్వైభవం తీసుకువస్తాం అని తెలంగాణ ప్రభుత్వం ఒక ప్రత్యేకమయిన కార్యక్రమం చేపట్టాలి ఎందుకంటే తెలంగాణకు తలమానికం వంటిది గద్వాల. దాన్ని ఆలోచించాలి అధ్యక్షా, కంచి చీరెలు, బెనారస్ చీరెలు, అలాగే గద్వాల్ చీరలు అంటారు. మరి అటువంటి దానిని పునరుద్ధరించుకోవలసిన అవసరం ఉంది. ఇది పారిశ్రామికీకరణకే కాదు, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని పునరుద్ధరించుకున్నట్లు అవుతుంది ఆలోచించమని అడుగుతున్నా, మీకు నిర్మల్ బొమ్మల గురించి తెలుసు. అవి ప్రపంచ ప్రఖ్యాతి గాంచినవి. ఆ కళాకారులని నేను ఇంటర్వ్యూ కూడా చేశాను.అప్పుడు వారిని అడిగాను, మీ సమస్య ఏమిటని. వారొక ప్రత్యేకమయిన కలపను ముడిపదార్థంగా వాడుతారు. అది ఆదిలాబాద్ ప్రాంత అడవులలోనే దొరుకుతుంది. అది ఇతరత్రా దేనికి పనికిరాదు. అగ్గిపెడితే బూడిద అయిపోతుంది. టేకు మీద ఎన్ని ఆంక్షలు ఉన్నాయో, దీనిమీద అన్నిరకాల ఆంక్షలు ఉన్నాయి. వారు కోరేదేమంటే ఈ కలపను సరి అయిన సమయానికి ఇప్పించగలిగితే, మేము రా మెటీరియల్ తయారుచేసుకుంటాం. ఇప్పటివరకు దానిగురించి ఆలోచించినవారే లేరు. నిర్మల్‌లో ఒకప్పుడు ఎంతమంది పనిచేసేవారు, ఇప్పుడు ఎంతమంది ఉన్నారో చూస్తే అక్కడి పరిస్థితి తెలుస్తుంది అక్కడి కార్మికులకు ఉపాధిహామీ కూలీలకు వచ్చినంత వేతనం కూడా రాదు. ఇంతకన్నా అన్యాయం ఉందా? మంత్రిగారు ఒక మంచి మాట చెప్పారు. మేము కనీస వేతనాలకు కూడా హామీ ఇస్తాం అని. ఆ రకంగా పారిశ్రామికవిధానం రూపొందించినందుకు మీకు అభినందనలు. కాని మన రాష్ట్రప్రభుత్వ వాటా ఉన్న సింగరేణి కాలరీస్‌లో కూడా కనీస వేతనాలు అమలు కావడం లేదు. అక్కడ ఇరవైవేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. వారికి పన్నెండు వేల రూపాయలు వేతనం రావలసి ఉండగా, ఆరువేల రూపాయలకు పనిచేస్తున్నారు. కోల్ ఇండియాతో ఒప్పందం జరిగింది, ఆల్ ఇండియా అగ్రిమెంటు కూడా జరిగింది. మరి రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం ఉన్న సింగరేణి కాలరీస్‌లో కనీస వేతనాలు అమలు కానప్పుడు కొత్తగా వచ్చేటటువంటి ప్రయివేటు పరిశ్రమల్లో మనం ఎలా అమలుచేయిస్తాము?

(గౌరవ డిప్యూటీ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు.)

మన హైదరాబాదులోని పాతబస్తీలో పరిశ్రమలున్నాయి. అక్కడ అసలు ఏ కార్మిక చట్టాలు అమలుకావు. 16 గంటలపాటు ప్రతిరోజూ పనిచేయించుకుంటారు. బీహారు రాష్ట్రం నుంచి కార్మికులను తెచ్చుకుంటారు. మీరు మహబూబ్‌నగర్‌కు వెళితే ఇటువంటివారు ఎంతోమంది కనపడతారు. వీరందరితో మనం గొడ్డుచాకిరీ చేయించుకుంటూ కనీస వేతనాలు అమలుచేయడం లేదు. సింగరేణి కాలరీస్‌లో కాంట్రాక్టు కార్మికులకు బోనస్ కూడా లేదు. ఆల్ ఇండియా బోనస్ అగ్రిమెంటు ప్రకారంకానీ, ఆల్ ఇండియా బోనస్ యాక్ట్ అమెండెడ్ యాక్ట్ ప్రకారం కానీ వాళ్లకు బోనస్ రావాలి. వారికి కనీస వేతనాలు ఇవ్వమని సింగరేణి కాలరీస్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టరు ఆ అగ్రిమెంట్‌పై సంతకం పెట్టారు. దానిని మనం అమలుచేయడం లేదు. అందువల్ల దీనిని మీరు ఎలా అమలుచేస్తారో చెప్పండి.

ఇక మూడవ అంశం స్కిల్ డెవలప్‌మెంట్. దీనిని మీరు ఎలా అమలు చేస్తారో తెలియదు. ఆరు నెలల నుంచి వింటున్నాను అధ్యక్షా. చాలా అద్భుతమైన మిషన్. అద్భుతంగా కె.జి. టు పిజి వస్తుందా, మాక్కూడా చెప్పండి మీరు ఏం చేస్తారో. మేం కూడా అందులో భాగస్వాములమవుతాం, సభలోనే కాదు, సభ బయట కూడా

కొలాబరేట్ అవుతాం. ఒక కంపల్సరీ ట్రైనింగ్ అండ్ అప్రంటీస్ షిప్ చట్టం తీసుకురండి. మన ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రాజెక్టు రిపోర్టులు చేసుకోవాలంటే అవకాశాలు లేక, అమీర్‌పేటలో ప్రాజెక్టు మాన్యుఫ్యాక్చర్ ఉంది. చాలామంది ఇంజనీరింగ్ విద్యార్థులు అక్కడే తయారు చేయించుకుంటారు. ఎందుకీ సరిస్థితి? అందువల్ల కంపల్సరీ ట్రైనింగ్ అండ్ అప్రంటీస్‌షిప్ స్కిల్ ట్రైనింగ్ అనే ఒక చట్టాన్ని తీసుకురండి. ప్రతి ప్రభుత్వ, ప్రైవేటురంగ పరిశ్రమ కంపల్సరీగా, చట్టరీత్యా కొంతమందికి శిక్షణ ఇచ్చే విధంగా చట్టం తేవాలి. అది సింగరేణి కాలరీస్ అయినా, లేదా హోటల్ మారియట్ అయినా, కంపల్సరీగా శిక్షణఇవ్వాలి. ఈ రకమైన చట్టం ఒకటి తీసుకవస్తే అది విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది. సరైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకుండా ఎర్ర తివాచీలు పరిస్తే దానిపైన ఎవరూ నడచిరారు. విద్యుత్తు కొరత ఉండి, ఒకవైపు పవర్ హాలిడేస్ ఉన్నప్పుడు, ఎర్ర కార్పెటు కాదు, సప్త రంగుల తివాచీలు పరిచినా ఎవరూ ముందుకు రారు. పవర్ క్రైసిస్‌ను ఎలా ఎదుర్కొంటారు? కనెక్టివిటీకి సంబంధించి మీకు ఒక ఉదాహరణ చెబుతాను. పెద్దపల్లి నుంచి నిజామాబాద్ ప్రాంతమంతా సున్నపురాయి ఉన్న ప్రాంతం. పెద్దపల్లి నుంచి నిజామాబాద్ రైల్వేలైను పనులు ప్రారంభించి ఎంత కాలం అయింది? ఆ పనులు ఇప్పటికీ పూర్తికాలేదు. సచివాలయంలో రైల్వేపనులను పర్యవేక్షించడానికి ఒక విభాగముందా అని తెలుసుకోవడానికి నేను రైల్వే బడ్జెట్ సమయంలో సచివాలయానికి వెళ్లడం జరిగింది. రవాణాశాఖలో దానికోసం ఒక టేబుల్ మరియు కుర్చీని పెట్టుకుని ఒక జూనియర్ అసిస్టెంట్ ఉన్నాడు. తెలంగాణలో మనం రైల్వేలను ఏవిధంగా అభివృద్ధి చేసుకుంటాము? ఈ ప్రభుత్వాన్ని నేను తప్పుపట్టడంలేదు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇదే పరిస్థితి ఉంది. అందువల్ల, తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రైల్వేల కొరకు ఒక ప్రత్యేక విభాగాన్ని పెట్టండి. ఎందుకంటే, కనెక్టివిటీ లేకుండా ఇండస్ట్రియలైజేషన్ సాధ్యం కాదు. ఈ విషయం మనందరికీ తెలిసిందే. ముడిసరకుల సరఫరా విషయంలో సెక్యూరిటీ ఉండాలి. ఈనాడు శంకరపల్లిలో విద్యుత్ పరిశ్రమ ఎందుకు ఆగిపోయింది? గ్యాస్ లేక ఆగిపోయింది. మొన్ననే గుజరాత్ రాష్ట్రం గురించి సభ్యులు చెప్పారు. గుజరాత్ ఇండస్ట్రియలైజేషన్‌కు కీలకం బాంబే హై, మీరు బాంబే హై ముందు చూసి ఆ తరువాత గుజరాత్ రాష్ట్రాన్ని పోల్చిచూడండి. గుజరాత్‌లో ఏమీ లేదు. అందువల్ల మీరు ఈ ముడిసరకుల సెక్యూరిటీని ఎలా ఎన్ష్యూర్ చేస్తారు? మంత్రిగారు చెప్పింది నిజం, తెలంగాణలో అనేక రకాల ఖనిజాలున్నాయి. వాటిని ఏ రకంగా మీరిస్తారు? నేడు industrial pattern ప్రపంచంలో మారిపోతోంది. ఒకప్పుడు ఒక ప్రొడక్టు ప్రపంచంలో పూర్తిగా ఒకేచోట తయారయ్యేది. ఇప్పుడు అలాకాకుండా ఆ ప్రొడక్టు ప్రాసెస్‌లో ఉన్న వివిధ విభాగాలు competitive advantage ఆధారంగా తయారవుతున్నాయి. జపాన్‌లో డిజైన్ పనులు జరుగుతాయి, భారతదేశంలో మాన్యుఫాక్చర్ అవుతుంది, మరోచోట అసెంబుల్ అవుతుంది. మనం కూడా ఈ గ్లోబల్‌వాల్యూ చెయిన్స్‌ను ఐడెంటిఫై చేసి తెలంగాణ పరిశ్రమలకు కూడా ఈ గ్లోబల్‌వాల్యూ చెయిన్‌లో భాగం అయ్యేటట్లు చేయాలి. దానిలో భాగం కావడానికి ఏ ప్రయత్నం చేస్తామనేది కూడా మనం ఆలోచించాలి. ఈ విధానంలో మీరు “ఇంక్యుబేట్, ఇన్నోవేట్” అని అన్నారు. చాలా అప్రిషియబుల్. కానీ, ఇంక్యుబేట్, ఇన్నోవేట్ ఎలా జరుగుతుంది? ఐ.టి. పరిశ్రమ మొదట్లో వచ్చినపుడు మీరు గమనించండి. మంత్రిగారికి నాకన్నా ఎక్కువ అనుభవం ఉంది. ఈ స్టార్టప్ కంపెనీలకు సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్కులను ఏర్పాటుచేసి అక్కడ అన్ని రకాల సదుపాయాలను కల్పించాలి. తరువాత పెద్ద పెద్ద కంపెనీలు వచ్చాయి. ఈ స్టార్టప్ కంపెనీలను ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పటికైనా మీరు స్టార్టప్ కంపెనీలకు ఏ రకమైనటువంటి ప్రోత్సాహాన్ని ఇస్తారో ఆలోచించండి. పరిశ్రమలు రావడమే కాదు, రూ. 1 లక్షతో కారు తయారీ చేయడం కంటే రూ. 2 వేలు పెట్టి ల్యాప్‌టాప్ తయారుచేస్తే ఈ దేశానికి ఎంతో ఉపయోగం. అందువల్ల రూ. 20 లక్షల బెంజికారు తయారుచేయడం కన్నా రూ. 500ల సైకిల్ తయారుచేస్తే ఈ దేశం బాగుపడుతుంది. అందువల్ల మీరు social entrepreneurshipను ప్రోత్సహించండి. అంటే, సమాజానికి ఉపయోగమయ్యేటటువంటి వస్తువులు మరియు సేవలు అవసరం, ఒక తత్వవేత్త, “Economy should produce the objects for the subject but not the subject for the object” అని అంటారు. అంటే, మానవులకు అవసరమైన వస్తువులను తయారుచేయవలసింది పోయి వస్తువులకు అవసరమైన మానవులను మనం తయారుచేసుకుంటున్నాము. అందువల్ల మీరు తెలంగాణ పారిశ్రామిక విధానంలో అయినా ప్రతి పరిశ్రమను ఆహ్వానించడమే కాకుండా సమాజానికి ఉపయోగపడే social entrepreneurship ను ప్రోత్సహించగలిగితే, దాని వల్ల positive externalities ఉంటాయి. ఆ పాజిటివ్ ఎక్స్‌టెర్నాలిటీస్ సమాజ హితానికి ఉపయోగపడతాయి. కార్పోరేట్‌సోషల్‌రెస్పాన్సిబులిటీ చట్టం నేడుంది. దాని కింద 2 శాతం ఖచ్చితంగా వారు ఖర్చు చేయాలి. దానిని స్కిల్ డెవలప్‌మెంటుకు లింక్ చేయండి. ఇదివరకు కూడా మంత్రిగారు ఆ విధంగా చేస్తామని చెప్పారు. దానికి ఒక కాంప్రహెన్సివ్ ప్లాన్‌ను ఆలోచించండి. మనం తెలంగాణలో ఉన్న నైపుణ్యాన్ని పెంచకుండా తెలంగాణ బిడ్డల శక్తిసామర్థ్యాలు పెంచకుండా open economy లో వచ్చే పరిశ్రమలు తెలంగాణ బిడ్డల ఉపాధిని పెంచలేవు.

12.40 ప. We can not prevent. మంత్రిగారు చాలా నిజాయి తీగా ఇదే సభలో ఒప్పుకున్నారు. ఐటిఐఆర్ లో తెలంగాణా వాళ్లకి రిజర్వేషన్ కల్పించడం సాధ్యం కాదని అన్నారు. నిజమే, మనం రాజకీయ కారణాల రీత్యా రిజర్వేషన్ కావాలని అడగవచ్చు, కానీ ఆచరణలో సాధ్యం కాదు, ఎందుకంటే ఓపెన్ ఎకానమీ యాక్సెప్ట్ చేయదు. కాబట్టి ఓపెన్ ఎకానమీలో తెలంగాణ బిడ్డలకి ఆ రకమైన శక్తి సామర్థ్యాలను కల్పించడానికి ఒక మ్యాసివ్ మిషన్ ప్లాన్ చేయాలి. పరిశ్రమలు వస్తున్నాయంటే ప్రజలు ఆనందపడి స్వాగతం పలకాలి కాని ప్రజలు వణికిపోతున్నారు.మొన్న మహబూబ్‌నగర్ జిల్లా, తలకొండపల్లిలో ఫార్మా పరిశ్రమ పెడుతున్నారంటే పెద్ద ఎత్తున ఘర్షణ జరిగింది. ఖచ్చితంగా effluent treatmen చేస్తామని ఈ పాలసీ మీద మాట్లాడుతూ మంత్రిగారు చెప్పారు. ఈ ప్రభుత్వ ఉద్దేశ్యం ఆచరణలో జరుగుతుందనే విశ్వాసం ప్రజల్లో రావాలంటే ఇప్పటికే తెలంగాణాలో ఉన్న కాలుష్య పరిశ్రమల సంగతి తేల్చండి. అప్పుడు ప్రజలు నమ్ముతారు. పటాన్‌చెరువులో ఇతర చోట్లా పరిశ్రమలున్నాయి. వాటిల్లో కాలుష్యాన్ని నివారించే ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన చేపట్టండి. అప్పుడు ప్రజలు స్వాగతం పలుకుతూ పరిశ్రమలకి భూములు ఇస్తారు. పటాన్‌చెరువులో పరిశ్రమలు వచ్చాయి, మంచినీరు లేకుండా పోయింది. ప్రపంచంలో ఎక్కడైనా ఆత్మహత్య చేసుకోవాలంటే స్లీపింగ్ పిల్స్ ఉంటాయి, కానీ హైదరాబాదులో భోలక్‌పూర్‌లో మంచినీళ్లు తాగితే సరిపోతుంది. మనం ఎందుకు ఈ పరిస్థితి తెచ్చుకోవాలి? హైదరాబాదు నగరానికి ఈ ఖ్యాతి వచ్చిందంటే కేవలం ఐ.టి వల్లే రాలేదు. ఐ.టి కంటే ముందు బిహెచ్ఇయల్, హెచ్‌యంటి, హెచ్‌సియల్, డిఆర్‌డిఓ, ఇసిఐయల్ వంటి ప్రభుత్వరంగ సంస్థలున్నాయి. హెచ్‌యంటి వాచెస్ ఒకప్పుడు జపాన్ వాచ్‌లను గడగడలాడించింది. ఈరోజు లిబరలైజేషన్ పేరిట అలాంటి ప్రతిష్టాత్మకమైన పరిశ్రమలను మనం దెబ్బతీస్తున్నాం . ఎద్దుమైలారంలో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉంది. అక్కడ యుద్ధ పరికరాలు కాకుండా సబ్బులు తయారుచేసే పరిస్థితి వచ్చినందుకు, మనం సిగ్గుపడాలి. అందువల్ల ప్రభుత్వ రంగ సంస్థలను రివైజ్ చేయగలిగితే చాలు, అలాగని ప్రతి ప్రభుత్వ రంగసంస్థని భుజాన మేసుకోమని చెప్పడం లేదు. ఇవి రావడం వల్ల యాన్సిలరీ పరిశ్రమలు వస్తాయి. ఇసిఐయల్ లేకుండా కుషాయిగూడ అభివృద్ధి కాలేదు, బిహెచ్ఇయల్ లేకుండా రామచంద్రాపురం అభివృద్ధి కాలేదు. వీటిని రివైజ్ చేయడానికి మీరేమి చేస్తారు? కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడండి. ప్రతిష్టాత్మకమైన ఈ ప్రభుత్వ రంగ పరిశ్రమలను నిలబెట్టుకోకపోతే తెలంగాణా పారిశ్రామికీకరణకి మనం బాటలు వేయలేము. మనం మిక్స్‌డ్ ఎకానమీలో ప్రైవేటు పరిశ్రమలను ఆహ్వానించాలి, ఎంకరేజ్ చేయాలి. అదే సమయంలో బలమైన, సమర్థవంతమైన ప్రభుత్వ రంగ పరిశ్రమలను కూడా కాపాడాలి. కార్మిక చట్టాలను కూడా సవరిస్తామని మంత్రిగారు అన్నారు. వాటిని సవరించేటపుడు జాగ్రత్తలు తీసుకోవాలి. ఇది 12th Five Year Plan Approach Paper, దీంట్లో మ్యాన్యుఫ్యాక్చరింగ్ అనే చాప్టర్ ఉంది . ఇదెవరో తయారు చేసింది కాదు, భారతదేశంలో ఆర్థిక సంస్కరణలకు అత్యంత మద్దతుదారుడు మాంటెక్‌సింగ్ అహ్లూవాలియా ప్లానింగ్ కమీషన్‌కు డెప్యూటీ ఛైర్మన్‌గా ఉన్నపుడు తయారైంది. అందులో ఈ fairness of labour, security of labour గురించి ప్రస్తావించారు. Special Economic Zones - Special Exploitation Zones కాకుండా జాగ్రత్త పడాలి. మేడ్చల్‌లో ఉన్న Apparel park లో కార్మికులకు నెలకి మూడు వేల రూపాయలు కూడా ఇవ్వడం లేదు. నేను శాసన మండలి సభ్యునిగా చూద్దామని వెళితే నన్ను ఎలౌ చేయలేదు. కార్మిక చట్టాలు సవరించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. యస్, ఈరోజు పరిశ్రమలు రావాలి, వస్తేనే ఉపాధి దొరుకుతుంది. కానీ అదే సమయంలో పరిశ్రమలు, ఉపాధి పేరిట పూర్తిగా free for all అనే పరిస్థితి తీసుకరాకండి. ఎందుకంటే unregulated గా, unbriddled గా ఉంటే చాలా ప్రమాదకరం అవుతుంది. Free labour regime - fairness labour regime మధ్య బ్యాలెన్స్ చేయాలి. మన లాంటి దేశాలలో ప్రత్యామ్నాయ ఉపాధి లేదు. బలమైన సామాజికాభివృద్ధి వ్యవస్థలు లేవు. అందువల్ల ఈ జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నాను. పారిశ్రామికీకరణ కోసం ప్రభుత్వం చేసే ప్రతి ప్రయత్నాన్ని ఖచ్చితంగా ఆహ్వానిస్తాం, అభినందిస్తామని మరొకసారి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహ్మద్ షబ్బీర్ అలీ : (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, ఈరోజు పంచాయతీ రాజ్ మినిస్టర్ గారు సభలో New Industrial Policy for framework for State of Telangana బిల్లుని ప్రవేశపెట్టారు. చాలా కష్టపడి స్క్రిప్ట్ తయారుచేశారు. సినిమా సక్సెస్ కావాలంటే మంచి స్క్రిప్ట్ కావాలి. ఇక్కడ స్క్రిప్ట్ మాత్రం బ్రహ్మాండంగా తయారుచేశారు. దాని ప్రజెంటేషన్ కూడా బ్రహ్మాండంగా చేశారు. అయితే ప్రజెంటేషన్ చేసే సమయంలో lakhs of questions నా మైండులో వచ్చాయి. మాటి మాటికి గుజరాత్ రాష్ట్రాన్ని ఉదహరిస్తున్నారు. వాటర్ గ్రిడ్ అంటే గుజరాత్ అంటున్నారు, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కావాలంటే గుజరాత్ మోడల్ అంటున్నారు. గుజరాతు గురించి చెప్పాలంటే – ఈ రోజే కాదు గత 200, 300 సంవత్సరాల నుం ఆఫ్రికాలో గానీ, అమెరికాలో గానీ విదేశాలలో ఎక్కువగా గుజరాతీలు ఉంటారు. వాళ్ల వృత్తి బిజినెస్ అండ్ ట్రేడింగ్. మన వృత్తి అగ్రికల్చర్. We are agriculture based State. వాళ్లకి మనకీ పూర్తిగా తేడా ఉంది.

صدیوں سے، کئی سو سال سے ان کی اور ہمارے تاریخ میں فرق ہے، traders، businessmen ہیں، خود مودی صاحب نے امریکہ میں کہا کہ گجراتی کمیونٹی ایک trading based community ہے، ہماری جو commmunity ہے وہ agricultural based community ہے، اس کو دھیان میں رکھ کر پالیسی بنائیے۔ آج آپ نے کہا، میں لمبی تقریر کئے بغیر کچھ points بتانا چاہ رہا ہوں۔ بیس لاکھ ایکڑ زمین ہماری تلنگانہ کی زمین، ہمارے کسان کی زمین، تلنگانہ کے لوگوں کی زمین لے کر آپ کس کو دینا چاہ رہے ہیں؟ ابھی آپ کہہ رہے ہیں کہ شمس آباد ایرپورٹ سے red carpet چیف منسٹر صاحب کے گھر کو لے کر جا رہے ہیں۔ بہت اچھی بات ہے۔ شمس آباد ایرپورٹ کو تلنگانہ والے تو نہیں آئیں گے، کیونکہ تلنگانہ کے دس اضلاع کسی کو بھی ایرپورٹ کی ضرورت نہیں ہے، سب سو کلومیٹر پر ہیں۔ وہ لوگ کار میں، موٹر میں، موٹر سیکل پر آئیں گے۔ جب شمس آباد ایرپورٹ سے راجیو گاندھی ایرپورٹ کو آئے گا، وہ تو ودیشی ہوگا یا پھر بھارتی ہوتی یا پھر سیما آندھراوالا ہوگا۔ تو کیا یہ بیس لاکھ زمین، ہمارے بزرگوں کی زمین، ہمارے تلنگانہ کے نوجوانوں کی زمین اسی طرح بانٹ دیں گے؟ Industry کے نام پر ان کو دیں گے؟ اس کے لئے میں آپ کو ایک suggestion دے رہا ہوں، آپ یہ suggestion لے لو۔

శ్రీ కె.టి. రామారావు: అధ్యక్షా, గౌరవనీయులు పెద్దలు షబ్బీర్ అలీగారు చాలా కాలం మంత్రిగా కూడా పని చేశారు. ప్రభుత్వాలు, వ్యక్తులు తాత్కాలికం . మొన్న మీరు మంత్రిగా చేశారు, ఈరోజు నేను మంత్రిని కావచ్చు, వ్యక్తులు ఎవ్వరూ శాశ్వతం కాదు, ప్రభుత్వాలు కూడా తాత్కాలికం . ఈరోజు అధికారంలో ఒకరుండవచ్చు, రేపు మరొకరుండవచ్చు. కానీ రాష్ట్ర ప్రగతి, రాష్ట్ర భావి తరాలకు సంబంధించిన ప్రయోజనాల గురించి మాట్లాడేటప్పుడు మనం రాజకీయ కోణంలో మాట్లాడడమంటే మనల్ని మనమే తక్కువ చేసుకోవడమే, ఇది సభకి, మనకి, రాష్ట్రానికి మంచిది కాదు. 22లక్షల ఎకరాలుందని అంటున్నారు. First of all నేను 22లక్షలుందని చెప్పలేదు. మొత్తంగా రాష్ట్రంలో ప్రభుత్వ భూముల లెక్కలు తీస్తే 30లక్షల ఎకరాల పైన ఉంది, కానీ అందులో పరిశ్రమలకి అనుకూలంగా ఉన్న 2.35లక్షల ఎకరాలను మేము గుర్తించామని చెప్పాం. శంషాబాదు నుంచి వచ్చే వారికి రెడ్‌కార్పెట్ వేసి పిలుస్తామంటే కామారెడ్డి నుంచి వచ్చే వాళ్లను ప్రక్కన పెడతామని కాదు. నిజామాబాదు, కరీంనగర్, మహబూబ్‌నగర్, మెదక్ ఎక్కడి నుంచి వచ్చినా, తెలంగాణాలోని పది జిల్లాలలో నుంచి ఎవరు వచ్చినా వారందరికీ అవే నియమాలు, నిబంధనలు వర్తిస్తాయి. ఈరోజు rapid industrialization చేసే కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆహ్వానించాలి. మన ప్రక్క రాష్ట్ర ముఖ్యమంత్రి పెట్టుబడుల కోసం జపానులో తిరుగుతున్నారు. మన ప్రధానమంత్రి గారు ఆస్ట్రేలియా, యూరోప్, యుకె, యుయస్ఏ లలో తిరుగుతున్నారు.దేశంలో అన్ని రకాలుగా ఒకరికొకరు పోటీ పడుతున్నారు. మీరు మంత్రిగా ఉన్నపుడు విదేశీ పర్యటనలకు వెళ్లి పెట్టుబడులను ఆహ్వానించలేదా? ఇక్కడ పెట్టుబడుల సదస్సులను పెట్టలేదా? Investors Summi ని ఏర్పాటు చేయలేదా? ఇంకా చెప్పాలంటే చాలా చెప్పవచ్చు. ఎవరికి ఏవిధంగా భూములు కేటాయించారు, ఏఏ మాజీ మంత్రులు కేసుల్లో ఇరుక్కున్నారు, ఎవరు జైలుకి పోయారు? సార్, వారి హయాంలో అధికారులు కూడా జైలుకు పోయే దుస్థితి కల్పించారు. ఇవన్నీ చెప్పాలంటే చాలా చెప్పవచ్చు. ఈ బిల్లుకి సంబంధించి కొన్ని ముఖ్యమైన గుణాత్మకమైన మార్పులతో తీసుకొచ్చాం . లేదు రాజకీయంగా చర్చ చేద్దాం, ఇది చర్చ కాదు, రచ్చ చేద్దామంటే మాకేమీ అభ్యంతరం లేదు. కేవలం బయటి నుంచి వచ్చిన వారికే మన భూములను సంతర్పణ చేస్తున్నారు, అడ్డంగా కేటాయిస్తున్నారన్నది కాదు, ఇది ఖచ్చితంగా మా విధానం కాదు. నీళ్ల కేటాయింపైనా, భూమి కేటాయింపైనా ఒక పాలసీ ఉంటుంది, ఆ పాలసీ చట్టంలో క్లియర్‌గా ఉంది. వాళ్లు రాగానే వేలకు వేల ఎకరాలు సంతర్పణ చేయడానికి ఎవ్వరూ సిద్ధంగా లేరు. ఇది వరకు ప్రభుత్వాలున్నపుడు చాలా జరిగింది. మాజీ మంత్రులు ఇంకా సిబిఐ కేసుల్లో ఉన్నారు. ఐఏయస్ అధికారులు ఇంకా కేసులు ఎదుర్కొంటున్నారు. అదంతా వాళ్ల (కాంగ్రెస్) హయాములో జరిగింది. అవినీతి రహిత పాలన అందించడానికి, పూర్తి స్థాయిలో పారదర్శకతతో చేయడానికి 15రోజుల్లో పర్మిషన్స్ ఇస్తామని వీళ్లు చెప్పారా ఎన్నడైనా? ఈరోజు మేము గర్వంగా చెబుతున్నాం, 15రోజుల్లో పర్మిషన్ ఇవ్వని అధికారుల మీద పీనల్ యాక్షన్ తీసుకుంటామని చెబుతున్నాం. మంత్రులు, రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా సత్వరమే ఈ అనుమతులిస్తే మంచిదని self certification కల్పిస్తున్నాం. పెద్ద వాళ్లు మాత్రమే కాదు, రూ.200 కోట్లు, రూ.1200కోట్లు మాత్రమే కాదు, రూ.5కోట్ల పైన ఎవరైనా పెట్టుబడి పెట్టదలుచుకున్నా, రూ.25లక్షల పైన పెట్టుబడి పెట్టదలుచుకున్నా వారికి కూడా తప్పకుండా ఈ self certification వర్తిస్తుంది. ఇందులో ఎలాంటి రాజకీయం లేదు. నిన్న వీళ్ల పార్టీ అసెంబ్లీలో నిండు మనసుతో ఆశీర్వదించింది. పార్టీకి ఒక విధానం ఉండాలి. అక్కడ నిండు మనసుతో ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించారు. వాళ్ల పార్టీ నాయకులు ఇచ్చిన ప్రతి సూచననూ ముఖ్యమంత్రిగారు ఆమోదించారు. రూల్స్ ఫ్రేమ్ చేసేటపుడు వాళ్లిచ్చిన ప్రతి సూచనను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. అక్కడ వీళ్ల పార్టీ వాళ్లు సానుకూలంగా ముందుకు వస్తే, ఇక్కడ కేవలం

రాజకీయంగా రచ్చ చేయడానికి, కేవలం ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ధోరణిలో వారు మాట్లాడారు. మేము చెప్పని అంశాలను చెప్పినట్లుగా, మేము మాట్లాడని అంశాలను మా నోట్లో పెట్టడం మంచిది కాదు. రాజకీయంగా మాట్లాడవలసి వస్తే మాట్లాడడానికి చాలా మెటీరియల్ ఉంది, అన్ని కుంభకోణాల గురించి మాట్లాడుదాం. ఏ స్కాములో ఎవరున్నారు, ఎవరు జైలుకు పోయారు, ఎవరి హయాంలో ఏమి జరిగింది, ముఖ్యమంత్రుల కొడుకులు ఏమి చేశారు, ఎవరెవరు ఎక్కడికి పోయారు, కేంద్రంలో, రాష్ట్రంలో జరిగిన వాటన్నింటి మీద మీరు చర్చకి అనుమతిస్తే చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం .

శ్రీ డి. శ్రీనివాస్ : మంత్రిగారు ఎందుకు ఎమోషనల్‌గా ఫీల్ అవుతున్నారో నాకు అర్థం కావడం లేదు. అనవసరంగా ఎమోషన్ ఫీల్‌కావడం మంచిది కాదు. మీరొకపాలసీ తీసుకొచ్చారు. సలహాలు చెబితే దయచేసి వినండి, ఆ తర్వాత జవాబు ఇవ్వండి. జవాబు ఇచ్చిన తర్వాతే బిల్లు పాస్ అయ్యే పరిస్థితి వస్తుంది. మీరు అనవసరంగా అంత దూరం వెళ్లనక్కర్లేదు. మీరు అధికారంలో ఉన్నారు. మీరు సంబంధిత మంత్రి, you are well educated, మీకు అనుభవం ఉంది, exposure ఉంది. అపోజిషన్‌లో ఉన్న సభ్యులు ఏదైనా రెయిజ్ చేసినపుడు, కొంచెం సహనంతో విని జవాబు చెబితే బాగుంటుంది. మేము ఈ బిల్లును అపోజ్ చేస్తున్నామని ఎవరూ అనలేదు. ఇందులో కొన్ని లోపాలున్నాయి, మార్పులు చేస్తే బాగుంటుందని చెప్పాం . సపోర్టు చేస్తారా, చేయరా అన్నది చివరి అంశం, ఇప్పుడు కాదు. అందుకు ఎమోషన్ కావలసిన అవసరం లేదు. గత ప్రభుత్వాల గురించి మాట్లాడనవసరం లేదు. మాది అయిపోయింది, మమ్మల్ని ప్రజలు ఓడించారు, మేము ప్రతిపక్షంలో కూర్చున్నాం. మీరు అధికారంలో ఉన్నారు, మంచి పనులు చేయండి, మళ్లీ గెలవండి, తీర్పు ఇచ్చేది జనం, మనం కాదు కదా ! మీరు మంచి ఆలోచనతో ఈ బిల్లును తీసుకొచ్చారు. మీ ఆలోచనలో ఏదో ఉందని అనను. మా సభ్యులు ఏదైనా గమనించి పొరపాటు జరగడానికి ఆస్కారం ఉందని చెబితే దాన్ని మీరు పాజిటివ్‌గా తీసుకొని క్లారిఫై చేయండి, అంతేగానీ ఎమోషన్ అవసరం లేదు.

جناب محمد علی شبیر (Janab Mohd.Ali Shabbir): چیرمین صاحب! میں وہی کہہ رہا ہوں۔ پنچایت راج منسٹر نے جو نوٹ دیا ہے، بیس لاکھ موجود ہے۔

Cultivable land గాకుండా 20లక్షల ఎకరాల భూమి available గా ఉందని ఆ నోటులో ఉంది.

سری کے۔ تارک راما راؤ (Sri K.Taraka Rama Rao): میں کیا بول رہا ہوں، آپ اس میں دیکھ لیجئے صاحب۔ اس میں صاف صاف لکھا ہوا ہے کہ 20 lakhs is not fixed for cultivation. 2.35 lakhs that is fixed for Industrialization. تو میری آپ سے گزارش یہ ہے کہ آپ mislead نہ ہوں اور ہاؤز کو بھی mislead نہ کریں۔

جناب محمد علی شبیر (Janab Mohd.Ali Shabbir): اس میں لکھا ہوا ہے آپ دیکھئے Industrial landmark بول کر لکھا ہوا ہے۔ آپ نے جو دیا، میں وہی دیکھ کر بول رہا ہوں۔ باہر سے لاکر تو نہیں بول رہا ہوں۔ یہ نوٹ آپ کا، حکومت کا ہے یا نہیں؟ تو ختم ہوگئی بات۔ ہم وہ دیکھ کر بول رہے۔ اگر print غلط آگیا، میں 2,30,000 ایکڑ land ہمارے پاس موجود ہے بولنے کا میں نہیں بولنا چاہ رہا ہوں کہ آپ ہمارے بات بھی صبر سے سنئے۔ آپ ایک طرف ہم کو بولتے کہ ہم seniors ہیں، منسٹر ہے آپ، وہ رہے، ابھر بولتے گئے تو آپ بہت جلدی ہم پر لڑنے کے لئے جاتے۔ مہربانی کر کے آپ ہماری بات کو positive میں لینے کی کوشش کیجئے تو میں یہ بولنا چاہ رہا تھا کہ ہمارے جو 2000 بچے شہید ہوئے قربانی دے کر ہمارے تلنگانہ کے، ہم کو industries دو، ہم کو روزگار دو، کیوں تلنگانہ اور آندھرا پردیش الگ ہوئے؟ ہماری لڑائی کس سے تھی؟ سیما آندھرا والوں سے! انہوں نے ہماری زمینوں پر قبضہ کیا، انہوں نے ہمارا پانی لیا، انہوں نے ہمارے کان لے، معدنیات لے، ہمارے resources لے کر وہ ترقی کئے تو ہم فقیر بنے، یہی تو ہمارا جھگڑا تھا۔ پھر وہیں آگئے۔ بولتے تھا سانپ سیڑھی پر چڑھ کر پھر سانپ کے منہ میں آگئے۔ پھر وہیں آ کر کھڑے ہیں کہ ہم red carpet دے رہے ہیں عوام کو۔ میں آپ سے گزارش کر رہا ہوں کہ آپ fix کیجئے۔ ہم تلنگانہ کے ہی، یہاں کے national لوگ ہیں، ان لوگوں کے لئے، یہاں اضلاع والوں کے لئے ہی ہم allotment دیں گے۔ ہم اتنا فیصد دیں گے جیسا کہ weightage دیتے ہیں۔ کبھی کبھی پہلے کے تلنگانہ والوں کے لئے اسپیشل پیکیج رکھو، باقی national اور international والوں کے لئے الگ پیکیج رکھو، کیونکہ تم direct international دیں گے، پھر آج ہم ساٹھ سال سے کیوں لڑے؟ ہم کیوں لڑے آندھرا والوں سے؟ ہماری لڑائی یہی ہے۔ ہم غریب ہیں، ہم سے سب چھین لیا جا رہا ہے تو ہماری لڑائی سے ہم یہی بول رہے ہیں کہ ہم تلنگانہ والوں کے لئے آنے کے، جو ہمارے ریڈی صاحب نے کہا تھا کہ جو رنگا ریڈی جی نے، اس کو دھیان میں رکھیں۔ Land کا cost کتنا ہے تلنگانہ میں؟ تلنگانہ کے اندر 100 کلومیٹر، 100 miles کے اندر بھی اگر آپ لیں گے تو کم سے کم پچیس لاکھ سے ایک کروڑ تک کی قیمت ہے۔ Very costly land ہے۔ ہم industry کا کر اس سے پہلے آپ دیکھئے، ہمارے دور میں ہو یا ہم سے پہلے دور میں ہو، جو لوگ industry لئے، ہمارے بچوں کو نوکری دینے کا وعدہ کئے، کوئی نوکری نہیں دیا۔ ہمارے لوگوں کو ایک percentage دینے کی بات کے، کسی نے اس کو implement نہیں کیا۔ آج ہم ان پر کوئی action نہیں لے پا رہے ہیں تو ہمیں چاہئے جو بھی industrial policy کے اندر ہم کو ایک علاقہ fix کرنا ہوگا، Scientist ہے، high level کا post نہیں ہے، ہم کو کون کون سی category میں کتنا percentage ہونے چاہئے وہ آپ کو اس پالیسی میں clarity دینا چاہئے۔ جب ہی آپ کو جو تلنگانہ کے بچے شہید ہوئے، جو اہم آرٹی ایس ہے، انہیں حق ادا کرنے والے ہوتے، ان کے لئے ہم کچھ جائداد پیدا کرنے والے ہوتے۔ میں points پر بول رہا ہوں، یہ میری تقریر نہیں ہے۔ اس کے بعد چھوٹے چھوٹے industries ہیں ہمارے۔

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): شبیر بھائی! یہ کب بتائے کہ پورے کے پورے باہر کے لوگ آ کر industries لگا رہے ہیں، یہاں کے لوگوں کو سب سے پہلے دیں گے۔ اگر کوئی investors باہر سے آرہے ہیں تو ہم ان کو welcome کر رہے ہیں۔ ہمارے صاحب سب سے پہلے کے سی آر صاحب جرمن ریاست میں بیٹھے تھے سب سے پہلے ملکی رول کے لئے بیٹھے تھے، اس کا مطلب کیا ہے؟ نظام کے دور میں 1940 میں ملکی رول نافذ کیا گیا تھا، آج بھی وہی چل رہا ہے۔ ہمارے پاس industries develop ہونا، یہاں کے لوگوں کو روزگار ملنا، employment ہمارے پاس، یہ مقصد ہے۔ یہ نہیں ہے کہ باہر کے لوگوں کو لا کر یہاں پر بسانا۔ آپ وہی سمجھ رہے ہیں، اور اسی style میں بات کر رہے ہیں۔ باہر کے لوگوں کو red carpet کا مطلب یہ نہیں ہے کہ باہر کے پورے سب ہی لوگوں کو red carpet ڈال کر زمینات لے لو بول رہے ہیں۔ یہ بول کر بیٹھے کیا؟ Investment کرنے کی بات کے، شبیر بھائی، وہ ایسی بات نہیں ہے۔

శ్రీ యం. రంగారెడ్డి: అధ్యక్షా, మేము అడిగింది సింపుల్. 20లక్షల ఎకరాలు ఈక్విటీ క్రింద వస్తుంది, అది స్టేట్ ప్రాపర్టీ. ఆ ఈక్విటీని కన్వర్ట్ చేయమని అడుగుతున్నాం. చేస్తే చప్పట్లు కొడుతాం. ఈక్విటీ క్రింద ఇచ్చిన దాన్ని మళ్లీ ప్రభుత్వమే తీసుకుంటుంది. అదొక ప్రోత్సాహకం, అది పెట్టకుంటే అపోజ్ చేస్తామంటున్నాం.

అంశమైనా, ఎంత బృహత్తర ప్రణాళిక అయినా కేంద్రీకరించేటటు వంటి మనస్తత్వం కల్గినటువంటి మన ముఖ్యమంత్రిగారిది. అట్లాగా ఇండస్ట్రీస్ కేవలం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకే పరిమితం కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని పది జిల్లాల్లో ఈ పారిశ్రామిక వాడలను ఏర్పాటుచేసి అన్ని జిల్లాలను కూడా అభివృద్ధిపరిచేటటువంటి ఒక సత్సంకల్పంతో, ఒక శరీరంలో ఒక అవయవం అభివృద్ధి అయితే అది అభివృద్ధి అయినట్లు కాదు, దానిని వాపుగా మనం ఆలోచన చేస్తాం. కానీ మన ప్రభుత్వం, మన ముఖ్యమంత్రిగారు అన్ని జిల్లాలు అభివృద్ధి చెందాలి. అన్ని జిల్లాలలో ఉన్నటువంటి నిరుద్యోగులకు అవకాశం కల్పించబడాలి అని చెప్పి ఒక చక్కటి ఆలోచన చేశారు.

అధ్యక్షా, మరి ఈ పద్ధతిలో అగ్రికల్చర్‌ను కూడా ఒక ఇండస్ట్రీగా గుర్తించి, కోళ్ళ పరిశ్రమలకు మనం చూశాం రాయితీలు ప్రకటించారు. అట్లాగే మన వ్యవసాయ మంత్రిగారు చేపల పరిశ్రమ కూడా ప్రతి గ్రామంలో ఈ రోజు మనం 46,000 చెరువులను ఈ నాలుగు సంవత్సరాలలో పూడిక తీయబోతా ఉన్నాం. కబ్జాను గతంలో చేస్తే ఇప్పుడు పూడిక తీసే మంచి కార్యక్రమం చేస్తున్నాం. పూడికతీతతో చెరువులలో 200 టి.యం.సిల నీరు నిల్వ ఉంటుంది. చేపల పరిశ్రమను కూడా అక్కడ జాలర్లు పెంచుకునే విధంగా దీనినికూడా ఒక ఇండస్ట్రీగా ఏర్పాటుచేయడం ఇది గతంలో ఎప్పుడూ కూడా లేదు. ఎక్కడో పెద్ద చెరువులలోనే ఉండేది. ఈరోజు ప్రతీ ఊర్లో ఒక పెద్ద చెరువును తయారుచేస్తున్నాము. దీనిని ముందుకు తీసుకెళ్తూ అట్లాగే సోలార్ సిస్టమ్ పవర్ ఎక్కడ్నుండి అన్నారు? అయితే దీనికి శాశ్వత ప్రణాళికలు గతంలో తయారుచేయలేదు. కానీ శాశ్వత ప్రణాళికలతోపాటు సోలార్ పవర్‌తో ఈరోజు వ్యవసాయ పంపుసెట్లకు రోజు మొత్తం కరెంటు ఇచ్చి రైతులు ఇబ్బంది పడకుండా ఆ పవర్‌ను ఇండస్ట్రీస్‌కు ఆల్టర్‌నేట్‌గా అరేంజ్ చేసేటటువంటి ఒక మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. దీనితో సోలార్ పవర్ విషయంలో కూడా నిరుద్యోగులైనటువంటి దళితులు, అదే విధంగా వెనుకబడినటువంటి గిరిజనులైనటువంటి వారందరికీ ప్రోత్సహించి ఒకటి, రెండు మెగావాట్ల పవర్ ప్రాజెక్ట్స్‌ను కూడా మనం ఎంకరేజ్ చేసినట్లయితే నిరుద్యోగులకు లాభం జరుగుతుందని గౌరవ మంత్రిగారికి తమద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అట్లాగే ఇప్పటివరకు మన రాష్ట్ర ప్రభుత్వం, మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మంచి ఆలోచనతో ఈ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేయడంలో ఇండస్ట్రీస్ మొట్టమొదటగా పారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెట్టి మన రాష్ట్రాన్ని ఈ దేశంలో 29వ రాష్ట్రం మొదటి స్థానంలో ఉండేవిధంగా ప్రోత్సాహకంగా ముందుకు తీసుకెళ్తున్నందుకు మన గౌరవ ముఖ్యమంత్రిగారికి, అదే విధంగా గౌరవ మంత్రిగారికి ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు, అభినందనలు తెలియచేస్తూ ముగిస్తున్నాను. థ్యాంక్యూ.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : (స్థానిక సంస్థలు) నేను అమెండ్‌మెంట్స్‌ను సూచనలలాగా చేయదలచుకున్నాను. పాలసీ మీద ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అలాగే కొన్ని డెఫిసిషియన్స్ విషయానికి వచ్చినప్పుడు ఏంటంటే దానికి అమెండ్‌మెంట్ అవసరమని చెప్పి మా పార్టీ భావిస్తోంది. మెగా ప్రాజెక్టు అనేటటువంటి దానికి దీంట్లో డిఫైన్ చేయలేదు. ఎప్పటికప్పుడు స్టేట్ గవర్నమెంట్ ఫ్రం టైం టు టైం డిసైడ్ చేస్తామని చెప్పారు. దానివల్ల కొద్దిగా నెపోటిజమ్, ఫేవరిటిజమ్ చూపించి దానిని డిస్‌క్రిమినేట్ చేసేటటువంటి అవకాశం మీ కొత్త పాలసీలో ఉంది కాబట్టి దానిని మార్చుకుని స్పెసిఫై చేసుకుంటే మంచిగా ఉంటుందని చెప్పి మా పార్టీ సూచన చేస్తోంది. మీ ఇష్టమొచ్చిన దానిని మెగా ప్రాజెక్టు అని, మీకు కష్టమొచ్చినదాన్ని మెగా ప్రాజెక్టు కాదూ అని చెప్పి అనేటటువంటి స్కోప్ రాకుండా స్పెసిఫిక్ స్ట్రక్చర్‌లోకి మెగా ప్రాజెక్టు అర్థాన్ని తీసుకురమ్మని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, చాప్టర్ 2లో 10/1లో, 10/2లో Competent authority shall have power to obtain further additional information from the applicant. ఆ స్కోప్ మీరు మళ్ళీ ఆ అథారిటీకి ఇచ్చినట్లయితే దానికి టైం బౌండ్ ఫిక్స్ చేయకపోతే ఫర్‌దర్ డిలేకి స్కోప్ ఉంటుంది. మీరు అనుకునేటటువంటి 15 రోజుల్లో అది రాదూ అని చెప్పి, ఫలితం కనబడదూ అని చెప్పి మీకు సూచన చేస్తా ఉన్నాను. కాబట్టి you must specify. ఒకవేళ ఇన్ రిటన్ అప్లై చేసిన తరువాత కూడా అప్లికెంట్‌ను మళ్ళీ అధికారులు ఏదైనా అడిగితే కూడా దానికి కూడా మళ్ళీ టైం బౌండ్‌ను ఫిక్స్ చేయండి, so that you can achieve your target within fifteen days అనేటటువంటిది మీకు రిజల్ట్ వచ్చే అవకాశముంటుందని చెప్పి మనవి చేస్తున్నాను. అట్లాగే అసలు ఈ పాలసీలో మెయిన్ ఏంటంటే సెల్ఫ్ సర్టిఫికేషన్ అనేటటువంటిదే ఈ పాలసీకి ఉన్నటువంటి ఒక ఆభరణం. టోపీ మీద ఒక ఈక పెడితే ఎలా ఉంటదో ఈ పాలసీకి ఆభరణమేంటంటే సెల్ఫ్ సర్టిఫికేషన్. సెల్ఫ్ సర్టిఫికేషన్‌లో ఇక్కడ ఒక ఇంపెడ్‌మెంట్ ఉంది. It is necessary that the Government clearly specify as to what will be the applicable Provisions of the relevant Acts and what the concern Departments will issue and grant clearances. Each project will have different applicable Acts, ఉదాహరణకి ఒక ఫుడ్ ప్రాజెక్టు ఉందనుకోండి దానికి ఒక రకమైనటువంటి క్లియరెన్స్‌లు కావలసి ఉంటుంది. పవర్ ప్రాజెక్టు ఉందంటే దానికి ఒక రకమైనటువంటి క్లియరెన్స్‌లు కావాల్సి

ఉంటుంది. However, in order to avoid delay and to facilitate the Entrepreneur మన గవర్నమెంట్‌లోనే ఒక వ్యవస్థ ఏర్పాటు కావాలని చెప్పి కోరుకుంటున్నాను. అలాగే క్లాజ్ 25, సెక్షన్స్ 13ట్టా 20 ఏం ఉన్నాయంటే మెగా ప్రాజెక్టుకి సెంట్రల్ గవర్నమెంట్ క్లియరెన్సెస్. సెంట్రల్ గవర్నమెంట్ క్లియరెన్సెస్ ఏవైతే ఉన్నాయో మీరు ఈ 15, 20 రోజుల్లో మీ ఇండస్ట్రియల్ పాలసీ, ప్రభుత్వ పాలసీలో ఒక నెలలో అయినా రావడానికి ఈ సెంట్రల్ గవర్నమెంట్ తోటి క్లియరెన్స్ కోసం కూడా ఒక మిషనరీని గవర్నమెంట్‌లో ఏర్పాటు చేయాల్సిన అవసరం, బాధ్యత ఈ పాలసీద్వారా మీరు క్రియేట్ చేయాల్సిన అవసరముందీ అని చెప్పి నేను తెలియచేస్తున్నాను.

అలాగే తెలంగాణ స్విఫ్ట్ అని పెట్టారు. మన స్టేట్ గవర్నమెంట్ క్లియరెన్సెస్ కోసంం టి–స్విఫ్ట్ అనేటటువంటిది క్లాజు 7 (4) లో పెట్టారు. ఇదేంటంటే సూపర్ పవర్. అన్ని డిపార్టుమెంట్‌ల మీద దీనికి సూపర్ పవర్ క్రియేట్ చేశారు. ఒకవేళ ఈ సూపర్ పవర్ ప్రకారం మేము క్లియరెన్స్‌లు ఇస్తాము, మీరు ప్రొడక్షన్ వరకు వెళ్ళండి, ఎరక్షన్స్ చేసుకోండి. మీ ప్రాజెక్టు ఏదైతే మిషనరీ ఎక్విప్‌మెంట్ ప్రొక్యూర్ చేసుకొని అంతా రెడీ చేసుకోండి అని చెప్పిన తరువాత ఈ టి–స్విఫ్ట్ ఏదైనా క్లియరెన్స్‌లు ఇవ్వడంలో విఫలమైతే అయితే వాళ్ళ ఇన్వెస్ట్‌మెంట్‌కు భరోసా లేదూ అనేటటువంటి విషయాన్ని మీకు తెలియచేస్తున్నాను. ఒకవేళ టి–స్విఫ్ట్ ఏదైనా వ్యతిరేకమైనటువంటి నిర్ణయం తీసుకుంటే అప్పటివరకూ చేసినటువంటి ఇన్వెస్ట్‌మెంట్‌కు, ఎంటర్‌ప్రెన్యుయర్‌కు భద్రత లేదూ, దానికి భద్రత కల్పించడం కోసం మీరు ఒక పాజిటివ్ నిర్ణయం వాళ్ళకి తెలియచేయాల్సినటువంటి అవసరముంటుంది. అట్లాగే నిన్ననే పార్లమెంట్‌లో అప్రెంటిస్ యాక్ట్ పాసయ్యింది. అది చాలా శుభ పరిణామం. 20 పర్సంట్ ఆఫ్ ది స్టాఫ్ ఏదైతే కార్మికులున్నారో దాంట్లో కంపల్సరీ 20 పర్సంట్ ఆఫ్ ది అప్రెంటిస్ ఉండాలి అనేటటువంటిది నిన్న చట్ట సవరణ జరిగింది. అది ఇప్పుడు మన ప్రభుత్వానికి కూడా ఉపయోగపడేటటువంటిది. అట్లాగే ఇండస్ట్రియల్ పాలసీలో కామన్ ఇటిపి అనేది అన్నింటికి సమస్య. Therefore, I suggest that the Common Effluent Treatment Plant should be maintained by the Industries Department alone. ఎందుకంటే ఇండస్ట్రీస్ మీదకి నెట్టకుండా. వాళ్ళు ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ చేయకుండా బయటికి పంపించారు. ప్రజారోగ్యానికి నష్టం కలిగేటటువంటి విధంగా ఇండస్ట్రీస్ వ్యవహరించినాయి అనేటటువంటిది రాకుండా అది ఖచ్చితంగా కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏదైతే ఉందో దానిని ప్రభుత్వమే రన్ చేయాలని నేను అడుగుతున్నాను. ప్రభుత్వమే రన్ చేస్తేనే నార్మ్స్ ప్రకారం, విలువల ప్రకారం రన్ చేసి ప్రజారోగ్యాన్ని కాపాడి కలుషితమయ్యే పరిస్థితి లేకుండా చేసేటటువంటి అవకాశం ఉంటది కాబట్టి ప్రభుత్వమే చెయ్యాలని చెప్పి కోరుతున్నాను.

ఈ ఇండస్ట్రియల్ పాలసీలో టర్మ్ లోనుకి కూడా ఇంట్రస్టు రిబేట్ ఇవ్వడం. ఏదైతే ఇండస్ట్రీ లోన్స్ అన్నీ క్లియర్ అయ్యి డెట్ ఫ్రీ అయ్యేంత వరకూ టర్మ్‌లోనుకి కూడా మీరు ఇంట్రస్టులో రిబేట్ ఇవ్వండి. ఎలాగూ వర్కింగ్ కేపిటల్ తరువాత కొనసాగుతుంది కాబట్టి ఒక్క వర్కింగ్ కేపిటల్‌కు ఇంట్రస్ట్ రిబేట్ ఇస్తే సరిపోతుంది. అలాగే సెంట్రల్ గవర్నమెంట్ నుంచి ఇచ్చేటటువంటి 5 సంవత్సరాల 100 శాతం ఇన్‌కంట్యాక్స్ రిబేటు ఉంది. తరువాత 5 సంవత్సరాలకి 30 శాతం రిబేటు ఇచ్చారు. దానిని 50 శాతం చేయమని చెప్పి కోరుకుంటున్నాము. ఎందుకంటే ఏ ఇండస్ట్రియల్ టర్మ్‌లోనైనా 7 సంవత్సరాలు ఉంటుంది. తరువాతి రెండు సంవత్సరాలకు 100 శాతం రిబేటు అయినా కొనసాగించండి. లేదా 5 సంవత్సరాల కోసమైతే 50 శాతం రిబేటు అయినా ఇన్‌కంట్యాక్స్ దాంట్లో మీరు కొనసాగించవలసిందిగా కోరుకుంటున్నాను.

**1.20 మ.** అధ్యక్షా, ఇంకొక చిన్న విషయం మంత్రిగారి దృష్టికి తీసుకు రావాలనుకుంటున్నాను. ఖమ్మం, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో ఉన్నటువంటి గ్రానైట్ పరిశ్రమల ద్వారా 50 వేల మంది నుంచి లక్ష మంది వరకూ ఉపాధి పొందుతున్నారు. ఇప్పుడు ఈ ఇండస్ట్రీస్‌కు పవర్ హాలిడే ఇవ్వడంవల్ల అవన్నీ మూతపడేటటువంటి పరిస్థితి వచ్చింది. నాకు తెలిసి ఒక్క ఖమ్మం టౌన్‌లో ఇటువంటి పరిశ్రమలు వెయ్యి వరకూ ఉన్నాయి. వీటిలో రెండు, మూడు పరిశ్రమలు కొత్త ప్రభుత్వాన్ని కూడా కొన్ని కోరికలు కోరారు. అది ఏమిటంటే గ్రానైట్ లీజు. ఇంతకుముందు అయిదు హెక్టార్ల వరకు యంఆర్‌ఓ దగ్గరే ఎన్.ఓ.సి ఉండేది. దానిని ఇప్పుడు తీసేశారు. దానిని తీసెయ్యడం వల్ల సంవత్సరాల తరబడి లీజులు రాకుండా పెండింగ్ పడిపోయినటువంటి దరఖాస్తులు చాలా ఉన్నాయి. ప్రస్తుత మంత్రిగారు యువకులు, ఉత్సాహవంతులు, కాబట్టి వారిని నేను కోరుకునేదేమిటంటే అయిదు హెక్టార్లలోపు ఉన్నటువంటి పరిశ్రమలకు యం.ఆర్.ఓ స్థాయిలో ఎన్.ఓ.సి. ఇవ్వమని కోరుకుంటున్నాను. అలాగే మైనింగ్ రాయల్టీ ఏదైతే ఉందో ఒక్కొక్క కట్టర్‌కి రు.5,000లు విధిస్తే సరిపోతుందనేది డిపార్టుమెంట్ పరంగా ఉన్నటువంటి అభిప్రాయం. అలాగే సేల్స్‌ట్యాక్స్ వ్యాట్‌ను, 5 శాతం స్లాబ్ రేటును వాటిమీద పెట్టమని, అలాగే గతంలో ఇవ్వాల్సిన ఇండస్ట్రీస్ సబ్సిడీ ఏదైతే ఉందో ఇమ్మిడియట్‌గా రిలీజ్ చేయమని కోరుతున్నాను. విద్యుత్ సమస్య మీద ఖాయిలా పడినటువంటి పరిశ్రమలకు అవి రివైవ్ కావడం కోసం మీరు బ్యాంక్ ఇంట్రస్ట్‌ను రిబేటుగా ఇవ్వమని చెప్పి కోరుతున్నాను. ఆ పరిశ్రమలు రివైవ్ కావడం కోసం, మూతపడి

నటువంటి గ్రానైటు పరిశ్రమలకు కరంటు బిల్లులు, బ్యాంకులలో కట్టవలసిన ఇన్‌స్టాల్‌మెంట్లకు సంబంధించిన రిబేట్లు మీరు ఇచ్చేస్తే, అది రివైవ్ అయ్యే అవకాశం ఉంది. అలాగే, ఖమ్మం జిల్లాలో భూమి సమస్య అన్నారు. బంగారు చిలక, పునుకూడి చిలక గ్రామాల మధ్యలో సుమారు 9 వేల ఎకరాల ఫ్రీ భూమి తక్షణమే ఉంది. దానిని మా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం సోలార్ క్రింద ప్రపోజ్ చేసి ప్రభుత్వానికి పంపించారు. కాబట్టి, ఎటువంటి అక్విజేషన్ సమస్యలు లేకుండా ఉన్న ఫ్రీ లాండ్ ఉంది. అందులో ప్రభుత్వం ఏం చేసినా, ఉపయోగ పడేటట్లుగా ఉంది. దానిపైన ప్రభుత్వం చురుకుగా స్పందించాలని కోరుకుంటూ, ఈ మార్పులతో, క్రొత్తపాలసీని ప్రభుత్వం టేకప్ చేయడం మంచిదని ఆశిస్తూ, ఈ నూతన ప్రభుత్వాన్ని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్ః (నామినేటెడ్) అధ్యక్ష నూతన పారిశ్రామిక విధానాన్ని సభలో ప్రవేశపెట్టినటువంటి శ్రీ కె. టి. రామారావుగారికి దీనిని పర్యవేక్షించి తెలంగాణా సమాజం గొప్పగా అభివృద్ధి చెందాలనే ఆలోచన చేసిన ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సుదీర్ఘమైన పోరాటం జరిగితే నీళ్ల, నిధులు, నియామకాలు వస్తాయి. ఈ పారిశ్రామిక విధానంలో భాగంగా, నియామకాలకు సంబంధించి నటువంటి ఆలోచన చేసి, వచ్చినటువంటి పరిశ్రమలలో సుదీర్ఘమైన పోరాటంలో భాగస్వాములైనటువంటి అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలనే ఆలోచనతో క్రొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు. తెలంగాణా వ్యాప్తంగా ఏ పరిశ్రమ పెడితే బాపుంటుంది, ఆ పరిశ్రమకు అనువైనటువంటి జిల్లాలు ఏమిటనే ఆలోచన చేసి ఈ నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. మంత్రిగారు చెప్పినట్లుగా జిల్లాల వారీగా ఉన్న భూములను పరిశీలించి సభ దృష్టికి తీసుకువచ్చారు. నూతన రాష్ట్రంలో పారిశ్రామిక విధానం ఎలా ఉంటుందనే విషయంలో అందరూ ఎదురుచూస్తున్నారు. మన రాష్ట్రంలోనే కాదు, బయట రాష్ట్రాలకు సంబంధించిన వారు కూడా ఇక్కడ ఉన్న అనుకూలమైన వాతావరణం కారణంగా నిజానికి వేరే రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టే ఆలోచన ఉన్నా, ఇక్కడ పరిశ్రమలను పెట్టే వారికి ఈ విధానం చాలా హర్షించతగ్గ విషయం. దాదాపు 14 సంవత్సరాలుగా కేసీఆర్‌గారితో పనిచేసిన సాన్నిహిత్యంతో వారు ఎంతో లిబరల్‌గా ఉంటారనేది నాకు తెలుసు. మనం ఏదైనా ఒక విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువస్తే, ఈ అంశం సమాజానికి ఉపయోగపడుతుందని, లాభపడుతుందని అనుకుంటే తప్పకుండా ఆ విషయాలను పరిశీలించిన వ్యక్తి ఆయన. అందుకు ఒక ఉదాహరణ చెపుతాను. అనేకమంది తెలంగాణా నుంచి దుబాయ్‌కి, బొంబాయికి వలసపోతున్న సందర్భంలో ఇక్కడ మరమగ్గాలకు సంబంధించిన చేనేత కార్మికులు, ఇతర కార్మికులు లక్షలలో సూరత్‌కు, బొంబాయికి తరలిపోతున్న సందర్భంలో కొంతమంది కేసీఆర్‌గారిని కలిశారు. గతంలో ఎవరైనా ముఖ్యమంత్రిని కలిస్తే దాదాపు గంట సేపు మాట్లాడడం గగనం అనుకున్న సందర్భంలో కేసీఆర్‌గారు వారితో దాదాపు రెండు రోజులు ఒక విషయం మీద చర్చించారు. ఎందుకంటే కొన్ని లక్షల కుటుంబాలకు వెలుగునివ్వాలని, ఈ రాష్ట్రం నుంచి వెళ్ళిపోయిన వారిని తిరిగి తీసుకుని ఇక్కడ ఒక యూనిట్‌ను అభివృద్ధిచేయడానికి వరంగల్‌లో ఒక టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేస్తున్నారని మంత్రిగారు చెప్పారు. నూతన విధానం ద్వారా వలస వెళ్ళినవారిలో విశ్వాసాన్ని, నమ్మకాన్ని కలిగించే ప్రయత్నం ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసినందుకు ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ మధ్యకాలంలో నేను ఆస్ట్రేలియా వెళ్ళి అక్కడ శాసనసభ, శాసనమండలిని చూసినప్పుడు అక్కడ మిల్లర్ అనే ఎం.పి.గారు కలిశారు. వారు కూడా భారతదేశంలో క్రొత్త రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణా రాష్ట్రం పరిశ్రమలకు అనుకూలమైన ప్రాంతమని, జనవరిలో భారతదేశానికి రాదలచుకున్నామని, అక్కడ తెలంగాణా ప్రభుత్వం మమ్మల్ని ఆహ్వానించినట్లయితే, మేము కూడా అక్కడకు వచ్చి పరిశ్రమలు, పెట్టుబడి పెట్టడానికి ఆసక్తిగా ఉన్నామని చెప్పారు. అంటే, భారతదేశంలో ఉన్న 29వ రాష్ట్రమైన తెలంగాణాను ప్రపంచదేశాలు చూడడమనేదానికి ఇది ఒక ఉదాహరణ అని నేను తమ ద్వారా చెప్పదలచుకున్నాను. నిజానికి తెలంగాణ అభివృద్ధి కోసం, ఆ ప్రజల బాగోగులు చూసే పద్ధతిలో తెలంగాణా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వచ్చే విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్న ఈ ప్రభుత్వానికి, అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించే ముఖ్యమంత్రిగారికి విదేశాలలో ఉన్న స్థితిగతులను, పారిశ్రామిక విధానాన్ని చదివి, అవపోసన పోసుకుని, ఈ సభలో పారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెట్టిన కేటీఆర్‌గారికి, మీకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు క్రొత్త పరిశ్రమల పాలసీని నవీకరణకు పరిశోధన, పరిశ్రమకు నవీకరణ, అభ్యున్నతికి పరిశ్రమ పారిశ్రామిక విజన్ పేరుతో ప్రవేశపెట్టినటువంటి ఈ బిల్లును నేను పాజిటివ్ కోణంలో ఆహ్వానిస్తున్నాను. ఇది నవ తెలంగాణా. ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న సందర్భంలో అభివృద్ధికి బాటలు వేయాలని, ఆ రకంగా సిన్సియర్‌గా ఈ రాష్ట్రప్రభుత్వం వెల్లడించిన అంశాలను తు.చ. తప్పకుండా అమలుచేసి, పాటించి, తద్వారా మంచి జరుగుతుందని మా లీడర్ చెప్పినట్లు పాజిటివ్ కోణంలో నేను ఈ బిల్లును ఆహ్వానిస్తున్నాను. మరొక అంశం ఏమిటంటే, అనేక ఉద్యమాల తరువాత ఒక

వాతావరణం నెలకొంది. ఈ అంశాన్ని కొంతమంది సభ్యులు కూడా వెల్లడించారు. ఇక్కడ ఒక మంచి స్నేహ పూర్వకమైన వాతావరణం పారిశ్రామికీకరణకు ఉపయోగపడుతుంది. ప్రక్కరాష్ట్రం ఇప్పటికే బుల్డోజ్ చేసే పరిస్థితి వస్తోంది. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ – (నాక్) అనే కమిటీ ఉండేది. హైదరాబాదులో పునర్విభజన చట్టం గానీ, ఏ చట్టాలు చేసినా అందులో అనేక అంశాలు ఉంటే, ప్రక్కరాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌గా ఒక కమిటీని వేశారు. పోలవరం అంశంలో మరియు అనేక అంశాలలో ఆ రకంగా అలాగే బుల్డోజ్ జరుగుతోంది. ఒక సిస్టమేటిక్ కాంపైన్ జరుగుతోంది. నాకు దేశవ్యాప్తంగా పరిచయాలు ఉన్న నేపథ్యంలో నా దృష్టిలో కూడా కొంతమంది పారిశ్రామిక వేత్తలు తెలంగాణాలో పరిశ్రమలను స్థాపిస్తే సెక్యూరిటీ ఉంటుందా, ఇబ్బందులు ఏమిటనేవి కొంతమంది అడిగారు. ఇది ఒక మైండ్ గేమ్. అందరం ఆనందంగా బ్రతకాలి అనే విశాల దృక్పధం ఉండాలి. మొన్న కూడా హుద్ హుద్ తుఫాన్ అప్పుడు మన వాళ్లు కూడా సహాయం చేశారు, ఆ రకమైన మైండ్ సెట్ అందరికీ ఉండాలని, వారు, మనం బాగుపడాలని ఆ రకమైన మైండ్‌సెట్ ఉండాలని నేను కోరుకుంటున్నాను. కానీ, పారిశ్రామికవేత్తలు వచ్చే అవకాశం ఉన్నప్పుడు కొంత పోటీతత్వం ఉండవలసిందే. కానీ, మనకు మనకు రావద్దు అనే ఒక ప్రచారం జరగడం మంచిది కాదు. వాటిని దృష్టిలో పెట్టుకోండి, ప్రతిపక్షంగా ఉన్నప్పటికీ, తెలంగాణా వచ్చిన నేపథ్యంలో మేము ఇచ్చిన ప్రభుత్వంగా సంపూర్ణ సహకారం, నవ తెలంగాణాలో ఈ పారిశ్రామిక వేత్తలు రావడంలో మన బిడ్డలు, మనవారంతా బాగుపడడం కొరకు తప్పనిసరిగా మా లీడర్‌గారు చెప్పినట్లుగా మా చేయూతను బరాబర్ ఇస్తాము. ఎక్కడైనా వీక్‌నెస్, లూప్‌హోల్స్ ఉంటే టైం టు టైం మేము ఎక్స్‌పోజ్ చేస్తాము. మా సభ్యులు ఏది మాట్లాడినా మీరు దానిని పాజిటివ్ కోణంలో తీసుకోమని, రాజకీయ కోణంలో తీసుకోవద్దని తమ ద్వారా గౌరవ మంత్రివర్యులకు మనవిచేస్తున్నాను. ఈ విషయంలో కొంత హర్ట్ అవ్వచ్చు. కానీ, ఇది ఒక పెద్ద కార్యక్రమం. పెద్ద మిషన్. మీరు ఒక విజన్ తెలంగాణా అనో, ఐ పాస్ తెలంగాణా అనో మొదలైన వాటికి సంబంధించి ఒక నేషనల్, ఇంటర్నేషనల్ సమ్మిట్ చేసే అవకాశం కోసం అసలు ఈ పాలసీ ఏంటి? దీని ద్వారా పెట్టుబడులను ఆకర్షించడానికి వాటికోసం పెద్ద ఎత్తున ప్రచారం చేసుకొనే అవకాశం మీకు ఉంది. కాబట్టి, అందుకోసం తగిన ప్రణాళికలు రూపొందించమని తమ ద్వారా మనవిచేస్తున్నాను. అదేవిధంగా, రైటు టు క్లియరెన్స్ అనే బిల్లులో మార్పులు చేశారు. ఈ ప్రభుత్వం స్పిరిట్ మంచిది. వీటికి పర్మిషన్లు వచ్చినప్పుడు విజిలెన్సు మెకానిజమ్ అనేది తప్పకుండా ఉండాలి. నేను ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, ఎక్కడైతే పరిశ్రమల అభివృద్ధికోసం భూములను తీసుకున్నారో, ప్రస్తుతం ఆ భూములు కొన్ని నిరుపయోగంగా పడి ఉన్నాయి. వాటిని తెలంగాణా ప్రభుత్వం గుర్తించి, స్వాధీనం చేసుకుని, ప్రస్తుత పారిశ్రామిక విధానానికి ఉపయోగించుకోండి. ఎందుకంటే, ఆ భూములలో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ప్రభుత్వ నూతన విధానంలో 40:60 రేషియో విధానం పెట్టి, మరిన్ని ప్రోత్సాహకాలు ఇవ్వండి. మా పెద్దలు మనవిచేసినట్లుగా, ఈ ప్రభుత్వంలో మెగా, మినీ మెగా, మైక్రో పరిశ్రమలను అయినా తెలంగాణా బిడ్డలకు, పారిశ్రామిక వేత్తలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వండి. ఇది మన రాష్ట్రం, మన నీళ్ళు, మన నిధులు, మన పరిశ్రమలు, మన హక్కు, మన స్వయం పరిపాలనతోనే మనకు ఈ రాష్ట్రం వచ్చింది. ఎవరు ఇచ్చినా, ఎవరు వచ్చినా, పోరాటంతో వచ్చినా, యుపిఎ ప్రభుత్వంలో అనేక మంచి కార్యక్రమాలు జరిగాయి. మా ప్రభుత్వ హయాములో కూడా ఏకగవాక్ష విధానంలో అనేక కార్యక్రమాలు జరిగాయి. వాటికి కొనసాగింపుగా ఇంకా మంచి కార్యక్రమాలు చేసి, మెరుగైన విధానాన్ని మీరు తీసుకువచ్చారు. అవన్నీ పూర్తిగా అమలు జరగాలని ఈ సందర్భంగా చెపుతున్నాను. ఈ ప్రభుత్వం స్టేట్ టిఎస్ ఐపాస్ కమిటీ పెట్టారు. దీనికి పరిశ్రమల కార్యదర్శి ఛైర్మన్‌గా ఉంటారు. కానీ, ఎక్కడైనా లొసుగులు, ఇంపార్టెంట్ ఇష్యూస్ ఉంటే దానిపైన appellateý కమిటీ ఒకటి ఉండాలి. ఏ సిస్టంకైనా appellateý అథారిటీ ఉంటుంది. దానికి ఛీఫ్‌సెక్రటరీ బాధ్యత వహించేలా చేయాలి. ఈ కారిడార్లు అన్నింటినీ మేము స్వాగతిస్తున్నాము. మా జిల్లాలో పోలవరం పేరుతో దాదాపు 7 మండలాలు పోయి, వరదలకు దెబ్బతిని ఉన్నాము. మాది ఆగమయిపోయి, ఒడిసిపోయిన సజ్జకట్టు అని చెపుతున్నారు. మా జిల్లా 1969లోనే ఉద్యమాన్ని పుట్టించిన జిల్లా, తెలంగాణాకు గుండెకాయ లాంటిది, అధిక వనరులు ఉన్న జిల్లా అది. మా జిల్లాను మొదటి ఫేజ్‌లోనే హైదరాబాదు–ఖమ్మం ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే, గ్రానైట్ పరిశ్రమలకు కూడా కొంత టాక్స్ ఎగ్జమ్షన్ ఇచ్చి ఆదుకోవలసినవసరం ఎంతైనా ఉంది. కేంద్రప్రభుత్వంతో పునర్విభజన చట్టంలో అనేక అంశాలు పొందుపరచి ఉన్నాయి. దానితోపాటు మిగిలిన వాటికి అటవీ, పర్యావరణ అనుమతులు కూడా త్వరితగతిన వచ్చేలా చేయాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వీటికి కొంత వెసులుబాటును కల్పించాలి. Within the purview, within the rules of law of land కోర్టులలో కూడా వీటికి ఇబ్బంది లేకుండా ఈ క్లియరెన్సు ఇష్యూలో ఒక మెకానిజాన్ని పెట్టి, అటవీ, పర్యావరణ అనుమతులు కూడా దృష్టిలో పెట్టుకోండి. ప్రభుత్వం అన్నట్లుగా పరిశ్రమలకు సంబంధించి 15 రోజులలోగా

లేక నెలరోజులలోగా అనుమతులకయినా అటవీ, పర్యావరణ అనుమతులు కూడా తప్పనిసరి కాబట్టి, పైవన్నీ దృష్టిలో పెట్టుకుని ఒక మెకానిజాన్ని ఏర్పాటు చేసుకోవాలని మీ ద్వారా కోరుకుంటున్నాను. ఏది ఏమైనప్పటికీ, ఈ పాలసీ విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ఆగ్రోబేస్డ్ పరిశ్రమలకు కూడా మీరు అవకాశం ఇవ్వడం వలన మన బిడ్డలకు కూడా ఉద్యోగావకాశాలు వస్తాయి. స్థానికులకు తప్పనిసరిగా సిఎస్ఆర్ మెయింటైన్ చేయాలి. స్థానికులకు ఎక్కువ ఉద్యోగావకాశాలు ఇవ్వడం వలన డిమాండ్ సప్లయ్‌ల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని మనం చేరుకోగలమన్న ఉద్దేశ్యంతో మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. అలాగే, ఈ పారిశ్రామిక విధానం మీద ఒక వర్క్‌షాప్‌ను పెట్టినట్లయితే, మరిన్ని సలహాలు, సూచనలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఒక మంచి కార్యక్రమం చేపట్టేటప్పుడు ఇందులో ఎక్కడెక్కడ లోసులుగు ఉన్నాయి? ఏ రకంగా మెకానిజం ఉండాలి? చెక్స్ అండ్ బ్యాలెన్సు మొదలైనవాటి గురించి గౌరవ మంత్రిగారు చెప్పారు. వీటి మీద ఏ రకంగా విజిలెన్సు ఉండాలి? ఆ పాలసీని దుర్వినియోగపరచకుండా, the real purpose, the very spirit of the purpose of the bill. మీరందరూ ఉభయసభల నుంచి సభ్యులందరు మరియు ఎం.పి.లతో ఒక వర్క్‌షాపును పెట్టండి. దీనికి మరింత విస్తృత ప్రచారం చేసి త్వరలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తే మరిన్ని సూచనలు సలహాలు అందిస్తాము. గుజరాత్ రాష్ట్రంలో పాలసీలకు సంబంధించి బ్రహ్మాండమైన ప్రచారం జరిగింది. అలాగే ఈ పారిశ్రామిక విధానానికి కూడా విస్తృత ప్రచారం చేసినట్లయితే, మరింత మేలు జరగడానికి ఆస్కారం ఉంది. ఆ రకంగా మిషన్ తెలంగాణా, విజన్ తెలంగాణా, ఐపాస్ తెలంగాణా ఏదో ఒక మంచి పేరు పెట్టి, విశ్వవ్యాప్తంగా అందరికీ తెలిసేలా ప్రచారం చేయండి. మనమందరం కలిసి ఈ రాష్ట్రాన్ని పారిశ్రామిక అభివృద్ధి పథం వైపుకు తీసుకుపోదామని తమ ద్వారా తెలియజేసుకుంటూ, మీరు ఇచ్చిన అవకాశానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. తారకరామారావు : అధ్యక్షా, గౌరవ పెద్దలు సర్వశ్రీ ఎం. రంగారెడ్డి గారు, అరికెల నర్సారెడ్డి గారు, షబ్బీర్ అలీగారు, పూల రవీందర్ గారు, డా. కె. నాగేశ్వర్ గారు, పోట్ల నాగేశ్వరరావు గారు, కర్నె ప్రభాకర్ గారు, పాతూరి సూధాకర్ రెడ్డి గారు, పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు తదితరులు చాలా చక్కటి సూచనలు, సలహాలు ఇచ్చారు. ముందుగా తమరికి నేను చేసే విజ్ఞప్తి ఏమిటంటే, సాధారణంగా ఒక యాక్టు సభ ముందుకు వచ్చినప్పుడు తప్పకుండా సూత్రప్రాయంగా ఒక మౌళిక అంగీకారం వచ్చిన తరువాత వారు ఇచ్చిన సలహాలు, సూచనలను తప్పకుండా క్రోఢీకరించి, మనం నియమాలను రూపొందించుకోవాలి. ఎందుకంటే, ముందుగా యాక్టు ఆమోదం పొందిన తరువాత నియమాలను విపులంగా రూపొందించుకోవలసి ఉంటుంది. ఇందులో పెద్దలు సూచించిన సలహాలు, సూచనలను పొందుపరచడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది. చాలావరకూ ఈ విషయంలో మాకు ఏమీ భేదభావం లేదు. సానుకూలంగానే ముందుకు వస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఒక చట్టం వచ్చిన తరువాత దానికి గల నియమాలను రూపొందించుకునేటప్పుడు తప్పకుండా గౌరవ సభ్యులు సూచించిన సలహాలు, సూచనలను తీసుకోవడానికి అవకాశం ఉందని మరొకసారి తమ ద్వారా తెలియజేస్తున్నాను. పెద్దలు మాట్లాడుతూ, ప్రధానంగా ఒక అంశాన్ని ప్రస్తావించారు. స్థానిక ఇంటర్‌ప్రెన్యూర్‌షిప్ గురించి మాట్లాడారు. ఈ రోజు తెలంగాణా ఇండస్ట్రియల్ పాలసీ యొక్క ప్రధానమైన లక్ష్యం మనం పరిశోధనల నుంచి ఒక నవీన ఆవిష్కరణల వైపు, నవీన ఆకర్షణల వైపు నుంచి ప్రస్థానం ప్రారంభించి పారిశ్రామికీకరణ, తద్వారా సంపదలను పెంచడం. మన తెలంగాణా ప్రాంతంలో గల 10 జిల్లాలలో ఈ రకమైన కార్యక్రమాల ద్వారా ముందుకు పోయినప్పుడు సంపదను పెంచే దిశగా, ఉపాధి అవకాశాలను పెంచే దిశగా సాగే క్రమంలో తప్పనిసరిగా ఇందులో రెండవ ఆలోచన కానీ, భేదభావం గానీ ఈ సభలో కూర్చున్న పెద్దలు ఎవరితోను లేదు. ఈ ప్రాంతంలో పూర్తిస్థాయిలో స్థానికంగా పారిశ్రామికీకరణ జరగాలి. స్థానిక పారిశ్రామిక వేత్తలు ఎదగాలి. తప్పకుండా వారికి ప్రభుత్వ చేయూత ఉండాలి. స్థానికంగా ఉద్యోగావకాశాలలో ఇక్కడి యువతకు, సింహభాగం దక్కాలి. ఇదే మా ప్రభుత్వ విధానం కూడా. ఇందులో వారితో మాకు ఈ విషయంలో ఎలాంటి భేదభావం కానీ, రెండవ ఆలోచన వారికీ, మాకు ఉండవలసిన అవసరం లేదు. అయితే, ఈ పాలసీని ఏ రకంగా చట్టబద్ధం చేయాలనేది ఆలోచించవలసిన అవసరం ఉంది. అలాగే గౌరవ సభ్యులు భూములకు సంబంధించి మాట్లాడారు. ఇందులో నేను కరక్షన్ మాత్రమే చేస్తాను. ఇందులో నేను ఎవరితోను విభేదించడం లేదు. ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో చెప్పింది ఏమిటంటే, it is estimated that around 20 lakh acres of land is available in the State that has been identified as unfit for cultivation in Telangana area. Based on a detailed survey of these land parcels and identification of those parcels that are fit for industrial use and the industrial land bank for the State of Telangana will be developed. అంటే, 20 లక్షల ఎకరాల భూమిని ఈ ప్రభుత్వం గుర్తించడం జరిగింది. ఆ భూములకు సంబంధించి మేము సమగ్రంగా సర్వే చేసి, ఏ ఏ భూములు పారిశ్రామికీకరణకు అనుకూలంగా

ఉన్నాయో గుర్తిస్తామని చెప్పాము. అందులో భాగంగానే నేను చెప్పడం జరిగింది. ఏవైతే భూములు సాగుకు యోగ్యంగా లేవో, వాటిని కూడా గుర్తించడం జరిగింది. ఆ 20 లక్షల ఎకరాలలో జిల్లాల వారీగా కేటగిరీలు చేసుకున్నాము. అని కేటగిరి ఎ, బి, సి, అని చేసుకున్నాము. అందులో షబ్బీర్ అలీగారి జిల్లానే నెం.1గా ఉంది. ఆ 20 లక్షల ఎకరాలలోనుంచి సుమారు 2,20,000 ఎకరాల స్థలం పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నాయని గుర్తించడం జరిగింది. అందులో నిజామాబాద్ జిల్లాలోనే దాదాపు 57,000 ఎకరాల స్థలాన్ని మేము గుర్తించడం జరిగిందని వారికి తెలియజేస్తున్నాను.

**1.40 మ.** అందులో భాగంగా ఈ భూమిని కూడా గంపగుత్తగా, ఎవరికి పడితే వారికి ఇచ్చేద్దామనో, ఆశ్రిత పక్షపాతం కి చోటిచ్చే ఆలోచన ఏ రకంగానూ ప్రభుత్వానికి లేదు. తప్పకుండా ఈ భూకేటాయింపులు ఏరకమైన ఆరోపణలు లేకుండా, భూ సంతర్పణలు జరిగినాయనో, కావలసిన వాళ్లకు చట్టాలు చుట్టాలుగా మారిపోయాయనో, ఆరోపణలు రాకుండా, రాజకీయప్రమేయం తగ్గిస్తూ, రైట్ టు సింగిల్ విండో అనే ఆలోచనకి ప్రధాన భూమిక అదే. గతంలో జరిగిన పొరపాట్లు జరగకూడదు. ప్రభుత్వ భూమి అనేది ప్రజల ఆస్తి. ప్రజల ఆస్తికి ప్రభుత్వం ధర్మకర్తగా వ్యవహరించాలే తప్ప, ఏదో తనదయిపోయినట్లు, ఈ తాత్కాలికమైన పదవులు శాశ్వతమని భావించి, ఈ భూములను ఏ రకంగా పడితే ఆ రకంగా పంచి పెట్టడానికి మేము ఇక్కడికి రాలేదు. ముమ్మాటికి ప్రజల ఆస్తి ప్రజలకు చెందాలి, ప్రజల ఆస్తి ద్వారా వచ్చిన ఫలాలు ఈ రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలి అనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం ఉంది తప్ప, ఏ రకమైన ఆశ్రిత పక్షపాతానికి, అవినీతికి తావులేకుండా ముందుకు పోవాలనే ఉద్దేశంతో ఉన్నాము. అయితే ప్రధానంగా చేసిన ఒక సూచన ఏమిటంటే మీరు భూమిని ఈక్విటీగా అందించండి. ఆ భూమిని పెట్టుబడుల రూపంగా చూపినట్లయితే, తద్వారా పరిశ్రమలకు ఊతం ఇచ్చినవారు అవుతారని వారు చెప్పారు. మంచి సూచన. దానిలో తప్పేమీ లేదు, కాకపోతే ఇప్పుడున్న ప్రస్తుత విధానంలో ఎక్కడ పరిశ్రమలు పెట్టడానికి ఎవరిని ఆహ్వానించినా, ప్రైస్ ఫిక్సేషన్ కమిటీ ఒకటి పెట్టుకొని, భూకేటాయింపుల విషయంలో ఒక నిర్దుష్టమైన విధానంతో ముందుకు పోతున్నాం. అయితే భూమిని మొత్తానికి ఉచితంగా ఇవ్వడం, స్థానికులకోసం కేటాయించడం వంటివి మరి ఇప్పటికిప్పుడు సాధ్యపడే విషయం కాదు. కాని ఒక్కటి మాత్రం వాస్తవం. స్థానిక ఎంటర్‌ప్రెన్యువర్స్‌కి ఇందులో వాటా ఉండాలనడం సముచితం, దాంతో ప్రభుత్వం ఏకీభవిస్తుంది. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి, సానుకూలంగా స్పందిస్తాం. దీనిలో రెండో ఆలోచన లేదు. ఇంతకుముందు కొంతమంది పెద్దలు చెప్పినట్లు, ఉన్న భూమిలో స్థానికులకు ఇన్ని ఎకరాలు ఇద్దాం కొంత కోటా నిర్దేశించండి అని చెప్పారు. దానిలో మాకు ఏమీ ఇబ్బంది లేదు. ఈ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ముందుకు రావడానికి సిద్ధంగా ఉంది. దీనిపై గౌరవముఖ్యమంత్రిగారితో చర్చించి, విధానపరమైన నిర్ణయం త్వరలో ప్రకటిస్తాం. ఈ రోజు జిల్లాల వారీగా ఇండస్ట్రియల్ పార్కులు పెడతామని చెప్పాం. అలా పెట్టినప్పుడు మళ్లీ కొంతమంది పెద్దవాళ్లు తన్నుకుపోయే ప్రమాదం ఉంటుంది. ఎవరైతే సమాజంలో ఉన్నతవర్గాలవారు, డబ్బుపరంగానో, సామాజికంగానో లేదా మరో విధంగానో ఉన్నత స్థితిలో వారే మళ్లీ ఈ అవకాశాలను తన్నుకుపోయే పరిస్థితి ఉంది. అందుకే గౌరవ ముఖ్యమంత్రిగారు నిన్న శాసనసభలో మాట్లాడుతూ–కొత్తగా పెట్టబోయే ఇండస్ట్రియల్ పార్కుల్లో, ఎస్.సి, ఎస్.టి, బి.సి. వారికి వారికంటూ కొంత నిర్దిష్టమైన కోటా అమలుచేస్తామని స్పష్టంగా చెప్పారని నేను మీకు ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం ఇప్పటికే సానుకూలంగా ముందుకు వచ్చింది. ఈ బిల్లులోనే స్పష్టంగా ఒక మాట చెప్పడం జరిగింది. దళిత పారిశ్రామికవేత్తలకోసం ఎన్నో ప్రోత్సాహకాలు ఇస్తామని చెప్పాం, వారిని బ్యాంకులకు వెళ్లమని చెబితే, వాళ్లు బ్యాంకుల చుట్టూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగడానికే వాళ్లసమయం సరిపోతుంది. తీరా వాళ్లు బ్యాంకులకు వెళితే గ్యారంటీ ఏది, మీ తరఫున పెట్టే ఈక్విటీ ఎంత, ఈ రకంగా బ్యాంకులు సతాయిస్తాయని క్షేత్ర స్థాయిలో తిరిగే ఎవరికైనా తెలిసిన విషయమే. కాబట్టి ప్రభుత్వమే 200 కోట్ల రూపాయలు కట్టే విధంగా ఈ బిల్లులో పొందుపరచడం జరిగింది. దళిత పారిశ్రామిక ప్రోత్సహించడానికి 200 కోట్ల రూపాయలు, గిరిజన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి 100 కోట్ల రూపాయలు ఈ బిల్లులో పెట్టడం జరిగింది. సాధారణంగా మెగా ప్రాజెక్టులు అనగానే ఒక దురభిప్రాయం వచ్చే అవకాశం వుంది. ఎస్.ఇ. జడ్‌లు అంటే స్పెషల్ ఎకనామిక్ జోన్లు కాస్తా, స్పెషల్ ఎక్స్‌ప్లాయిటేషన్ జోన్లుగా మారిపోయే ప్రమాదం రానివ్వకండి అని మర్యాదపూర్వకంగా ఒక వార్నింగ్ ఇచ్చారు. అది వాస్తవం . ఎందుకంటే ఎస్.ఇ.జడ్‌లు అంటే పెద్దపెద్ద వారికే ప్రోత్సాహం ఇస్తూ, పెద్దపీటలు వేస్తూ, చిన్న వారిని విస్మరించే ప్రమాదం ఏదైతే ఉందో , దానిపట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. ఈ రోజు మెగా ప్రాజెక్టుల చుట్టూ వచ్చే అనుబంధ పరిశ్రమలు ఏవైతే ఉంటాయో, వాటిల్లో సింహభాగం స్థానికులకే దక్కే విధంగా ఖచ్చితంగా ప్రాధాన్యం ఇవ్వాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. చిన్న పరిశ్రమలు ఏవైతే ఉంటాయో అవే ఎక్కువ మందికిఉపాధి కల్పించేవి. ఎంట్రీ బారియర్స్‌లేకుండా, స్థానికులనే ప్రోత్సాహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇంకో మాట కూడా చెప్పాం.

ఇర్వై లక్షల ఎకరాలు అంటున్నాం. సగటున ఎకరం కోటి రూపాయలు వేసుకున్నా, విలువైన భూములివి అని అంటూ మాట్లాడినారు. వాస్తవం, ఇందాక నేను చెప్పాను. ప్రజల ఆస్తికి ప్రభుత్వం ధర్మకర్తలా వ్యవహరించాలి కాబట్టి, మేము సూత్రప్రాయంగా ఒక నిర్ణయం తీసుకున్నాం. విలువైన భూములు ఉన్నచోట , ఔటర్ రింగు రోడ్డు లోపల ఏవైతే ఉన్నాయో అక్కడనే, ప్రతివాళ్లు కావాలంటే జిల్లాలలో పరిశ్రమలు వచ్చే అవకాశం ఉండదు. కాబట్టి అన్ని జిల్లాలలో, అక్కడ ఉండే సహజవనరులను బట్టి,విస్తృతంగా వికేంద్రీకరిస్తూ, పరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చింది. ఈ ఇండస్ట్రియల్ పార్కుల్లో దళితులకు, గిరిజనులకు, బిసి లకు, మైనారిటీలకు అలాట్‌మెంటు చేయడమే కాకుండా, ఇండస్ట్రియలైజేషన్‌లో భాగంగా, దానిచుట్టూ హౌసింగ్ కాలనీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిశ్చయించింది. దానితో పాటుగా, ఖచ్చితంగా నైపుణ్యం ఉన్న వాళ్లనే తీసుకోవాలనే కాకుండా అన్ స్కిల్డ్ వాళ్లను కూడా తీసుకోవాలనే నిబంధనను తీసుకువచ్చాం. ఉదాహరణకి ఆదిభట్ల లో టిసిఎస్ అనే కంపెనీ వచ్చింది. అక్కడ అన్‌స్కిల్డ్ ఎంప్లాయ్‌మెంటు గాని, సెమీస్కిల్డ్ ఎంప్లాయ్‌మెంటుగాని, ఆ చుట్టుపక్కల ఉండే నాలుగైదు గ్రామాలలోని వందలాది మంది యువకులకి అక్కడ అవకాశం దొరికింది. రేపటి రోజున దీనిని అమలు పరుస్తూ, ఎక్కడ ఒక మెగా పరిశ్రమ వచ్చినా, అందులో, అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్, ఏవైతే ఉంటాయో, వాటిల్లో ఎనభై శాతం ఉద్యోగాలు స్థానికులకే అవకాశం కల్పించేలా ప్రభుత్వం తప్పకుండా ఒక పాలసీని రూపొందించడానికి సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.

దానితో పాటు, చిన్నతరహా పరిశ్రమలకు ఇవ్వవలసిన ప్రోత్సాహకాల కోసం, ఒక అట్రాక్టివ్ పాలసీని తీసుకువస్తున్నాము. ఇది వరకు ఉన్నదానికంటే మెరుగ్గా, అంటే పవర్ రిబేటే కావచ్చు, ఇంకా ఏదైనా అంశం కావచ్చు, అన్నిట్లో కూడా ప్రభుత్వం తప్పకుండా ఎస్ఎంఇ సెక్టారుని ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉందని తెలియచేసుకుంటున్నాను. అలాగే, ఇప్పుడున్న పరిశ్రమల సంగతి గురించి అడిగారు. దానికి సంబంధించి, ఉదాహరణకు కములాపూర్‌లోని ఏపి రేయాన్స్ గురించి పెద్దలు ప్రస్తావించారు. ఆ పరిశ్రమకు ఇప్పటివరకు ఒకరే కష్టమరున్నారు. ఆ ప్రొడక్ట్‌ని గ్రాసిమ్ అనే సంస్థ వాడేది. కాని దురదృష్టం ఏమిటంటే ఆ గ్రాసిమ్‌వారు ఆ ప్రొడక్ట్‌ని వద్దంటున్నారు. ఈ ముడిసరుకు ఇతరదేశాల నుంచి దిగుమతి చేసుకుంటే మాకు చౌకగా దొరుకుతుంది కాబట్టి మేము దానికి పోతాం, ఇక్కడ తయారయ్యే మెటీరియల్ ఇది వద్దు అని చెప్పడం జరిగింది. కాబట్టి దీనికి ప్రత్యామ్నాయం ఏమిటి అని మేము పరిశీలిస్తున్నాం. మన గౌరవ పార్లమెంటు సభ్యులు శ్రీ సీతారాంనాయక్ గారు ఇప్పటికే ఈ విషయమై పలుమార్లు గౌరవముఖ్యమంత్రిగారికి నివేదించి ఉన్నారు. ఐటిసి ఆధ్వర్యంలో పెట్టబోయే పేపరుమిల్లు భద్రాచలంలో కాకుండా, కనీసం ఇక్కడైనా పెట్టండి లేదా ఇంకొక యూనిట్‌నైనా ఇకకడ పెట్టడానికి దృష్టిసారించండని వారు ఇప్పటికే కోరి ఉన్నారు. తప్పకుండా ప్రభుత్వం ఈ విషయంలో ఒక ప్రయత్నం చేస్తూవుంది. కేంద్రప్రభుత్వంతో కూడా ఈ విషయమై సంప్రదింపులు జరుగుతున్నాయి. వారు కూడా మనకు సహకరించినట్లయితే అక్కడ పనిచేస్తున్న కార్మికులు రోడ్డున పడకుండా, వారిని ఆదుకునే ప్రయత్నం చేస్తామని తెలియచేస్తున్నాను. ఈ భూ సంతర్పణ లేదా భూ కేటాయింపులు మెగా ప్రాజెక్టుల వాళ్లకి మాత్రమే, వాళ్లు రాగానే వారికి వందల ఎకరాలు రాసిస్తామని కాదు. జిల్లాల వారీగా ఇండస్ట్రియల్ పార్కులు ఏవైతే ఏర్పాటుచేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉందో అందులో వెనువెంటనే ప్రతి నిబంధన, సెల్ఫ్ సర్టిఫికేషన్ గాని, ముప్పైరోజులలో అనుమతులు, పదిహేను రోజులలో అనుమతులు వంటివి కేవలం పెద్దవారికి మాత్రమే పరిమితమైనవి కావు. చిన్న తరహా పరిశ్రమలకు వర్తిస్తాయి. ఇందాక పెద్దలు డెఫినిషను ఏమిటి అని అడిగారు, దానిని ఒకమారు చెప్పాలి. మెగా ప్రాజెక్టు అంటే ఏమిటి, స్మాల్ అంటే ఏమిటి, మీడియం అంటే ఏమిటని అడిగారు. ఒకసారి ఆ క్లాసిఫికేషన్‌ను మీద్వారా సభకు వివరించాలని అనుకుంటున్నాను. మెగా ప్రాజెక్టుకి సంబంధించిన విషయంలో ప్రభుత్వం కొంత Flexibility ఉండాలని ఎందుకు అనుకుంటూ ఉంటుందంటే, ఎవరికో కేటాయింపులు చేయాలనో లేక ఎవరినో సంతృప్తిపరచాలనో కాదు, కొన్ని సందర్భాలలో రాష్ట్రానికి మేలు చేసే ప్రాజెక్టులు వచ్చే అవకాశముంటుంది. కాని అందులో కూడా మేము అనుకున్న నిబంధన ఏమిటంటే మెగా ప్రాజెక్టు అంటే కనీసం రెండువందల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టే సంస్థగాని, లేదా వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు కల్పించే సంస్థగాని, మెగా ప్రాజెక్టు క్రిందమనం నిర్వచనం చెప్పుకున్నాం. అదే విధంగా అదర్ లార్జ్ ప్రాజెక్ట్స్ అంటే పదికోట్ల నుంచి రెండువందల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టేసంస్థలను , లేదా ఆయా రంగాలను మనం అదర్ లార్జ్ ప్రాజెక్ట్స్‌గా తీసుకోబోతున్నాం. మీడియం ఇండస్ట్రీ అంటే ఐదు నుంచి పదికోట్ల వరకు పెట్టుబడి పెట్టే సంస్థలు. చిన్న తరహా అంటే ఇర్వై ఐదు లక్షల నుంచి ఐదుకోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టే సంస్థలు. మైక్రో సంస్థలు అంటే ఇర్వై ఐదు లక్షలకి తక్కువ పెట్టుబడి అవసరమయ్యే సంస్థలు. ఈ విషయంలో మేము స్పష్టంగా చెప్పేది ఒక్కటే. ఇప్పుడు మేం చెప్పిన నిబంధనలు అంటే పదిహేను రోజులలో, ముప్పై రోజులలో అనుమతులు, సెల్ఫ్ సర్టిఫికేషను లాంటివి ఈ సంస్థలు అన్నిటికి వర్తిస్తాయి. ఇవి కొంతమందికే పరిమితం కాదని పెద్దలందరికి

తెలియచేస్తున్నాను. ఈ కొత్త ప్రభుత్వం ఎంత క్రియాశీలకంగా వ్యవహరించిందో చెప్పడానికి ఒక విషయం ఇక్కడ ప్రస్తావించాలి. పాలసీ లేకపోయినప్పటికి, పాత పాలసీలో భాగంగానే కొన్ని విలువైన పెట్టుబడులను ఆకర్షించగలిగాం. కోకాకోలా అనే ఒక కంపెనీని మన రాష్ట్రంలో వెయ్యి కోట్ల రూపాయలతో బాట్లింగ్ కంపెనీ పెట్టడానికి ముందుకువచ్చిందని మీకు తెలియచేసుకుంటున్నాను. దానితో పాటు ఐకియా అనే స్వీడిష్ ఫర్నిచర్ కంపెనీ భారతదేశంలో మొదటిసారిగా తెలంగాణలో ఒక యూనిట్‌ను ఏర్పాటుచేయడానికి ముందుకి వచ్చిందని ఈ సందర్భంగా మీకు తెలియ చేసుకుంటున్నాను. ఐటిసి కంపెనీ, భద్రాచలం పేపరు మిల్లు ఎక్స్‌పాన్షన్ మూడువేల కోట్ల రూపాయలతో ఒకవైపు, మరోపక్క హైదరాబాద్ నగరంలో మాదపూర్‌లో ఫుడ్‌ప్రాసెస్ రంగంలో కూడా పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇక రాష్ట్రం వచ్చిన తరువాత మొట్టమొదటిసారిగా పెట్టుబడి పెట్టడానికి టాటా డార్నియర్ అనే ఎయిర్‌క్రాఫ్ట్ మ్యాన్యుఫాక్చరింగు సంస్థని మనం ఇక్కడికి ఆహ్వానించాము. పైలెటస్ అనే ఎయిర్ క్రాఫ్ట్ మ్యాన్యుఫాక్చరింగ్ సంస్థ, దానితో పాటు రువాగ్ అనే ఫైనాన్షియల్ సర్వీసెస్, తరువాత మహీంద్ర అండ్ మహీంద్ర అనే సంస్థ కూడా వారి కార్యకలాపాలను విస్తృత పరచుకుంటూపోతున్నారు. ఇలా చెప్పుకుంటూపోతే చాలా ఉన్నాయి జాన్సన్ అండ్ జాన్సన్, కోజెంట్ క్లాస్, రాణె ఇంజనీరింగ్, మొదవలైన వారు కూడా వారివారి ఆపరేషన్సును పెంచుతున్నారు. ఇది చాలా సంతోషించదగ్గ విషయం. దాంతో పాటు గౌరవ పెద్దలు చెప్పారు. గుజరాత్‌తో మనల్ని పోల్చుకుంటున్నాం. ఒకరితో పోల్చుకుంటూ మనం అదే రకంగా ముందుకి పోతే, కొంతనష్టం జరిగే అవకాశం ఉంటుందన్నారు. అది వాస్తవం. గుజరాత్‌తో మనని ఏ విషయంలో కూడా పోల్చుకోవడం లేదు. కేవలం కొన్ని సందర్భాలలో ఎక్కడైతే పోలిక ఉందో అది రేఖామాత్రంగా మాత్రమే ప్రస్తావించాను తప్ప, వారు చేసింది మనం చేయాలని కాదు. ఉదాహరణకి వాటర్ గ్రిడ్‌ని ప్రస్తావించాను. వాటర్ గ్రిడ్‌లో గుజరాత్‌లో చేసింది నిజానికి డ్రింకింగ్ వాటర్ గ్రిడ్ కాదు. అక్కడ వాళ్లు సర్దార్ సరోవర్ డ్యామ్ నుంచి నీళ్లు తీసుకుని, ఇరిగేషన్ కమ్ డ్రింకింగ్ వాటర్‌కి ప్లాన్ చేసారు. నేను మా అధికారులతో వెళ్లి సందర్శించి, అధ్యయనం చేసి వచ్చాను. అక్కడవాళ్లు చేసిందేమిటంటే ఇరిగేషనుకి కాలువలు తీసుకుపోయే క్రమంలో 400, 500 కిలోమీటర్లు నర్మదానది నుంచి తీసుకుపోయే క్రమంలో, కొన్ని పాయింట్స్‌లో నీళ్లు డ్రా చేసి, చుట్టుపక్కల ఉన్న గ్రామాలకి తాగునీరు అందించే ప్రయత్నం చేసారు. అంటే అక్కడ వారు ఇరిగేషన్ కమ్ డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు కలిపి చేసారు. మధ్యలో కొన్ని చోట్ల పవర్ కూడా ఎక్కడెక్కడ ఉత్పత్తి చేయగలుగుతారో అది కూడా చేసారు. కాని గుజరాత్‌కి మనకి ఈ విషయంలో పోలిక లేదు. గుజరాత్ వాటర్ గ్రిడ్‌కు మన వాటర్‌గ్రిడ్‌కు పోలిక లేదు. మనకు రెండు జీవనదులు ఉన్నాయి. గౌరవసభ్యులు శ్రీ షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ మనకు చెరువులు, కుంటలు, సరస్సులు చాలా ఉన్నాయని అన్నారు. అది వాస్తవం. కాని మన తెలంగాణలో నలభైఐదు వేల చెరువులు ఏవైతే ఉన్నాయో, అవి నేడు చాలా వరకు ధ్వంసం అయిపోయినాయి. కొన్ని ఆక్రమణలకు గురి అయినాయి, కొన్ని సరి అయిన పర్యవేక్షణ లేక, డబ్బులు కేటాయింపులు లేక, పూర్తి స్థాయిలో ఈరోజు కునుమర్లుగైన పరిస్థితి ఉంది. అందుకే మిషన్ కాకతీయ పేరుతో తెలంగాణ ప్రభుత్వం రాబోయే ఐదేళ్ల కాలంలో మొత్తం నలబై ఐదువేల చెరువులను పూర్తిస్థాయిలో పునరుద్దరించి, పూర్వ వైభవాన్ని తీసుకురావాలని ఒక బృహత్తరమైన లక్ష్యాన్ని కూడా పెట్టుకున్నాం. వీటిల్లో ఇరవైశాతం అంటే తొమ్మిది వేల చెరువులు, కుంటలు ఈ సంవత్సరంలో చేపట్టబోతున్నాం.అయితే వీటిని వాటర్ గ్రిడ్‌కు వాడుకోవచ్చు కదా అని వారి ప్రశ్న. చెరువులు, కుంటలు పెరిన్నియల్ సోర్సెస్ కాదు అధ్యక్షా, డిపెండబుల్ సోర్సెస్ కాదు. అకాలమైన కరువులాంటిది వచ్చినప్పుడు పూర్తిస్థాయిలో దానిని నమ్ముకుని,మన ప్రాజెక్టుని అంతా దానిమీదే డిజైన్ చేస్తే, ప్రజలకు మంచినీరు కూడా అందకుండా పోయే ప్రమాదం ఉంది. ఉదాహరణకు కామారెడ్డి నియోజకవర్గాన్నే తీసుకుంటే, మల్టిస్టేజ్ పంపింగ్ ద్వారా గోదావరి నీటిని సరఫరా చేయడానికి అతిపెద్ద పథకం తెలంగాణలో తీసుకువస్తున్నారు. మల్టిస్టేజ్ పంపింగ్ ద్వారా గోదావరి నుంచి నీళ్లు తీసుకువచ్చి, కామారెడ్డి ప్రాంతంలోని రెండువందల యాభైగ్రామాలకు సరఫరా చేయబోతున్నాం. నిజంగా ఇది చాలా మంచి కార్యక్రమం. రక్షిత మంచినీరు అనేది కనీస మానవహక్కుగా ఉండాల్సిన అవసరం ఉన్నది. ఈ విషయంలో నేను గౌరవ పెద్దలకి విజ్ఞప్తి చేసేదేమంటే..... గోదావరి, కృష్ణా జలాల కాచ్‌మెంట్ ఏరియా తెలంగాణలో ఏవైతే ఉన్నదో, దానిని తీసుకుని, వాడుకుని, గుర్తించబడిన ఇరవై ఆరు డిఫరెంటు సోర్సెస్‌ని గుర్తించడం జరిగింది. తమరి అనుమతితో మరొకరోజు ప్రత్యేకంగా డ్రింకింగ్ వాటర్ గ్రిడ్‌మీద గౌరవసభ్యులకి వివరించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. లేదంటే వారికి పూర్తి స్థాయిలో ఒక నోట్ సర్క్యులేట్ చేయమన్నా సిద్ధంగా ఉన్నాను. ఇదంతా ఎందుకు చెప్పడం అంటే గుజరాత్‌ని పూర్తిస్దాయిలో కాపీ కొడుతున్నాం అనే ఆలోచన కాకుండా, మంచిని నేర్చుకోవాలని ఉంది తప్ప, ప్రతిదాంట్లో గుజరాత్‌ని కాపీ కొట్టాలని మాకు లేదు. దాంతోపాటుగా వారు ఇంకో మాట అన్నారు. మనది అగ్రికల్చర్ బేస్డ్ స్టేట్ అని. ఇది వాస్తవం అధ్యక్షా. అందుకే ఆగ్రోబేస్డ్ ఇండస్ట్రీస్ అంటే టర్మరిక్, షుగర్‌కేన్, వరి,

మొక్కజొన్న వీటన్నిటికి కూడా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఊతం ఇవ్వాలి. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. గ్రీన్ హౌస్ కల్టివేషన్‌కి ఇప్పటికే కొన్ని చర్యలు తీసుకుంది. డ్రిప్ అండ్ స్ప్రింక్లర్ ఇరిగేషన్‌తో విస్తీర్ణాన్ని పెంచాలనే ప్రయత్నంలో ఉన్నాం.దాంతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీకి పెద్దఎత్తున ఊతం ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నాం. ఈ రోజు కేంద్రప్రభుత్వం ప్రారంభించిన ఫుడ్ ప్రాసెసింగ్ మిషన్ ఏదైతే ఉందో దానితో కూడా అనుసంధానం చేసుకుని, మన రాష్ట్రంలో ఉన్న ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీని అభివృద్ధి చేయాలని ఈ ప్రభుత్వం సంకల్పిస్తోంది. ఇంకొక ముఖ్యమైన మాట మన గౌరవసభ్యులు చెప్పారు. ల్యాండ్ అలాట్‌మెంటులో పారదర్శకత ఉండాలని చెప్పారు. వాస్తవం అది. ఈ ప్రయత్నంలో భాగంగా గతంలో జరిగిన అలాట్‌మెంట్లని కూడా రెవ్యూ చేస్తాం . ఎవరెవరైతే, ఏ పారిశ్రామిక వేత్తలు తమకు ఇచ్చిన భూమిని సద్వినియోగం చేయలేదో, ప్రజలకు ఉపాధి కల్పించలేదో, వారికై వారు రాసిచ్చిన నిబంధనలను తుంగలో తొక్కారో, అలాటివన్నీ రెవ్యూచేసాము. వాటిని క్యాన్సిల్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాము. ముఖ్యంగా ఐటి పరిశ్రమలో, హైదరాబాద్ చుట్టుపక్కల ఏవైతే భూకేటాయింపులు జరిగాయో, వాటి విషయంలో కూడా ఇప్పటికే రెవ్యూ చేసినాము. అవసరమైతే వాటిని కాన్సిల్ చేయడానికి వెనుకాడబోము. కాని పారిశ్రామికవేత్తలు నిజమైన కార ణాలవల్ల పరిశ్రమలు తెరవలేకపోయినట్లయితే, వారు అనుకున్న విధంగా ఉపాధి కల్పించలేకపోయి ఉంటే, వాటిని ప్రత్యేక కేసులుగా పరిగణిస్తాము. ప్రభుత్వం నుంచి భూములు తీసుకుని, రియల్ ఎస్టేట్ దందాలు చేసే వారికి అడ్డుకట్టవేయవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఈ విషయంలో సీరియస్‌గా ఉందని తెలియచేసుకుంటున్నాను. దాంతోపాటు పెద్దలు నాగేశ్వర్‌గారు మాట్లాడుతూ-విలువైన సూచనలు చేసారు. ఖాయిలా పడ్డ పరిశ్రమల గురించి చెప్పారు. ఆజంజాహి మిల్లు భూమి ఇప్పటికే అన్యాక్రాంతమయింది, దానిని ఇప్పుడు పునరుద్ధరించే పరిస్థితి లేదు కాబట్టే ప్రభుత్వం ఈ రోజు వరంగల్‌కేంద్రంగా ఒక టెక్స్‌టైల్ పార్కుని లక్ష లూమ్స్‌తో స్టార్ట్‌చేసి, భవిష్యత్తులో విస్తరించే ఆలోచనలో ఉంది. దాంతో పాటుగా ఇతర పబ్లిక్ సెక్టార్ యూనిట్సు గురించి కూడా ప్రస్తావించారు. వీటి విషయంలో కేంద్రం, రాష్ట్రం కలిసి కొన్ని కార్యక్రమాలు చేయవలసి ఉంటుంది. కేంద్రానికి సంబంధించి వారొక మాటన్నారు. రైల్వేకి సంబంధించి గాని, లేదా కేంద్రానికి సంబంధించి ఇతర పాలసీల గురించి గాని, కొంత అగ్రెసివ్ ఫాలో అప్ ఉండాలి. ఇప్పటికే గౌరవ ముఖ్య మంత్రిగారు శాసనసభలో ఈ విషయం చెప్పారు. కేంద్రానికి సంబంధించిన పథకాల గురించి ఒక పక్క మన గౌరవ పార్లమెంటు సభ్యులు ఫాలో అప్ చేస్తూనే, వారి ఒత్తిడి ఢిల్లీలో కొనసాగుతుంది దీనికి ఒక చిన్న ఉదాహరణ చెప్పాలంటే..... గతంలో కొత్తపల్లి నుంచి మనోహరాబాద్‌కి, మన గౌరవ ముఖ్యమంత్రిగారు గతంలో కేంద్రమంత్రిగా పనిచేసినప్పుడు వారి చొరవతో ఒక రైల్వేలైను సాధించుకున్నాం. కాని, ఆయన ఆ నాడు కరీంనగర్ నియోజక వర్గంలో ఉన్నారు కాబట్టి, ఆ ప్రయత్నం వారు చేసి, ఆ లైన్‌ను సర్వే చేయడానికి మనం సాధించుకున్నాం అధ్యక్షా. మళ్లీ దానిపై ఈ రోజు కదలిక రాలేదు. మరల ఇప్పుడు మన పార్లమెంటు సభ్యులు ఏదైతే ఢిల్లీలో వత్తిడి తీసుకువచ్చారో, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం తన వాటా కట్టడానికి ముందుకువచ్చిందో, తెలంగాణలో రైల్వే లైను తక్కువగా ఉందని అక్కడవాదించగలిగామో, దాని ఫలితంగా ఇప్పుడు కొత్తపల్లి-మనోహరాబాద్ లైనుకి కేంద్రం పచ్చజెండా ఊపింది. ఆ రకంగా ప్రతి అంశంలో మనం అగ్రెసివ్‌గా ముందుకి పోయినట్లయితే, ఢిల్లీలో ఫాలోఅప్ సరిగా ఉన్నట్లయితే, తప్పకుండా మనం అనుకున్న ఫలితాలు సాధించవచ్చు. దీనికోసం ఒక ప్రత్యేకమయిన సెల్‌ను కూడా ఏర్పాటుచేసి, రాబోయే రోజులలో ముందుకి పోబోతున్నామని తెలియచేస్తున్నాను అధ్యక్షా..

**2.00 మ.** స్కిల్ బిల్డింగ్ మిషన్ గురించి చెప్పారు. భారత ప్రభుత్వం ఈరోజు చేస్తున్న కార్యక్రమంలో భాగంగా అన్ని రంగాలలో ఉండే స్కిల్స్‌ని ఒక గొడుగు క్రిందకి తీసుకొచ్చి దానికి ప్రత్యేకంగా ఒక మినిస్టర్‌ని కూడా పెట్టారు. తెలంగాణ ప్రభుత్వం కూడా National Skill Development Corporation (NSDC), ఇజిజియం ఒకవైపు, రీమ్యాప్ ఒకవైపున్నాయి, ఇతర స్కిల్ మిషన్స్‌ని అనుసంధానం చేసి ముందుకు పోవాలనే ఆలోచనలో ఉంది. ఆల్‌రెడీ ప్రయత్నాలు సాగిస్తున్నాం. ఇండస్ట్రీస్‌తో ప్రాథమికంగా ఒక మీటింగు కూడా పెట్టుకున్నాం. Apprenticeship Act కూడా తీసుకరావాలనే ఒక మంచి సూచనని డాక్టర్ నాగేశ్వర్ గారు చేశారు. గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి, కాలేజీలను, విద్యార్థులను పరిశ్రమలతో అనుసంధానం చేస్తూ ముందుకు పోవాలనుకుంటున్నాం. పెద్దలు National Academy of Construction-NAC గురించి ప్రస్తావించారు. ఆ విషయంలో కొంత గొడవ నడుస్తున్న విషయం మీకు తెలుసు . ఆంధ్రప్రదేశ్ 2 ప్రభుత్వం ఈరోజు కవ్వింపు చర్యలలో భాగంగా హైదరాబాదులో కేంద్రీకృతమైన న్యాక్‌కి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని ఛైర్మన్‌గా నియమిస్తూ ఒక ఉత్తర్వు జారీ చేశారు. నిజానికి ఇది తలా తోకా లేని ఆలోచన. కేవలం కెలికి కయ్యం పెట్టుకోవడానికి ప్రయత్నం చేశారే తప్ప అది మంచి ఆలోచన మాత్రం కాదు. ఇటువంటి సందర్భాలు వచ్చినపుడు మాత్రం గౌరవ పెద్దలందరూ సహకరిస్తే మనం న్యాక్‌ని విస్తృతం చేయవచ్చు, మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించడానికి అవకాశం ఉంటుంది.

పవర్ గురించి అడిగారు. తెలంగాణ విద్యుత్ సమస్యలో ఉన్న మాట వాస్తవం, అందులో దాచుకోవడానికి ఏమీ లేదు. ఈ విషయంలో మూడంచెల ప్రణాళికతో ముందుకు పోతోంది. Short term strategy, Medium term strategy and Long term strategy రూపొందించుకున్నాం. దానికి అనుగుణంగా ముందుకు పోతున్నాం. షార్ట్ టెర్మ్ స్ట్రాటజీ లో ఆల్‌రెడీ 500మెగావాట్ల సోలార్ ఎనర్జీ కోసం బిడ్స్ పిలిచాం. మొత్తం భారదేశంలో లోయస్ట్ యావరేజ్ ప్రైస్ రూ.6.72పైసలు, subject to correction. ఆ బిడ్స్ కూడా ఫైనల్ అయ్యాయి, అది ఐదు వందలా, వెయ్యి మెగావాట్లా, ఇంకా ఎక్కువా అన్నది చూడడానికి ప్రదీప్ చంద్ర గారి ఆధ్వర్యంలో ఒక కమిటీ నియమించడం జరిగింది. టెండర్స్ ఫైనలైజ్ చేసి ఆరేడు మాసాలలో విద్యుత్‌ని తేవడానికి ప్రయత్నం చేస్తున్నాం. రూ.2350కోట్ల పైచిలుకు మొత్తం ఖర్చు పెట్టి పెద్ద ఎత్తున కరెంటు కొనుగోలు చేసి విద్యుత్ సమస్య నుంచి తాత్కాలిక ఉపశమనం కలిగించడానికి ప్రయత్నం చేశాం.

మీడియం టెర్మ్ స్ట్రేటజీలో ప్రధానంగా మూడు కార్యక్రమాలు చేశాం. మొన్న ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో వెళ్లిన బృందం ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వంతో వెయ్యి మెగావాట్ల కోసం యంఓయు చేసుకున్నది, రాబోయే 12, 16 మాసాలలో అక్కడి నుంచి వెయ్యి మెగావాట్లు తీసుకొచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం మన షార్టేజ్ it is anywhere 800MW to 1200MW per day. ఆలోటును పూడ్చుకునే కార్యక్రమంలో భాగంగా మీడియం టెర్మ్ స్ట్రేటజీలో ట్రాన్స్‌మిషన్ లైన్స్ వేసుకోవడం, కేస్-1 బిడ్డింగ్ చేస్తున్నాం. రాబోయే ఆరు నెలల్లో ఖమ్మం జిల్లా నుంచి ఒకలైను అందుబాటులోకివస్తుందని చెబుతున్నారు. ఇంకొక లైన్ శ్రీకాకుళం జిల్లా టెక్కలి-ఛత్తీస్‌ఘడ్ నుంచి 12, 14 నెలల్లో వస్తుందని చెప్పారు. నిజాంబాదు జిల్లా వార్ధా నుంచి డిచ్‌పల్లి, డిచ్‌పల్లి నుంచి మహేశ్వరం వరకు మరొక లైన్ 16 నుంచి 18 నెలల్లో వస్తుందని అంటున్నారు. రాబోయే ఒకటిన్నర సంవత్సరం కాలంలో విద్యుత్ సమస్యని శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాం.

దీర్ఘకాలిక స్ట్రేటజీలో భాగంగా – ఒక్క ఖమ్మం జిల్లాలోనే ఆరు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం ఇప్పటికే ప్రణాళికలు రూపొందించుకున్నాం, బిహెచ్ఇయల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాం. రాబోయే మూడున్నర సంవత్సరాలలో ఖమ్మం జిల్లా మణుగూరులోఆరు వేల మెగావాట్లు ఉత్పత్తి చేయాలని ప్రయత్నం చేస్తున్నాం. మొత్తానికి ఈ ఐదు సంవత్సరాల కాలంలో తెలంగాణ ఒక విద్యుత్ సర్‌ప్లస్ ఏరియాగా ఎదగాలి, తద్వారా పారిశ్రామికీకరణ ముందుకు పోయేలా వేగంగా అడుగులు పడేలా చర్యలు తీసుకుంటున్నాం.

పరిశ్రమలు రావాలంటే ఇక్కడ కాలుష్యం పెరగాలనే ఆలోచన, మరొకటో లేదు. ఒక వైపు పర్యావరణ సమతుల్యతని పాటిస్తూ, effluent plants విషయంలో frequent quality inspections చేస్తూ, ఇన్‌స్పెక్షన్స్ అంటే ఎవరో పోయి వాళ్ల మీద దాడి చేయడం గాకుండా, పూర్తి స్థాయిలో అవినీతి రహితంగా పారిశ్రామికీకరణని ప్రోత్సహించడానికి, కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధి కల్పనకి, wealth creation కి బాటలు వేసే దిశగా ఈ బిల్లు ఉన్నందుకు పెద్దలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను, వారు చేసిన సూచనలు సానుకూలంగా స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నిన్న ఏవిధంగానైతే శాసనసభలో ఏకగ్రీవంగా బిల్లు పాస్ కావడానికి తోడ్పడ్డారో ఈరోజు కూడా అదే రకంగా సానుకూలంగా ముందుకు రావాలని వారి సహకారాన్ని అర్థిస్తూ ఈ బిల్లుని పాస్ చేయవలసిందిగా కోరుకుంటూ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి: యన్‌యస్‌యఫ్ గురించి చెప్పాలని కోరాను. మంత్రిగారు సమాధానం చెబుతారని ఆశించాను, కానీ చెప్పలేదు. గత పది రోజుల నుంచీ దానిమీద ప్రశ్న వేస్తున్నాను కానీ రావడం లేదు. ఒక పదిహేను రోజుల్లో మీరు నిర్ణయం తీసుకుంటే అది వచ్చే సంవత్సరం నడుస్తుంది. లేకుంటే అది మూతపడే ప్రమాదం ఉంది. దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె.టి.రామారావు: షుగర్ ఫ్యాక్టరీ గురించి వారు ప్రశ్న అడిగిన మాట వాస్తవం. అది బిల్లుకి సంబంధించిన అంశం కాకపోయినా దాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళతాం. మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డిగారు ఇప్పటికే రెండు, మూడు సార్లు ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చారు. తప్పకుండా త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటాం.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, మా పార్టీ సభ్యులు చాలా మంది చాలా సూచనలు చేశారు. వాటిల్లో కొన్నింటిపై మంత్రిగారు స్పందించారు. బిల్లుని elaborate గా చేశారు. అయితే బిల్లుని in principle వ్యతిరేకించాలనే ఉద్దేశ్యం మాకు లేదు. సభ్యులు చాలా ఉపయోగకరమైన సూచనలు చేశారు, అందులో చాలావరకు మంత్రిగారు యాక్సెప్ట్ కూడా చేశారు. నేను చేసే రిక్వెస్ట్ ఏమంటే – ఒక socialistic pattern లో బిల్లులో మార్పులు చేయాలని ఏవైతే సూచనలు వచ్చాయో వాటిని incorporate చేసుకుని బిల్లుని మళ్లీ సభలో ప్రజెంట్ చేస్తే దాన్ని సపోర్టు చేయడానికి సిద్ధంగా ఉన్నాం. For every Government, this is a problem, commit చేసి పోతున్నాం, తర్వాత because of various reasons మనం

చేసిన కమిట్మెంట్సుని fulfill చేయలేకపోతున్నాం. It is a very important policy decision. అవసరమైతే ఒకరోజు కౌన్సిల్ ని పొడిగించండి. ఇబ్బందేమీ లేదు. ఆవిధంగా చేస్తే చాలా మేలు చేసిన వాళ్లవుతారని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.టి.రామారావు: ఒకసారి బిల్లు పాసైన తర్వాత, రూల్స్ ఫ్రేమింగులో వాళ్లను సంతృప్తిపరచే విధంగా వాళ్లు చెప్పిన సూచనలను క్రోడీకరించి పొందుపరచడానికి మాకేమీ అభ్యంతరం లేదు. ఇంత విస్తృతంగా బిల్లు మీద చర్చ జరిగిన తర్వాత, బిల్లు మీద 11 మంది సభ్యులు మాట్లాడిన తర్వాత రేపు కూడా సభని కొనసాగించాలని కోరడం భావ్యం కాదు. బడ్జెట్ సెషన్ కూడా ఎక్కువ దూరంలో లేదు. మేము వాళ్లకి ఇచ్చిన మాటని నిలబెట్టుకోలేకపోయినా, వాళ్లు ఇచ్చిన సలహాలు రూల్స్‌లో పొందుపరచకపోయినా ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం తప్పకుండా భవిష్యత్తులో వారికి ఉంటుంది. కాబట్టి దయచేసి ఈ బిల్లుని పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: The question is:

"That the Telangana State Industrial Project Approval and Self-Certification System (TS-iPASS) Bill, 2014 (L.A. Bill No.2 of 2014) be taken into consideration.

(PAUSE)

The motion is carried and the Bill is considered.

**Clauses 2 to 27, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 27, Clause 1, Enacting Formula & Long Title" do stand part of L.A. Bill No.2 of 2014.

(PAUSE)

The motion is carried and the Clauses 2 to 27, Clause 1, Enacting Formula and Long Title do stand part of the L.A.Bill No.2 of 2014.

SRI K.T. RAMA RAO, MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT AND INFORMATION TECHNOLOGY (ON BEHALF OF THE HON'BLE CHIEF MINISTER): Chairman Sir, I beg to move that:

"That the Telangana State Industrial Project Approval and Self-Certification System (TS-iPASS) Bill, 2014 (L.A. Bill No.2 of 2014)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Telangana State Industrial Project Approval and Self-Certification System (TS-iPASS) Bill, 2014 (L.A. Bill No.2 of 2014)" be passed.

(PAUSE)

The motion is carried and the Bill is passed.

—interruption—

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

శ్రీ డి. శ్రీనివాస్ మరియు ఇతరులు – ప్రజాస్వామ్య స్ఫూర్తికి భిన్నంగా, రాజ్యాంగ నిబంధనలు, పార్టీ ఫిరాయింపు చట్టాలను ఉల్లంఘిస్తున్న ప్రభుత్వ వైఖరిపై చర్చించాలంటూ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైంది. Now, the House is adjourned for lunch break and to meet again at 4.00p.m. ప్రెస్ మిత్రులు కూడా లంచ్‌లో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

(The House, then adjourned at 2.10p.m. for lunch and to meet again at 4.00 p.m.)

***

4.00 సా.

(THE HOUSE REASSEMBLED AT 4.00 P.M.)

(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: Item No.I - All the papers are deemed to have been laid on the Table:

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

1. A copy of the Statement of Fiscal Policy, as required under Section 5 of the Fiscal Responsibility and Budget Manageemnt Act, 2005.

2. A copy of the Report of the Comptroller and Auditor General of India on General and Social Sector (Report No.1) pertaining to the Government of Andhra Pradesh for the year 2014, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

3. A copy of the Report of the Comptroller and Auditor General of India on the functioning of Directorate of Mines and Geology (Report No.2) pertaining to the Government of Andhra Pradesh for the year 2014, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

4. A copy of the Report of the Comptroller and Auditor General of India on Economic Sector (Report No.3) pertaining to the Government of Andhra Pradesh for the year 2014, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

5. A copy of the Report of the Comptroller and Auditor General of India on Revenue Sector (Report No.4) pertaining to the Government of Andhra Pradesh for the year 2014, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

6. A copy of the Report of the Comptroller and Auditor General of India on Public Sector Undertakings (Report No.5) pertaining to the Government of Andhra Pradesh for the year 2014, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

7. A copy of the Report of the Comptroller and Auditor General of India on Local Bodies (Report No.6) pertaining to the Government of Andhra Pradesh for the year 2014, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

## సభా కార్యక్రమం

## ప్రకటనలు

**ANNOUNCEMENT - 1**

MR. CHAIRMAN: I am to announce to the House that the answers pertaining to 73 Starred Questions, 9 Un-starred Questions and 3 Short Notice Questions, which are not included in the business on any day till 28.11.2014 are placed on the Table of the House and they shall form part of the proceedings of the House.

I am also to announce to the House that the Ministers concerned are directed to furnish replies directly to the Members as regards the remaining Starred, Un-starred, Short Notice Questions, Notices under Rules 70 and 311, which were admitted and communicated to the Departments for which answers have not been furnished.

**ANNOUNCEMENT - 2**

I am to announce to the House that I have received following message from the Hon'ble Speaker, Telangana Legislative Assembly:

"In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, I transmit a copy of the following Bill as passed by the Legislative Assembly on 28th November, 2014.

"The Telangana Appropriation Bill, 2014 (L.A. Bill No.3 of 2014). "

The above Bill will be taken-up now.

## ప్రభుత్వ బిల్లు

## 2014, తెలంగాణ ద్రవ్య వినిమయ బిల్లు (ఎల్.ఎ.బిల్లు నం.3/2014) (ఆమోదించబడినది)

**L.A.BILL NO. 3 OF 2014**

SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE) : Chairman Sir, I beg to move that:

"That the Telangana Appropriation Bill, 2014 (L.A. Bill No.3 of 2014)" be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved. Now, discussion on consideration of the Bill. I request the Leader of Opposition to speak on the Bill.

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు పెట్టినందుకు చాలా సంతోషం. 20, 22 రోజులుగా బడ్జెట్ ప్రవేశ పెట్టి దానిపై సుమారుగా 5 రోజులుగా జనరల్ బడ్జెట్‌పైన చర్చించి, జనరల్ బడ్జెట్‌ను పాస్ చేయించుకొని అసెంబ్లీలో Demands for Grants పైన చర్చించి చివరగా అప్రాప్రియేషన్ బిల్లుకి వచ్చాం. కొద్దిసేపు క్రితమే అసెంబ్లీలో అప్రాప్రియేషన్ బిల్లు పాస్ కావడం జరిగింది. ఇప్పుడు ఆర్థిక శాఖ మంత్రి గారు శాసన పరిషత్తులో అప్రాప్రియేషన్ బిల్లు ఆమోదం కోసం కోరడానికి వచ్చినారు. ప్రధానంగా ఎక్కువ వివరాల్లోకి పోదలచుకోలేదు. ఏందుకంటే, నేను బడ్జెట్‌పైన మాట్లాడినప్పుడే దీనిలో ఉన్న లొసుగుల గురించి మొత్తం చెప్పాను. ఒక ఆశాజనకమైన బడ్జెట్‌ని మీరు ప్రవేశపెట్టారు. దానిని సాధించగలిగితే చాలా సంతోషం. సాధించే అవకాశాలు ఏమాత్రం కూడా లేవు. లక్షకోట్ల రూపాయలకి పైబడి పెట్టడం జరిగింది. ఏ కోశాన చూసినా ఆదాయం, రెవెన్యూ గాని including barrowings ఇవన్నీ, సిఎస్‌ఎస్ గ్రాంటు గాని, రెగ్యులర్ గ్రాంటు గాని, state sharing grants గాని, ప్రధానంగా state sharing upto October గాని, state sharing for next five months కి గాని ఇవన్నీ కూడా కలిపితే రూ70వేల కోట్లు దాటడం లేదు. చివరకు ఎంత చూసుకున్నా రూ.75వేల కోట్ల వరకు పోవచ్చు. రూ.25వేల కోట్లు లోటు ఉంటుంది.

మీరు ఎంతైతే ఆశాజనకంగా చూపించారో మీ ఆలోచన విధానానికి, మీ కోరికను నేను అభినందిస్తున్నాను. కాని దానిని ఫుల్‌ఫిల్ చేయగలుగుతామా అనేది చాలా గొప్ప క్వశ్చన్ మార్కు? అటువంటి పరిస్థితుల్లో మనందరం కలసి తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేశాం. మన పోరాటం తెలంగాణ రాష్ట్రం వెనుకబడ్డది అన్న భావనతో కాదు. అది మేము ఒప్పుకోడానికి సిద్ధంగా లేము. అన్నివిధాల తెలంగాణ రాష్ట్రం ముందుగా ఉన్నది. కాని మన ఆత్మ గౌరవానికి, సెల్ఫ్ రెస్పెక్ట్ కొరకు, సెల్ఫ్ రూల్ కొరకు మనం ఈ పోరాటం చేశాం. ఆత్మ గౌరవం ముందు ఏదీ కూడా ప్రధానం కాదన్న భావనతో పోరాటం చేశాం. ఇది ఒక సమిష్టి పోరాటం. చాలా మంది వివిధ రకాలుగా పోరాటం చేసినా, ఏ స్థాయి వారు వారి, వారి స్థాయిలో పోరాటం చేసినా చివరకు రాష్ట్రాన్ని మనం సాధించుకోగలిగాము. దానికి యుపిఏ ఛైర్ పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ గారు ఇచ్చిన సహకారం మనందరికి కూడా తెలిసిన విషయమే. గౌరవ ముఖ్యమంత్రి గారితోపాటు మనందరం కూడా ఈ హౌజ్‌లో వారిని అభినందించిన మాట తెలిసిన విషయమే. అసెంబ్లీలో కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు ఆర్థిక శాఖ మంత్రి గారు కూడా శ్రీమతి సోనియాగాంధీ గారిని ప్రశంసించిన మాట మనం గమనించాం.

తెలంగాణ ప్రజలు కోటి ఆశలు పెట్టుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనేది ఏ అంశాలపైన అన్నామనేది నేను facts, figuresకి ఎక్కువ పోదలచుకోలేదు. Jugglery figures I don't believe in it. ఎందుకంటే ప్రాక్టికల్‌గా ఏం జరుగుతది, ఏం చేయగలుగుతాం, ఏది వాస్తవం అనేదాని మీద నేను మాట్లాడదలచు కున్నాను. ఇవన్నీ చూస్తా ఉంటే, ఈరోజు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల యొక్క బడ్జెట్ ఫిగర్స్ లక్షల్లోకి వెళ్లిపోయింది. ఆ రాష్ట్రం గురించి నేను మాట్లాడదలచుకోలేదు. అది నాకు అనవసరమైన విషయం. ఈ రాష్ట్రం గురించి నాకు శ్రద్ధ, పట్టుదల ఉంటుంది. ఈ రాష్ట్రంలో ప్రజలందరు శుభిక్షంగా, ఆనందంగా ఉండాలని కోరిక ఉంటుంది. రాష్ట్రం అభివృద్ధి కావాలనే కోరిక ఉంటుంది. గనుక మేము చెప్పేదేమంటే, ఈరోజు మీరు పెట్టిన మ్యానిఫెస్టో, రిసోర్సెస్‌కి తగ్గట్టుగా బడ్జెట్ కనపడడం లేదు. వాస్తవంగా మాట్లాడాలంటే–ప్లాన్ బడ్జెట్‌లో 10 శాతం కూడా ఖర్చవుతుందని అనుకోవడం లేదు. ఈ ఆర్థిక సంవత్సరానికి ఇంకా మూడు మాసాలున్నాయి. మీరన్ని అప్రూవ్ చేసి, శాంక్షన్స్ ఇచ్చి, టెండర్స్ పిలచి చేసే సరికి సమయమంతా అయిపోతుంది. ప్రధానంగా టిఆర్ఎస్ యొక్క బడ్జెట్ అనేది నా దృ ష్టిలో ఒక statutory requirement గనుక మనమేదో ఎక్సర్‌సైజ్ చేస్తున్నాం. గాని నిజమైన టిఆర్ఎస్ బడ్జెట్ ఫిబ్రవరి, మార్చిలో ఎప్పుడు ప్రవేశపెడుతారో అప్పుడు కనిపిస్తుందని నేను భావిస్తున్నాను. మాకు రెండు గదుల ఇల్లు ఎప్పుడు వస్తదా? అని ఈరోజు ప్రజలందరు వెయ్యి కళ్లతో చూస్తున్నారు. వెయ్యి రూపాయల పింఛను మొదలు పెట్టారు. దానిలో ఎన్నో సమస్యలు వస్తున్నాయి. అర్హులైన వారికి కూడా చాలా మందికి రాకపోవడం వల్ల చాలా మంది చనిపోతున్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. On an average everyday eight to ten ఆత్మహత్యలు జరుగుతున్నాయి. లక్ష రూపాయల రుణమాఫీ గురించి నేను మొన్న చెప్పాను, ఈరోజు కూడా చెబుతున్నాను. కేంద్రంలో యుపిఏ ప్రభుత్వం ఉన్నప్పుడు రుణ మాఫీ చేసినప్పుడు వాళ్ల రుణాలన్ని ప్రభుత్వానికి ట్రాన్స్‌ఫర్ అయినాయి. ట్రాన్స్‌ఫర్ అయ్యాక, it was between the Government and Banks. ఆ రకంగా మీరు బ్యాంక్స్‌తో మాట్లాడుకొని to the extent of one lakh, అంతకంటే తక్కువ ఉన్నవారివి సాధారణంగా మాఫీ అయిపోతాయి. లక్ష రూపాయల వరకు మీరు ప్రభుత్వానికి ట్రాన్స్‌ఫర్ చేసుకొని దాని ఇంట్రస్ట్ ఉన్నా, ఏదున్నా దానిని మీరు ఏరకంగా దానిని తేర్చుకుంటారో ప్రభుత్వం బ్యాంకుల వారితో తేల్చుకోవాలి. కానీ, రైతులకు మట్టుకు తొందరగా ఈ లక్ష రూపాయల బర్డెన్ మామీదనుండి పోయిందన్న విశ్వాసం వారికి కలిగించకుంటే దానియొక్క వడ్డీలు పెరుగుతూ వారి ఆత్మహత్యలు సాగుతూనే ఉంటాయి. కనుక దానికి అతి తొందరలో ఫుల్‌స్టాఫ్ పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. పింఛనుల విషయంలో కూడా మీకు సర్వేలు వచ్చి ఉంటాయి. మళ్లీ ఒకసారి దానిని తొందరగా రెక్టిఫై చేసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇచ్చి వారి లోపల ఉన్న అసంతృప్తిని తొలగించాలి. ఆ అసంతృప్తి భావనతో ఆత్మహత్యల వరకు కాడా పోయే అవకాశం ఉంది గనుక మనందరం ఒక ప్రత్యేకమైన బాధ్యత తీసుకొని ఈ పరిస్థితి రాకుండా చూడాల్సిన అవసరముందనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను.

అదేరకంగా ఇంకా చాలా పథకాలు పెట్టారు మీరు. ప్రజలు ఎన్నో ఆశలతో చూస్తున్నారు. దయచేసి వారి ఆశలను వమ్ము పరచకండి. ఆనాడు మనం తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడుతున్న సందర్భంలో యాభై, అరవై సంవత్సరాలు అయిపాయె ఇంకా ఇది వచ్చేట్లు లేదని అమరులుగా వందలాది మంది యువకులు ప్రాణాలు కోల్పోయారు. వారి త్యాగఫలంగా ఈరోజు మనకు తెలంగాణ వచ్చింది. ఈనాడు ఉన్న రాష్ట్రంలో ఎవరిని కూడా అసంతృప్తితో మరణించే అవకాశం రానివ్వకుండా, ఆత్మహత్యలు చేసుకునే అవకాశం రానివ్వకుండా చూసే బాధ్యత మనందరిపైన ఉన్నది. దాంట్లో మా సహకారం పూర్తిగా ఉంటుంది. ఎందుకంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ప్రతి ఒక్కరు శుభిక్షంగా, సంతోషంగా ఉండాలి. మనమిచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చాలి. వారందరు కూడా ఆనందోత్సాహాలతో ఉండాలన్న భావన మనందరి యొక్క ఆలోచన.

ఈ బడ్జెట్‌లో చూసినట్లయితే–అందులోని లోపాల జోలికి పోను గాని, ఇప్పుడు మనం బంగారు తెలంగాణ అని అన్నారు. నేను ఇదివరకు చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. బంగారు తెలంగాణ అనేది ఆల్‌రడీ మనం ఇచ్చినాం, మనం బంగారు తెలంగాణలోనే ఉన్నాం. దయచేసి మీరు రత్నాల తెలంగాణాను చేయండి. ఎందుకంటే ఇప్పుడు మనం చూసినట్లయితే per capita income తెలంగాణాలో 93వేలు రూపాయలుగా ఉంది. నేసనల్ ఆవరేజి కంటే, ప్రక్కనున్న రాష్ట్రానికంటే ఎక్కువ. ఈరకంగా మనం సాధించుకోగలిగామంటే, అదే కాకుండా 11వేలు కోట్ల రూపాయలు సర్‌ప్లస్‌తో ఈ రాష్ట్రం హ్యాండోవర్ చేయబడ్డది. 2004లో ఉమ్మడి రాష్ట్రంలో 21,994కోట్లు రెవెన్యూ లోటులో ఉంటే, ఈరోజు మనం surplusలో ఉన్నామంటే అది ఎంతో సంతోషకరమైన విషయమనే విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను. అదేరకంగా poverty elevation లో కూడా 23వ ర్యాంకు నుండి గత పది సంవత్సరాల్లో మొదటి ర్యాంకుకు వచ్చాం.

ఫార్మింగ్‌లో చూస్తే, తెలంగాణ రాష్ట్రంలో 106.88లక్షలు మనం పండిస్తున్నాం. Almost all facilities తో సీమాంధ్రలో ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ పెట్టుకొని, విద్యుత్తు అన్నీ పెట్టుకొని కూడా వారితో సమానంగా మనం పండిస్తున్నామంటే ఇది మామూలు విషయం కాదు. కేంద్ర ప్రభుత్వం మనకు తెలంగాణ ఇస్తూ దానితోపాటుగా చట్టం ద్వారా ఒక అవకాశం కూడా ఇవ్వడం జరిగింది. కొన్ని నిబంధనలు, కొన్ని నిర్ణయాలు పెట్టడం జరిగింది. విద్యుత్తులో కూడా మనకు 54 శాతం ఇవ్వాలనేది వారు నిర్ణయం చేసినప్పటికీ కూడా..... ఈరోజు నేను అసెంబ్లీలో జరుగుతున్నటువంటి ప్రొసీడింగ్స్ బట్టి చూస్తే గౌరవ ముఖ్యమంత్రి గారే చెబుతున్నారు. కేవలం వారం రోజుల మట్టుకే 54 శాతం ఇచ్చారు వారు, ఆ తరువాత వారు ఇవ్వడం లేదనేది చెప్పడం జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో నదులపైన ఎలాగైతే ట్రిబునల్స్ ఉన్నాయో, ఆ రకంగా ఈ ఎలక్ట్రిసిటి మేనేజ్‌మెంట్ కొరకు కూడా ఒక కమీషన్ వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని మనం కోరాలి. ఈ కమిట్‌మెంట్స్ మనకు ఏదైతే చట్టం ద్వారా ఇచ్చారో వాటన్నింటిని పుల్‌ఫిల్ చేసే రకంగా ఢిల్లీలో ఒక సెల్‌ని ఏర్పాటు చేసి వీలైతే అన్ని పార్టీల ఎంపీలను పెట్టి, దానిని కోఆర్డినేట్ చేసేందుకు ఒక సీనియర్ అధికారిని పెట్టి ఇటువంటివన్నీ కేంద్ర ప్రభుత్వం ద్వారా మనం సాధించుకోవాలనే మాట నేను మనవి చేస్తున్నాను.

ప్రధానంగా ఈ ఫిగర్స్ ఏవైతే ఉన్నాయో ఈ పొరపాట్లు, ఈలోట్లు భవిష్యత్తులో రానీయకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది. ఈరోజు మేము కూడా ఎందుకంటే తెలంగాణ తేవడంలో అందరితోపాటు మా నాయకురాలి పాత్ర చాలా ప్రధానంగా ఉంది గనుక, అన్ని విధాల సక్రమంగా జరగడానికి మేము వాచ్ డాగ్స్ మాదిరి, ఇప్పుడు మీరు చేస్తున్నవన్నీ మేము ఆమోదించకున్నా గాని మేము సహకరిస్తాం. ఎందుకంటే, ప్రజలంతా ఆశలు పెట్టుకొని చూస్తూ ఉంటే, మేమేదో అడ్డుపడుతున్నామనే చెడ్డ పేరు మేము తెచ్చుకోదలచుకోలేదు. కనుక, మీరంతా సక్రమంగా చేస్తారనే అనుకుంటున్నాం. ఈబడ్జెట్‌ను కూడా అంత సీరియస్‌గా మేము తీసుకోవడం లేదు. పది మాసాల్లో ఆరు మాసాలు పూర్తయింది. మిగిలింది నాలుగు మాసాలు. ఈనాలుగు మాసాల్లో ఏదో జరిగిపోతుందని ఎవరు కూడా anticipate చేయరు, అది జరిగేది కాదు. నామ మాత్రానికి బడ్జెట్ ప్రెజెంట్ చేయాలనే భావనతో ఈ ఫిగర్స్ అన్ని ఉన్నాయి. ఏది ఉన్నప్పటికీ ప్రజల యొక్క విశ్వాసాన్ని, కోరికలను, ఏ ఆశలతో వారున్నారో అది వమ్ము పరచకుండా వారందరికి సంతృప్తికరమైన ప్రభుత్వాన్ని మీరివ్వాలని కోరుతూ ముగిస్తున్నాను.

4.20 సా. శ్రీ పోట్ల నాగేశ్వరరావు : అధ్యక్షా, బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత మేము అనేక అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాము. ప్రభుత్వం ఆ అంశాలపైన రియాక్టు అవుతుందని ఆశించాము. కానీ, ప్రభుత్వం రియాక్టు అవలేదు. మాకున్న అనుమానాలన్నీ చెప్పాము. బడ్జెట్ లక్షకోట్లు ఉండాలని, లక్షణంగా పెట్టారని ఆ రోజున చెప్పాము. సుమారు రూ.17,600కోట్లు ఎక్కడనుంచి తెస్తారో తెలియకుండా లక్షకోట్ల రూపాయల బడ్జెట్‌ను మనం కూడా పెట్టాలని పెట్టుకున్నట్లు ఉంది తప్ప, అంత డబ్బులను ఎక్కడ నుంచి తెస్తారనే విషయం ప్రభుత్వం చెప్పలేదు. ఎందుకంటే, డబ్బులు తెచ్చుకోవడానికి రెండు, మూడు మార్గాలు ఉన్నాయి. వీటికి కేంద్రప్రభుత్వ గ్రాంట్లు ఇవ్వాలి. లేదంటే, విదేశీ బ్యాంకుల నుంచి అప్పు తీసుకురావాలి. లేదంటే ప్రజల మీద పన్నుల భారం మోపాలి. ఈ మూడు మార్గాల్లో ప్రభుత్వం ఏ మార్గంలో ఈ రూ.18,000కోట్లు తీసుకువస్తారనే అంశాన్ని చెప్పలేకపోయారు. ఎందుకంటే, తెలంగాణా కోసం ప్రత్యేకంగా అన్ని వేల కోట్లు వస్తాయని చెప్పి నేను అనుకోవడం లేదు. మీకు విదేశాల నుంచి డబ్బులను తీసుకురావడానికి ఎఫ్‌ఆర్‌బిఎం చట్టం మిమ్మల్ని నియంత్రిస్తోంది. ప్రజలమీద భారం వేయడం మాత్రం సులభమైన మార్గమని ఏ ప్రభుత్వానికైనా తెలిసినటువంటి విద్యే. మేము ఈ విషయంలో ప్రభుత్వాన్ని అడిగినపుడు కనీసం సూచనప్రాయంగానైనా చెప్పి ఉంటే సంతోషించేవాళ్ళం. ఈ రోజు తెలంగాణా రాష్ట్రంలో సుమారు 59 శాతం వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. వారి నుంచి దాదాపు 14 శాతం జిఎస్‌డిపి కాంట్రిబ్యూషన్ వస్తోంది అని అంటే వారి స్థితిగతులను ఈ ప్రభుత్వం ఒకసారి అంచనా వేయాలని

కోరుతున్నాను. గ్రామీణ జీవితాలు, రైతాంగ బ్రతుకులు ఎలా ఉన్నాయో, ప్రభుత్వాన్ని అర్థం చేసుకోమని కోరుతున్నాను. 10 సంవత్సరముల క్రితం తెలంగాణా ప్రాంతంలో జీఎస్‌డిపి కాంట్రిబ్యూషన్ 24 శాతం ఉంటే, ఇప్పుడు 14 శాతానికి పడిపోయిందని ప్రభుత్వానికి గుర్తు చేశాము. దీనిని భర్తీ చేయడానికి ఈ ప్రభుత్వం బడ్జెట్‌లో ఏ విధమైన చర్యలు తీసుకుందని అడిగాము. అలాగే, తెలంగాణా ప్రాంతంలో ఉన్న పేదరికానికి, రెండు బెడ్రూముల గృహాలను నిర్మించడానికి ఈ ప్రభుత్వం వెయ్యికోట్ల రూపాయలను కేటాయించింది. ఇందులో 120 నియోజకవర్గాలలో సుమారు 4 కోట్ల జనాభాకు బిపిఎల్‌లో ఉన్న కుటుంబాలకు ఇళ్లు కట్టించే బాధ్యతను ఎన్ని సంవత్సరాలకు మీరు పూర్తిచేస్తారని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ రకమైన పద్ధతిలో మీరు గ్రామీణ గృహనిర్మాణాన్ని ఎన్ని సంవత్సరాలు చేసినా కూడా పెరుగుతున్న జనాభాను మీరు తీర్చలేరని చెప్పి లెక్కలు చెపుతున్నాయి. అందులో నుంచి ఎలా ఓవర్‌కమ్ అవుతామో ప్రభుత్వం ప్రజలకు స్పష్టంగా చెప్పవలసి ఉంది.

ఈరోజున విద్యుత్తుకు సంబంధించి చూసినట్లయితే, విద్యుత్తును కొంటున్నారు. దానికి రూ.3,000కోట్లు కేటాయిస్తే, అందులో వ్యవసాయ రంగానికి ఇచ్చే సబ్సిడీ, మీరు కొంటున్న విద్యుత్తుకు మొత్తం చూస్తే రూ.5,700కోట్లు పై చిలుకు డబ్బులు జెన్‌కోకు అవసరం అవుతుందని లెక్కలు చెపుతున్నాయి. మీరు బడ్జెట్‌లో కేవలం రూ.3,000కోట్లు కేటాయిస్తే, మిగిలిన డబ్బులకు సంబంధించి ప్రజలపైన కరంటు ఛార్జీలు పెంచబోతున్నారనే ప్రమాద ఘంటికలు మ్రోగుతున్నాయి. తెలంగాణా రాష్ట్ర ప్రజలపైన మీరు కరంటు ఛార్జీల భారాన్ని మోపబోతున్నట్లుగా అర్థమవుతోంది. ఈరోజు తెలంగాణా ప్రాంతంలో ఉన్న రైతాంగం పేదరికంతోను, అన్ని రకాలుగా ఇప్పటికే నడ్డి విరిగిపోయినటువంటి ఆ ప్రజలపై ఎన్ని రకాల ఛార్జీలు పెంచబోతున్నారనే భయం, ఆందోళన ప్రజలలో ఉంది. ఎందుకంటే, ఒక ప్రక్క విద్యుత్తుకు సంబంధించిన లోటును భర్తీ చేయాలి. మరొక ప్రక్క ఫిస్కల్ డెఫిసిట్ రూ.17,000కోట్ల చిల్లర భర్తీ కావలసి ఉంది. ఇవన్నీ ఎక్కడ నుంచి రావాలి అధ్యక్షా. ఇవన్నీ రావాలంటే, ప్రజలమీద మోపే భారం ఎంత పెద్ద ఎత్తున ఉండబోతున్నదనే భయం, ఆందోళనలు ప్రజలలో ఉన్నాయి. ఈ రోజున మనం ఇచ్చినటువంటి రైతాంగ ఋణ మాఫీకి సంబంధించి లక్షరూపాయలలోపు ఋణం ఉన్నవారికి మాత్రమే మాఫీ ఇస్తున్నారు. ఈ సంవత్సరం రూ.25,000, వరుసగా మూడు సంవత్సరాలలో మరో మూడు పాతికవేలు ఇస్తారు. ఈ సంవత్సరం ఇచ్చిన రూ.25,000 కాగా, మిగిలిన రూ.75,000లు ఓవర్‌డ్యూ అయిపోతోంది. అది కాలపరిమితికి మించిన ఋణం అయిపోతోంది. కాలపరిమితికి మించిన ఋణానికి పడే వడ్డీ భారాన్ని ఎవరు మోయాలనే ప్రశ్న తలెత్తుతోంది.

శ్రీ కె. చంద్రశేఖర రావు : (గజ్వేల్) అధ్యక్షా, రైతుల ఋణభారానికి సంబంధించి సుమారు రూ.4,250కోట్లు విడుదల చేసి దాదాపు 80శాతం రైతాంగానికి అందజేయడం జరిగింది. మిగిలిన వాటిని ప్రభుత్వ ఆదాయాన్ని బట్టి, 2, 3 ఇన్‌స్టాల్‌మెంట్లలో ప్రభుత్వమే ఆ వడ్డీని భరించి రైతులకు చెల్లిస్తుంది. రైతులమీద ఆ భారం మోపే ప్రశ్నే లేదు.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు. ఆ రకంగా తెలంగాణా ప్రాంతంలో ఉన్న ప్రజల ఆశలను నెరవేర్చడం కోసం క్రొత్త ప్రభుత్వం వివిధ పథకాలను తీసుకువచ్చి, ప్రజలను సంతోషపెడతారనే విశ్వాసం ప్రజలలో ఉంది. కానీ, లెక్కలు సరిపోవడం లేదు. బడ్జెటరీ ఫిగర్స్ ఈ నాలుగు నెలల కాలంలో మనం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్‌లో లాంగ్ బడ్జెట్ ఎక్స్‌పెండిచర్ కోసం మనకు మిషనరీ లేదు. అన్ని వేల కోట్ల రూపాయలను నిజంగా ఈ ప్రభుత్వం ఖర్చుపెట్టే పరిస్థితులలో ప్రస్తుతం మనకు అరకొరగా అధికారులు అందుబాటులో ఉన్నప్పుడు ఈ ప్లాన్ బడ్జెట్‌ను ఖర్చుపెట్టడం కోసం ప్రభుత్వం దగ్గర ప్రణాళికలు చాలా అవసరం. ఈ ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా కేజి టు పిజి విద్యావ్యవస్థను ఎప్పటి నుంచి తీసుకురాగలుగుతారు? లేదంటే దానికి కావలసిన రోడ్‌మ్యాప్ కోసం ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. కేజి టు పిజి వరకు ఉచిత విద్య వస్తే, మానవవనరులు అనూహ్యంగా పెంచుకోగలిగే శక్తి తెలంగాణా రాష్ట్రానికి, ఈ ప్రభుత్వానికి వస్తాయని ఆశిస్తున్నాను.

2013-14 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఈరోజు రాష్ట్రంలో విద్యార్థులు ఫీజులకోసం, హాస్టళ్ళ కోసం స్కాలర్‌షిప్పులు మొదలైనవాటి కోసం ఎదురుచూస్తున్నారు. ఇవన్నీ క్లియర్ చేయకపోతే, సెల్ఫ్ మేనేజ్‌మెంట్ గల కొన్ని హాస్టల్స్‌లో ఈరోజున విద్యార్థులు పస్తులు ఉండే పరిస్థితి ఉన్నది కాబట్టి, ఇవన్నీ ఓవర్‌కమ్ కావలసినటువంటి అవసరం ఎంతైనా ఉన్నది. వారందరూ పేదవిద్యార్థులు కాబట్టి, ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలను తక్షణమే విద్యార్థులకు చెల్లించే బాధ్యతను తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను. తెలంగాణా రాష్ట్రంలో గత ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు సంబంధించిన ప్రోత్సాహక చర్యలు తీసుకోకపోవడం వల్ల గానీ, వివిధ కారణాలన్నింటివల్ల గడచిన 5, 6 సంవత్సరాల కాలంలో పారిశ్రామిక ప్రగతి వెనుకబడిందని పంచాయతీ రాజ్ శాఖా మంత్రిగారు చెప్పారు. దానిని ఉరుకులు పెట్టించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే, ఈ రోజు పారిశ్రామిక వాటాలో

జిఎస్‌డిపి 24 శాతానికి వచ్చింది. ఒక్క సర్వీస్ సెక్టారులో తప్ప, ఆశించిన స్థాయిలో వృద్ధి అనేది గత 5, 6 సంవత్సరాలలో ఇంతవరకూ రాలేదు. ఒక్క సర్వీసు సెక్టారులో మాత్రం అనూహ్యంగా 59శాతం వరకూ జిఎస్‌డిపి కాంట్రిబ్యూషన్ సెక్టారులో వచ్చింది. వ్యవసాయ రంగం, వివిధ రంగాలన్నీ వెనుకబాటులో ఉన్నాయి కాబట్టి, వాటి గణాంకాలన్నీ దగ్గర పెట్టుకుని, వాటిని పరుగులు పెట్టించవలసిన అవసరం ఈ రాష్ట్రప్రభుత్వం మీద ఉన్నది. ఈ రాష్ట్రంలో చాలామంది దీనికోసం ఎదురుచూస్తున్నారు. వారందరూ సామాజిక పెన్షన్ల విషయంలో వివిధ పథకాలకు సంబంధించి పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దానిని సరిచేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపైన ఉంది. ఈరోజు కేవలం పెన్షన్లే కాకుండా, ప్రజలలో ఆందోళన ఉంది. అంతేగాకుండా, రేషన్‌కార్డులు పోతాయో, ఆరోగ్యశ్రీ కార్డులు ఎప్పుడు పోతాయోననే భయం, ఆందోళనలు వారిలో నెలకొని ఉన్నాయి. పెద్దఎత్తున ఓట్లు వేసి ఈ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకున్నందుకు పెన్షన్లకోసం వారిని దరఖాస్తులు పెట్టుకోమన్న తీరు అంత బాగాలేదేమోనని అనిపించింది. మనకు ఓట్లు వేసిన ప్రజలను గౌరవించవలసిన రీతిలో గౌరవం జరగలేదేమోననే భావన వారిలో ఉంది. మనకు ప్రజలు ఎక్కడకక్కడే దరఖాస్తులు పెట్టుకునేవిధంగా మండల కేంద్రాలలోను, గ్రామస్థాయిలో విఆర్ఓ వ్యవస్థ, గ్రామ కార్యదర్శి వ్యవస్థలు ఉన్నాయి. ప్రస్తుతం వికలాంగులు దరఖాస్తులు పెట్టుకునేటప్పుడు ఎదురైన 2, 3 చెదురుమదురు సంఘటనలను కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. వారికి మనం ఇచ్చిన గౌరవం సగౌరవంగా లేదేమోననే భావన ప్రజలలో కలిగింది. అందుకని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, అభివృద్ధి ఒకవైపు జరుగుతూనే ప్రజల ఆశలు, ఆశయాలకు దగ్గరగా సంక్షేమం కూడా సమాంతరంగా జరగవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ ప్రభుత్వం పెన్షన్ల విషయంలోను, సమగ్ర సర్వే విషయంలోను చేపట్టిన వివరాలన్నీ మన దగ్గర ఉండి కూడా, మళ్ళీ గ్రామాలలో పెన్షన్ల కోసం ప్రజలను, అధికారులను ఇబ్బందిపెట్టామనే భావన వారిలో కలిగిందనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. అందుకని ఈరోజు మన బడ్జెటరీ అలొకేషన్స్ మరియు ప్లాన్ బడ్జెట్‌ను పెంచడం మంచిదే. దానివలన రెవెన్యూ జనరేట్ అయ్యి, మనకు అస్సెట్స్ క్రియేట్ అవుతాయి. మనకు రూ.17,700 కోట్లు వస్తే, మనం ఆశించిన స్థాయిలో ప్లాన్ బడ్జెట్‌ని ఖర్చుపెట్టగలిగే స్థితికి చేరతామనే భావన మాలో ఉంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ముందడుగు వేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

గ్రామీణ వైద్యం విషయంలో పెద్దజబ్బులు వచ్చినప్పుడు ఆరోగ్యశ్రీని బాగానే వాడుకుంటున్నారు, అది ప్రజలకు సౌకర్యంగా బాగుంది. గిరిజన ప్రాంతాలలో ప్రత్యేకంగా విహెచ్‌సిలలో డెంగ్యూ జ్వరానికి, విషజ్వరాలకు మొదలైన వాటికి వైద్యం అందుబాటులో లేక వారిలో ప్లేట్‌లెట్స్ పడిపోయినప్పుడు ప్రజలు పడుతున్న కష్టాలు ఇవన్నీ ప్రజల వైద్యం, ఆరోగ్యం విషయంలో పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురాగలుగుతున్నాను. అలాగే, వైద్యానికి సంబంధించి జిల్లాకేంద్రాలను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలి. జిల్లా హెడ్‌క్వార్టర్లను సూపర్‌స్పెషాలిటీ స్థాయికి తీసుకురావాలని ప్రజలు కోరుకుంటున్నారు. అది సూపర్ స్పెషాలిటీ స్థాయికి వచ్చినప్పుడు ఇక్కడ ఒత్తిడి తగ్గి ఆ వైద్యం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ బడ్జెట్‌లో మేము అడిగిన వాటికి సంబంధించిన సందేహాలు తీరుస్తారనే ఆశతో ఈ నాలుగు అంశాలను మీ ముందు పెడుతూ వీటికి ఆర్థిక శాఖా మంత్రిగారు సమగ్రంగా సమాధానం ఇస్తారని ఆశిస్తున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI: (Assembly Constituency) Mr. Chairman, Sir, at the very outset, I on behalf of myself and my party, I would like to thank the Telangana Government for having given a due share of allocation of funds in this budget for the welfare of the Muslim minorities. I don't want to go into the details as to how the allocations have been made. But, since there is no much time for the Government to spend this much huge amount, what is the plan of action of the Government to spend the said allocated amount towards minorities' welfare. Several significant things need to be done in this short span of time. However, I have every hope and confidence that the Government of Telangana will definitely take all the required measures to release, disburse and incur the funds for various schemes and programmes to be implemented by the Government.

Further, we do not discuss over the Demands in this august House. Our Party Members in the other House have participated in the discussions in detail over various aspects of the Budget. As far as our party in this House is concerned, I would like to bring to the kind notice of the Government certain specific issues such as realignment of Hyderabad Metro Rail Project in the Old City of Hyderabad which goes through Histrocially important place of Darushaya wherein on the occasion of Moharrum an important process will take place every year by participating thousands of muslim people. If the realignment was not taken-up, it would have caused serious inconvenience to us and in this background for having taken initiative to change the alignment and for having come to the rescue of the Muslim

community, I would like to thank the Hon'ble Chief Minister.

Apart from that, our party warmly welcomes the series of significant schemes and developmental activities which are proposed by this Government for the rapid development of the state of Telangana and one important scheme among them is Shadi Mubaraq scheme. In respect of this Shadi Mubaraq schemes, I would like to request the Government to kindly amend the rules regarding eligibility criteria as the process and procedure is too cumbersome and extensive. Therefore, I request the Government to examine this issue and take immediate necessary action as the Muslims marriage season is nearing.

At the end, as it is a maiden budget for the Government of Telangana, on account of passage of time, we will come up with constructive suggestions on behalf of our party. As far as the various developmental activities, schemes and programmes being initiated and implemented by the Government of Telangana, we will definitely support from time to time.

While concluding, my party supports this Telangana Appropriation Bill, 2014 in letter and spirit.

I also thank the Hon'ble Chairman for having given me this opportunity to speak on the Appropriation Bill.

**4.40 సా.**

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, మొట్టమొదటగా ఈ తొలి బడ్జెట్ సమావేశాల సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంది. పెద్దల సభలో వారు మనమధ్య ఉండటం మంచి సంప్రదాయం. ఇలాగే ప్రతిరోజు అరగంటగాని, గంటగాని మీరు ఇక్కడ ఉండటం గౌరవప్రదంగా ఉంటుంది. ముఖ్యమంత్రిగారు అల్టిమేట్ కాబట్టి అనేక అంశాలు మీ చుట్టూ ఉంటాయి. ఇకపోతే, ఈ బడ్జెట్ ఇష్యూలో , దీనిని యాంబిషియస్ బడ్జెటు అనునుగాని, ఒక దృఢసంకల్పంతో, తెలంగాణ అభివృద్ధి కొరకు, ఇచ్చిన పార్టీ అనుకోండి, తెచ్చిన నేత అనుకోండి, మొత్తం మీద ప్రజల ఆశీర్వాదంతో మీరివాళ అధికారంలో ఉన్నారు, మేము ప్రతిపక్షంలో ఉన్నాము. ఇప్పుడే పెద్దలు మాట్లాడారు, శ్రీ డి. శ్రీనివాస్‌గారు కూడా చెప్పారు. ఈ బడ్జెటరీ అలకేషన్ను చూస్తే ముఖ్యంగా ఈ FRBM చట్ట ఏదైత ఉందో, ఫిస్కల్ రెస్పాన్సిబిలిటి బడ్జెట్ మేనేజ్‌మెంటు అధ్యక్షా, మూడు శాతం డెఫిషిట్ పెరిగితే, మనది దరిదాపు 4.79 గా నమోదు చేసారు మన గౌరవ ఆర్థికశాఖ మంత్రిగారు. లోటు బడ్జెటు రూ.17 వేల కోట్ల పైన. దీని ప్రకారం కూడా సోర్సెస్ ఎక్కడనుంచి, ఏమిటి, గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రకటన కూడా చూసాం. మీ కాన్ఫిడెన్సుకి ధన్యవాదాలు.

ఆ రకంగా మీరు చేస్తున్నటువంటి కార్యక్రమాలు ఎన్నికల మానిఫెస్టోలోని అనుకోండి, ఈ బడ్జెటులో పెట్టిన పిజి టు కెజి , దళితులకి మూడు ఎకరాల భూమి, రెండు పడకల గది, తరువాత ఇప్పుడు న్యూ ఇండస్ట్రియల్ పాలసి, వాటర్ గ్రిడ్, ఇట్లా అనేక అంశాలు, చాలా పెద్ద సంకల్పంతో బంగారు భవిష్యత్తు కొరకు, మన నీళ్లు, మన నిధులు, అనే కాన్సెప్ట్‌తో ఒక మంచి సంకల్పంతో వస్తున్నందుకు, మేమందరం కూడా తెలంగాణా బిడ్డలుగా, నిర్మాణాత్మక సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాం. ఇందులో రాజకీయపరమైన అంశాలు, మానిపెస్టోలోనివి మీరు ఇంప్లిమెంటు చేయలేనప్పుడో , చెప్పింది చేయనప్పుడో ప్రజాపక్షంగా మా వాయిస్ ఎప్పుడూ వినిపిస్తునే ఉంటాం. అది మీరు పాజిటివ్ కోణంలో తీసుకున్నప్పుడే ప్రజాస్వామ్యానికి అర్థం, పరమార్థం. శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారు కూడా ఎప్పుడూ అపోజిషన్ బెంచి వైపు చూసేవారు.అధికార పక్షం వారు ఏదన్నా అంటున్నా, వారినాపి ప్రతిపక్షంవైపు చూసేవారు, మంచి సజెషన్ను ఏవన్నా వస్తాయేమోనని. ఉదయం కూడా గౌరవ పంచాయతిరాజ్ శాఖామాత్యులు టిఎస్ ఐపాస్ పాలసీ గురించి చెప్పినప్పుడు మేం కూడా మంచి సూచనలు చేసాం. అప్పుడు వారు కూడా అనేక అంశాలు ఆమోదించారు. అధ్యక్షా, మీ ద్వారా నేను కోరుకునేది ఏమిటంటే నేను ఖమ్మం జిల్లా పబ్లిక్ రిప్రజెంటేటివ్‌గా అనుకోండి, గౌరవ ముఖ్యమంత్రిగారి సమక్షంలో నేను చెప్పదలచుకున్నది ఒకటే.

ఇప్పటికి కూడా అంటే తెలంగాణ రాష్ట్రం వచ్చి, పునర్విభజన చట్టం అమలులోకి వచ్చిన తరువాత కూడా 4000 మెగావాట్ల విద్యుత్తు విషయంలోగాని, గిరిజన విశ్వవిద్యాలయం, బయ్యారం స్టీల్ ప్లాంట్ అనేక విషయాలు పునర్విభజన చట్టంలో గౌరవ సోనియాగాంధీగారు చెప్పడం జరిగింది. ఇప్పటికి పక్కరాష్ట్రంవారు బిగ్‌బ్రదర్ రోల్ ప్లే చేస్తున్నారు. మనం విడిపోయిన తరువాత కూడా అదే నక్కజిత్తుల వ్యవహారాలు చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ఒక ఉదాహరణ చెప్పుకోవాలంటే NAC అంటే నేషనల్ అకాడమీ అఫ్ కన్‌స్ట్రక్సన్ , అది ఉండేది హైదరాబాదులో అధ్యక్షా. దానికి కమిటిని వారే అనౌన్స్ చేసేసుకున్నారు. మాకు ఏడు మండలాల విషయంలో, పోలవరం ఇష్యూలో అధ్యక్షా. ఈ హౌస్ సాక్షిగా అనేక రిజల్యూషన్ను చేసుకున్నా, అరణ్యరోదన అయిపోయింది. రాజ్యాంగ ఉల్లంఘన జరిగినా, ఆర్టికిల్ 3 స్పిరిట్ లేకపోయినా, షెడ్యూల్ 5 లేకపోయినా, పీసా చట్టం ఉల్లంఘన జరిగినా, 107 చట్ట ఉల్లంఘన జరిగినా, ఫారెస్టు రైట్స్ చట్టం ఉల్లంఘన జరిగినా, మొత్తం తెలంగాణ సమాజం ఏకమై వాయిస్ వినిపించినా,

దానిని కేంద్రప్రభుత్వం బుల్‌డోజ్‌చేసేసింది.ఇప్పుడు కొత్తగా పోలవరం ప్రాజెక్టు అధారిటి పెట్టబోతున్నారు. దానిలో తెలంగాణ నుండి అసలు రిప్రజెంటేషనే వద్దని చెబుతున్నారు అధ్యక్షా. ఇదెక్కడి అన్యాయం? మా బతుకులేం కావాలి. అక్కడ అడ్మినిస్ట్రేషను లేదు. మానవతా దృక్పథంతో అక్కడ అడ్మినిస్ట్రేషన్ ఇవ్వడం గాని, పవర్ ఇవ్వడం గాని, అనేక మౌలిక సదుపాయాలు మన తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తోంది. కాని అరణ్యరోదనగా ఉంది. అక్కడ పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.

ఖమ్మం అనేది ఉద్యమాల గడ్డ, ఖమ్మం అనేది గుండె. ఖమ్మం అనేది రిసోర్సెస్‌కి నెలవు. అక్కడే అలాంటి పరిస్థితి ఉంటే, మమ్మల్ని ఇంకిపోయి, ఒడిసిపోయిన సబ్జెక్టు కింద పెట్టుకోకండి. నేనొక ప్రకటన చూసా. మీరు ఎంతో స్ఫూర్తితో చెప్పారు. అందులో 1956 అని చెప్పారు. 1959 నవంబర్ 17న భద్రాచలం డివిజన్‌ని ఖమ్మంలో కలిపారు. ఇప్పటికి మా మీద వలసవాదుల స్వారీ జరుగుతోంది. రిపబ్లిక్ రిప్రజంటేషన్ గాని, మరే విషయంలో గాని, అతిధులుగా మేం గౌరవించినా, ఇప్పటికి మా మీద స్వారీ జరుగుతోంది. ఖమ్మం జిల్లా హక్కులు ఖమ్మం లోకల్స్ కాపాడుకోలేని పరిస్థితిలో ఉంటే, గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. నేను అనేది ఏమిటంటే పోలవరం ప్రాజెక్టు డిజైన్ మార్చారు. ఆ డిజైన్‌తో కనుక కడితే అధ్యక్షా, భద్రాచలం టెంపుల్ మునిగిపోయే పరిస్థితి ఉంది. హనుమంతరావుగారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎక్స్‌పర్ట్స్ కమిటి రిపోర్టు ఉంది. అందరం కలిసి గౌరవ ప్రధానమంత్రి గారిమీద నిర్మాణాత్మకమయిన ఒత్తిడి తీసుకువద్దాం, ఆ రకమైన కార్యక్రమం చేపట్టండి. ఈ హౌస్ ఏకగ్రీవంగా తీర్మానం చేసాం అధ్యక్షా. ఆ రకంగా ఇప్పుడు FRBM చట్టం ఉంది.

కొత్త రాష్ట్రంలో ఎందుకు ఇవ్వకూడదు? మేము తీర్మానం చేయడానికి రెడీ. ఈ ఎప్రాప్రియేషన్ బిల్లు సందర్భంగా ఫెసిలిటి ఎందుకు చేయకూడదు? కొత్త రాష్ట్రం ఏర్పడింది. మూడు శాతం మాన్‌డేటరీ పెట్టారు, అది దాటితే ఎక్కడనుంచి తెస్తాం అనేది మాకు కూడా ఇబ్బంది ఉంది. ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక లేఖ రాసారని విన్నాం.

ఒక సభగా, అఖిలపక్షంగా, మీ వెంట మేము ఉంటాం, తెలంగాణ డెవలప్‌మెంటులో. రైతుల ఆత్మహత్యలు అనే సీరియస్ ఇష్యూ ఉంది, ఆసరా పథకం నిరాశ కాకుండా ఉండాలి, విద్యుత్తు సమస్యలున్నాయి. ఇవన్నీ పరిష్కరించమనే మేము కోరుకునేది. ప్రజల పక్షాన మేము మాట్లాడతాం. ఆ రకమైన ఇబ్బందులు ఉండొద్దు, తెలంగాణ ప్రజలు ఉద్యోగాలు కోరుకుంటున్నారు. ప్రత్యేక రాష్ట్రంకోసం వారు అనేక త్యాగాలు చేసిఉన్నారు. మీ వెనుకమేము ఉంటాం, అభివృద్ధి పనులు చేయండి. అనేక రకాల కుట్రలు చేస్తున్నారు అధ్యక్షా. తెలంగాణాని ఇంకా తక్కువచేసి చూపించాలని, తెలంగాణాలో ఇండస్ట్రీస్ రావొద్దని, ఈరోజు పొద్దున కూడా నేను మాట్లాడాను. ఆ ఇష్యూలో మేము మీతో ఉంటాం. కాంగ్రెస్ పార్టీ అయినా, ప్రతిపక్షంలో ఉన్నా, కొత్త రాష్ట్ర అభివృద్ధిలో బరాబర్ మీతో కలిసివస్తాం అధ్యక్షా. నిర్మాణాత్మకంగా చెబుతున్నాం.

ముఖ్యంగా హౌసింగ్ సొసైటీస్ గురించి. ప్రస్తుతం ఇక్కడ గౌరవ ముఖ్యమంత్రిగారు ఉన్నారు.అక్రమాలు జరిగాయి. ఖమ్మంలో లకారం చెరువు కబ్జాకి గురికాబడింది. ఈ సందర్భంగా హౌస్ కమిటీని అనౌన్స్ చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి అభినందనలు తెలియచేస్తున్నాను. జూబ్లిహిల్స్ సొసైటిగాని, ఫిల్మ్‌నగర్ సొసైటిగాని, విలువైన భూములు అన్యాక్రాంతమయినాయి. సినీరంగానికి సంబందించిన వారు భూములు తీసుకున్నారు. దయచేసి టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సు జాగ్రత్తగా పెట్టండి అధ్యక్షా. మేము మా దగ్గరున్న సమాచారం ఇస్తాం. రెవిన్యూ వస్తుంది. ఐఐసి ద్వారా సెజ్‌ల పేరిటి అనేక మంది వందల,వేల ఎకారాలు పొందారు. వాటివల్ల కూడా ఆదాయం వచ్చే అవకాశం ఉంది. మీరు తలపెట్టిన యాంబీషియస్ కార్యక్రమాలకి అదొక ఇన్‌కం జనరేషన్ అవుతుంది అధ్యక్షా. ప్రాథమిక విద్యగాని, వైద్యంగాని ఈ రంగాల మీద మీరు దృష్టి పెట్టి చేసిన ప్రామిస్‌ల కొరకు, ఇందిరమ్మ ఇళ్లు కూడా, కట్టిన వాటికి బిల్సు ఆగిపోయినయి. అన్నీ ఒక గాటిన కట్టకండి. పెన్షనర్లు కూడా ఇబ్బంది పడి, పాపం వాళ్ల గుండెలు ఆగిపోతున్నాయి.వెయ్యిరూపాయలు ఇస్తున్నారు. మెచ్చుకోదగిందే. ఏదిఏమయినా, శాసనసభలో హౌస్‌కమిటి అనౌన్స్ చేసారు. అదే ఇక్కడ రీయిటరేట్ చేస్తే రికార్డు రూపంలో ఉంటుంది. మా అందరికి బాగుంటుంది. ఈ సందర్భంగా మీరు చేసిన బడ్జెటు అలకేషను బాగుంది.

శ్రీ టి.హరీష్‌రావు : (సిద్దిపేట) అధ్యక్షా, శాసనసభలో అనౌన్స్ చేసేటప్పుడే చాలా స్పష్టంగా చెప్పాం కౌన్సిల్‌సభ్యులు ప్లస్ అసెంబ్లీలో ఉండే సభ్యులని కలిపే జాయింట్ కమిటి వేస్తాం అని. అక్కడ వేసేటటువంటి మూడు కమిటీలలో కూడా మన కౌన్సిల్ సభ్యులు ఉంటారు.గౌరవనీయ మంత్రిగారు ఇక్కడ హామి ఇచ్చిన విధంగానే దాని కంటిన్యుఏషను జరిగింది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ఈ హౌస్‌లో ఒక అంశం మీద చర్చ జరిగింది. వారిని కూడా కలిసి వివరాలు ఇవ్వడం జరిగింది. అనేక ఇబ్బందులు అయినాయి. ఎంఎల్‌సిల భద్రత ఇష్యూ కూడా మావోయిస్టులు మా అందరి మీద పాంప్లెట్సు వేసారు, పోస్టర్లు వేసారు. నేననేది మాకున్నది లేదు, ఇది అభూత కల్పన, ఎవరు చేసారోతెలియదు. మా తండ్రిగారు సంపాదించిన ఆస్తిలో నలుగురు అన్నదమ్ములం పంచుకుంటే వచ్చింది ఇరవై ఎకరాలయితే, సుధాకర్

రెడ్డికి 150 ఎకరాలు అని రాసారు. ఇది ఎక్కడి వ్యవహారం అధ్యక్షా. హౌస్ యొక్క మర్యాద, ఆ రెస్పెక్టు ఆలోచించండి. ఛత్తీస్‌ఘడ్ మావోయిస్టులకి షెల్టర్ జోన్ అయిపోయింది అధ్యక్షా.

శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు : అధ్యక్షా, గౌరవ శాసనమండలి సభ్యులు చెప్పినట్లుగా వారు అప్పర్ హౌస్‌కి చెందిన వాళ్లు. కొత్త రాష్ట్రంలో సెటిల్ అవుతున్నాం కాబట్టి చిన్నచిన్న ఇబ్బందులు ఉండొచ్చు. డెఫినెట్‌గా, రెండు విషయాలు నేను స్పష్టం చేయదల్చుకున్నాను. శాసన సభ్యులకు ఏ రకమైన రక్షణ ఉంటుందో, సేమ్ స్కేల్‌లో మా శాసన మండలి సభ్యులకి కూడా రక్షణ ఉంటంది. ఒకవేళ తక్కువగా ఉన్నట్లయితే, వెంటనే ఆదేశాలు జారి చేస్తాం. దానిలో ఎటువంటి సందేహం అక్కర్లేదు. ఖమ్మం జిల్లాలో, బార్డర్‌లో కొద్దిగొప్పో, ఛత్తీస్‌ఘడ్ పక్కన ఉండటం మూలాన, చెదురుమదురు సంఘటనలు జరుగుతూ ఉన్నాయి. గౌరవ సభ్యుడు చెప్పినట్లుగా, తప్పకుండా , శాసన మండలి కాని, శాసన సభ సభ్యులుకాని, పూర్తి స్థాయిలో రక్షణ కల్పించడానికి గవర్నమెంటు ఏర్పాటుచేస్తుంది అధ్యక్షా.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, లక్షకోట్ల బడ్జెటు పెట్టారు. ఇదొక పెద్ద వ్యవహారంగా, ఈ ప్రయారిటి సెక్టార్ల మీద దృష్టి పెట్టి, ప్రజలు ఆకళింపుచేసుకునేలా జనరంజకంగా ఉండాలని, ఉంటుందని, ఒకవేళ అలా ఉండకపోతే, ప్రతిపక్షంగా, ప్రజాపక్షంగా మా పోరాటం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా నేను మీకు మనవిచేసుకుంటున్నాను.

శ్రీ టి. భానుప్రసాద రావు : (స్థానిక సంస్థలు) అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మరి ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరే విధంగా, ఆలోచనలు ప్రతిబింబించే విధంగా , ఈ రోజు తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన వ్యక్తిగా గౌరవ ముఖ్యమంత్రిగారు, అదే విధంగా ఆర్థికశాఖ మంత్రిగారు కూడా సమాజంలోని అన్ని వర్గాల ప్రజల యెక్క సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిఉన్న వ్యక్తిగా, తెలంగాణ ప్రాంత సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తిగా, ఈ బడ్జెటులో దాదాపుగా అన్ని అంశాలని స్పృశించే ప్రయత్నం చేసారు. అందుకు ముందుగా వారికి నా అభినందనలు. ఈ రోజు లోన్ రీఇంబర్సుమెంటు విషయంలో కావచ్చు, రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే విషయంలో కావచ్చు, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ముందు ఎన్ని ఇబ్బందులు ఉండవచ్చు, కాని ఈరోజు ఇచ్చిన మాటకి కట్టుబడి ఆ దిశగా ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఎదురయినా ఫేస్ చేయడానికి సిద్దపడి, ఒకే ఒక చెక్కుద్వారా ఈ రోజు రూ.4250 కోట్లు రైతులకు రీఇంబర్సుమెంటు చేయడం అనేది నిజంగా ప్రశంసనీయమైన అంశం. ఈ రోజు కొంతమంది పెద్దలు దీనిని యాంబీషియస్ బడ్జెటుగా పేర్కొనడం జరిగింది. ఈ యాంబీషియస్ బడ్జెటు గురించి మన మాజీ రాష్ట్రపతి గారు పదే పదే చెబుతుండేవారు. మన గోల్సు, టార్గెట్సు చాలా హైగా ఉండాలి. కేవలం యాంబీషియస్ ఉంటే సరిపోదు, దానికి తగ్గట్లుగా పనిచేయకపోతే మనం ఆ యాంబీషియస్‌ని చేరుకోలేం. ఇది వ్యక్తులకి, పార్టీలకి, ప్రభుత్వాలకి వర్తిస్తుంది. కాని ఈ ప్రభుత్వం ఏ యాంబీషియస్‌తోనయితే ఈ బడ్జెటుని ప్రవేశపెట్టిందో, ఆ యాంబీషియస్ కోసం అనునిత్యం జరిపే చర్చలు కానివ్వండి, వివిధ డిపార్టుమెంటులలో జరుగుతున్న సమీక్షలు, ఎప్పటికప్పుడు తీసుకుంటున్నటువంటి నిర్ణయాలు డెఫినెటుగా ఈ రోజులలో ప్రజలలో ప్రశంసలకు దారితీస్తున్నటువంటి విషయంగా మన అందరికి తెలిసినటువంటి విషయమే. కొత్తగా ఏర్పడినటువంటి ఈ రాష్ట్రంలో పవర్ సిచ్యుఏషన్ ఏమిటి, గతంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు పవర్ ప్రాజెక్టుల విషయంలో ఏ రకంగా అన్యాయం జరిగింది, కొత్తగా రావలసిన పవర్ ప్రాజెక్టుల విషయంలో ఏ రకంగా అణగదొక్కుతూ వచ్చారో మనందరం చూసినవాస్తవమే. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఐదు నెలల కాలంలోనే దాదాపు ఆరువేల మెగావాట్ల పవర్ ప్రాజెక్టులకి సంబందించి ల్యాండ్ ఎక్విజిషను పూర్తి చేయడం గాని, దానితోపాటు కన్‌సెషనర్ అగ్రిమెంటుని కూడా పూర్తిచేయడం అనేది అసాధారణమైన విషయం అధ్యక్షా. ఈ రోజు ఈ ప్రభుత్వం యాంబీషియస్‌ని ఏ విధంగా పూర్తి చేస్తుందనడానికి ఇదొక మచ్చుతునకగా చెప్పాలి. ఈ రోజు కొంతమంది గౌరవ సభ్యులు బంగారు తెలంగాణ ఆల్‌రెడి ఉంది, తలసరి ఆదాయం చూసుకున్నట్లయితే నేషనల్ ఏవరేజ్ కంటే మన పర్‌కాపిటా ఇన్‌కం ఎక్కువగా ఉంది, కాబట్టి బంగారు తెలంగాణ ఉన్నది అనేటువంటి విషయం చెప్పినట్టుగా మనం గుర్తుచేసుకోవాలి. తలసరి ఆదాయం అనేటటువంటిది ఏ జూబ్లిహిల్స్‌లోనో, లేక బంజారాహిల్స్‌లోనో లేక సైబరాబాద్‌లోని ఒక సాఫ్టవేర్ ఇంజనీరుల యొక్క స్థితిగతులు మారడం ద్వారానో , లేకపోతే ఇక్కడ జూబ్లిహిల్స్‌లోని వ్యక్తుల ఇన్‌కం నెలకి 50 లక్షలో, 60 లక్షలో పెరిగినంత మాత్రాన తెలంగాణ రాష్ట్రం పూర్తిగా అభివృద్ధి చెందినట్లు కాదు అధ్యక్షా. తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే బడుగు,బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడినటువంటి వ్యక్తుల అప్‌లిఫ్ట్‌మెంటు జరిగినప్పుడే అది నిజమైన అభివృద్ధి అవుతుంది. అదే నిజమైన బంగారు తెలంగాణ అధ్యక్షా.

**5.00 సా.** వాళ్లంతా సంతోషంగా జీవించగలిగిననాడే నిజమైన బంగారు తెలంగాణ సాధించినట్లవుతుంది. పర్ కేపిటా అన్నది కాకుండా ప్రతి వ్యక్తీ నిజంగా సంతోషంగా జీవించగలిగిన నాడే బంగారు తెలంగాణ నిర్మించబడుతుంది, ఆ దిశగా ఈ ప్రభుత్వం చేస్తున్న

ప్రతి ప్రయత్నమూ సఫలం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

ఈ రాష్ట్రంలో కొత్త పారిశ్రామిక విధానాన్ని తీసుకరావడం జరిగింది. ఈదేశంలో ఉన్న 29 రాష్ట్రాలలో ఉన్న పారిశ్రామిక విధానానికి భిన్నంగా ఎంతో పకడ్బందీగా, చాలా స్టడీ చేసిన తర్వాత తీసుకొచ్చిన ఈ విధానం ద్వారా తప్పకుండా ఈ రాష్ట్ర ప్రగతికి, ఈ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి పునాది వేసినట్లయింది, రానున్న దశాబ్ద కాలంలో ఈ రాష్ట్రాన్ని ఈదేశంలోనే ఒక అత్యున్నతమైన industrially developed state గా నిలబెట్టుతుందని ఈ పాలసీ మీద మాకు పూర్తి విశ్వాసం కలుగుతోంది. అయితే ఈ పారిశ్రామిక విధానంలో కేవలం పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలే గాకుండా ఈ రాష్ట్రానికి చెందిన యస్సీ, యస్టీ, బిసి, బడుగు బలహీన వర్గాల వారు లబ్ధి పొందేలా ఉండాలి, ఇప్పటికే ఆమేరకు అమెండ్‌మెంట్స్ మూవ్ చేసినట్లుగా చెబుతున్నారు. యస్సీ, యస్టీ, బిసి, మైనారిటీ, మహిళలకు అవసరమైన ప్రాధాన్యతను ఇస్తూ వాళ్లను ముందుకు తీసుకపోవడానికి కావలసిన సదుపాయాలు కల్పించేలా ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. కాబట్టి ఈ బడ్జెట్‌ద్వారా ఆ వర్గాల ప్రజలందిరికీ కూడా మేమూ పారిశ్రామికవేత్తలం కాగలుగుతామనేటటువంటి ఒక నమ్మకాన్ని, విశ్వాసాన్నీ కల్పించడం నిజంగా హర్షించదగినటువంటి విషయం. ఈనాటి మన ముఖ్యమంత్రి కె.సి.ఆర్‌గారు గతంలో కేంద్ర మంత్రిగా ఉన్నటువంటి సమయంలో కొత్తపల్లి–మనోహరాబాద్ రైల్వేలైనుకి సంబంధించినటువంటి విషయంలో వారు చేసినటువంటి కృషివల్ల ఆరోజు ఆ లైన్ సర్వేకొరకు నిధులు కేటాయించడం జరిగింది. దీనికి సంబంధించిన నిధులు కేటాయించమనీ, సెంట్రల్ ఫండ్స్‌కు మ్యాచింగ్ గ్రాంట్స్‌ను ఎలా చేయమనీ, ప్రారంభంలో ఉన్న నష్టాలను కూడా భరిస్తామనీ ప్రభుత్వం ఒప్పుకున్నట్లయితే కేంద్ర ప్రభుత్వ ఈ ప్రాజెక్టు ఇవ్వడానికి సిద్ధంగా ఉందనీ గత అయిదు సంవత్సరాలుగా ఆ ప్రాంతానికి చెందినవాళ్ళం ఎన్నో సందర్భాలో అప్పటి ప్రభుత్వాలను అడగడం జరిగింది. అయినా అప్పటి ప్రభుత్వాలు పట్టించుకోక పోవడంవల్ల ఈ ప్రాజెక్టు ఆగిపోయినటువంటి పరిస్థితి. మీ చొరవవల్ల ఆరోజు సర్వే ప్రారంభమైనటువంటి ఈ ప్రాజెక్టు మళ్ళీ మీరు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత ఈరోజు మీరిచ్చిన హామీవల్ల ఈ ప్రాజెక్టు విషయంలో మళ్ళీ కదలిక రావడం నిజంగా మేమందరమూ కూడా సదా కృతజ్ఞులమై ఉంటామని తెలియజేస్తున్నాము. అయితే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణకు బడ్జెట్‌లో కేటాయింపులు లేనటువంటి పరిస్థితుల్లో తప్పకుండా ఈ బడ్జెట్‌ను ఒక ప్రయారిటీగా తీసుకుని దానికి కూడా నిధులు కేటాయించాల్సిందిగా మీద్వారా ముఖ్యమంత్రిగారిని, మా ఆర్థికశాఖమంత్రిని కోరుతున్నాను.

అదేవిధంగా, ఈ ప్రభుత్వం చేపట్టినటువంటి మరో ప్రతిష్టాత్మకమైనటువంటి ప్రాజెక్టు వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టు. కొత్తగా ఏర్పడినటువంటి ఈ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా నల్గొండ జిల్లాలో చూసినట్లయితే దశాబ్దాలుగా అక్కడ జరుగుతున్నటువంటి పోరాటం, అక్కడున్న పిల్లలు కొన్ని జనరేషన్స్‌గా ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్నారు. పక్కనే కృష్ణానది పారుతున్నప్పటికీకూడా కొన్ని జనరేషన్స్‌కు ఎఫెక్టు అయినటువంటి పరిస్థితుల్లో 14 ఏళ్ళ పోరాటాలు చేసినప్పటికీ, పోరాట సమయంలో కూడా అది ఒక ప్రధానమైన అంశమైనప్పటికీ కూడా ఆనాటి ప్రభుత్వాలు ఏ రోజూ కూడా ఆ అంశానికి ప్రాధాన్యత ఇవ్వనటువంటి పరిస్థితుల్లో ఈ రోజు మీరు ప్రభుత్వంలోకి వచ్చి రాగానే ప్రతీ తెలంగాణా బిడ్డ కూడా మంచినీరు తాగాలనీ, ఏ ఒక్క బిడ్డకి కూడా ఈ విషయంలో అన్యాయం జరగకూడదనే లక్ష్యంతో మీరు తీసుకున్నటువంటి ఈ నిర్ణయంతో ప్రతీ తెలంగాణ బిడ్డ, తెలంగాణ తల్లీ హర్షించే నిర్ణయంగా చెప్పక తప్పదు. ఈ విషయంలో మీరు చేస్తున్నటువంటి ప్రయత్నాన్ని మరింత వేగవంతం చేసే దిశగా కొనసాగుతూ మనమనుకున్నటువంటి స్థాయిలో ఈ ప్రాజెక్టును సక్సెస్ చేస్తారనే పూర్తి ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాం.

తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి చెరువుల విషయానికివస్తే, ఒక్కొక్క గ్రామంలో ఒకటి, రెండు చెరువులున్నాయి. గతంలో గొలుసుకట్టు చెరువులద్వారా 80 శాతం వ్యవసాయం జరిగినటువంటి సందర్భం ఉండేది. కానీ కాల క్రమేణా వలసవాదుల పాలనలో ఈ చెరువులన్నీ నిరాదరణకు గురైన సందర్భంలో ఈరోజు మీరు ప్రయారిటీగా తీసుకుని ఆ చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేస్తున్నటువంటి తీరును అభినందించక తప్పదు. ఇంత తొందరగా ఏ విధంగా చేయగలుగుతారని మాలో కొంత అనుమానం ఉండేది. అలాగే ఇంత అడ్మినిస్ట్రేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందా లేదా అనే కొన్ని సందేహాలను కూడా హరీష్‌రావుగారు నివృత్తి చేయడం జరిగింది. దానివల్ల సభ్యులందరిలో కూడా అవగాహన కలిగి నమ్మకం, విశ్వాసం ఏర్పడింది.

ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, తెలంగాణ విశ్వవిద్యాలయాలకు గతంలో ఎన్నో బడ్జెట్‌లలో నిధులెందుకు కేటాయించలేదు? అదే ఆంధ్ర విశ్వవిద్యాలయానికైతే కేటాయించారు. మాకెందుకు కేటాయించలేదని సభ్యులందరూ కూడా అయిదు సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నాము. కానీ ఈరోజు తెలంగాణ వచ్చిన తరువాత అన్ని విశ్వవిద్యాలయాలకు ఇచ్చినటువంటి ప్రాధాన్యత ఏ విధంగా ఉందనేది మనమందరమూ కూడా చూడడం జరిగింది. అదేవిధంగా ఒకవైపు ఆరోగ్యశ్రీని కొనసాగిస్తూనే మరొకవైపు అన్ని నియోజకవర్గాల్లో ఉన్నటువంటి ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేసే

విధంగానూ, ప్రతి వ్యక్తికి ఆరోగ్యం అందించాలని ప్రభుత్వం చేస్తున్నటువంటి కృషిని సమర్థిస్తూ అభినందిస్తున్నాను.

గ్రామీణ ప్రాంతాలలో రహదార్లు చాలావరకు పూర్తిస్థాయిలో నిర్వీర్యమైనటువంటి పరిస్థితుల్లో, ఈరోజు రోడ్లన్నీ కూడా అస్తవ్యస్తమైన వ్యవస్థగా మారినటువంటి పరిస్థితుల్లో వ్పు రాగానే రోడ్లన్నింటినీ కూడా పూర్తిస్థాయిలో నిర్మించాలనే చర్యలను కూడా సమర్థిస్తున్నాం.

గతంలో నేను, ఆమోస్‌గారు – హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రభుత్వ భూములు ఎన్ని? వాటిలో ప్రభుత్వ పర్పస్‌కు ఇచ్చిన భూములెన్ని? ఇతర పరిశ్రమలకు ఇచ్చిన భూములెన్ని? ప్రభుత్వం దగ్గర ఈరోజు మిగిలిన భూములెన్ని అని సభలో ఒక ప్రశ్న అడిగాము. ఆనాడు రెవెన్యూశాఖా మంత్రిగా ఉన్నటువంటి ధర్మాన ప్రసాదరావుగారు మాట్లాడుతూ అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములు 86,000 ఎకరాలుగా చెప్పడం జరిగింది. అంతేకాదు 40,000 ఎకరాలకు సంబంధించిన రికార్డులే మా దగ్గర లేవని చెప్పారు. ఈరోజు సభలో బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ సొసైటీకి సంబంధించి మేము అడిగిన ప్రశ్నకు వెంటనే స్పందించిన ప్రభుత్వం దానితోపాటు వక్ఫ్‌ల్యాండ్, హౌసింగ్ సొసైటీ, అసైన్డ్‌ల్యాండ్‌కు సంబంధించి మూడు హౌస్ కమిటీలు వేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు ఈ ప్రభుత్వాన్ని పూర్తిగా అభినందిస్తున్నాను. కానీ వీటితోపాటు, హైదరాబాద్, రంగారెడ్డి చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రభుత్వ భూములేవైతే అన్యాక్రాంతమయ్యాయో వాటిని కూడా ఒక సబ్జెక్టుగా ఆ కమిటీలలోనే ఏదో ఒక కమిటీలో పొందుపరచవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. దాదాపు ఎనభైవేల నుండి లక్ష ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయని చెప్తున్నారు కాబట్టి దానికి సెపరేట్ కమిటీ వేస్తారా? లేక దానిని కూడా ఇందులోనే టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లో ఉంచుతారో మీరే నిర్ణయించవలసిందిగా కోరుతున్నాను.

ఈ కౌన్సిల్ గతంలో రాజీవ్ రహదారిపైన ఇచ్చినటువంటి ఒక రిపోర్టును గత ప్రభుత్వంలోని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్ళి చర్యతీసుకోండని కోరినప్పటికీ వారు చర్య తీసుకోని పరిస్థితిలో ఈ ముఖ్యమంత్రిగారు రాగానే దానిమీద చాలాసార్లు రివ్యూస్ కండక్ట్ చేసి ఈరోజు దానికి రు.740 కోట్లు కేటాయించినట్లుగా పత్రికలలో చూసినటువంటి సందర్భముంది. దానికిగాను ఈరోజు ఆ రహదారిపై వెళ్ళే ప్రజలందరూ కూడా హర్షిస్తున్నటువంటి సందర్భం కనబడుతోంది.

ఈ రోజు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో టూ బెడ్‌రూం హౌస్ నిర్ణయం హర్షించదగినదే. కానీ అది బడుగు, బలహీనవర్గాల కొరకు తీసుకుంటున్న దానిని గతంలో ఒకప్పుడు హౌసింగ్ బోర్డు మధ్యతరగతికి సంబంధించిన హౌసింగ్ విషయంలో ఒక ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ తీసుకుని ఆరోజు పెద్ద ఎత్తున చేయడంవల్ల ఈరోజు సంజీవరెడ్డినగర్, వెంగళరావునగర్‌లలో చూసినా, లేకపోతే ఎన్నో కాలనీస్‌ను హౌసింగ్‌బోర్డు డెవలప్ చేసినటువంటి పరిస్థితి ఉంది. అలాగే కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు. ఎంతోమంది మధ్యతరగతి కుటుంబీకులకు గృహవసతి కల్పించినటువంటి హౌసింగ్ బోర్డుని గత ప్రభుత్వాలు నిర్వీర్యం చేశాయి. అసలు గత 10, 15 సంవత్సరాలుగా చూసినట్లయితే హౌసింగ్ బోర్డు ఒక్క ప్రాజెక్టు కూడా చేయలేదు. అటువంటి హౌసింగ్ బోర్డు తనకున్న ఆస్తులన్నీ ఇతర బిల్డర్స్‌కు ఇచ్చినటువంటి పరిస్థితి కనబడుతోంది. అలాకాకుండా హౌసింగ్‌బోర్డును మరింత ప్రతిష్ఠాత్మకమైన సంస్థగా తీర్చిదిద్దవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతూ నాకు ఈ అవకాశాన్నిచ్చినటువంటి మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం.రంగారెడ్డి: అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ఒక తెలంగాణ ఉద్యమకారుడే కాదు, విద్యార్థి దశ నుండి ఉద్యమాల నుంచి పైకొచ్చిన నాయకుడు. వారిని ఆర్థికమంత్రిగా పెట్టడం నిజంగా మాకు చాలా సంతోషంగా ఉంది. ఆ ఉద్యమాలు చేసినప్పుడు కనీసం ఒక ఉద్యోగమైనా దొరుకుతుందా అనే ఆలోచనతోనూ, ఆ కారణంతోనూ వచ్చిన నాయకుడు. అటువంటివారిని ఆర్థికమంత్రిగా పెట్టారు. కానీ, చాలా విషయాలలో వారు కూడా ఈ సభలోనే చెప్పారు. వారు ఇక్కడికి రాగానే ఈ బ్యూరోక్రాట్స్, అధికారులను పెట్టినదానిని కేలిక్యులేట్ చేసి ఏ విధంగా చేశాననే అంశాలను తరువాత డీటైల్డ్‌గా చెప్తానని వారు ఈ సభలోనే చెప్పారు.

ఇవాళ మేజర్‌గా రెండే రెండు కారణాలవల్ల మన ప్రాంతానికి అడ్వాంటేజస్ ఉన్నాయి. ఒకటి నీరు. గోదావరినదిలో నీరు ఒక లక్ష సంవత్సరాల నుంచి కొంతమంది 10,000 టి.యం.సిలు, కొంతమంది 20,000 టి.యం.సిలంటున్నారు కానీ యావరేజ్‌గా ఎంత తీసుకున్నా 5,000 నుంచి 10,000 టి.యం.సిల నీరు సముద్రంలోకి పోతోంది. మనకున్న డిస్ అడ్వాంటేజస్ ముఖ్యంగా గోదావరి కిందకు పోతోంది, మనం మీద ఉండడం కూడా మన అదృష్టం. కాకపోతే ఇవాళ పెరిగిన టెక్నాలజీని ఉపయోగించుకొని కనీసం 2,000 నుంచి 3,000 టి.యం.సిలు లిఫ్ట్ చేయగలిగితే మనకు వయబులిటీ వస్తుంది. 20 లక్షల ఎకరాల భూమి పారిశ్రామిక అవసరాలకు ఉపయోగించుకోవడానికి ఉందని పొద్దున గౌరవనీయులైన మంత్రిగారు చెప్పారు. ఆ నీరు కొనడానికి వారికి పర్చేజింగ్ కెపాసిటీ ఉంటుంది. కాకపోతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. ఇవాళ పాత పద్ధతిలో అధికారులు ఇచ్చిన

రిపోర్టు ప్రకారం చదువడానికి, చెప్పడానికి కష్టం. మనకున్న అడ్వాంటేజస్ గురించి ఒక చిన్న ఉదాహరణ చెప్తాను. హైదరాబాద్‌ను చాలామంది న్యూయార్క్, ప్యారిస్ లాగా చేస్తామని అంటున్నారు. అన్నింటికన్నా పెద్ద సిటీ, అందమైన సిటీ, అన్ని అవకాశాలున్న సిటీ హైదరాబాద్. వాతావరణ పరిస్థితులు బాగుండడం వంటివి మనకు అదృష్టం. అయితే ఇక్కడ మూడు వేల నుంచి నాలుగువేల మెగావాట్ల కరెంటు అవసరమవుతుంది. 300, 400 అడుగులనుండి నీళ్ళు వాడుకుంటున్నాము. లేటెస్ట్ టెక్నాలజీ గురించి. ఇంతకుముందు ఆమోస్‌గారు చెప్తే దానిని సి.యంగారి దృష్టికి తెచ్చున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో చదివి మన రాజేందర్‌గారి మిత్రుడే ఇవాళ స్వీడన్ దేశంలో నివసిస్తున్నారు. అక్కడ చెత్తతో విద్యుత్ తయారుచేస్తున్నారు. మన హైదరాబాద్‌లోని చెత్తతో కనీసం 15,000 నుంచి 18,000 మెగావాట్ల విద్యుత్ తయారుచేయడానికి అవకాశముంది. అదే సంస్థ చైనాలో ఫస్ట్ అగ్రిమెంట్ చేసుకొని గ్రౌండింగ్ అయ్యింది. ఇంతకుముందు ప్రభుత్వ నోటీసులోకి ఈ విషయాన్ని తీసుకువస్తే ఈజీగా తీసేశారు. దీని గురించి ఆన్‌లైన్‌లో కూడా సి.యంగారు ఒక్క నిమిషంలో తెప్పించుకోవచ్చు. ఆ పది, పదిహేనువేల మెగావాట్లను ఉత్పత్తి చేయడానికి మూడేండ్లు, నాలుగేండ్లు కాదు పద్నాలుగు నెలల్లో గ్రౌండింగ్ అయ్యే అవకాశముంది. దీనిపైన దృష్టిసారించే ఆ నీళ్ళని లిఫ్ట్ చేయడానికి ఉపయోగపడుతుంది. మనకు రెడీమేడ్ చెరువులున్నాయి. ఇంతకుముందు చాలామంది మిత్రులు మేము చెరువులను డెవలప్ చేస్తామని చెప్పారు. వెనకటికి ఆ చెరువులనిండా నీళ్ళుంటే అన్ని పంటలు వేసుకున్నాము. ఒక్క కెనాల్‌ద్వారా చెరువులకెల్లి నీళ్ళు తీసుకోవచ్చు. దానికి ఇప్పుడున్న ప్రభుత్వం ప్రొవిజన్ ఇచ్చింది. అదేవిధంగా హనుమంతుని గుడులు ఎన్ని ఉన్నాయో మన తెలంగాణలో అన్ని చెరువులున్నాయి. ప్రతి గ్రామంలో హనుమంతుని గుడి తప్పకుండా ఉంటుంది. చెరువు తప్పకుండా ఉంటుంది. దీనికి అనుసంధానం చేసుకొని ఉంటే ఆ కరెంటు, ఆ నీళ్ళు తేగలిగే వాళ్లం. అప్పుడు ఈ 500, 400, 300 మంది చనిపోకపోయేది.

ఇక ఇండస్ట్రీ పాలసీ విషయానికి వస్తే నేను దాని గురించి స్టడీ చేసినాను. సి.యంగారికి తెలియనీయకుండా కొంతమంది మేనేజ్ చేస్తారు. 20 లక్షల ఎకరాలు ఏదైతే ఉన్నదో అవన్నీ 100 కిలోమీటర్ల లోపల్నే. ఇప్పుడు చైనాలో ఏ రైలైనా గంటకి 650 కిలోమీటర్ల స్పీడులో నడుస్తుంటుంది. ఇంత దగ్గర, ఇన్ని లక్షల ఎకరాల భూమి ఇండస్ట్రీకి అవసరమైన భూమి ప్రపంచంలో ఎక్కడా లేదు. కానీ పొద్దున నేను ప్రపోజల్ ఏం పెట్టినాను. దానికి వేల్యుయేషన్ కట్టి, ఈక్విటీ కింద మన ప్రాంతంలో ఉండే మేధావులకు, మన ప్రాంతములో ఉండే ఎంటర్‌ప్రెన్యూర్స్‌కు ఇవ్వాలని చెప్పాను. 1978 సంవత్సరంలో ఎపిఐడిసి ఈక్విటీ పెట్టింది. ఈక్విటీలో ఏం చేసింది? నూటికి తొంభైతొమ్మిది శాతం ఇండస్ట్రీస్ అన్నీ ఒక్క రూపాయి కూడా పెట్టుబడి పెట్టకుండా ఆ ఇండస్ట్రీస్ మొత్తం ఆంధ్రావాళ్ళే పెట్టుకున్నారు. ఒక్క ఇండస్ట్రీ మాత్రమే మనకున్నది. పొద్దున ఒక ఉదాహరణ చెప్పినాను. వెంకటస్వామిగారి కొడుకు ఈక్విటీ, సెక్యూరిటీ ఉన్నవాడు. ఇవాళ పెద్ద ఇండస్ట్రీలో ఆయన ఒక్కడే. ఆ ఈక్విటీ, సెక్యూరిటీ ప్రభుత్వం మనకిస్తే ఇవాళ లక్షమంది దళితులను ఎటువంటి పెట్టుబడి పెట్టకుండా ఇండస్ట్రీ ఓనర్‌గా చేయవచ్చు. మన దగ్గర 20 లక్షల ఎకరాలున్నాయి. గౌరవనీయులైన మంత్రి పొద్దున చెప్పినారు. దానిని కన్వర్షన్ కింద ఈక్విటీ, ఈక్విటీ కింద ప్రాజెక్టు చేస్తే మనకు వస్తది. ఇంకొక ప్రతిపాదన. కె.సి.ఆర్‌గారు కె.జి టు పి.జి ఉచిత విద్య అన్నారు. కె.జి టు పి.జి ఫ్రీ ఎడ్యుకేషన్ ఉండాలని మేము విద్యార్థి దశలో ఉన్నప్పుడు రోజూ చెప్పుండేవాళ్ళం.

శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు : అధ్యక్షా, కె.జి టు పి.జికి సంబంధించి శాసన సభలో కూడా చాలామంది మిత్రులు మాట్లాడినారు. దానిమీద రకరకాల చర్చ ఉంది. మిత్రులు రంగారెడ్డిగారు లేవనెత్తినారు కాబట్టి నేను ఇంటర్‌ఫియర్ కావలసి వచ్చింది. కె.జి టు పి.జి అనేది డెఫినెట్‌గా రెసిడెన్షియల్ స్కూల్స్ ఉంటాయి. అవి ఒకసారి స్టార్ట్ కావడమంటూ జరిగితే ఇప్పుడున్న టోటల్‌సిస్టమ్‌ను రిప్లేస్ చేస్తూ పోతా ఉంటే దాంట్లో గతంలో మాదిరిగా కాకుండా మిగతా అందరితో ఇప్పుడు ఆల్‌రెడీ నెలకొని ఉన్నటువంటి లక్షలాది ప్రైవేటు స్కూళ్ళతో మాట్లాడి ఒక కన్సెంట్ తీసుకుని మనం రాజకీయ నాయకులం కాకుండా ఉపాధ్యాయ సంఘాలు, లెక్చరర్స్, ప్రొఫెసర్స్, వైస్‌ఛాన్సలర్స్‌తో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక రూపకల్పన చేయకపోతే అది హ్యాచ్‌పాచ్ అవుతుంది. కాబట్టి ఏదో పెట్టాలి తప్ప అని అంటే ఇబ్బంది అయ్యే ఆస్కారముంది. దాంట్లో ఇమిడి ఉన్న సమస్యలు గురించి తీసుకుంటే ఒకటి సి.బి.ఎస్.ఇ సిలబస్ ఎవరు అవునన్నా, ఎవరు కాదన్నా కొన్ని ఫ్యాక్ట్స్ ఉంటాయి. Fact always will remain a fact. తప్పకుండా ఈరోజు every pressure on the community is global. Every competition and every field is global. మన పిల్లలు కూడా రేపు తప్పకుండా ప్రపంచంతోటి పోటీపడే పౌరులుగా తయారవ్వాలి. మనం శాశ్వతంకాదు. మన తరువాతి తరం వాళ్ళు గొప్పగా బ్రతకాలి. అట్లా తయారు కావాలంటే మీడియం ఆఫ్ లాంగ్వేజ్ ఒకటి. సిలబస్ ఒకటి. దాని తదనంతరం ఇప్పుడున్న విద్యను మొత్తంగా ఎట్లా రిప్లేస్ చేస్తూ పోవాలి? ఒకటో తరగతి నుంచి మొదలుపెడదామా? లేక ఫిఫ్త్ వరకు

పోవచ్చా? లేదు మూడవ క్లాస్ వరకూ పోవచ్చా? ఏ పద్ధతుల్లో మనం ముందుకు పోతూ ఉండాలనేది గ్రాడ్యుయల్‌గా వస్తుంది. ఈ రాష్ట్రంలో ప్రభుత్వంవద్ద గతంలో మామూలు పాఠశాలల్నే చూసినాం. తరువాత రెసిడెన్షియల్ స్కూల్స్ వచ్చినాయి. మన హైదరాబాద్ పోలీసు కమీషనర్ మహేందర్ రెడ్డిగారు కూడా ఒకరోజు నేను మాట్లాడుతుంటే – నేను సర్వేల్ స్కూల్‌లో చదువుకున్నాను సార్ అని చెప్పారు. నారాయణ్‌పేట వద్ద ఉన్న సర్వేల్‌స్కూల్లో చదువుకున్న విద్యార్థులు అనేకమంది ఐ.ఏ.యస్‌లు, ఐ.పి.యస్‌లు, ఐ.యఫ్.యస్‌లు అయ్యారు. ఇంకా వారిలో కాకుండా ఫారిన్‌లో పనిచేస్తున్నటువంటి ఇంజనీర్స్, సైంటిస్టులు కూడా ఉన్నారు. ఒక్క పాఠశాల అనేక వందలమంది ఇంటలెక్చువల్స్‌ను ప్రొడ్యూస్ చేసి కంట్రీకి అప్పగించింది. కె.జి టు పి.జి అనేదాంట్లో కూడా మనం ఆలోచించింది అదే. కాబట్టి దానిని పటిష్టంగా, పద్ధతిగా పెడదామనుకున్నాము. నెక్స్ట్ డేనే పెట్టేది కాదు. రంగారెడ్డిగారు దయచేసి అన్యథా భావించద్దు. వంద శాతం నాకున్న ప్రోగ్రామ్స్‌లో నెం.1 పెట్ ప్రోగ్రాం. నాకు బాగా నచ్చిన ప్రోగ్రాం. ఎందుకంటే కొంతమంది కొత్త ఫిలాసఫీలు తీసి ఎడ్యుకేషన్ సెక్టార్ నాన్ రెమ్యునరేటివ్, దాంట్లో పెట్టుబడులు పెట్టడం దండగ అనేటటువంటి ఆర్థికవేత్తలు కొంతమంది కూడా మధ్యలో బయలుదేరినారు. మనం పెట్టబోయే పెట్టుబడి ఏదైతే ఉంటదో మన ఫ్యూచర్ తెలంగాణ జనరేషన్ మీద పెడతాం. అదే మేధావులు మళ్ళా హెచ్.ఆర్.డి అని చిలకపలుకులు చెప్తారు. హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఏదైతే ఉన్నదో అది ఒకటో తరగతి నుంచి మొదలుపెట్టి బ్రహ్మాండంగా చేసినట్లయితే ఒక కన్సొలిడేటెడ్ సిలబస్ ఉంటది. ఇంటర్నేషనల్ కాంపిటీషన్ ఉంటది. ఈరోజంతా దూరవిద్యలో కూడా ఉంది. ఎక్కడ్నో అమెరికాలో పాఠం చెప్తోంటే మన ఇండియన్ క్లాసెస్‌లో విని కూడా అడాప్ట్ చేసుకునే టెక్నిక్స్ చాలా ఉంటాయి. డెవలప్ చేయాలనుకునే ఇన్‌స్టిట్యూషన్స్ ఏవైతే ఉన్నాయో పర్‌ఫెక్ట్‌గా, పక్కాగా చేద్దామనే ఉద్దేశముంది. ఈ అకడమిక్ ఇయర్‌కు ఎట్లాగూ చేయలేం. రావడమే జూన్‌లో వచ్చింది ప్రభుత్వం. కొత్త రాష్ట్రం. కొత్త ప్రయాణం ప్రారంభించినాం. అధికారులు ఇంకా అలాట్‌మెంట్ కాలేదు. ప్రధానమంత్రిగారికి నేను దాదాపు 20 ఉత్తరాలు రాసినాను. నేను పెళ్ళినప్పుడు చెప్పడం కూడా జరిగింది. డి.ఓ.పి.టి మినిస్టర్‌గారికి చెప్పడం జరిగింది. అది ఏం కారణమో తెలుస్తలేదు కానీ జాప్యం జరుగుతా ఉంది. పిడికెడుమంది అధికారులతోని ప్రభుత్వం నడుస్తా ఉంది just handful of officers. చాలా ఇబ్బంది కూడా ఉంది. అయినప్పటికీ ఏదో రకంగా నెట్టుకోని పోతా ఉన్నాం. ఇంకొక ఐదు, పది పూటల్లో అధికార్లనిస్తారని ఆశిస్తున్నాం. ఒక్కో సెక్రటరీ ఏడెనిమిది డిపార్టుమెంట్లకి ఇన్‌ఛార్జ్‌లుగా ఉన్నారు. ఎనిమిది డిపార్టుమెంట్లకి కూడా ఇన్‌ఛార్జ్ సెక్రటరీలు ఉన్నారు. కొన్నైమో ఎమర్జెన్సీ డిపార్టుమెంట్స్ ఉన్నాయి తమరికి తెలుసు. ఆ రకంగా కొత్తగా ప్రారంభమైనాం. కొత్త బడ్జెట్. ఇంతకుముందు మిత్రులు సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇంత డబ్బు పెట్టుకున్నారు యాంబిషియస్‌గా, ఇది ఎట్లా సమకూరతది? ఎట్లా వస్తది? మీ వ్యూహమేంది అని అడిగినారు. ఉన్నటువంటి అంచనాలలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంట్లలో ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం వైఖరిలో వచ్చినటువంటి మార్పులలో వాటన్నింటినీ క్రోడీకరించి మన ఆర్థికశాఖ వాళ్ళు, ఆర్థికమంత్రిగారు అంతా కూర్చునే అది చేసినారు. అవసరాలు మరియు ప్రజెంట్ ట్రెండ్స్ మీద డిపెండ్ అయ్యి ఒక నిర్ణయానికి వచ్చినారు. దాచిపెట్టుకోవాల్సిన అవసరం లేదు. ఇదొక క్రిటికల్ ఫైనాన్షియల్ ఇయర్. రెగ్యులర్ స్టేట్ ఉండి, రెగ్యులర్ గవర్నమెంట్ ఉంటే సాధారణంగా 12 మంత్స్/వన్ ఇయర్ బడ్జెట్ పెడతాం. అదొక తరహా ప్లానింగ్ ఉంటుంది. ఇక్కడ మనకేమైంది? రెండు నెలలు రాష్ట్రపతి పాలన కింద పోయింది. అది కంబైన్డ్ ఆంధ్రప్రదేశ్. దాని తరువాత ఇప్పుడు వచ్చినాం. ఇందాక మిత్రులు రేషన్‌కార్డులు, పెన్షన్‌లు అన్నారు. అవి అమలుచేయడానికి దానినంతా క్రోడీకరించు కోవడానికి, మంచి చెడ్డలు చేయడానికి ఇంత సమయం మనకు పట్టింది. అది గ్రౌండింగ్‌లో ఉంది. ఇంకొక ఐదు, పది పూటల్లో అయిపోతుంది. అయితే ఇప్పటిదాకా ఇచ్చిన బడ్జెట్ చాలా తక్కువ. రు.200 ఉన్న పెన్షన్ ఇప్పుడు 5 రెట్లు పెరిగిపోయింది. అంటే గత అయిదు, ఆరు నెలలలో జరిగిన బడ్జెట్ ఆల్మోస్ట్ సమానంగా అంతకు అయిదు రెట్లు ఎక్కువగా ఖర్చు కావలసి వస్తుంది. ఆర్థికశాఖ సెక్రటరీగారితో మొన్న నేను మాట్లాడితే చెప్పినారు. ఆల్‌మోస్ట్ ఒక రు.370 కోట్లు ఖర్చయ్యింది ఇప్పటిదాక. ఈ మిగిలిన అయిదు నెలలకయ్యే ఖర్చు ఐదు రెట్లుంటుంది, దాదాపుగా చాలా ఎక్కువ దూరం పోయేందుకు ఆస్కారముంటది. కొద్దిగా క్రిటికల్‌గా ఉంటది. వన్ ఇయర్ ప్లాన్‌లాగా, వన్ ఇయర్ అవుట్‌లే మాదిరిగా కనబడదు. There is a special reason, కొత్త రాష్ట్రంగా ఏర్పడ్డాం.

**5.20 సా.** ఈమధ్యనే నేను ఛత్తీస్‌గఢ్ వెళ్లినప్పుడు అక్కడి ముఖ్యమంత్రి గారితో మాట్లాడడం జరిగింది. ఎవరికైనా, ఎక్కడైనా భారతదేశంలో కొత్త రాష్ట్రం ఏర్పడ్డా ఖచ్చితంగా ఇదే పరిస్థితి ఉంటుందని అన్నారు. ప్రొద్దున మజ్లీస్ పార్టీ సభ్యులు మాట్లాడుతూ శాసనసభలో చెప్పారు. వాస్తవానికి ఎకనామిక్ సర్వే రిపోర్టు బడ్జెట్ డ్యాకుమెంట్ పెట్టేటప్పుడే పెట్టాలి. కానీ, పెట్టలేదు. అప్రాప్రియేషన్ బిల్లు ముందు పెట్టారని చెప్పారు? simultaneous గా వారే చెప్పినారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు కూడా అదే పద్ధతిలో పెట్టినారని అన్నారు. వాళ్లకు సమస్యనే ఉంది, మనకూ సమస్యనే ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇచ్చే లెక్క(బడ్జెట్) గౌరవ శాసనసభకు, శాసన మండలికి. ఇది కాగ్ scrutiny కి పోయేటువంటి డాక్యుమెంట్. చాలా జాగ్రత్తగా, చాలా ఒళ్లు దగ్గర పెట్టుకొని ఉన్నంతలో nearer to the reality చెప్పాల్సిన అవసరం ఉంటుంది. దానికోసం కొద్దిగా హాచ్‌పాచ్‌గా ఉంటుంది. But, I promise the Hon'ble Members, next budgetకు వచ్చేసరికి కెజి టు పిజి విద్య గాని, ఇతర కార్యక్రమాలు గాని పర్‌ఫెక్ట్‌గా గ్రౌండు చేసేటువంటి ఒక సమగ్రమైన అవగాహనతో మనం వస్తం. అక్కడ నుంచి ఒక క్రమ పద్ధతి ప్రకారంగా బాగా పోతది. వచ్చే బడ్జెట్ ఇంత కన్ఫ్యూజన్‌తో ఉండదు, చాలా క్లారిటీ వస్తది. ఆ క్లారిటీతోని మనం బాగా చర్చించుకోవచ్చు, బాగా మాట్లాడుకోవచ్చు. అప్పుడు పథకాలన్నింటిని రూపకల్పన చేసుకొని ముందుకుపోవచ్చు.

శ్రీ ఎం. రంగారెడ్డి : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో చాలా మొండిగా ఉన్నారు. కొంతమంది మా సహచర మిత్రులతో కూడా డిబేట్ చేశాం. కాకపోతె ఇంత మౌలిక వసతులు, ప్రైవేటు పాఠశాలల్ని కూడా ఎట్లా వాడుకుందాం, ఉన్నదాంట్లో మన సౌకర్యాలు ఎలా అనే దానిమీద కూడా ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు.

వచ్చే అకాడమిక్ సంవతసరానికి కెజి నుండి పిజి అనే దానిలో చేరిన పిల్లలకు కనీసం ఒక సంవత్సరం వరకు ఫీజు రీఇంబర్సుమెంట్ ఇస్తే ఒక స్టేజి వెళ్లిపోతది. ఆ transit period కవర్ అవుతదన్న ఆశతోని వారికి చెప్పాలన్న ఉద్దేశ్యంతో చెబుతున్నాను. వారికి ఆ ఆలోచన ఉన్నది. అలా చేస్తే నిజంగా అంతకన్న పెద్ద్చట్టు మనకు లేనే లేదు. ఉదాహరణకు నాకు ఒక కొడుకు, కూతురు ఉన్నారు. అందరూ ఆస్తులు సంపాదించాలని అనుకుంటారు. నేను నాపిల్లల్ని చిన్నప్పటి నుండి ఇలఆఖిఉలో చదివించాను. అందులో ఒకరు డాక్టరు కోర్సుకు వెళ్లారు, ఒకరు ఇంజనీరింగ్ చదువుకున్నారు. అదేం బ్రహ్మవిద్య ఏమి కాదు. చిన్నప్పటి నుండి మంచి విద్యనందించి, ఫీజు ఇచ్చి, తిండి అందిస్తే వారే చదువుకుంటారు. దానివల్ల కొన్ని లక్షల, కోట్ల రూపాయలు దేశానికి, రాష్ట్రానికి వస్తాయి. వారి ఆలోచనతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను, అది చేయాలనే మా కోరిక.

ఈరోజు చాలా మంది ముసలి, ముతక వారు ఏదైనా కారణాల వల్ల గాని, టైపింగ్ తప్పిదం వల్ల గాని, అధికారుల తప్పిదాల వల్ల గాని కొంత irregular గా మనం ప్రాపర్‌గా చేయకపోవడం వల్ల గాని, మీడియా ప్రచారం వల్ల గాని తమ పేర్లు లేనటువంటి వాళ్లు చాలా ఆవేదన పడుతున్నారు. ఇంత పెద్ద తెలంగాణ సాధించాం. నాలుగైదు అటూ, ఇటూ అయినా గాని అందరికి పింఛను వచ్చే విధంగా వారికి ఒక భరోసా ఇచ్చేట్లుగా మీరు కాగితం మీద అప్లై చేయండి, రెండు మాసాలు రాకపోతే కూడా ఆ రెండు మాసాలది కలిపి మీకు ఇస్తామనేట్లుగా గౌరవ ముఖ్యమంత్రి గారు చెబితే నిజంగా ఆ ముసలీ, ముతక వారు కూడా ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తరు.

جناب محمد علی شبیر (Janab Mohd.Ali Shabbir): چیرمین صاحب! آپ کا شکریہ۔فینانس منسٹر صاحب کے Appropriation Bill پر آپ ہم کو بات کرنے کا موقع دے رہے ہیں۔میں اور سب لوگ جنہوں نے یہاں پر بات کی، یہ نہیں پوچھے،مگر دو تین سوالات میں پوچھ رہا ہوں۔سی ایم صاحب اگر مناسب سمجھیں تو اس کا جواب دیجئے۔ایک تو سی ایم ریلیف فنڈ کیم مارچ سے present لاگو ہونے کے بعد پھر 2 جون کو آپ چیف منسٹر بننے تک تین مہینے کے اندر گورنر صاحب نے جو دستخط کی، اور ان کو چیکس مل گئے، وہ بے چارے چیکس لے کر غریب کبھی آپ کے دفتر کبھی گورنر کے دفتر، کبھی بینکس کے پاس اور کبھی لیڈر کے گھر گھوم رہے ہیں۔

سری ٹی۔ہریش راؤ (Sri T.Harish Rao): پہلے اس کے لئے تھوڑی تکلیف تھی کیونکہ ایک پیسہ بھی اپنے بجٹ سے خرچ کئے تو account رہنا چاہئے، کل کے دن neat رہتا، کارڈ والا پوچھتا نہیں۔پورے original files جو آندھرا پردیش سرکار کے پاس گئے تھے، میں نے وہ ساری files منگوا کر جو بھی پرانے چیکس گورنمنٹ کو apply کر رہے ہیں، وہ سی ایم صاحب سب کے سب منگوا کر clear کر رہے ہیں۔اگر آپ کے پاس کچھ ہے تو میری constituency میں بھی تھے، بہت سارے clear کر چکے ہیں، بیچ میں ایک، ڈیڑھ مہینے تکلیف ہوئی کیونکہ اس کے original files آندھرا پردیش سرکار کے پاس تھا، وہ پورے files، آپ کے پاس ابھی کوئی چیک ہے تو وہ سی ایم آفس کو بھیج دیجئے، ہم جلد سے جلد clear کریں گے۔ Already 60-70% clear ہو چکے ہیں۔

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, మంత్రి వర్యులు చెబుతున్నారు. కానీ నేను గవర్నర్ గారికి రిప్రజెంటేషన్ చేసినాను. వారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి వ్రాస్తున్నట్లుగా నాకు ఒక కాపీని కూడా ఇచ్చినారు. దీనిని ఒకసారి పరిశీలించాలని కోరుతున్నాను. ఇంకొక విషయం గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చేదేమంటే 174 ఇంజనీరింగ్ కాలేజీలను మూసేయాలని ప్రభుత్వం వారు తెలిపిన తరువాత మళ్లీ వారు కోర్టుకు వెళితే గౌరవ సుప్రీం కోర్టు అనుమతించిన తరువాత, వారు కాలేజీలు తిరిగి

మొదలు పెట్టుకున్నాక వారి మీద investigation జరుగుతోంది. జరగనీయండి కానీ, మారుమూల ప్రాంతాలైన మంచిర్యాల, భోదన్, ఆదిలాబాద్ లాంటి చోట్లలో ఇంజనీరింగ్ కాలేజీలు పెట్టుకున్నప్పటికీ అక్కడ ఫ్యాకల్టీ కొద్దిగా తక్కువగానే ఉంటుంది. ఎందుకంటే అక్కడ ఉన్నటువంటి కళాశాలల్లో నలుగురే ప్రొఫెసర్స్ ఉన్నారు. ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో కూడా ఫ్యాకల్టీ సరిపడా లేరు. అలాంటి సమయంలో

آپ کا تھوڑا سا دل بڑا کر کے remote areas کے پاس جو بچے کالجس میں پڑھ رہے ہیں، ان لوگوں کو اتنا سارا infrastructure provide کرنے کے لئے، اس کے لئے آپ کا سوچنا بھی صحیح ہے۔ اتنے بچے Engineer بن رہے ہیں لیکن ان میں Engineering کی quality نہیں آ رہی ہے۔ اس کے اندر آپ کی سوچ ہے، اس کی وجہ سے آج تلنگانہ میں 1,10,000 سیٹس میں صرف 56,000 بچے fill up ہوئے، 54,000 seats باقی ہیں۔

ఈ నవ తెలంగాణాలో సీట్లు తక్కువ పడాలి కాని, సీట్లు ఇంకా మిగిలిపోయాయి. ఎందుకంటే ఫాస్ట్‌గా ఇస్తరో ఇవ్వరో, లేటు కావడంతో విద్యార్థులు కొంచెం మైండ్ మార్చుకొని ఇతర రాష్ట్రాలకు పోయారు. లేదంటే వేరే చోటకి పోయారు. కాబట్టి మీరు ఒకసారి ఆ విద్యార్థులకు వచ్చే సంవత్సరం అయినా ఇప్పుడు జరుగుతున్నటువంటి investigationలో కొద్దిగా లిబరల్‌గా ఉండాలని కోరుకుంటున్నాను.

تھوڑا سا ان کو موقع دیجئے liberal اور ایک آخری چیف منسٹر صاحب، تیسری چیز یہ ہے کہ New Industrial Policy آج ہمارے پنچایت راج منسٹر نے بل کو پاس کروا دیا۔ میں یہ کہنا چاہ رہا ہوں کہ آج جو بیما آندھرا والوں سے ہو یا آندھرا والوں سے ہو، ہماری لڑائی 60 سال سے تھی، ہمارا پانی، ہماری زمین، ہمارے کوئلہ، ہمارے معدنیات، لیکن دوسرے لوگ لے رہے ہیں، آج جو open policy کے اوپر red carpet دینے کی وجہ سے پھر وہی حال ہو جائے گا۔ ہمارا پانی، ہماری زمین یہ لے کر چلے جائیں گے۔ میں آپ سے گزارش کر رہا ہوں کہ New Industrial Policy کے اندر جیسا کہ آپ نے کہا، ایرپورٹ شمس آباد سے direct سی ایم صاحب کے گھر تک جائیں گے، 15 دن میں clarity دینے کا وعدہ کئے، بہت اچھی بات ہے۔ آفیسرس پر ذمہ داری لگا رہے ہیں، بہت اچھی بات ہے، ہمارے نوجوانوں کی جو لڑائی تھی پانی کی، پانی ہمارا لے لو، زمین ہماری لے لو، ہم سب fight کریں یہ ہم سب لے کر لوگوں کو دیش یا ودیش، دوسرے لوگ آ کر لے جا رہے ہیں، industry کا قابل رہے ہیں، اس کے بعد میں کہہ رہا ہوں کہ Article 370, جیسا کہ جموں کشمیر اور نارتھ ایسٹ میں ہے، وہاں کے لوگوں کو اس میں involve کیا جاتا، 371 جس علاقے میں ہے، ہمارے تلنگانہ کا بھی ایک قانون بنائیے۔ ہماری تلنگانہ کی زمین، ہمارے لوگوں کی زمین جو بیس لاکھ ایکڑ ہے، ہمارے بچوں کو ان industries میں کچھ حصہ ہو، ان کو، ان کے بچوں کو اس میں appointment کا ہو یا benefit دینے کا ہو، اگر آپ یہ کریں گے تو آنے والے دنوں میں تلنگانہ کے بچوں نے جو قربانی دی، جو شہید ہوئے، ان لوگوں کو یاد کریں گے۔ آخری سوال minorities welfare کے منسٹر نے یہ کہا کہ مسلم آبادی 11% ہے پھر بعد میں کہا کہ mistake ہو گیا، اس کو اگر rectify کر لے تو مہربانی ہوگی کیونکہ 12% ہم reservation دے رہے ہیں، 11% آبادی بتا رہے ہیں تو وہ عدالت میں نہیں ٹک پائے گا، اس لئے کہ 2001 Census کے حساب سے 14% ہے، 12.4% مسلم ہیں، Christian 1.2% ہیں، باقی کے Buddhists ملا کر پورے ملا کر 14% ہیں، اس کو پورا rectify کر کے دیجئے۔ آخری سوال ہے جو کہ میں minority، میں مسلم ہونے کے لحاظ سے minorities کے بارے میں بھی پوچھوں گا۔ آپ نے 1,030 کروڑ کا بجٹ لگایا، واقعی آپ قابل مبارکباد ہیں، لیکن آج چار مہینے ہو چکے ہیں، چار مہینے بچے ہیں، 112 کروڑ روپے یعنی صرف 11% ہی خرچ ہوا۔ Staff نہیں ہے، باقی کے 912 کروڑ خرچ کرنا ہے، چار مہینے کے اندر۔ میں یہ چاہتا ہوں کہ آپ کی اور ہماری constituency بازو بازو ہے، آپ نے ہم کو مشاعرہ میں بلایا تھا، پہلے سے اردو اور ساتھ ہی ساتھ مسلم مسائل کے اوپر گہری نظر رکھتے ہیں۔ میں آپ سے امید کرتا ہوں کہ میرے جو doubts ہے خاص کر industrial policy میں، ہمارے جو بچے شہید ہوئے، ان کے لئے ایسا package دیجئے کہ جو بھی industry آئے گا۔۔۔۔

శ్రీ కె.చంద్రశేఖర రావు : గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారికి నేను ఒకటే మనవి చేస్తున్నాను. సిఎం రిలీఫ్ ఫండ్ గురించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉందనే విషయాన్ని మంత్రి గారు చెప్పారు. దానిలో డౌట్ ఏమి లేదు. మీరు చెప్పినట్లుగా నాకు గుర్తున్నది గారు కూడా ఒకసందర్భంలో చెప్పారు. నేను బాధ్యత చేపట్టిన తరువాత ఐటి సెక్టార్‌లో మన దగ్గర చాలా అవకాశాలు ఉన్నాయి. We stood as No.2 in the Country. తరువాత అప్పుడున్న గుజరాత్ ముఖ్యమంత్రి, ఇప్పుడున్న భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు ఐటిఐఆర్ డిక్లేర్ చేసేటువంటి కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం వారు తీసుకుంటున్నప్పుడు ఇక్కడ మనం పైరవీ కారులం అంటాం, international languageలో Lobbyist అంటాం. అటువంటి వాళ్లను అంతర్జాతీయ స్థాయిలో దాదాపు 75 నుండి 100మందిని engage చేసి దానిని అహ్మదాబాద్ తీసుకుపోవాలని చాలా, చాలా తీవ్ర ప్రయత్నం చేశారు.

తీసుకొని పోయేందుకు ఇదేమి పరిశ్రమ కాదు. Declaration of a particular area under promotion basis, Information Technology Investment Regionను ఐడెంటిఫై చేస్తే దానికి కేంద్ర ప్రభుత్వం కూడా infrastructure create చేయడానికి దాదాపు ఐదు నుండి ఆరువేల కోట్లు రూపాయలు ఇస్తారు. చాలామంది, చాలా దేశాల వారు ప్రయత్నం చేశారు, మన దేశంలో గుజరాత్‌వారు చాలా తీవ్ర ప్రయత్నం చేశారు. But, major IT Companies across the Globe వాళ్లు insist చేసి Silicon Valley తరువాత the second best and safest destination is Hyderabad. ఇది మనం చెబుతలేము, World CEOs Organisation లో చెప్పారు. Hyderabad is in Deccan Plateau కాబట్టి భూకంపాలు రావు. ఎక్కడనో వేరే, వేరే దేశాల్లో ఉన్నటువంటి backup mechanism, ఎందుకంటే వారి సర్వర్‌లో వారి డేటా అంతా భూకంపాలొచ్చి పోయినా ఇక్కడవారి సర్వర్‌లో వారి డేటా అంతా ఉంటుంది. దానిని Disaster Management Mechanism or Backup Management Mechanism అని అంటారు. ఇప్పటికే మన దగ్గర అన్ని (MNC) కంపెనీలు ఉన్నాయి. గూగుల్ వారిది కూడా చాలా పెద్ద భవనం నిర్మిస్తున్నారు. అది మీరు చూసి ఉంటారు. కాబట్టి ఐటిఐఆర్‌కి భారతదేశంలో హైదరాబాద్ చాలా మంచి ప్రదేశమని వారు insist చేసి అప్పటి ప్రధాన మంత్రి శ్రీ మన్‌మోహన్ సింగ్ గారు, he was kind enough to declare Hyderabad as ITIR. Six or Seven thousand Crores భారత ప్రభుత్వం పెడుతుందని

చెప్పారు. చాలా బహుముఖంగా, అత్యధికంగా ఐటి పరిశ్రమలు మన దగ్గర రాబోతున్నాయి.

డిఫెన్స్‌లో 49శాతం వరకు FDI కి అనుమతిచ్చారు. చాలా పెద్దఎత్తున విదేశీ పెట్టుబడులు డిఫెన్స్‌లోకి రాబోతున్నాయి. అది కూడా లక్షల, కోట్లలో టర్నోవర్ ఉండేటువంటిది. Hyderabad is well known to all of us. Hyderabad is the biggest host in the Country for Defence Institutions. MIDHANI, DRDO & DRDL.... ఇలా చాలా ఉన్నాయి. Missile Man One, Missile Man Two అని భారతదేశంలో ఇద్దరినే పిలుస్తరు. Dr. A.P.J. Abdul Kalam is popularly known as Missile man no 1 and the second Missile Man is Dr.Saraswath. ఇద్దరు కూడా హైదరాబాద్‌లోని డిఆర్‌డిఎల్‌లోని శాస్త్రవేత్తలు. ఈరోజు భారతదేశం కలిగి ఉన్నటువంటి అగ్ని, నాగ్ గాని ICBM (Inter Continental Ballistic Missiles) ఏవైతే ఉన్నాయో అంటే ఖండాంతర క్షిపణులు, మిస్సైల్స్ ఏవైతో ఉన్నాయో Hyderabad produces those missiles exclusively for the Defence of the Country. ఆ గౌరవం, ఆ కీర్తి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో మనకు ఉంది. దేశంలో చాలా పెద్ద ఎత్తున 49శాతం FDI (Foreign Direct Investment) Defence రంగంలో వస్తున్న దృష్ట్యా హైదరాబాద్‌కు అవి కూడా వచ్చే ఆస్కారం చాలా పుష్కలంగా ఉన్నాయి.

ఈమధ్యనే విమానాశ్రయం దగ్గరున్నటువంటి నోవాటెల్ హోటల్‌లో దానికి సంబంధించిన డిఫెన్స్ అధికారులు, అడ్మిరల్స్ చాలామంది ఎయిర్ చీఫ్ మార్షల్స్ అంతా వస్తే అక్కడికి చీఫ్ గెస్ట్‌గా నేను వెళ్లాను. పరిశ్రమల విషయంలో వారికి కూడా చెప్పాను. వారిని బాగా ఎంకరేజ్ చేశాం. వారందరు కూడా వస్తామని చెప్పారు. నిజానికి నాకు కూడా అంతకుముందు అంత నాలెడ్జి లేదు. నేను చాలా ఆశ్చర్యపోయాను. డిఫెన్స్ కోసం విడిభాగాలు తయారు చేసేటువంటి పరిశ్రమలు హైదరాబాద్‌లో 78 ఉన్నాయి. ఇటీవల మార్స్ మీదకు పోయినటువంటి మెషిన్‌లో హైదరాబాద్‌లో తయారైనటువంటి విడిభాగాలు దాదాపుగా 20 ఉన్నాయి. ఇంత అద్భుతమైన మెటీరియల్ మన హైదరాబాద్‌లో తయారవుతుందని ఆ ఫిస్టిల్స్, నాజల్స్ చూసి నేనే ఆశ్చర్యపోయాను. Over a period of time, Dr. A.P.J. Abdul Kalam and Dr. Saraswath చలవ వల్ల అది అభివృద్ధి చెందింది. వారి శిష్యులు కూడా చాలా పరిశ్రమలు పెట్టారు. ఒక దిక్కు ఇది పరిస్థితి.

రెండవ పరిస్థితి ఏమంటే , NASSCOM (All India IT Association) అని ఒకటి ఉంటుంది. Sri Mohan Reddy గారని, హైదరాబాద్‌కు చెందినటువంటి I T పారిశ్రామిక వేత్త. వారు విమానాలకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌లో మంచి నిష్ణాతులు. NASSCOM మీటింగుకు వారు చాలా సార్లు పిలిచినా నేను పోలేకపోయాను. కానీ, ఆ NASSCOM మీటింగు, అంటే భారతదేశంలోనే ఐటి దిగ్గజాల యొక్క సమావేశం అది. మీకు సమయం లేకపోతే లంచ్ సమయంలో అయినా రావాలని చెబితే, వెళ్లడం జరిగింది. వెళ్లి భోజనం చేసి కూర్చొని మాట్లాడుతున్నాం. వాళ్లు రెండు విషయాలు అడిగారు. అందులో ఒకటి ఏమడిగారంటే, చంద్రశేఖర రావు మీదంతా బాగుంది, మీదగ్గర వాతావరణం బాగుంది. హైదరాబాద్‌లో నిజాం పుణ్యమా అని ఏండ్ల తరబడి కాస్మోపాలిటన్ కల్చర్ ఉంది. ఆహారం బాగుంటుంది. కార్మికులు చౌకగా దొరుకుతారు. భూములు చౌకగా లభ్యం అవుతాయి. అన్నీ బాగున్నాయి. కాని రెండు విషయాలు చాలా వికారంగా ఉన్నాయన్నారు. ఏమిటవి అని నేను అడిగాను. దేశంలో దొరికేటువంటి వంద fake certificates లో దాదాపు 75 లేదా 80 వరకు మీ హైదరాబాద్‌వే ఉంటున్నాయి. ఇది మీకేం బీమార్ అని అడిగారు. చాలా, చాలా బాధ కలిగింది.

రెండవది, మీరు గొర్ల కొట్టాలు, బర్ల కొట్టాలు, కోళ్ల ఫారాలన్నింటిని ఇంజనీరింగ్ కాలేజీలు చేసినందున , హైదరాబాద్‌లో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ బంద్ చేశాం మేము. మీకు ఐటిఐఆర్ వస్తే ఏమి లాభం? మీకు ఎన్ని పరిశ్రమలు వస్తే ఏం లాభం ఎట్లా? లోకల్ పిల్లల్ని తీసుకుందామంటే మాకు ధైర్యం సరిపోవడం లేదు.

**5.40 ము.** ఇంజనీరింగ్ డిగ్రీ పాసయిన వారు మీ దగ్గర హోమ్‌గార్డుగా పనిచేస్తున్నారు. గ్రాడ్యుయేట్లు అయినవారు ఆటో రిక్షాలను నడిపిస్తున్నారు. పంచాయతీ సెక్రటరీలు, విఆర్‌ఓలు రకరకాలుగా ఉన్నారు. ఇది ఏమి ఇంజనీరింగ్? ఇందులో ఉన్న క్వాలిటీ ఏమైంది. ఒకప్పుడు ఉస్మానియా ఇంజనీర్లన్నా, డాక్టర్లన్నా ఎంతో ప్రాముఖ్యం ఉండేది. గతంలో లండన్‌లో ఉన్న ఇంజనీరు కూడా ఇంజనీర్ (OSM)అని బ్రాకెట్లో పెట్టుకునేవారు. మీ విశ్వవిద్యాలయాలు అంత ప్రఖ్యాతి గాంచినవని, డాక్టర్లైనా బ్రాకెట్లలో వ్రాసుకుంటారు, ప్రస్తుతం మీ పరిస్థితి ఇలా ఉందే అని వారంటే నేను అక్కడ చాలా సిగ్గుపడి ఏవిధంగా మాట్లాడాలో తెలియక ఏదో ఒక రకంగా అక్కడనుంచి బయటపడ్డాను. ఇంక నేను డిజిపిని పిలిచి ఈ దొంగల ముఠాలను మీరు పట్టుకోలేరా? అని అడిగితే, వారు 2, 3 దొంగ సర్టిఫికేట్లు ఇచ్చే ముఠాల వారిని పట్టుకున్నారు. ప్రస్తుత

ఇంజనీరింగు కళాశాలల గురించి మీ అందరికీ తెలిసిందే. నాకు ఎవరిమీద కక్ష లేదు. భారతదేశంలో ఉన్న మొత్తం ఇంజనీరింగు కళాశాలల్లో దాదాపు 50 శాతం వరకు మన హైదరాబాదులోనే ఉన్నాయి. ఎక్కడపడితే అక్కడ లెక్క, జమ లేకుండా అడ్డగోలుగా ఇంజనీరింగు కళాశాలలను పెట్టేశారు. ఎం.టెక్ కళాశాలల్లో లెక్చరర్లు లేరు, ప్రొఫెసర్లు లేరు, విద్యార్థులు కూడా లేరు. వాటికి ఫీజు రీయింబర్సుమెంటు ఇస్తున్నారు, అవి అటే పోతున్నాయి. ఇంత అధ్వాన్నంగా ఎలా ఉన్నాయని నేను సంబంధిత కార్యదర్శులను అడిగాను. మేము ఏం చెయ్యాలి సార్, అప్పుడు సాచ్యురేషన్ మోడ్ అన్నారు, అడిగిన మేరకు కళాశాలలను పెట్టుకుంటూ వెళ్ళడంతో మాకు ఏమీ చేయలేని పరిస్థితి ఉందని వారు అన్నారు. దానిలో ఒకరకంగా కళాశాలల స్టాండర్డ్సు దెబ్బతిని మనకు చెడ్డపేరు వచ్చింది. పారిశ్రామిక వేత్తలకు నేను చెప్పింది ఏమిటంటే, మా దగ్గర ఉన్న జెఎన్‌టియు మొదలైన చోట్ల మా విద్యార్థులు చదువుకుంటున్నారో, ఆ కళాశాలలను స్ట్రీములైన్ చేసిన తరువాత వాటిని ఆ పారిశ్రామిక వేత్తలకే అప్పగిస్తామని అన్నాను. ఎందుకంటే, ఐటి చదివే పిల్లలను ఐటి కంపెనీలకు అటాచ్ చేస్తామని, మాన్యుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీ ఉన్నట్లయితే మెకానికల్ ఇంజనీరింగ్, మాన్యుఫ్యాక్చరింగ్ ఇంజనీరింగ్ చదివే పిల్లలను మీ పరిశ్రమలకు అటాచ్ చేస్తామని వారితో చెప్పాను. హౌస్ సర్జన్ చేస్తే ప్రాక్టికల్ ట్రైనింగ్ డాక్టర్లకు ఏ విధంగా వస్తుందో అదే విధంగా ఆ విద్యార్థులు చదువుకునేటప్పుడే మీ కంపెనీలకు వారిని అటాచ్ చేస్తే, వారికి ప్రాక్టికల్ ట్రైనింగ్ రావడమే కాకుండా, మా పిల్లలు కూడా మీకు నచ్చుతారు. తద్వారా మా పిల్లలకు ఉద్యోగావకాశాలు లభించడంతో వారికి లబ్ధిచేకూరుతుందని చెప్పడంతో ప్రస్తుతం పలు కంపెనీలు ఈ ప్రాసెస్‌లోనే ఉన్నాయి. ఈమధ్యనే విద్యాశాఖామంత్రి కళాశాలల యాజమాన్యాలతో ఒకసమావేశాన్ని ఏర్పాటుచేసి, అందులో ఒక మీటింగ్ పెట్టారు. ఆ మీటింగ్ సక్సెస్ అయింది, త్వరలోనే వాటి ఏర్పాట్లు జరుగుతున్నాయి. మన తెలంగాణా రాష్ట్రంలో సాంకేతిక కళాశాలలు ఏవైతే ఉన్నాయో, వాటన్నింటిని పలు కంపెనీలకు అటాచ్ చేస్తే, విద్యార్థులు చదువుకుంటూనే, వారికి ఉపాధితోపాటు కొంత ఆదాయం కూడా వస్తుంది. learning while earning అన్నట్లుగాను, వారికి మంచి ప్రాక్టికల్‌నాలెడ్జ్ కూడా రావడమే కాకుండా, తక్షణమే వారికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఇటువంటి సదుద్దేశ్యంతోనే మేము అనుకున్నాము తప్ప, వారిని ఇబ్బందిపెట్టే ఉద్దేశ్యం కాదని తమ ద్వారా గౌరవ సభ్యులు షబ్బీర్ ఆలీగారికి తెలియజేస్తున్నాను. ఖచ్చితంగా నూటికి నూరు శాతం మంచి విద్యార్థులు తయారుకావాలి, మంచి ఇన్‌స్టిట్యూషన్లు ఉండాలి. ఒకప్పటి మన ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఉన్న గౌరవం ఇప్పటి ఇంజనీరింగు కళాశాలలకు కూడా రావాలనే తప్ప, వేరే ఉద్దేశ్యం కాదు. నేను త్వరలోనే మీ అందరినీ ఒక సమావేశానికి పిలిచి మీ అందరితో చర్చిస్తాను. ఇప్పుడిప్పుడే చాలావరకూ తేటపడుతున్నాము. ఈ సందర్భంలో కౌన్సిల్ నుంచి కూడా అందరితో కలిపి ఒక సంయుక్త సమావేశాన్ని ఏర్పాటుచేసుకుందాము. అందులో మీరందరూ సలహాలు, సూచనలు ఇవ్వండి. అవసరమైతే మీకు ప్రభుత్వం నుంచి పూర్తి సమాచారాన్ని ముందుగానే తెప్పించి అందచేస్తాను. ఆ సమాచారం అంతా చదువుకుని, మరిన్ని సలహాలు ఇచ్చినట్లయితే, వాటి ప్రకారం మనం ముందుకు వెడదాం.

ప్రస్తుతం దేశంలో 371ఆర్టికల్‌పైన పెద్ద రభస జరుగుతోంది. సమైక్య రాష్ట్రంలో మనకు పెట్టిన పేరు, పూసిన రంగు ఏమిటంటే, అసలు తెలంగాణాకు చరిత్ర లేదని, మీకు ఉన్న చరిత్ర రజాకార్లే, అంతకు మించి ఇంక ఏమీ లేదు పో అనే పద్ధతిలో మనకు మసిపూసి మారేడుకాయ చేసిన పద్ధతిలో మనల్ని అప్రతిష్టపాలు చేశారు. నేను సమయం వచ్చినప్పుడు మాట్లాడదామని అనుకున్నాను. ప్రపంచంలో ఎవరూ లేని విధంగా వాస్తవానికి మన నిజాం రాజులు ఒక రాజుగా ఉండి, ప్రపంచంలోనే 1930లో ఇండిపెండెంట్ హైకోర్టు పెట్టిన ఏకైక రాజు ఈ ప్రపంచం మొత్తం మీద మన నిజాం రాజే. ఇది నూటికి నూరు శాతం నిజం.

(సభ్యుల చప్పట్లు)

దీనిని ఎవరూ కాదనలేరు. ఒకప్పుడు భారతదేశంలో ఎగ్జిక్యూటివ్ జ్యుడీషియరీ ఒకటే ఉండేది. నేను ఏదైనా తప్పు మాట్లాడితే, పెద్దలు శ్రీ డి. శ్రీనివాస్ గారు సరిదిద్దాలి. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1964వ సంవత్సరం దాదాపు నెహ్రూగారి శకం ముగిసే సమయంలో జరిగింది. మనకు డెమొక్రసీ ఒకచోటే ఉండి ఇండిపెండెంట్ జ్యుడీషియరీ ప్రత్యేకంగా రావడానికి నెహ్రూగారికి కూడా అంత సమయం పట్టింది. నిజాం రాజుల కాలానికి సంబంధించి మా కుటుంబంలోనే మీకు ఐ విట్నెస్‌ని. నిజాం రాజు ఎంత జ్యుడీషియరీ కింగ్ అంటే మీకు ఒక ఉదాహరణ చెపుతాను. 1935-40లో అప్పర్ మానేర్ ప్రాజెక్టులో మా భూములు మునిగిపోయాయి. ఈ అంశం సభ్యులు షబ్బీర్ అలీగారికి తెలుసు. ఆ రోజుల్లో మా భూములు మునిగిపోతే, మాకు నిజాంగారు రూ.1,70,000 కంపెన్సేషన్ ఇచ్చారు. మా తండ్రిగారు చనిపోయేవరకు ఆ దస్త్రాలు ఆయన దగ్గర ఉండేవి, ఆ తదనంతరం వారసత్వంగా మాకు ఇచ్చారు. ఆ ఫైలు చూస్తే, ఆ కాలంలోనే నిజాం జమానా హైకోర్టులో మహమ్మద్ అబ్దుల్ బారీ ఒక అడ్వకేట్‌గా ఉండేవారు. ఆయనను పెట్టుకుని మేము నిజాంతో కొట్లాడితే, మరొక రూ.70,000లు ఎక్కువ ఇవ్వాలని హైకోర్టు మాకు

ఫేవర్‌గా జడ్జిమెంట్ ఇచ్చింది. ఆ సొమ్ము ఈనాడు రూ.700కోట్లకు సమానం. నిజాంగారు సిన్సియర్‌గా మా కుటుంబానికి అంత మొత్తాన్ని చెల్లించారు. ఇది మా నాయనగారు చెప్పారు, ఇప్పటికీ మా ఇంట్లో ఆ ఫైల్ ఉంది. అంత ఇండిపెండెంట్ జ్యుడీషియర్ పెట్టి, ఆటోక్రాట్ కింగ్‌గా ఉండి కూడా

میرے اوپر بھی وہ ججمینٹ لاگو ہوتا۔

అని చెప్పిన ఏకైక రాజు ఈ ప్రపంచానికే ఆయన ఆదర్శం. నిజాముల గురించి చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి. చాలా సెక్యులర్ కింగ్. కానీ, ఇష్టం వచ్చిన రీతిలో బాగా బదనామ్ చేశారు, వారందరికీ మొక్కాలి. ఒక సందర్భంగా ఈ చరిత్ర బయటకు రావాలని చెప్పి, నన్ను తిట్టినా సరేనని నేను నిజాంగారి సమాధి దగ్గరకు వెళ్ళాను. ముస్లీములు బర్సి ఉంటే పిలిస్తే వెళ్ళాను. అందరు నన్ను తిడతారని నాకు తెలుసు. కేసిఆర్‌గారు మీరు అంతా మంచివారే గానీ, నిజాం సమాధి దగ్గరకు ఎలా వెడతారని అన్నారు. వారిని ఎందుకు పోవద్దో చెప్పమని నేనడిగాను. అప్పుడు వారిని నేను ఒక మాట అడిగాను – మీరు ప్రతిసంవత్సరం కాటన్‌దొర ఉత్సవాలు జరుపుతారు, అవి ఎందుకు జరుపుతారని అడిగాను. మాకు గోదావరి ఆనకట్ట కట్టి, నీళ్లు వచ్చేట్లు చేశారని, కరువు వచ్చినచోట అన్నం పెట్టారని అన్నారు. మా నిజామాబాద్ జిల్లాలో కూడా నిజాంసాగర్ అని ఒక ప్రాజెక్టు ఉంది, సుమారు 3 లక్షల ఎకరాలకు నీరు పారింది. నిజామాబాద్‌లో నిజాంసాగర్‌ను ఎవరు నిర్మించారంటే ఏం వ్రాయాలని అడిగితే నిజాం నిర్మించారని అన్నారు. మరి ఆయన చేసిన మంచిపనులు మేము చెప్పద్దా అన్నాను. ఈరోజున ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులను ఎవరు కట్టారు? ఇప్పుడు మనం ఉన్న ఈ జూబ్లీహాల్ కట్టింది ఎవరు? మా హైదరాబాదు నిజాం యొక్క 25 సంవత్సరాల సెలబ్రేషన్సు అయితేనే ఈ భవనాన్ని నిర్మిస్తే, మనం ఇందులో కూర్చుని మాట్లాడుతున్నాము. ఇది చరిత్ర అని నేను చెప్పాను. Nizam is my king as such I cannot bluff that. అని చెప్పి వాదించాను. ఇలా రకరకాలుగా చేశారు. అప్పుడే ఎక్కడలేని అపవాదులను మనపై మోపారు. ఇప్పుడు 371 యాక్టు వస్తుంది. ప్రస్తుతం మనకున్న కాశ్మీర్‌లోనే గొడవలు అవుతున్నాయి. మనం ఆ మాట అంటే అంత ఆరోగ్యం కాదు. ఒక రెక్వెస్టు ఏమిటంటే, ఐటిఐఆర్ అంటే, ఒక రాష్ట్రానికి, ఒక దేశానికి సంబంధించిన పరిశ్రమ కాదు. ఒక చిన్న ఐ ఫోన్‌లో నెట్‌లో కొడితే, మరుక్షణంలోనే న్యూయార్కు నగరాన్ని చూస్తున్నారు. ప్రస్తుతం అటువంటి గ్లోబల్ కథ వచ్చేసింది. కాబట్టి, వాళ్లు మనల్ని నెగెటివ్‌గా తీసుకుంటారు. ఎక్కడో అమెరికాలో ఉన్న వాళ్లు ఇక్కడ మన ఎంప్లాయ్ అవుతారు. మన పిల్లలు సిలికాన్ వ్యాలీలో ఉండరు. కాబట్టి, అటువంటి ఫిలాసఫీ మనకు పనికిరాదు. ఈ రోజు ఉదయం మినిస్టరుగారు మీకు పారిశ్రామిక విధానం గురించి చెప్పారని అనుకుంటున్నాను. నేను మళ్ళీ మీకు ఈ పారిశ్రామిక విధానం గురించి వివరిస్తాను. ప్రపంచంలో లేని పద్ధతిలో బెస్ట్ పాలసీని తీసుకువచ్చాము. 15 రోజుల్లో మెగా ప్రాజెక్టులకు మంజూరు ఇస్తామని, సెల్ఫ్ సర్టిఫికేషన్ ఇస్తామని చెప్పాము. వాటిని మేము తప్పకుండా ఆచరణలో చూపిస్తాము. పెద్దఎత్తున వచ్చే పరిశ్రమలకు పరిమితులు పెడితే వారు రారు. వాళ్లు సరళీకరణ కోరుతున్నారు. ప్రపంచమంతా కూడా there is a cut throat competition across the country, across the globe. అందరినీ రమ్మని ఎర్రతివాచీలు పరుస్తున్నారు. కాబట్టి, నా ప్రార్థన ఏమిటంటే, ఇది మనకు పనికివచ్చే ఫిలాసఫీ కాదని నేను గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. కాబట్టి, ఆ పరిశ్రమలకు కండీషన్లు పెడదాము. ఇంతకుముందు పరిశ్రమలకు తాడుబొంగరం లేకుండా చేశారు. ఇప్పుడు అలా కాకుండా నేను సింగపూర్ వెళ్ళినప్పుడు అక్కడ కొన్ని పరిశ్రములున్నాయి. అంతేగాకుండా, వారికి ప్రత్యేకంగా ఎకనామిక్ బోర్డు కూడా ఉంది. వాటన్నింటినీ మన కార్యదర్శులను తీసుకుని ప్రత్యేకంగా నేనే వెళ్ళి అధ్యయనం చేశాను. పరిశ్రమలు వాటికి కావలసిన అనుబంధ పరిశ్రమలు, వాటికి సంబంధించిన కొన్ని జాగాలు కూడా కావాలి. ఒక ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రీకి, పెద్ద పరిశ్రమలలో వెయ్యి, అంతకుపైగా ఉద్యోగస్తులు ఉన్నప్పుడు వాటికి సంబంధించిన టౌన్‌షిప్పులకు కూడా మనం జాగాను కేటాయిస్తున్నాము. ఆ పద్ధతిలో చేయడంలో అనుబంధ పరిశ్రమలను బయట నుంచి తేవద్దని చెప్పాము, అందుకు పారిశ్రామికవేత్తలు కూడా అంగీకరించారు. ఆ పాలసీని డిక్లేర్ చేసే ముందు మేము ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తోను, అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తోను, మిగిలిన అనేకమందితో మాట్లాడాము. అందరూ అంగీకరించారు. ఎంఎస్ఎంఇ, మీడియం అండ్ స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీ ఏదైతే ఉంటుందో అది అంతా మన స్థానికులకే వస్తుంది. వందశాతం ఉద్యోగాలలో 80శాతం ఉద్యోగాలు మనవాళ్ళకే వస్తాయి. కొన్ని స్పెషలైజేషన్ ఉద్యోగాలకు మాత్రం మనం ఒత్తిడి పెడితే ఆ కంపెనీలు రావు, వారికి ప్రపంచం మొత్తం నుంచి ఎక్స్‌పర్ట్సు అవసరం ఉంటారు కాబట్టి 371 యాక్టు మనకు, మన రాష్ట్రానికి వద్దు. అది మనకు అంత మంచిది కాదు.

మైనారిటీ వెల్ఫేర్‌కు సంబంధించి గౌరవ సభ్యులు షబ్బీర్ అలీగారు చెప్పారు. గతంలో మైనారిటీలు ఎంతమంది ఉన్నారు అనే విషయానికి సంబంధించి పెద్ద రభస ఉండేది. మైనారిటీ మిత్రులు మేము దగ్గర దగ్గర 15 శాతం వరకూ క్రిస్టియన్లతో కలిపి ఉన్నామని చెప్పారు. కేవలం 14 శాతం వరకూ ముస్లీములే ఉన్నారని ముస్లీము

స్నేహితులు చెప్పారు. ఈ రకంగా వాదోపవాదాలు జరిగాయి. మనకున్న పరిజ్ఞానంతో కనీసం 12 శాతం మంది ఉంటారనే ఒక నిర్ణయానికి వచ్చి, నేను 12శాతం రిజర్వేషన్‌ని ప్రకటించాను. సెన్సెస్ ప్రకారం ఎంత జనాభా రికార్డు అయిందో, ఈ సబ్జెక్టు కూడా నా వ్యక్తిగతం. నాకు ప్రత్యేకమైన శ్రద్ధ ఉన్న సబ్జెక్టు ఇది. ముస్లీములకు సంబంధించి నేను వందశాతం సాధించి తీరుతాను. ఇందులో చాలామందికి అపనమ్మకాలు ఉండవచ్చు. ఎందుకంటే, 50 శాతం కన్నా మించి పోవద్దని సుప్రీంకోర్టు స్టే ఇస్తారు. But, there is a way out for it. ఈ రోజున ఎక్కువ రిజర్వేషన్లు ఇచ్చే రాష్ట్రం తమిళనాడు. There the reservation is up to 70%. అదేపద్ధతిలో కర్ణాటక రాష్ట్రంలో 69శాతం రిజర్వేషన్లు ఇస్తున్నారు. ఆ రెండు రాష్ట్రాలు కూడా కేంద్రప్రభుత్వ ఉద్యోగాలను, కేంద్రప్రభుత్వ విద్యాసంస్థలలో రిజర్వేషన్లను అడగడం లేదని, మా రాష్ట్ర జనాభా కాంపోజిషన్ ఇలా ఉందని కేంద్రానికి తెలియజేశారు. కాబట్టి, మా రాష్ట్రాల జనాభా ప్రకారం మా దగ్గర ఉండే ప్రతి సెక్షన్‌కి న్యాయం జరగాలంటే, 50శాతం మాకు చెల్లదని మన భారతదేశంలో మొదటిసారి తమిళనాడు అసెంబ్లీలో యాక్టు ఆఫ్ 94ను యునానిమస్‌గా ఉభయసభలు పాస్‌చేసి, కేంద్రం వద్దకు తీసుకువెళ్ళి దానిని బాజాప్తుగా రాజ్యాంగంలో 9వ షెడ్యూల్‌లో పెట్టించుకున్నారు. నేను కూడా త్వరలోనే ఈ యాక్టును తీసుకురాబోతున్నాను. అందువల్ల వారికి ఈ సుప్రీంకోర్టు జడ్జిమెంటు అడ్డం రాదు. నేను కూడా అదేవిధంగా చేయబోతున్నాను. ఈ విషయాన్ని నేను ఎన్నికల మానిఫెస్టోలో పెట్టాను. ఎందుకంటే, కేంద్రం తమిళనాడుకు ఇచ్చినప్పుడు మనకు ఇవ్వకపోతే సుప్రీంకోర్టు కూడా మన రిస్క్యూకు వస్తుంది. భారతదేశంలో రెండు రాష్ట్రాలకు అటువంటి సదుపాయం ఉన్నప్పుడు మనకు ఎందుకు ఇవ్వరని మనం కొట్లాడవచ్చు. మన దగ్గర అన్ని వర్గాలు కడుపు నిండినట్లుగా ఉండాలంటే, ఖచ్చితంగా అది జరగాలి. త్వరలోనే ఒక జడ్జిగారితో కమిటీ వేయబోతున్నాము. మొన్ననే అందుకు సంబంధించిన పేరు కూడా ఫైనల్ అయింది. నేను అన్నాను, రాజేంద్రకుమార్‌గారిది సచార్ కమిటీ రిపోర్టు ఉందని అంటే, మనది స్పెసిఫిక్ ఇష్యూ కాబట్టి, మీ టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సెస్ పెట్టి మీరు చేయాలి కాబట్టి మీకు తప్పదని, మళ్ళీ ఇబ్బందులు వస్తాయని అంటే, మేము మంచిదని ఒప్పుకున్నాము. రాబోయే రెండు, మూడు రోజుల్లో దీనికి సంబంధించిన ఆర్డర్స్ ఇష్యూ చేస్తాము. ఒకటి, రెండు నెలల్లోనే సచార్ కమిటీ నివేదికను ఆధారం చేసుకుని, అన్ని తాలూకాలు తిరిగి, రెండు నెలల్లో నివేదికలను ఇవ్వమందాము. ఆ నివేదికలు వచ్చిన మరునాడే మద్రాసు యాక్టు తెప్పించి, మీ అందరికీ అందజేస్తాను. అదే లైనులో మనం కూడా ఆ తీర్మానాలు పెట్టుకుని, తెలంగాణాలో ఆ యాక్టును పాస్ చేసి, అన్ని పార్టీల సభ్యులం కలిసి కేంద్రం వద్దకు వెళ్ళి తమిళనాడుకు ఏ విధంగా ఇచ్చారో, మా రాష్ట్రానికి కూడా అదేవిధంగా ఇవ్వమని సమిష్టిగా అందరం పోరాడదాం. ప్రస్తుతం కేంద్రంలో మన పార్లమెంటు సభ్యుల సంఖ్య భారీగానే ఉంది కాబట్టి, ఇందులో విజయం సాధిస్తామనే సంపూర్ణ నమ్మకం నాకు ఉంది. భారతదేశంలో మనది కూడా ఒక రాష్ట్రం కాబట్టి, తప్పకుండా ఈ యాక్టు మనకు కూడా రావలసిందే. దానిని తప్పకుండా సాధిస్తాం. గౌరవ సభ్యులు షబ్బీర్ ఆలీ గారు మంత్రిగా పనిచేసి ఉన్నారు, వారికి ఈ విషయాలన్నీ తెలుసు. ప్రస్తుతం జనాభా ప్రకారం ఎంతమంది ఉన్నారో, వారికి సంబంధించి బడ్జెట్ పెట్టాలి. అంకెలు కూడా అవే మెన్షన్ చేయాలి కాబట్టి, 11 శాతం పెట్టక తప్పలేదు. కాగ్, వారు మమ్మల్ని ఈఅంకెలు ఏ క్రైటీరియాలో తీసుకున్నారు, ఏ ప్రాతిపదికన తీసుకున్నారని అడిగారు. They will accept only 11%. ఇది టెక్నికల్ సబ్జెక్టు. 2001 జనాభా ప్రాతిపదికన కాకుండా, 2011 జనాభా లెక్కలు కూడా వచ్చాయి.

جناب محمد علی شبیر (Janab Mohd.Ali Shabbir): تلنگانہ کے اندر United Andhra Pradesh رہے وقت United Andhra Pradesh میں 9.2% مسلم آبادی تھی۔

سری کے چندر شیکھر راؤ (Sri K.Chandrasekhara Rao): یہ بالکل صحیح بات ہے۔

جناب محمد علی شبیر (Janab Mohd.Ali Shabbir): تلنگانہ کے اندر حیدرآباد ملانے کے بعد 12.4% مسلم ہیں، 1.3% کرسچنس ہیں، سکھ اور بدھسٹ ملا کر 14% تھے 2001 میں۔

سری کے چندر شیکھر راؤ (Sri K.Chandrasekhara Rao): شبیر صاحب! آپ جو بتا رہے ہیں، وہ حقیقت ہے۔

కాగ్ వారు శాసనసభ, శాసనమండలి, మంత్రిమండలికి ఇచ్చేదానిలో you have to adopt..... లేకపోతే మీరు ఎలా ఇచ్చారు, దానం ఇచ్చారా? అలా ఎలా ఇస్తావు? మీకు ఆ పవర్ ఉందా అనే ప్రశ్నలు వస్తాయి. వీటిని మళ్ళా మనమే కాగ్ రిపోర్టు ఇచ్చిందని, వాటి ప్రకారం సభలో గడబిడ చేస్తాము. 2001 జనాభా లెక్కలలో చెప్పిన క్రైటీరియా ఉంది కాబట్టి, దాని ప్రకారం అడాప్ట్ చేయడం జరిగింది. ఎప్పుడైతే 2011 జనాభా లెక్కలు అధికారికంగా వెలువడలేదో, అప్పటిదాకా 2001 జనాభా లెక్కలనే అడాప్ట్ చేయడం జరుగుతుంది. ఇది పాత పద్ధతే, అందరికీ తెలిసిన విషయమే. ఆ ప్రకారంగా జరిగింది. దీనిమీద నాకు నమ్మకం ఉంది. మైనారిటీలకు సంబంధించి

12 శాతం రిజర్వేషన్లు సాధించుకుంటాం. అందులో ఎటువంటి సందేహం లేదు. వందశాతం మనం తెచ్చుకుంటాం. మతంపేర ఇవ్వవద్దని మరికొంతమంది అంటారు. ఎందుకు ఇవ్వకూడదు, వారికి కూడా ఇవ్వవచ్చు. మనం ముస్లీములలోని పేదవారికి సంబంధించి కూడా ఒక కేటగిరిని పెట్టుకుని, ఈ వర్గం ప్రజలు పేదరికంలో ఉన్నారు, వారి ఆర్థిక పరిస్థితి ఈ విధంగా ఉందని, రెండు సభలలో బాజాప్తుగా ఒక తీర్మానాన్ని ఏర్పాటు చేసుకుందాము. ఇందులో మీరందరూ ఏకాభిప్రాయంగా ఉంటారని నేను భావిస్తున్నాను. ఇందులో ఎవరూ వ్యతిరేకించరని అనుకుంటున్నాను. వ్యతిరేకించే వాళ్ళు ఉంటే వ్యతిరేకించనివ్వండి. కానీ, యునానిమస్‌గా రిజల్యూషన్ తీసుకుని మనం కేంద్రం వద్దకు వెడదాము. దీనిని మనం సాధిస్తామని నాకు వందశాతం నమ్మకం ఉంది అధ్యక్షు. ఏ విషయమైనా చెప్పాలంటే, కొంచెం ధైర్యం, ఆత్మవిశ్వాసం కావాలి. 2001లో తెలంగాణా కోసం నేను బయల్దేరితే, ఇది అవుతుందా, చస్తుందా అన్నారు. ఈరోజున తెలంగాణా వచ్చింది. నేను ఢిల్లీకి వెళ్ళినప్పుడు చెప్పాను.

میں آندھراپردیش ریاست سے جارہاہوں، اور میں تلنگانہ ریاست میں ہی قدم رکھوں گا، بالکل ویسے ہی آ گیا میں، وہ بھی ممکن ہوا، ارادے پکے ہیں تو راستے نکل آتے ہیں، بالکل میراارادہ پکہ ہے، ایماندار ہے، جہاں ایمانداری کاارادہ ہوتا ہے، وہاں اللہ کا کرم ہوتا ہے، انشاء اللہ ہم ضرور کامیاب رہیں گے، اور ابھی آپ نے بجٹ کے بارے میں جو discuss کیا، اقلیتوں کے لئے 1030 کروڑ کا بجٹ دیا گیا، اس میں سے سو کروڑ کے اوپر خرچ ہوا، لیکن اب ہم نے اچھا پروگرام دیا ہے۔ پہلے 25,000 آپ کی سرکان نے بچیوں کی شادی کے لئے رکھے تھے، وہ رقم بس نہیں ہورہی تھی، مکمل نہیں ہورہی تھی، اس لئے ہم نے 51,000 روپے کا اسکیم لایا، جہیز میں سامان دینا، وہ ٹھیک نہیں تھا، کچھ غلط آفیسر جمعرات بازار کا سامان بھی دے رہے تھے۔ وہ نہیں ہونا بول کر ہم لوگوں نے راست پیسے دینے کا حکم دیا۔ ان کو کپڑا چاہئے یا کھانے کے پیسے چاہئے یا سامان چاہئے، جو ان کو چاہئے وہ خوشی سے استعمال کریں گے، شادی ہوجاتی، اس کے لئے پیسوں کی ضرورت ہوتی۔

పెళ్ళిళ్ళ సీజన్‌లో బడ్జెట్ చాలా ముమ్మరంగా ఉంటుంది. ఎందుకైనా మంచిదని మేము ముందు జాగ్రత్తగానే కొంత డబ్బులు పెట్టుకున్నాం. గత ప్రభుత్వం ఎస్సీ బిల్లును ఏ విధంగా పెట్టారో, I am promising the entire House. ఈ క్యారీ ఫార్వర్డ్ బడ్జెట్‌ను మేము పెట్టబోతున్నాము. ఒక వేళ పెట్టిన బడ్జెట్‌లో ఆ సంవత్సరం డబ్బులు ఖర్చుకాకపోతే, మరుసటి బడ్జెట్ సంవత్సరానికి ఆ నగదు బదిలీ అవుతుంది. ఆ డబ్బు ముస్లీముల కోసమే ఉంటుందని మనవి చేస్తున్నాను. అది ఈ ప్రభుత్వ కమిట్‌మెంటని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

جناب محمد علی شبیر (Sri Mohd.Ali Shabbir): بہت بہت شکریہ سی ایم صاحب! آپ نے clarity کے ساتھ سمجھایا۔

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, ఈ రోజు సభ చాలా కలర్‌ఫుల్‌గా ఉంది. చివరిరోజున ముఖ్యమంత్రిగారు మొట్టమొదటగా సభకు వచ్చారు. ఆయనకు మీ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే, ముఖ్యమంత్రిగారు అప్పుడప్పుడు సభకు వస్తూ ఉంటే, సభ గౌరవం పెరుగుతుంది. సభలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ముఖ్యమంత్రిగా సమాధానాలు చెపితే, అది వారికి గౌరవంగా, హుందాగా ఉంటుంది. మంత్రులు కూడా సభలో చెపుతున్నారు కానీ అందులో మాకు ఎలాంటి కాంట్రావర్సీస్ లేవు. ఏ ప్రభుత్వంలో అయినా తుది నిర్ణయం ముఖ్యమంత్రిదే కాబట్టి, ఆయన మధ్యమధ్యలో ఇలా సభకు వచ్చి, చెపుతుంటే మంచి రెస్పాన్స్ వస్తుంది. ప్రజలు కూడా మనం మాట్లాడేది వింటున్నారు. ఏ సమస్యల గురించి మేము ప్రశ్నలు లేవనెత్తామో, వాటికి సంబంధించి ముఖ్యమంత్రిగారు విని, చెప్తారనే భావన ఉంటుంది కాబట్టి, ఈ రోజు మన కౌన్సిల్ అందుకే కలర్‌ఫుల్‌గా కనపడుతోందని నేను చెప్పాను. ఎందుకంటే, మనం బడ్జెట్‌ను ప్రవేశపెట్టుకున్నాము. దానికి సంబంధించి ఆర్థికమంత్రిగారు రిప్లై కూడా ఇవ్వడం జరిగింది. ఈరోజు మనం బిల్లును పాస్ చేసుకునే సందర్భంలో మాకు ఆయన రిప్లైలో కొన్ని సమాధానాలు రాలేదు కాబట్టి, మేము సంతృప్తి చెందలేదు. చివరిగా మరొకసారి ఆర్థిక మంత్రిగారు అయినా చెపితే బావుంటుంది, లేకపోతే ముఖ్యమంత్రిగారు వచ్చి ఉంటే బావుంటుందని అనుకున్నాం. ఈ రోజు సభలో ముఖ్యమంత్రిగారు ఉన్నారు కాబట్టి, వారినోట పూర్తిస్థాయిలో విందామని అనుకుంటున్నాము తప్ప వేరే ఆలోచన లేదు. మేము చెప్పిన అంశాలను ముఖ్యమంత్రిగారు కూడా అన్నీ వ్రాసుకుని వాటికి స్పెసిఫిక్‌గా సమాధానం చెపుతున్నారు చాలా సంతోషం. అధ్యక్షా, మొన్న ఆర్థిక మంత్రిగారు ఇచ్చిన రిప్లైలో సరైన సమాధానం రాలేదని మేము భావించాము కాబట్టి, ఈరోజు కూడా పూర్తిస్థాయిలో ఇటు ఆర్థిక మంత్రి కానీ, ముఖ్యమంత్రిగారు కానీ రిప్లై ఇస్తారని నేను భావిస్తున్నాను.

**6.00 సా.** అధ్యక్షా, ఈ రోజు మన తెలంగాణలో తలసరి ఆదాయం తొంభైమూడువేల రూపాయలు. వాస్తవంగా మనం ఇన్ని రోజులు వెనుకబడి ఉన్నాం అంటూ మాట్లాడుకున్నాం. కాని, దీనిని బట్టి ఇప్పుడు కూడా వెనుకబడే ఉన్నామా? ఎందుకంటే తలసరి ఆదాయం తొంభైవేలు కాదు అని నా భావన. ఒకవేళ సమైక్య ఆంధ్రలో ఈ ఫిగర్ ఇచ్చి ఉంటే మనందరం తప్పుపట్టి ఉండేవాళ్లం అధ్యక్షా. ఆంధ్ర అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారని మనం వాదించేవాళ్లం.

కాని ఇవాళ మన రాష్ట్రం కాబట్టి, మనమే ముఖ్యమంత్రి కాబట్టి, ఉన్నది మన అధికారులు కాబట్టి మనం ఇది చెప్పలేకపోతున్నాం.వాస్తవానికి తలసరి ఆదాయం తొంబైమూడువేలు కాదు.

దేశ తలసరి ఆదాయం డెబ్బై నాలుగువేలు ఉంటే, మరి బిఆర్‌జి కింద ఎలా ఇస్తారు, మన తెలంగాణలో తొమ్మిది జిల్లాలకు బిఆర్‌జి కింద ఎలా ఇస్తారు? ఇంకొక అంశం అధ్యక్షా, ఇరిగేషను బడ్జెటు ఆరువేల ఐదొందల కోట్లు పెట్టారు. చెరువులకు కూడా పెట్టారు. సంతోషం.అయినా కూడా ఇది పూర్తి స్థాయిలో సరిపోదని నా భావన. ఎందుకంటే లక్షకోట్ల బడ్జెట్‌లో ఆరువేల కోట్లు ఎక్కువ కాదు అని నా భావన. సరే ఏది ఏమైనా తెలంగాణ ప్రాంతానికి ప్రాణహిత చేవెళ్ల గుండెకాయలాంటిది. దాని జాతీయహోదా కల్పించవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు కేంద్రపైన ఒత్తిడి తీసుకువచ్చి దానిని తీసుకురావలసిని అవసరం ఉందని ఈ సభ అంతా భావిస్తూ ఉంది. ఖచ్చితంగా జాతీయహోదా తీసుకురావలసిన అవసరం ఉంది. ఒకవేళ జాతీయహోదా కల్పించడం ఆలస్యమయినా, ఇప్పటికే దానికి పదిహేను వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారని అనుకుంటున్నాను అధ్యక్షా. ఇందులో ఆరు ప్యాకేజిలు ఉన్నాయి. నిజామాబాద్‌కి సంబంధించి 20, 21, 22 మూడు ప్యాకేజీలున్నాయి. ఈ మూడు ప్యాకేజీలలో నీళ్లు రావాలంటే కరీంనగర్‌లో 7,8,9 ప్యాకేజీలున్నాయి అధ్యక్షా. ఆ మూడు ప్యాకేజిలకి నీళ్లు రావాలంటే కాకతీయ కెనాల్‌లో నీళ్లు వస్తేనే ఎస్‌ఆర్‌ఎస్‌పిలో నీళ్లు తీసుకునే అవకాశం ఉంది. కాబట్టి మొత్తం ఆరు ప్యాకేజీలకి సైమల్టేనియస్‌గా ఈ పదిహేనువందల కోట్లు పెడితే, మా దగ్గర మూడు పాకేజీలున్నాయి వాటికి ఎనిమిది వందలకోట్లు గనుక పెడితే, రెండు ప్యాకేజీలు పూర్తయిపోతాయి, మూడవ ప్యాకేజి కూడా చివరి దశకి వస్తుంది. దీనికి గౌరవ ముఖ్యమంత్రిగారు తగురీతిగా స్పందిస్తారని ఆశిస్తున్నాను. అలాగే ఇంతకుముందు పారిశ్రామిక విధానం గురించి మాట్లాడుకున్నాం, గౌరవ మంత్రిగారు రెస్పై ఇవ్వడం కూడా జరిగింది . కొత్త పాలసీ, సింగిల్ విండో సిస్టం , పదిహేను రోజులలో అనుమతులు ఇస్తామని చెబుతున్నాం, ఇది సంతోషకరమైన విషయం. మనం గుజరాత్‌ని ఆదర్శంగా తీసుకుంటున్నాము. ఒక్క పర్మిషన్ల విషయంలోనే ఆదర్శంగా తీసుకోవాలి, కాని మిగతా పారిశ్రామిక విధానంలో తీసుకోకూడదు. ఎందుకంటే ఆ రాష్ట్రంలో మొత్తం ఎడారి భూములే ఉన్నాయి. అక్కడ సముద్రం ఉన్నది, ఆయిల్ ఉన్నది. ఆయిల్‌కి సంబంధించిన పరిశ్రమలు అభివృద్ధి చెందాయి. మన రాష్ట్రంలో పరిస్థితి వేరేగా వుంది. ఇక్కడ నీటి వసతి వుంది, వరి పండుతుంది. పసుపు పండుతుంది. వ్యవసాయానికి సంబంధించి ఫుడ్‌గ్రెయిన్స్‌ని ఎంకరేజ్ చేయాలని మేము చెప్పడం జరిగింది. మంత్రిగారు కూడా దానికి ఖచ్చితంగా ప్రాధాన్యత ఇస్తామని చెప్పడం జరిగింది. మరొక అంశం అధ్యక్షా. ఎన్‌ఎస్‌ఎఫ్ షుగర్ ఫ్యాక్టరీ మరియు ఎన్‌సిఎఫ్ అధ్యక్షా. ఈ రోజు సింగిల్ విండో సిస్టం బాగున్నది. ఎన్‌ఎస్‌ఎఫ్ షుగర్ ఫ్యాక్టరీ నలభైతొమ్మిది ఏభైఒకటి రేషియోలో తీసుకోవడం జరిగింది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా పాలసీలు మారిపోతాయి, దానికి మనం తప్పుపట్టనక్కరలేదు. ఆ కొంత మేరకు పరిపాలన నడుస్తుంది, పథకాలు ప్రవేశపెడతారు. కొత్త ప్రభుత్వం వచ్చినప్పుడు ఈ స్కీమ్స్ అన్నీ మారిపోతాయి, వాళ్ల ఆలోచనల ప్రకారం ప్రభుత్వం నడుస్తుంది. పది, పన్నెండు సంవత్సరాలక్రితం ఒకపాలసీ తీసుకున్నారు. ఆ పాలసీ ప్రకారం ఇప్పటివరకు ఎన్‌ఎస్‌ఎఫ్‌సి షుగర్ ప్యాక్టరీ మిగిలి ఉందనుకుంటున్నాను. ఈ షుగర్ ప్యాక్టరీకి అటు బోధన్‌లో, మెట్టుపల్లిలో, మరియు జహీరాబాద్‌లో మూడు ఫ్యాక్టరీలున్నాయి. ఎన్‌సిఎఫ్ పది జిల్లాల్లో సారంగ్‌పూర్‌లో ఉన్న ఏకైక ఫ్యాక్టరీ. ఎన్‌ఎస్‌ఎఫ్‌లో ఉన్న పాలసీ కరక్టు కాదు, మేము అధికారంలోకి వస్తే టేక్ ఓవర్‌చేస్తాం అని చెప్పారు. నేను చెప్పేదేమంటే పాలసీ మార్చి కొత్తగా నడిపిస్తారా, లేక ఉన్న పద్ధతిలోనే నడిపిస్తారా తెలుపవలసిందిగా కోరుతున్నాను. ఈ పదిహేనురోజులలో ఒక నిర్ణయం తీసుకోకపోయినట్లయితే, ఈ ఫ్యాక్టరి శాశ్వతంగా మూతపడే పరిస్థితి ఉన్నది. గౌరవ వ్యవసాయశాఖ మంత్రిగారికి అక్కడి పరిస్దితి పూర్తిగా తెలుసు. వారు కూడా అక్కడికివెళ్లి పరిస్థితి చూసివచ్చారు. ఖచ్చితంగా పదిహేనురోజులలో నిర్ణయం తీసుకోవాలని నా రిక్వెస్టు, లేదా డిమాండు ఏదన్నా అనుకోండి. ఇండస్ట్రియల్ పాలసీలో దీనిని కూడా చేరిస్తే, కనీసం వచ్చే సంవత్సరం అన్నా ఫ్యాక్టరీ నడిచే అవకాశం ఉంటుంది.

బీడికార్మికుల గురించి – ఈ రాష్ట్రంలో ఈ రంగంలో పనిచేస్తున్న వారిలో తొంబైశాతం కార్మికులు నిజామాబాద్, కరింనగర్‌లో ఉంటున్నారు. గౌరవముఖ్యమంత్రిగారు అధికారంలోకి రాకముందు బీడి కార్మికులకు కనీస వేతనాలు పెరగాలని చెప్పారు. ఆ కార్మికుల అదృష్టం, ఈ వేళ వారు అధికారంలోకి వచ్చారు. గతంలో ముఖ్యమంత్రిగారు ఒక సభలో పాల్గొని, నూట ముప్పై రూపాయలు కాదు, మీకు న్యాయంగా నూటఏభై రూపాయలు రావాలని చెప్పడం జరిగింది. బీడి కార్మికులు వెనుకబడి ఉన్నారు. వారికి ఇస్తున్నటువంటి వేతనం సరిపోవడం లేదు, వారికివెయ్యిరూపాయలు ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. వారికి వెయ్యి రూపాయల భృతిని ప్రకటించినందుకు మేము సంతోషించాం కాని ఈ బడ్జెటులో ఒక్క నయాపైసా కూడా వారికోసం పెట్టలేదు. అందుకని వారు రోడ్లమీదికొచ్చి ధర్నాలు, రాస్తారోకోలు చేపడుతున్నారు. మీరు వారికి ఏ విధంగా న్యాయం

చేయబోతున్నారో కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు తమ సమాధానంలో చెప్పాలని కోరుతున్నాను.

ఇకపోతే తెలంగాణ యూనివర్సిటీ . సమైక్య రాష్ట్రంలో మనకు అన్యాయం చేసారని అంటున్నాం. కడపకు వందకోట్లు పెట్టి, మన తెలంగాణ యూనివర్సిటికి ఇరవైకోట్లు పెట్టారని అన్నాము. మరి ఈ రోజు కొత్త ప్రభుత్వం వచ్చింది. మన ముఖ్యమంత్రిగారు వచ్చారు. అప్పుడు మనం వారిని తిట్టిన తిట్టు అన్నా జ్ఞాపకం లేవా అని అడుగుతున్నా. అది గుర్తుంటే ఖచ్చితంగా వందకోట్లు పెట్టిఉండేవారు. దానిని కనీసం ఇప్పుడన్నా రెక్టిఫై చేస్తారని ఆశిస్తున్నాను. కేవలం ఇరవై నాలుగుకోట్లు మాత్రమే పెట్టారు. వందకోట్లు పెడతారని ఆశిస్తు నాను. మొన్న కూడా చెప్పాను కాని రిప్లై ఇవ్వలేదు.

మనం రెండు, మూడు సబ్జెక్టులమీద షార్ట్ డిస్కషన్ పెట్టుకుందామనుకున్నాం. దురదృష్టవశాత్తు అది జరగలేదు. రాష్ట్రంలో ఉన్న బర్నింగ్ సమస్య పవర్ సప్లై. ఎనిమిది గంటలు విద్యుత్తు ఇస్తామని చెప్పాము, కాని నాలుగు గంటలు, మూడు గంటలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. సరే దానికి రకరకాల కారణాలు చెబుతారు. సభలో చర్చ జరుగుతుంది, మీరు ఏదో చెబుతారు, మా తరపున మేమూ ఏదో చెప్పాలనుకున్నాం, కాని ఇంతవరకు దానిపై జరగలేదు. సమావేశాలు కూడా ముగియబోతున్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారినో, ప్రభుత్వాన్నో తప్పుపట్టడం లేదు. మిమ్మల్ని వేడుకుంటున్నాను అధ్యక్షా, బిఏసిలో మనం కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం కాని ఒక్కటి కూడా అమలు కావడం లేదు. ఉదయం పదకొండు గంటల తర్వాత క్వశ్చన్ అవర్ క్యాన్సిల్ చేస్తామని చెప్పారు, కాని అలా జరగలేదు, షార్టు డిస్కషన్ రాలేదు. ఎలక్ట్రిసిటి ఇవాళ రాష్ట్రంలో బర్నింగ్ ఇష్యూ. రెండవది ఆత్మహత్యలు. దాదాపు ఐదారు వందలమంది ఆత్మహత్యలు చేసుకున్నారు. కరెంటు లేక, గిట్టుబాటు ధర రాక రైతులు చచ్చిపోతున్నారు. వాటి గురించి షార్టుడిస్కషన్ అవకాశం లేక మనం చర్చించుకోలేకపోయాం. బయట ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే, ఒక ప్రతిపక్ష పార్టీగా తెలుగుదేశం పది లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. కనీసం దానికి కూడా ఇన్ని రోజులు చర్చ పెట్టకపోయినా, ఇప్పుడయినా రిప్లయ్‌లో ఆ పది లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తారని ఆశాస్తూ ఉన్నాం. ఆ విధంగా స్పందిస్తారని భావిస్తున్నాను. మరొక అంశం రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది వృద్ధులు ఆసరా పథకం కింద పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారు. రెండు వందల నుంచి వెయ్యి రూపాయలు చేసినందుకు సంతోషం. కాని వృద్ధులంతా ఎవరికివారు ఈ పింఛన్లు తమకు అందుతాయనే ఆశతో ఉన్నారు. ఏ రాజకీయపార్టీల మద్దతు లేకుండా, స్వచ్ఛందంగా వందల మంది, వేలమంది ఎమ్మార్వో ఆఫీసుల దగ్గర ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ఒకవేళ తరువాత ఎప్పుడో వాళ్లకి మీరు పింఛన్లు మంజూరు చేసినా, ఇప్పుడు వారిని ఇంత కష్టపెట్టినందుకు మీకు పూర్తి స్థాయిలో, రావలసినంత మంచి పేరు రాకపోవచ్చు. కాబట్టి వెంటనే ఈ పరిస్థితిని చక్కదిద్ది, ఒక అనౌన్స్‌మెంటు చేయండి. గ్రామపంచాయతీల దగ్గర ఒక లిస్టు పెడతామని మీరు పదిహేను రోజుల నుంచి చెబుతూ వస్తున్నారు. కాని, ఇంతవరకు అలాంటి లిస్టు పెట్టలేదు. ఇప్పటికే ఈ ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చింది. కాబట్టి తక్షణమే మంత్రిగారు రిప్లైలో తెలంగాణలో ఉన్న నలభై లక్షలమందికి పించన్లు వస్తాయని ఒక ప్రకటన చేస్తారని ఆశిస్తున్నాను.

మిస్టర్ చైర్మన్: దయచేసి కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అలాగే అధ్యక్షా. మనం అరవై సంవత్సరాలనుండి తెలంగాణ కోసం పోరాటం చేస్తున్నాము. కాంగ్రెసు, టిడిపి, టిఆర్ఎస్ ఇలా అన్ని రాజకీయపార్టీలు ఎవరి శక్తికొద్దీ వారు పాటుపడ్డారు. ఒకళ్లు ముందు ఉరికి ఉండొచ్చు, ఒకరు వెనుక ఉండొచ్చు, మీరు ముందు ఉండబట్టే ముఖ్యమంత్రిగా అయ్యారు. సంతోషం . తెలంగాణ ప్రజల కోరికలు మీరు నెరవేర్చాలి. 1200 మంది ఈ పోరాటంలో చనిపోయారని అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగింది. వాళ్లందరికి ఆత్మశాంతి కలగాలని కండోలెన్సులో చెప్పాం.నేను అనేదేమంటే ఈ బడ్జెటులో ఆ చనిపోయిన 1200 మందికి ఎక్స్‌గ్రేషియా ఉండి, తరువాత ఎంక్వైరీలో తక్కువ,ఎక్కువలు వచ్చాయంటే ప్రజలు ఒప్పుకుని ఉండేవారు. కాని, ఈ రోజు 1200, 1800 అని అంటూ చెప్పి, 450 మందికి కూడా నష్టపరిహారం ఇచ్చే పరిస్థితి లేదు. గౌరవ మంత్రులు రకరకాలుగా చెబుతున్నారు. మేము 1200 మందికి ఇస్తున్నాము అని స్పష్టంగా ఫిగర్ చెప్పండి. కాబట్టి పూర్తి స్థాయిలో గౌరవ ముఖ్యమంత్రిగారు రిప్లై ఇస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, 1969 ఉద్యమంలో ఎవరైతే మరణించారో వారిపేర్లు లేవని గౌరవ సభ్యులు చెప్పారు, కాని దాన్ని కేబినెట్‌లో పెట్టాం, అమెండ్ చేసాం. ఆ నాడు ఉద్యమంలో పాల్గొని, ప్రాణాలు కోల్పోయినవారందరికీ కూడా ఆర్థికసాయం అందించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

శ్రీ సభావత్ రాములు నాయక్: (నామినేటెడ్) అధ్యక్షా, మొదటగా ఈ బడ్జెటుపైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు. ఈ బడ్జెటు ఎస్‌సి, ఎస్‌టి, బిసీ, మైనారిటీల బడ్జెటు. సమైక్య రాష్ట్రంలో నలభైసంవత్సరాలు ఒకరు, ఆ పైన ఇరవైసంవత్సరాలు

మరొకరు పరిపాలించినా, ఇటువంటి బడ్జెటు ఎప్పుడూ చూడలేదు. మా బీసీ వర్గానికి చెందిన గౌరవ ఆర్థికమంత్రి శ్రీ ఈటల రాజేంద్రగారు మరియు దళిత వర్గానికి చెందిన ఉపముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్యగారు ఎప్పుడైతే ఈ బడ్జెటు ప్రవేశపెట్టారో, ఆ రోజు ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారు. ఇవాళ ఈ అరవై సంవత్సరాలలో లేని స్వాతంత్ర్యం మాకు ఇప్పుడు వచ్చినట్లు ఫీలయినాము. ఒక లక్ష ఆరొందల పైచిలుకు బడ్జెటు, ఇంతకుముందు మైనారిటీ వర్గానికి చెందిన నాయకుడు గెలిస్తే మినిస్టరు అధ్యక్షా, బిసి వర్గానికి చెందిన ఒక నాయకుడు గెలిస్తే, బిసి సంక్షేమ శాఖ, దళిత వర్గానికి చెందిన నాయకుడు గెలిస్తే సాంఘీక సంక్షేమశాఖ, నాబోటి గిరిజన వర్గానికి చెందిననాయకుడు గెలిస్తే, గిరిజన సంక్షేమశాఖ మంత్రి అయ్యేవారు, కాని ఇప్పుడు, ఈ ముఖ్యమంత్రి పనిచేసే ముఖ్యమంత్రి. మాటలు చెప్పే ముఖ్యమంత్రికాదు. ఇవాళ అన్ని సంక్షేమ శాఖలు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటి తన వద్దనే ఉంచుకున్నారు. ఇలా గతంలో ఏ ముఖ్యమంత్రి సార్ గత అరవై సంవత్సరాలలో ఈ సంక్షేమశాఖలు తన దగ్గర పెట్టుకోలేదు అధ్యక్షా. వారి అభివృద్ధి గురించే ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సంక్షేమశాఖలన్నీ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. గతంలో ఒక దళితుడినిగాని, మైనారిటి నాయకుడినిగాని ఉపముఖ్యమంత్రిని చేశారా? అధ్యక్షా, సమగ్రసర్వే జరుగుతుంటే ఏమి చెప్పారు, రెండు మేకలుంటే ఒకటి గుంజుకుపోతారు, రెండు వందల రూపాయల పింఛను భార్యాభర్తల ఇరువురికి ఉంటే, ఒకరికి తీసివేస్తారన్నారు, కాని ఈ రోజు రెండువందల రూపాయల పింఛనుని వెయ్యిరూపాయలకి పెంచారు. ఇది మన ప్రభుత్వం అధ్యక్షా. వికలాంగులకు ఐదువందల రూపాయల నుంచి పదిహేను వందల రూపాయలకు పెంచి ఇచ్చిన ప్రభుత్వం ఇది. మన గౌరవ ముఖ్యమంత్రిగారు దళితులకి మూడు ఎకరాల భూమిని ఇచ్చారు. మన పంచాయతి రాజ్ మంత్రిగారు మరియు పరిశ్రమల శాఖ మంత్రిగారు ఎస్‌సిలకు వందకోట్ల రూపాయల సబ్సిడిని ప్రభుత్వమే భరించుకుంటుందని ఇవాళ ఉదయం చెప్పారు.

**6.20 సా.** గతంలో దళిత వర్గాలకు ఏ ప్రభుత్వం కూడా సహాయం చేయలేదు. ఈరోజు కొత్త రాష్ట్రం, కొత్త ప్రభుత్వం, కొత్త పాలసీ, కొత్త బడ్జెట్ వచ్చింది, దీన్ని అభినందించాల్సింది పోయి విమర్శించడం భావ్యం కాదు. 1200 మంది చనిపోయారని, 400మందికి మాత్రమే ఇచ్చారని అంటున్నారు. ఆవిధంగా చనిపోవడానికి కారకులెవరు? ఆరోజు యన్‌డిఏ ప్రభుత్వంలో తెలంగాణ ఇచ్చి ఉన్నట్లయితే ఈ 1200మంది చనిపోయి ఉండేవారు కాదు కదా ! దానికి కారకులెవరో మీకందరికీ తెలుసు .

(అంతరాయం)

సార్, ఉదయం నుం। నర్సారెడ్డి గారు మూడు సార్లు మాట్లాడితే ఓపిగ్గా విన్నాం. నేను ఒక గిరిజన నాయకుణ్ణి, సభలో మాట్లాడుతుంటే వినే ఓపిక వారికి లేకుంటే ఎలా? నేను బడ్జెట్ మీదే మాట్లాడుతున్నాను. ఈరోజు మా ప్రభుత్వం చేసే పనులను చెప్పుకోవడానికి ఈ వేదిక ఉంది. నేనొక గిరిజన ప్రతినిధిని.

మిస్టర్ ఛైర్మన్: నాయక్‌గారూ, రెండు నిముషాలలో ముగించండి.

శ్రీ సభావత్ రాములు నాయక్: రెండు నిముషాలు కాదు సార్, మాకు 12శాతం రిజర్వేషన్ ప్రకారం 12నిముషాల సమయం ఇవ్వాలి.

మిస్టర్ ఛైర్మన్: ఎన్ని నిముషాలు ఇవ్వాలో మీరే నిర్ణయిస్తారా?

శ్రీ సభావత్ రాములు నాయక్: అధ్యక్షా, నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గంలోని తండాలలో తాగునీటి కోసం మహిళలు దాదాపు ఐదు కిలోమీటర్ల దూరం వెళుతుంటారు. అక్కడ ఎన్ని కష్టాలున్నాయో మాకు తెలుసు. ఈరోజు తండాలకు రోడ్లు లేవు. పని చేస్తున్న వారిని అభినందించాలి. గత 60 సంవత్సరాలలో మాకోసం ఇంత బడ్జెట్ ఎప్పుడూ పెట్టలేదు. సమగ్ర కుటుంబ సర్వే చేపట్టాం, అప్పుడు ఏమన్నారు? మీ ఇంట్లో ఒక స్కూటర్ ఉంటే అందులో పెట్రోల్ తీసుకుపోతారు, మీ ఇంట్లో రెండు బర్రెలుంటే ఒకదాన్ని గుంజుకుపోతారన్నారు. అధ్యక్షా, ఆరోజు పండగవాతారణం నెలకొంది. గణాంకాలు సేకరించడానికి మా ఇంటికి ఎన్యూమరేటర్ ఎందుకు రాలేదని ప్రజలు అడిగారు. 60 సంవత్సరాల నుం। బిసి లు గణాంకాలు అడుగుతున్నారు, ఆరోజు వచ్చింది . అధ్యక్షా, నేను మా అన్న మాట్లాడుకోం, మాకు ఆస్తి తగాదాలున్నాయి. సర్వే రోజు కలుసుకుని ఎలా ఉన్నావన్నా అంటే, నీవెలా ఉన్నావు తమ్మీ అని ఆత్మీయంగా పలకరించుకునే పరిస్థితి ఏర్పడింది. భార్యాభర్తలు విడాకులు తీసుకుని పది సంవత్సరాల నుం। మాట్లాడుకోని వాళ్లు సర్వే రోజు కలుసుకుని పరస్పరం మాట్లాడుకోవడం జరిగింది. ఆవిధంగా బంధాలను కలిపి మా ముఖ్యమంత్రిగారు గొప్ప పని చేశారు ఆరోజు. ఏ పని చేసినా ఏదో ఒక వంక పెట్టడం మంచిది కాదు. ఇది ఒక కొత్త రాష్ట్రం, ఇది బంగారు తెలంగాణ కావాలి. మా సార్ అంటారు, దీన్ని వజ్రాల తెలంగాణ కావాలంటే అందరమూ కలిసి కృషిచేయాలని చెబుతుంటారు.

కార్డుల విషయం గురించి మాట్లాడారు. మీద్వారా సివిల్‌సప్లైస్ మంత్రిగారిని అడుగుతున్నాను. ప్రతి మనిషికీ ఏవిధంగానైతే ఆధార్

కార్డు ఇచ్చారో, ఆవిధంగా ఒక్కొక్కరికీ ఒక్క రేషన్ కార్డు ఇవ్వండి. ఆరు కిలోల బియం తీసుకోవలంటున్నారు. నేను రేషన్ షాపుకివెళ్లాను. నా కొడుకు యస్టీ హాస్టల్లో ఉండి చదువుకుంటున్నాడు. అక్కడ ఆరు కిలోలు, ఇక్కడ ఆరు కిలోల బియ్యం అనేది కాకుండా దీన్ని సమగ్రంగా చేయాలని విజ్ఞప్తి చేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Mohd. saleem - (Assembly Constituency)

جناب محمد سلیم (Janab Mohd.Saleem): صاحب! میں ایک منٹ ہی بولوں گا۔ آج میں سب سے پہلے ہمارے تلنگانہ کے چیف منسٹر صاحب کو مبارکباد دیتا ہوں۔ اقلیتی اداروں اور ہر قوم کے اداروں کے ساتھ انصاف کرکے اقلیتوں کے بجٹ کے لئے اور ہر ایک کے لئے اتنا اچھا اپوزیشن پارٹیوں سے بات کرکے، ہر ایک کی advice لے کر، سب کے مشورے لے کر، ایم آئی ایم، ٹی ڈی پی یا کانگریس ہو، سب کے مشورہ سے کام کرکے آج ریاست کی ترقی کے لئے کیسے کام کرتا ہے، کیا کرتا ہے، رات دن ہمارے چندر شیکھر راؤ ایک ایسا اچھا اقدام اٹھائے ہیں اور ہمارے سی ایم صاحب سے میری اپیل ہے، جیسا رمضان اور بقر عید، اس کے لئے ایک دن کی چھٹی دیتے ہیں تو دو دن کرنا چاہئے۔ عید کے دوسرے دن بھی لوگوں کو جاب پر جانا پڑتا ہے، ویسا نہیں ہونا چاہئے۔ عید کے دوسرے دن چھٹی ہونا چاہئے۔ آپ 2nd Saturday کو چھٹی نہ دیں اور عید کے دوسرے دن چھٹی دیں، اور پوری ریاست میں غریب لوگوں کے جو شہر کے اندر چھوٹے چھوٹے گھر ہیں، ان کو بھی regularize کرنے سے غریب عوام کو سہولت ہوگی۔ آج کل کی گرانی مہنگی ہے، غریب عوام پریشان ہے۔ municipal ہوں یا کسی بھی آفس والوں کے harrasment کرنے سے پہلے ہمارے سی ایم صاحب اگر اعلان کردیں کہ غریب عوام کے چھوٹے گھروں کو regularize کردیں گے تو ان لوگوں کے لئے اچھا رہے گا۔ اس کے ساتھ ہی خدا حافظ۔

శ్రీ పట్నం నరేందర్ రెడ్డిః (స్థానిక సంస్థలు) అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ గారు కొత్త రాష్ట్రంలో కొత్త బడ్జెట్ పెట్టారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఒకమంచి బడ్జెట్ని ప్రవేశపెట్టారు. రైతులు, బలహీన వర్గాలకు అనుకూలంగా ఉండేలా ఈ బడ్జెటును రూపొందించారు. ప్రతి గ్రామంలో నల్లా ద్వారా ఇంటింటికీ మంచినీరు అందిస్తామని చెబుతూ వాటర్ గ్రిడ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇదొక మంచి కార్యక్రమం . నూతన పారిశ్రామిక విధానానికి సంబంధించి ఈరోజే సభలో బిల్లు పెట్టారు. దళితులు పరిశ్రమలు పెట్టుకోవడానికి ఈ విధానంలో అవకాశం కల్పించారు.

అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలో పత్తి, మొక్కజొన్న పంటలు ఎక్కువగా పండుతాయి. అదేవిధంగా చేవెళ్ల, పరిగి, వికారాబాదు ప్రాంతాలలో కూరగాయలు ఎక్కువగా పండిస్తారు. ఈ ప్రాంతాన్ని స్పెషల్ వెజిటబుల్ జోన్గా ప్రకటించి, ఆమేరకు అవసరమైన బడ్జెటు కేటాయింపులు చేయాలని కోరుతున్నాను. అదే మాదిరిగా పత్తి, మొక్కజొన్న లకి సంబంధించిన పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటు చేస్తే రైతులకు గిట్టుబాటు ధర దక్కుతుంది, రైతులకు లాభం చేకూరుతుంది. ఇలాంటి మంచి బడ్జెటును ప్రవేశపెట్టినందుకు తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ః (హుజూరాబాద్) అధ్యక్షా, అప్రోప్రియేషన్ బిల్లు 2014-15 పై జరిగిన చర్చలో .. గౌరవనీయులు డి. శ్రీనివాస్ గారు, డాక్టర్ నాగేశ్వర్ గారు, రజ్వీ గారు, సుధాకర్ రెడ్డి గారు, రంగారెడ్డి గారు, షబ్బీర్ అలీ గారు, నర్సారెడ్డిగారు, రాములు నాయక్ గారు, సలీం గారు, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొని గొప్ప గొప్ప సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఇప్పటికే బడ్జెట్ మీద సవివరమైన చర్చ జరిగినట్లు భావిస్తున్నాం . ఎందుకంటే వారు ఆనాడు ఏ సమస్యలనైతే లేవనెత్తారో ఆ సమస్యల మీద క్లుప్తంగా గాకుండా గంటల తరబడి విస్తృతంగా మాట్లాడడం జరిగింది. ఆనాడు లేవనెత్తిన అంశాలను మళ్లీ అటూ ఇటూగా నర్సారెడ్డి గారు లేవనెత్తారు.

అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర సమితి గానీ, గౌరవ ముఖ్యమంత్రిగారు కానీ రూపకల్పన చేసిన బడ్జెటు ఏదో ఫార్మాలిటీ ప్రకారంగా రూపొందించిన అంశం కాదని, దీని వెనక పల్లె నిద్ర కార్యక్రమాలున్నాయని, దీని వెనక తండా నిద్ర కార్యక్రమాలున్నాయని, దీని వెనక ఆర్డియస్ పాద యాత్ర ఉందని తెలియజేస్తున్నాం. ఒక్క మాటలో చెప్పాలంటే 14సంవత్సరాల కాలం పాటు యావత్ తెలంగాణ ప్రజానీకానికి నాయకత్వం వహించిన పార్టీగా, నాయకత్వం వహించిన నాయకునిగా, అన్ని రకాల సమస్యలని పరిష్కరించాలనే తపన ఈ బడ్జెటులో ఉందనే మాట గతంలో కూడా చెప్పి ఉన్నాను. గత ప్రభుత్వాలలో చేసిన విధంగా జమా ఖర్చులు అనే పద్ధతి గాకుండా, దీనికి మానవీయ కోణం ఉంది. అన్నిటికంటె మిక్కిలి అణగారిన వర్గాలకి భరోసా ఇచ్చే కోణం ఉందని గతంలో చెప్పాం. ఈ బడ్జెట్ రూపకల్పనలో ముఖ్యమంత్రి గారు స్వయంగా అన్ని డిపార్టుమెంట్లతో గంటల తరబడి, రోజుల తరబడి చర్చలు జరపడం జరిగింది. వారి మాటల్లో చెప్పాలంటే ఇది reinvented, reoriented తెలంగాణ కాబట్టి ఈరోజు ప్రవేశపెట్టే బడ్జెటు మొత్తం యావత్ ప్రజానీకానికి ఒక భరోసా ఇచ్చేదిగా, ఒక దశ, దిశ నిర్దేశించే ఆస్కారం ఉంటుంది కాబట్టి ఆచితూచి బడ్జెటు పెట్టుకోవాలనే తపనతో వారు వందల గంటల పాటు చర్చించుకుని పెట్టుకున్నాంల. బడ్జెటు పెట్టుకోలేదని అనేక సందర్భాలలో పత్రికలలో చెప్పినపుడు వారు ఒకే మాట చెప్పేవారు, పెట్టుకునేదేదో మంచిగా పెట్టుకుందాం, నవ్వేవాడి ముందు జారి పడకూడదని చెప్పేవారు. గతంలో మనమీద ఏమేమి మాట్లాడారో తెలుసు. తెలంగాణ రాజకీయ నాయకత్వానికి పరిపాలించే సత్తా ఉందా అని అన్నారు. మన సత్తా ఏమిటో ఈ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అర్థం కావాలని, ఒక మంచి మెస్సేజ్ పోవాలనే భావనతో ఆలస్యమైనా గొప్ప బడ్జెట్ ప్రవేశపెట్టినట్లుగా మేము భావిస్తున్నాం. ఈ బడ్జెటు మీద యావత్ తెలంగాణ ప్రజలు, తెలంగాణ గడ్డ మీద పుట్టి బయటి రాష్ట్రాలు, దేశాలలో బతుకుతున్న వాళ్లు, మేధావులు

గొప్ప గొప్ప ఆర్టికల్స్ పత్రికలలో రాస్తూ అభినందించడం జరిగింది. ఒక్క మాటలో చెప్పాలంటే – ఇంత మంచి బడ్జెటుని ఈ కాలంలో మేము చూడలేదని, ఇంత మంచి శాసనసభ సమావేశాలను, ఇంత గొప్ప చర్చలను మేము ఏనాడూ చూడలేదని సర్వత్రా వినవస్తున్న భావన.

అధ్యక్షా, ఇది పెద్దల సభ. అనేక విషయాల పట్ల గొప్ప అవగాహన ఉన్న వాళ్లు కాబట్టి మళ్లీ మళ్లీ ఆ వివరాలలోకి పోవడం లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇక్కడే ఉన్నారు. ముఖ్యమంత్రిగారు వస్తే మాకు కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యే ఆస్కారం ఉందని వారు అనేక సందర్భాలలో ఈ సభలో చెప్పడం జరిగింది. ఈరోజు ముఖ్యమంత్రిగారు ఈ సభకి వచ్చింది కూడా – ఖచ్చితంగా ఈ సభలో ఉన్న పెద్దలందరికీ ఏ ఏ సమస్యలున్నాయో, సందేహాలున్నాయో వాటిని నివృత్తి చేయాలనే భావనతో వచ్చారు. మీ సమస్యల గురించి వారు మాట్లాడుతారని మనవి చేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం ప్రధానంగా వ్యవసాయిక రాష్ట్రమని ముందే చెప్పాం. దేశానికైనా, రాష్ట్రానికైనా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కేంద్ర బిందువు. గ్రామీణ ప్రాంతాలలోని అన్ని కులాల వారికి, అన్ని మతాల వారికి అన్నం పెట్టేది భూతల్లి, వ్యవసాయం మాత్రమేనని తెలంగాణ ప్రభుత్వం గుర్తించిందని మనవి చేస్తున్నాను. గుర్తించడమే గాకుండా గతంలో మాదిరిగా మాటలు చెప్పడం కాదు, దాన్ని బాగు చేయాలనే సంకల్పంతో చరిత్రలో ఎవ్వరూ గుర్తించని అంశాలను మేము తీసుకుని, గ్రామీణ ప్రాంతాలలో రూ.250కోట్లతో డ్రిప్ ఇరిగేషన్, హార్టికల్చర్‌ని డెవలప్ చేయాలనే సంకల్పంతో బాజాప్తు బడ్జెటులో రూపొందించడం జరిగింది. ఇంతపెద్ద నగరమైన హైదరాబాదుకి 85శాతం పైబడి కూరగాయలు బయటి రాష్ట్రం నుంచి దిగుమతి చేసుకునే దుస్థితి ఉంది, ఇది మారాలని ముఖ్యమంత్రిగారే స్వయంగా నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణాలో గ్రీన్ హౌస్ కల్టివేషన్‌కి ఆస్కారం ఉన్నప్పటికీ, సమైక్య రాష్ట్రంలో వివక్షతకి గురైంది కాబట్టి, ఈ ప్రాంతంలో దీన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో కూరగాయలు, మిగతా విషయాలలో కూడా రాష్ట్రం స్వయం సమృద్ధిగా ఉండాలని రూ.250కోట్లు గ్రీన్ హౌస్ కల్టివేషన్ కోసం కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానికి మాత్రమే దక్కింది.

ఆనాడు యుపిఏ ప్రభుత్వం రూ.3376 కోట్ల వరకు రైతాంగ రుణాలను మాఫీ చేసినపుడు తెలంగాణ రాష్ట్రసమితి శాసనసభ్యులుగా మేము గ్రామాలలో, మండలాలలో మీటింగులకు పోతే – ఇది గొప్ప కార్యక్రమం, ఇది మంచి కార్యక్రమం, రైతాంగానికి ధైర్యం ఇచ్చే కార్యక్రమమని మేము కూడా అభినందించడం జరిగింది. ఈరోజు కొత్త రాష్ట్రమైనప్పటికీ వారు పదే పదే లేవనెత్తారు ఈ బడ్జెట్ లెక్కలు ఏలా, ఏమీ అర్థం కావడం లేదని అంటున్నారు. అలాంటి సందర్భం ఉన్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఒక సాహసోపేతమైన పద్ధతిలో మ్యానిఫెస్టోలో రాసుకున్నాం కాబట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని, వారి ఆత్మహత్యలు ఆగాలనే సంకల్పంతో రూ.17వేల కోట్ల రుణాలను రైతాంగానికి మాఫీ చేయడమే గాకుండా రూ.4250కోట్లను ఒకే ఒక్క జీ.ఓ. ద్వారా ఇచ్చిన ఏకైక రాష్ట్రం ఈదేశంలో తెలంగాణ రాష్ట్రమనే విషయాన్ని మరవకూడదని మనవి చేస్తున్నాను.

గతంలో ఇదే హౌస్‌లో చెప్పాను, మళ్లీ చెబుతున్నాను. రూ.12750కోట్లను రెండు, మూడు ఇన్‌స్టాల్‌మెంట్లలో వడ్డీతో సహా చెల్లిస్తామని చెప్పి ఉన్నాం. ఇంత గొప్ప కార్యక్రమాన్ని హర్షించేది పోయి, ఈ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చేది పోయి, గ్రామాలలో ఉన్న రైతాంగాన్ని కన్‌ఫ్యూజ్ చేసే ప్రయత్నం చేయడం భావ్యం కాదని విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రమాణస్వీకారం చేసిన రెండో రోజు బ్యాంకర్స్‌ని పిలిపించి – మేము రైతులకు రుణ మాఫీ చేసి తీరుతాం, రైతాంగానికి మళ్లీ లోన్ లింక్ ఉండాలి, రుణాలు ఇవ్వాలని చెప్పి మళ్లీ రైతులకు రుణాలు ఇప్పించిన ఘనత ఈ తెలంగాణ ప్రభుత్వానిదేనే విషయాన్ని మరవకూడదని మనవి చేస్తున్నాను.

కరెంటు విషయాల గురించి అడిగారు. ఇంత భయంకరమైన కరువు ఎప్పుడైనా వచ్చిందా? జూలై, ఆగస్టు మాసాలలో 38డిగ్రీల ఎర్రటి ఎండను ఎప్పుడైనా చూశావా? ఇది అంచనా వేయలేకపోయారా? అని అంటున్నారు. ఎలా ఊహిస్తాం? వర్షాకాలం ఎండాకాలంలా ఉంటుందని ఊహిస్తామా? హైయర్ సైడ్ చూసినా తెలంగాణాలోని పది జిల్లాల్లో కరెంటు 145 మిలియన్ యూనిట్లకి మించి వినియోగం కాని చరిత్ర మనకి ఉంది. కానీ మొన్న వర్షాకాలంలో 176 మిలియన్ యూనిట్ల కరెంటు కాలిందంటే ఒకసారి అర్థం చేసుకోవాలి. అంత భయంకరమైన కరువు వచ్చింది. ఆ కరువులో కూడా డబ్బుల ముఖం చూడకుండా, రైతుల పంటలు కాపాడాలి, యూనిట్ రూ.8లకు దొరికినా, రూ.9లకు దొరికినా, రూ.10లకు దొరికినా కరెంటును కొనుగోలు చేసి ఉన్నంతలో పంటలు కాపాడిన పాత్రని తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిందనే విషయాన్ని గమనించాలని సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

కరెంటు విషయంలో మూడు సంవత్సరాల వరకు ఏమీ రాదనే అనుమానాలు సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మేము అనేక సందర్భాలలో పదేపదే చెప్పాం . వచ్చే సంవత్సరంకల్లా కొంత మార్పు వచ్చే అవకాశం ఉందని చెప్పాం. జైపూర్ నుంచి 1200మెగావాట్లు, భూపాల్‌పల్లి నుంచి 600మెగావాట్లు, ఆంధ్రప్రదేశ్ నుంచి మనకు

లీగల్గా రావలసిన కృష్ణపట్నం, హిందూజా పవర్ ప్రాజెక్టు నుంచి కరెంటు వస్తుందని మేము ఆశిస్తున్నాం. అవసరమైతే న్యాయ పోరాటం చేస్తాం, , అవసరమైతే central government intervention ని కోరుతాం. ఒకవేళ అక్కడి నుంచి ఆశించిన స్థాయిలో రాకపోయినా వచ్చే సంవత్సరానికి ఇంత దారుణమైన పరిస్థితి ఉండదని మనవి చేస్తున్నాను. ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రిగారు వందలసార్లు చెప్పి ఉన్నారు. రాష్ట్రం విడిపోతున్న సందర్భంలో – తెలంగాణ రైతాంగం బతుకులు పంపుసెట్ల బతుకులు, బోరు బావుల బతుకులు, కరెంటు లేకపోతే వ్యవసాయం నడువదని కేంద్రం గుర్తించి నాలుగువేల మెగావాట్ల కరెంటుని యన్టిపిసి ఆధ్వర్యంలో ఎస్టాబ్లిష్ చేయాలని ఏదైతే రాసుకున్నామో, దానికి అనుగుణంగా గౌరవ ముఖ్యమంత్రిగారు పదిసార్లు యన్టిపిసి అధికారులను పిలిపించి, చర్చలు జరిపి వారికి అవసరమైన భూములు ఇతరత్రా ప్రొవైడ్ చేయడం జరిగింది.

**6.40 సా.** 600మెగా వాట్లకి ఇప్పటికే పనులు కూడా మొదలు పెట్టారని తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. అంతే కాకుండా ఇవాళ్ల ఎంత పారదర్శకంగా, జవాబుదారి తనంగా ఉందో ఈ ప్రభుత్వం ఒక్క చర్యవల్ల అర్థం అవుతుంది. 6వేల మెగావాట్ల విద్యుత్తును జనరేట్ చేసుకోవాలని, మన కాళ్లమీద మనం నిలబడాలని ఇతరుల మీద ఆధారపడి ఉండవద్దని. విద్యుత్తు లేకపోతే పరిశ్రమలు లేవని, బ్రతుకు లేదని, వ్యవసాయం లేదని చెప్పి మేము గుర్తించుకున్నాం కాబట్టే మా బొగ్గు, మా నీళ్లు ఇక్కడ ఉన్నప్పటికీ కూడా, ఇక్కడ అనేక రకాల అవకాశాలు ఉన్నప్పటికీ కూడా ఆనాడు విద్యుత్తు ఉత్పత్తి చేయడంలో, కరెంటు కేంద్రాలు పెట్టడంలో సమైక్య రాష్ట్రం వివక్ష చూపించింది గనుక ఇవాళ్ల కడుపునిండ కరెంటు తెచ్చుకోవాలని చెప్పి జెన్కో ఆధ్వర్యంలో ఆరు వేల మెగావాట్ల విద్యుత్తు కోసం ఇప్పటికే బిహెచ్ఈఎల్తో ఒప్పందం చేసుకున్న విషయం తమరికి తెలుసు. బిహెచ్ఈఎల్ వారు రెండు సంవత్సరాల్లో రెండు వేల మెగావాట్ల పైచిలుకు విద్యుత్తును ఇస్తామని, మూడవ సంవత్సరం పూర్తి స్థాయిలో ఆశించిన మేరకు ఇస్తామని ఇప్పటికే వారు చెప్పడం జరిగింది.

దీనితో కొత్త, పాత ప్లాంట్లు కలుపుకొని మూడు సంవత్సరాల తరువాత ఈ రాష్ట్రంలో 20వేల మెగావాట్ల విద్యుత్తు ఖచ్చితంగా వస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే 24గంటలు విద్యుత్తును సరఫరా చేసుకునే రాష్ట్రం తెలంగాణ అవుతుందని చెప్పారు. ఈదేశంలో ఏర్పడిన కొత్త రాష్ట్రం అయినప్పటికీ కూడా 28 రాష్ట్రాలలో కంటే కూడా మన రాష్ట్రంలో ఒక క్షణం కూడా కరెంట్ పోకుండా విద్యుత్తును సరఫరా చేసుకుంటామని ధైర్యంగా చెప్పుకుంటూ తమరి ద్వారా సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

వాటర్ గ్రిడ్ విషయం గురించి ఇప్పటికే గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారికి చెప్పడం జరిగింది. 20 సంవత్సరాల క్రితం ఎక్కడ ఎల్ఎండి అధ్యక్షా, ఆనాడు చర్చ జరుగుతున్నప్పుడు నవ్వుకున్న వాళ్లు కావచ్చు, ఇవాళ్ల గౌరవ ముఖ్యమంత్రి గారి గురించి ఒక విషయం చెప్పాలి. చాలా మంది వ్యక్తం చేస్తున్నదేమిటంటే–ఇది ఎట్ల అయితది, ఏమైతది, ఎట్ల సాధ్యం అయితది అని. అధ్యక్షా, ఇప్పటిదాక చూసిన చరిత్ర వేరు. ఇవాళ్ల చూసే చరిత్ర వేరు. ఉద్యమం మొదలు పెట్టిన నాడు కూడా గివే మాటలు మాట్లాడిండ్రు, అవమానకర పద్ధతిలో వ్రాశారని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. కానీ, ఈరోజు వాటిని అధిగమించి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం. వారు స్వయంగా తెలంగాణ ప్రజానీకానికి భరోసా కలిగించాలని చెప్పి, పాటలు వ్రాస్తున్నప్పుడు ప్రతి పాటలో వారి ఆలోచన ధోరణి ఉంటుంది.

" సిపాయిల తిరుగుబాటు విఫలం అయ్యిందని
అనుకుంటే వచ్చేదా దేశానికి స్వాతంత్ర్యం అని చెప్పి "

ఆనాడు తెలంగాణ జాతికి విశ్వాసం కలిగించాలని చెప్పి వ్రాసిన మాట ఇవాళ్ల మరచిపోవద్దు. అడిగితే కోటి రూపాయలు ఇవ్వనటువంటి చరిత్ర మనది. బడ్జెట్ రూపకల్పన చేసిన తరువాత కూడా ఖర్చు పెట్టని చరిత్ర మనం చూశాం. ఏనాడూ ఒక్క రోడ్డు వేసుకున్న సందర్భం లేదు. ఏనాడూ కడుపునిండా గ్రామానికి, మండలానికి నీళ్లు ఇచ్చుకున్న చరిత్ర చూడలేదు. అందుకే ఇన్ని అనుమానాలు రావడం సహజం. అందుకే ఒక కొత్త ఒరవడిని, ఒక కొత్త పద్ధతిని చూసిన చరిత్ర లేదు. ఇవాళ్ల చరిత్ర చెబుతోంది, ఏ దేశమైనా, ఏ రాష్ట్రమైనా బాగుపడాలంటే విల్ పవర్ ఉన్నటువంటి నాయకుడు లేకపోతే సాధ్యం కాదనేది ప్రపంచ చరిత్ర చెప్పిన రుజువు. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రొద్దున సభలో చెప్పారు, మొత్తం తెలంగాణ పది జిల్లాలకి ఆనాడు సిద్ధిపేటలో 142, 145 గ్రామాలకి ఇంటింటికి నల్లా ఇచ్చి మా ఆడబిడ్డలని నీళ్ల కోసం బజార్లో బిందె పట్టుకొని పోకుండా ఉండేటువంటి చేసిన చరిత్ర యావత్ తెలంగాణాకి అన్వయి ంచాలనేటువంటి ప్రయత్నం, ప్రయత్నం మాత్రమే కాదు. ఇది గనుక నాలుగున్నర సంవత్సరాల కాలంలో పూర్తి చేయకపోతే ప్రజల దగ్గరకి ఓట్ల కోసం పోనని చెప్పి ధైర్యంగా ప్రకటించినటువంటి ప్రభుత్వం, నాయకుడు కూడా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర రావు గారని మరచిపోవద్దని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

ఇండస్ట్రీయల్ పాలసీ విషయంలో కూడా ఇంత గొప్ప ఇండస్ట్రీయల్ పాలసీ ఈవాళ్ల ఈ దేశంలో ఎక్కడా లేదు. ఇది అయిద్దా అనేటువంటి అనుమానాలు మీకు ఉన్నాయి. కాని ఆచరించి చూపిస్తామని చెప్పి మరొక్కసారి మనవి చేస్తున్నాను.

విద్యా విషయంలో కూడా, మా ప్రైయారిటి ఏమంటే గతంలో కూడా చెప్పాను మళ్లీ ఈరోజు చెప్పదలచుకున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక వందసార్లు మాకు చెప్పారు. ఒకటే మాట విద్యమీద పెట్టే పైసలు ఖర్చు క్రింద చూపించవద్దు. వాటిని మనం investment క్రింద చూపించాలని చెప్పేవారు. ఈరోజు మనకు పిల్లలుంటే, వాళ్లమీద పెట్టే ఖర్చును మనం ఖర్చు క్రింద చూడం. వాళ్లు ఎదిగిన తరువాత జ్ఞానవంతులైతే, బుద్ధిమంతులైతే ఆ కుటుంబం బాగుపడుతుంది. పిల్లలకి జ్ఞానాన్ని, తెలివిని అందించాలే తప్ప, సమాజం పట్ల అవగాహన అందించాలే తప్ప వందల కోట్ల రూపాయలు ధారాదత్తం చేస్తే కూడా వారు sustain కారు. అందుకనే ఈరోజు కావాల్సింది పింఛనే కావచ్చు, తెల్లరేషన్ కార్డు కావచ్చు, ఆరోగ్యశ్రీ కార్డు కావచ్చు గాక. కానీ, అంతిమంగా కావాల్సింది వారి కాళ్లమీద నిలబడి బ్రతకగలిగే ధైర్యాన్ని, జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని అందించడమే తెలంగాణ ప్రభుత్వ కర్తవ్యంగా మేము వ్రాసుకున్నాం.

అందుకనే, ఈవాళ కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ పాఠశాలలు కూడా కార్పోరేట్‌స్థాయిలో ఇంగ్లీష్‌మీడియంలో, ఈ పోటీ ప్రపంచంలో తట్టుకోగలిగేటువంటి శక్తిని అందించాలని చెప్పి భావిస్తుంది. ఈసంవత్సరం దానిని మేము ఆచరించకపోవచ్చు గాని, దానికి టోకెన్‌గా స్టడీ చేయడం కోసం ఒక కమిటీని వేసి బాజాప్తా బడ్జెట్‌లో 25కోట్ల రూపాయలను ప్రకటించుకోవడం జరిగింది. తప్పకుండా వచ్చే అకాడమిక్ సంవత్సరం నుంచి దానిని ఎట్ల చేసుకోవాలి? ఏమి చేసుకోవాలనే విషయంలో రూపకల్పన చేసుకుంటామని మనవి చేస్తున్నాను.

ఇంతకుముందే చెప్పినట్లుగా విద్యా అనగానే కేవలం మార్కుల పట్టికనే కాదు. విద్యా అనేది సమాజం పట్ల ఒక శాస్త్రీయ ధృక్పథాన్ని అందించాలి. విద్యా అనేది మనుషుల మధ్య సంబంధాలని మెరుగుపరిచే విధంగా ఉండాలి. విద్యా అనేది ప్రపంచంలో ఎక్కడైనా బ్రతుకుతామనే ధైర్యాన్ని అందించే విధంగా ఉండాలి. కొన్ని కాలేజీల్లో మాదిరిగా కేవలం మార్కులు మాత్రమే అనే పద్ధతిలో కాకుండా ఆ దిశలో తెలంగాణ విద్యను తీర్చిదిద్దాలనే సంకల్పం ఈ ప్రభుత్వానికి ఉందనే మాట తమరి ద్వారా సభ్యులకి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎక్కడ కూడా ఆ విషయంలో ఆందోళన పడకూడదని తెలియజేస్తున్నాను.

పదే, పదే వందల సార్లు సభలో చెబుతున్నాం. వార్తల్లో వస్తోంది. పింఛన్ల విషయం చూస్తే, గతంలో రెండువందల రూపాయలు ఉంటుండేది. నేను 2004లో శాసనసభ్యుడిగా గెలిచినప్పుడు డెబ్బై అయిదు రూపాయలు మాత్రమే ఉండేది. ఆ డెబ్బై అయిదు రూపాయల పింఛను కూడా ఎవరన్నా చనిపోతే ఇంకొకరికి ఇచ్చేటువంటి సంప్రదాయం ఉండేది. దానిగురించి కొట్లాడంగా, కొట్లాడంగా పెరిగిన ధరలకు అనుగుణంగా రెండు వందల రూపాయలు ఇచ్చుకున్న చరిత్ర ఆనాడు చూశాం. ఆనాటి నుండి ఈనాటి వరకు కూడా గదే పింఛను ఉంది. తెలంగాణ ఉద్యమంలో భాగంగా మేము గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు తెలంగాణ వస్తే ఏమస్తదని మా ముసలి తల్లులు, మా ఆడబిడ్డలు అడిగేవారు. తెలంగాణ వస్తే బతుకు మారుతుందని ఆనాడు చెప్పాం. తెలంగాణ వచ్చింది కాబట్టి ఈవాళ్ల భర్తలు చనిపోయిన ఆడబిడ్డలకి, ముసలి తల్లులకి రెండువందల రూపాయల పింఛను జాగలో వెయ్యి రూపాయలు పింఛను ఎవరికి కూడా పోకుండా ఉండే పద్ధతిలో అర్హులైన ప్రతి వారికి కూడా పింఛను ఇచ్చే జిమ్మేదార్ ఈ ప్రభుత్వం తీసుకున్నదని, దీనిమీద అపోహలు పడాల్సిన అవసరం లేదు, ప్రజలను కన్ఫ్యూజ్ చేసి మండల కార్యాలయాల ముందు ధర్నాలు చేయించకూడదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

వాస్తవంగా ఈరోజు ఉన్నది క్రొత్త ప్రభుత్వం. అవగాహన రావడానికి కొంత ప్రయత్నం చేస్తున్నాం. కానీ, 14 సంవత్సరాల పాటు మేమంతా గడిపింది ప్రజా క్షేత్రంలో మాత్రమే. ప్రజల జీవితాలతో మమేకమైన వాళ్లం మాత్రమే. ఆ ప్రజల సమస్యల మీద ఉద్యమించిన వాళ్లం మాత్రమే. కాబట్టి ఈవాళ్ల ఈ బాధ్యత ఉంది. కానీ, మాకు అవగాహన లేదని మాత్రం అనుకోకండి సుమా. గౌరవ ముఖ్యమంత్రి గారు ఒకటే మాట చెప్పారు, శాసనసభ సమావేశాలు అయిపోయిన తరువాత మొత్తం మంత్రులంతా కూడా ఖచ్చితంగా జిల్లాలోనే ఉంటరు. రేపు 30వ తారీఖు తరువాత మేమందరం ఉండే అడ్డా అదే అని చెప్పదలచుకున్నాను. ఎవరైతే ఆందోళన పడుతున్నారో అలాంటి వారు ఒక్కరు కూడా తప్పి పోకుండా పింఛనులు ఇప్పించే బాధ్యత తెలంగాణ ప్రభుత్వానిదే అని మనవి చేస్తున్నాను.

అలాగే బియ్యం విషయంలో కూడా చెప్పాం. ఆంధ్రప్రదేశ్ పేరిట కార్డులున్నాయి. ఈవాళ్ల తెలంగాణ రాష్ట్రం వచ్చింది. తెలంగాణ రాష్ట్రం పేరిట కార్డులు కావాలి. గౌరవ ముఖ్యమంత్రి గారు అనేకసార్లు చెప్పేది, అన్నం పెడితే కడుపునిండా పెట్టాలి తప్ప ఈ సగం, సగం ఏమిటి తమ్మి అనే భావన వ్యక్తం చేసేది. వారి భావన పెద్ద ఎత్తున ఉంది. కానీ, మేమే కొత్త రాష్ట్రం కాబట్టి అన్నీ ఒకేసారి అయితే కష్టం

అవుతదనే భావనతోటి నాలుగు కిలోల బదులు ఆరు కిలోల బియ్యాన్ని తెలంగాణ కార్డు మీద ఇచ్చుకోబోతున్నామని మనవి చేస్తున్నాను. ఆ కార్డుల అర్హతకి ఇన్‌కమ్ విషయంలో గ్రామాల్లో లక్షన్నర రూపాయలు, పట్టణాల్లో రెండు లక్షల రూపాయల సీలింగ్ పెట్టాం. ఆనాడు రూరల్ ఏరియాలో అరవై వేలు మాత్రమే సీలింగ్ ఉండేది, పట్టణాల్లో రూ.75వేలు సీలింగ్ ఉండేది. అంటే ఇన్‌కం రేంజి పెంచినమంటే ఎక్కువ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో పెంచుకున్నామా, తక్కువ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో పెంచుకున్నామా అనేది దయచేసి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఇంత గొప్పగా మేము ప్రకటిస్తూ పోతా ఉంటే ఎక్కడ మాకు అప్రిషియేషన్ వస్తదో, ప్రజానీకం అంతా కూడా మీ పార్టీలను ఎక్కడ మర్చిపోతారనే భావనతోటి, రాజకీయ భవిష్యత్తు ఉండదనే సంకల్పంతోటి మామీద విషం చిమ్మే ప్రయత్నం చేయడం తగదని అని మాత్రమే ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేయదలచుకున్నాను.

సభకు మాత్రమే కాదు యావత్ ప్రజానీకానికి కూడా విజ్ఞప్తి చేయదలచుకున్నాను. ఏనాటికైనా ప్రజలమీద ప్రేమ ఉండేది తెలంగాణ రాష్ట్రసమితి పార్టీకి మాత్రమే. ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలనే తపన తెలంగాణ ప్రభుత్వానికి మాత్రమే ఉంటుంది. కాబట్టి ఈ ప్రభుత్వం మీరు ఆశీర్వదించిన ప్రభుత్వం, ఈ ప్రభుత్వం మీరు ఎన్నుకున్న ప్రభుత్వం, ఈ ప్రభుత్వం మామూలుగా అధికారంలోకి వచ్చింది కాదు. ఈ ప్రభుత్వం 14 సంవత్సరాలుగా తెలంగాణ యావత్ ప్రజానీకానికి ఉద్యమాన్ని నడిపి సాధించుకున్న ప్రభుత్వం. మూడు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం రావాలని చెప్పి ఎంతమంది అయితే త్యాగం చేసింద్రో, ఆ త్యాగాల పునాదుల మీద రాష్ట్రాన్ని సాధించుకున్నాం. కాబట్టి ఆ జిమ్మేదారి తనం, ఆ బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంటుందని చెప్పి తమరి ద్వారా ప్రజానీకానికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. అందుకనే ఇలాంటి రాతల్ని గాని, ప్రచారాలను గాని, టీవీలల్లో వచ్చేటువంటి కన్ఫ్యూజన్స్‌ని కాని ఇతర పార్టీలు చేసేటువంటి రణగొణ ధోరణుల్ని నమ్మకూడదని మాత్రమే తమరి ద్వారా ప్రజానీకానికి విజ్ఞప్తి చేయదలచుకున్నాను.

వైద్యం విషయం చూసుకుంటే, మా భావన వైద్యం అనేది కార్పొరేట్ ఆసుపత్రులకి కట్టబెట్టడం కాదు. వైద్యం అనేది ప్రభుత్వం కల్పించేటువంటి కనీస కర్తవ్యమని మేము భావిస్తున్నాము. ఏనాడైనా మేము ప్రశ్నిస్తే, ఒక్కనాడైనా తెలంగాణ ప్రాంతంలో ఉండేటువంటి మా ఉస్మానియా ఆసుపత్రికి డబ్బులు పెట్టారా? మేము పెట్టుకున్నాం. మేము మా tag line లో వ్రాసుకునేది. మన నిధులు మనకు రావాలంటే మనకు తెలంగాణ కావాలి. మన రాష్ట్రం మనకు వచ్చింది కాబట్టి గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా, కోరంటి, కింగ్‌కోఠీ ఆసుపత్రి ఇట్లా చెప్పుకుంటూ పోతూ ఉంటే ఈరోజు రెండు వందల పైచిలుకు ప్రభుత్వ పరమైన పురాతన ఆసుపత్రులని బాగు చేసుకునే సంకల్పంలో ఈ నిధులు కేటాయించుకున్నాం. అంతే కాకుండా ఏరియా ఆసుపత్రులకు కూడా ఏరకమైన లోటు లేకుండా నిధులు కేటాయించుకున్న చరిత్ర తెలంగాణ రాష్ట్రానికి ఉంది. కాబట్టి వైద్యం విషయంలో ఖచ్చితంగా అప్రమత్తంగా ఉన్నామని మాత్రం చెప్పదలచుకున్నాను.

ఈ సభలో ఉన్న సభ్యులకి అంతిమంగా విజ్ఞప్తి చేయదలచుకున్నది ఏమంటే, రేపు మా పనులు టేకప్ అవుతున్నాయి. ఆ పనులల్లో మీరు భాగస్వాములు అవుతారు. నేను, మీరు కూడా సాక్ష్యం. గతంలో పంచాయతీ రాజ్ శాఖా మంత్రి దగ్గరకుపోతే ఒక్క కోటి రూపాయల కోసం పదిసార్లు తిరిగేది. కానీ, ఇవ్వకపోయేది. ఒక గ్రామానికి నీరు కావాలని పోతే, అసలు ఇవ్వకపోయేది. కానీ, ఈరోజు ఏ గౌరవ ఎమ్మెల్సీలు గాని, ఏ గౌరవ ఎమ్మెల్యేలు గాని ఏ పార్టీతో సంబంధం లేకుండా యావత్ తెలంగాణ ప్రజానీకం అంతా కూడా మన ప్రజలు, ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని మొత్తం మన ప్రజలకు అందించాలి. ఈ ఫలాలు ప్రజలకు చేరాలనే సంకల్పంతోటి ఇవాళ్ల 15వేల కోట్ల రూపాయలతో రోడ్డు, భవనాల శాఖకి మరియు పంచాయతీ రాజ్ రోడ్లకి ఇచ్చిన చరిత్ర ఎప్పుడైనా చూసింద్రా. జరిగిందా? అధ్యక్షా. ఇవాళ్ల స్వయం అనుభవం. ఒక్క గ్రామం నుండి ఇంకో గ్రామానికి పోవాలంటే పూర్తి నిధులు ఇవ్వకపోతే సగం రోడ్డునే వేసుకొని, మళ్లీ సగం రోడ్డును తరువాత వేసుకుంటే మొదట వేసిన రోడ్డు ఖరాబైన చరిత్ర మేము చూశాం.

అందుకనే, ఈరోజు ఏదైనా రోడ్డును టేకప్ చేస్తే ఒక ఇంచుకూడా వదిలిపెట్టకుండా పూర్తి స్థాయిలో రెన్యూవల్స్ చేసుకునే దానికోసం ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖ నుండి జీఓలు విడుదల చేయడం జరిగింది. అదే పద్ధతిలో రోడ్లు మరియు భవనాల శాఖలో కూడా ఇచ్చుకోబోతున్నామని తెలియజేస్తున్నాను.

అంతే కాకుండా గ్రామాల్లో యూరియా బత్త ఎత్తుకొని పొలాల్లోకి వెళ్లామంటే మోకాళ్ల లోతు బురదల్లోంచి వెళ్తున్నాం బిడ్డా అని చెప్పేవారు. ఏమిచ్చేది, లక్షరూపాయలు, రెండు లక్షల రూపాయలతో ఎసిడిపి నిధుల్లో లేకపోతే ప్రభుత్వం దయతలిస్తే సిఎమ్ఓ నిధుల్లోంచి నిధులు వచ్చేవి. కానీ, తెలంగాణ రాష్ట్రంలో అలాంటి రైతాంగం కోసం ఇబ్బంది పడొద్దని చెప్పి, ఆ రోడ్లని రేపు అవసరమైతే కంకర రోడ్లుగా మార్చడం కోసం, అవసరమైతే డాంబరు రోడ్లుగా మార్చడం కోసం ఒక్కొక్క కిలోమీటరుకి మూడు లక్షల రూపాయలతో ప్రతి నియోజకవర్గంలో రెండువందల కిలో మీటర్ల పైచిలుకు ఇవ్వడానికి కూడా జీఓలు ఇచ్చుకోబోతున్నామని మనవి చేస్తున్నాను.

అంతే కాదు, గోదావరి నదుల్లాంటి పెద్ద, పెద్ద నదుల మీద వంతెనలు లేవు. ఎక్కడికైనా వెళ్లాలంటే చాలా దూరం తిరిగిపోయేటువంటి వాతావరణం ఉండేది. వంతెనలు కావచ్చు, కొత్త రోడ్లు కావచ్చు, ఉన్న రోడ్లని వెడెల్పు చేస్తున్నటువంటి ప్రతిపాదన కావచ్చు. ఇవన్నీ కూడా రేపు టేకప్ చేయబోతున్నాం.

అన్నింటికంటే ముఖ్యమైనది కాకతీయ మిషన్ః

బ్రతుకంతా నీళ్లతో ముడిపడి ఉంటుందని ఈరోజు మీకు చెప్పాల్సిన అవసరం లేదు. చెరువు ఊరికి కన్నతల్లి అని చెప్పుకుంటాం. చెరువు కేవలం బోర్లలో నీళ్లు ఉండేటట్లు చేయదు, కేవలం బావుల్లో నీళ్లు ఉండేటట్లు చేయదు. చెరువు చేపలు పెంచుకోడానికి, గొడ్డు గోదకు, బట్టలు ఉతుక్కోడానికి ఉపయోగుడుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే చెరువు ఒక సంపద. అందుకనే 45వేల చెరువులు ఏవైతే ఉన్నాయో, వాటిలో ప్రతి సంవత్సరం తొమ్మిది వేల చొప్పున ఐదు సంవత్సరాల కాలంలో చెరువులన్నీ కూడా పాత పద్ధతుల్లో మళ్లీ ట్యుటౌట్చు చేసుకోవాలనే ఉద్దేశ్యంతో దాదాపు రూ.35వేల కోట్ల రూపాయలతో ఈ మిషన్‌ని ప్రారంభించడం జరిగింది. దానికోసం ఈ నాలుగు మాసాల కాలంలో కూడా రెండువేల కోట్ల రూపాయల్ని బడ్జెట్‌లో పెట్టుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈవిధంగా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. కాకపోతే ఈ రాష్ట్ర చరిత్రలో, ఈ ప్రజాస్వామ్య చరిత్రలో ఎప్పుడు కూడా డిమాండు చేస్తే గాని ఇవ్వంది, డిమాండు చేయకపోయినా ఇన్ని రకాల నిధులు ఇస్తున్నారనే భావనతోనే నమ్మలేకపోతున్నారు. అందుకనే ఒక పెద్ద ఫిలాసఫర్ అన్నారు, అడగకుండా వచ్చేది నీళ్లలాంటిది, అడిగితే వచ్చేది పాల లాంటిది, పోరాటం ద్వారా వచ్చేది రక్తం లాంటిదని చెప్పారు. ఈవాళ్ల మీరు అడగకముందే ఇస్తున్నాం కాబట్టే అనుమానాలు ఎక్కువ అవుతున్నాయి. ఈ అనుమానాలు ఒకే సంవత్సరం ఉంటాయి. ఖచ్చితంగా ఇదే సభలో మళ్లీ మాలాంటి వాళ్లం వచ్చి సంవత్సరం తరువాత బడ్జెట్ సందర్భంగా మళ్లీ మాట్లాడుకుంటామని మనవి చేస్తూ, దయచేసి మీరందరు కూడా ఏ, ఏ సమస్యలైతే లేవనెత్తారో వాటిని ఈ ప్రభుత్వం నెరవేరుస్తోందని మనవి చేస్తు ఈబిల్లుని పాస్ చేయవలసిందిగా నేను సభను కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్‌రావు ః గౌరవ సభ్యులని కోరేదేమంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత తొలి బడ్జెట్ సమావేశాలు కాబట్టి ఈ రాష్ట్రం అంతా కూడా ఒకటిగా ఉండనేటిది ఈ రాష్ట్ర ప్రజలకు గాని, కేంద్ర ప్రభుత్వానికి గాని ఒక మంచి సంకేతాన్ని పంపాల్సిన అవసరం ఉంది. నిజానికి రాష్ట్రం కొత్తగా ఏర్పడిన తరువాత పెడుతున్నది మొదటి బడ్జెట్. ఈబడ్జెట్ అయిపోతే గదా, ఎంత వరకు మేము పనిచేశాం? ఎంత వరకు పని చేయలేదు. ఇచ్చిన మాట ఎంతమేరకు నిలబెట్టుకున్నారు? నిలబెట్టుకోలేదు అన్న ప్రశ్నలు తరువాత ఉత్పన్నమవుతాయి. కాబట్టి ఈ తొలి బడ్జెట్‌లో గౌరవ ప్రతిపక్షనాయకులైన పెద్దలు శ్రీ డి. శ్రీనివాస్ గారు, గౌరవ ఫ్లోర్ లీడర్ శ్రీ అరికెల నర్సారెడ్డి గారు, మిగతా అందరికి కూడా నేను విజ్ఞప్తి చేసేదేమంటే ఈ బడ్జెట్‌ని ఏకగ్రీవంగా పాస్ చేసి ఒక మంచి సంకేతంగా పంపిద్దాం. శాసనసభలో కూడా అన్ని విపక్షాలు కోఆపరేట్ చేసి ఏకగ్రీవంగా పాస్ చేశాయి. అదేవిధంగా ఇక్కడ కూడా సహకరించాలని మీద్వారా గౌరవ సభ్యులకి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి ః అధ్యక్షా, గౌరవ మంత్రి వర్యుల నుండి అడ్మినిస్ట్రేటివ్ రిప్లై ఆశించాం. కానీ, పొలిటికల్ యాంగిల్‌లో ఎక్కువ రిప్లై వచ్చింది. ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ గురించి వారు మెన్షన్ చేయలేదు. బిసి వర్గాలకి రెండువేల కోట్లు పెట్టారు. దానికి కూడా సబ్ ప్లాన్ గాని, కనీసం సూచన ప్రాయంగా కూడా మెన్షన్ చేయలేదు. యాదగిరి గుట్టకి రూ.100కోట్లు ఇచ్చి, భద్రాద్రి రాముణ్ణి మరచిపోయారు. ఇది చివరి రోజు కాబట్టి, దక్షిణ అయోధ్యగా పేరొందినటువంటి భద్రాచలం అభివృద్ధిని కూడా చూడాలని కోరుతున్నాను.

**7.00 సా.** శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, గౌరవసభ్యులను ఇబ్బందిపెట్టడం ఇష్టంలేక తొందరగా ముగించేశాను. ఇంకా బి.సి., ఎస్.సి., ఎస్.టి. వెల్ఫేర్‌కు సంబంధించి మాట్లాడవలసింది ఉన్నది. ఆ స్కీములు, వాటి బడ్జెటులు అన్నీ మీకు తెలుసు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పుడే ఒక ప్రకటన చేశారు. ఈ సంవత్సరం మైనారిటీల విషయంలో మనకున్న నిధులు ఖర్చు కాకపోతే, వాటిని క్యారీ ఫార్వర్డ్ చేస్తామని అన్నారు. అది ఒట్టిగా చెప్పం. కమిట్‌మెంట్, తపన ఉంటేనే చెపుతాము. ఎస్టీలకోసం జనాభా ప్రాతిపదికన ఏదైతే బడ్జెట్ అలోకేట్ చేసుకున్నామో వాటిని తు.చ. తప్పకుండా ఖర్చు పెట్టే ప్రయత్నం చేస్తాము. అలాగే, ఎస్సీ వెల్ఫేర్‌కోసం గతంలో ఉన్న పద్ధతి కాకుండా, 3 ఎకరాల పథకం గురించి గౌరవ సభ్యులందరికీ తెలుసు. అలాగే, పట్టణ ప్రాంతాలలో ఉన్న నిరుద్యోగ యువకులకు ఒక మంచి స్కీం ఇవ్వాలనే ప్రతిపాదన కూడా ప్రభుత్వం దగ్గర ఉంది. అలాగే, బి.సి.ల విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఏమన్నారంటే వారికి సంబంధించిన పూర్తి స్థాయిలో సమాచారం మా దగ్గర లేదని అన్నారు. ఎందుకంటే, క్రొత్త రాష్ట్రం కాబట్టి, అధికారులు కూడా పూర్తిస్థాయిలో లేరని అన్నారు. ఇవన్నీ మ్యానిఫెస్టోలో బాజాప్తా రూ.50,000కోట్లు వివిధ పద్దుల క్రింద ఖర్చుపెట్టాలని ఉంది. ఎస్సీ వెల్ఫేర్‌కోసం ఆనాడే మ్యానిఫెస్టోలో రూ.25,000కోట్లు వ్రాసుకున్నాం.

కాకపోతే, దీనిపట్ల పూర్తి అవగాహన రాలేదు కాబట్టి, ఏ పద్ధతిని ఆచరిస్తే, అవకాశం ఉందో వాటినే అనుసరిస్తున్నాము? ఇప్పటివరకూ పాలకుల మీద కేవలం మాటలకే మాత్రమే పరిమితమయ్యారు అన్న భావన ఉంది కాబట్టి, ప్రభుత్వాల పైన విశ్వాసం సన్నగిల్లుతున్న సందర్భం కాబట్టి, ఆ వర్గాలలో విశ్వాసాన్ని పాదుకొల్పవలసిన అవసరం ఉంది కాబట్టి, ప్రాక్టికల్‌గా, నిజంగా వారికి ఉపయోగపడేలా ఎస్సీ, ఎస్టీ, బిసీల ప్రణాళికలను కూడా రూపొందించుకున్నాము. అలాగే, గతంలో దేవాలయాల విషయంలో ఏనాడైనా తెలంగాణా ప్రాంతంలోని దేవాలయాలకు డబ్బులు ఇచ్చిన విషయం చూశారా? ఎప్పుడైనా మనం గుళ్ళల్లో వచ్చిన ఆదాయాన్ని ఖర్చుపెట్టినట్లు చూశాము కానీ, ప్రభుత్వ ఖజానా నుంచి బాజాప్తుగా రూ.100కోట్లు అలొకేట్ చేసినది మొదటిసారి కదా! అందుకనే ఖచ్చితంగా తెలంగాణా రాష్ట్రంలోని దేవాలయాలను, సంస్కృతిని, పండుగలను, ఈ ప్రభుత్వం సమున్నతంగా నిలుపుకుంటుంది. అందులో భాగమే ఈనాడు బోనాలు, బతుకమ్మ పండుగలను రాష్ట్ర పండుగలుగా చేసుకున్నాం. అందుకనే, ఇవన్నీ సమగ్రంగా ఉంటాయి, ఇందులో ఎవరికీ ఏమీ అనుమానాలు అక్కరలేదు.

(గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు.)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, అది (భద్రాచలం) దెబ్బతిన్న ప్రాంతం, గౌరవ మంత్రిగారు చెప్పడం వలన ప్రజలలోకి ఒక మంచి మెసేజ్ వెడుతుంది. భద్రాచల ప్రాంతం అభివృద్ధికి ఇస్తే బావుంటుందనేది నా ఉద్దేశ్యం తప్పితే, మీరు చేయడం లేదని కాదు. యాదగిరి గుట్టకి సుమారు రూ.100కోట్లు ఇచ్చేశారు. కానీ, ఈ ప్రాంతంలో 7 మండలాలు ప్రక్క రాష్ట్రానికి వెళ్ళిపోయాయి. ఆ ప్రాంతంలో భద్రాచలం చాలా ప్రాముఖ్యత కలిగిన దేవాలయం. మీ ద్వారా వెల్లడించినట్లయితే, ప్రజలలోకి ఒక మంచి మెసేజ్ వెడుతుందనేది మా ఉద్దేశ్యం. ఆ ప్రాంతం దక్షిణ అయోధ్యగా పేరెన్నికగన్నది. ఆ దేవాలయాన్ని లక్షలాదిమంది సందర్శిస్తూ ఉంటారు. దయచేసి ఇది మంచి కార్యక్రమం, మీరు అనౌన్స్ చేయండి.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, పెద్దలు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి చెప్పిన అంశాన్ని మేము పాజిటివ్‌గా తీసుకుంటున్నాము. తప్పకుండా భవిష్యత్తులో ఈ అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది.

శ్రీ ఎం.ఎస్.ప్రభాకరరావు : (స్థానిక సంస్థలు) అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు సంబంధించి మంత్రివర్యులు ఇప్పుడు మాట్లాడారు. మనం చట్టం చేసిన తరువాత కూడా ఈ ప్రభుత్వంలో డైవర్షన్లు జరుగుతున్నాయి. దానికి సంబంధించిన స్పెసిఫిక్ సంఘటనలను కూడా చెప్పడం జరిగింది. హైదరాబాదులో రూ.100కోట్లు ఖర్చుపెట్టి హౌసింగ్ స్కీం తీసుకున్నారు. అక్కడ ఎస్సీ జనాభా 10శాతం కంటే తక్కువగా ఉంది. కానీ, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నుంచి డబ్బులు ఖర్చుపెడుతున్నారు. This is nothing but the violation of Act. దీనిగురించి గౌరవ మంత్రిగారు స్పందించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, ఈ ప్రభుత్వంలో గతంలో జరిగిన తప్పులు ఎక్కడా రిపీట్ కావు. తెలంగాణా ప్రభుత్వం మొట్టమొదటగా ఆదుకోవలసింది దళితులనే అని మ్యానిఫెస్టోలో వ్రాసుకున్నాము కాబట్టి, ఇక అటువంటి పరిస్థితులు ఉత్పన్నం కావు.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లుపైన ఆర్థిక శాఖామంత్రిగారి జవాబు విన్నాము. ఆయన మంచి రాజకీయ వక్త అయ్యారు, సంతోషం. నేను ముఖ్యమంత్రిగారు ఉంటారేమో, రెండు, మూడు క్లారిఫికేషన్స్ అడగవలసి ఉంటే, మా అదృష్టం బావుండలేదు. రైతు ఋణ మాఫీ విషయంలో ప్రభుత్వం మీ చిత్తశుద్ధిని నేను శంకించడం లేదు. కానీ, రైతులకు సంబంధం ఉండకుండా చేయడానికి బ్యాంకర్లతో ప్రభుత్వం మీరు మాట్లాడుకుని, అవి బ్యాంకులకు ట్రాన్స్‌ఫర్ అయిపోయి లక్షరూపాయల పరిమితి వరకూ రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, అంటే, గతంలో యుపిఎ ప్రభుత్వం చేసిన విధంగా ఈనాడు తెలంగాణా ప్రభుత్వం చేస్తే బావుంటుంది. అలాగే, ఫీజు రీయింబర్సుమెంటు, స్కాలర్‌షిప్పుల గురించి కూడా ఒక స్పష్టమైన వైఖరి ఇంతవరకూ లేదు. నిరుద్యోగులకు సంబంధించి ఇంకా యాజిటేషన్లు నడుస్తున్నాయి. దానిగురించి కూడా మీరు ఒక స్టాండ్ తీసుకుని అనౌన్స్ చేస్తే బావుంటుందని ముఖ్యమంత్రిగారినే అడగదలచుకున్నాను. అలాగే, ఎం.ఎల్.ఎ., ఎం.ఎల్.సి.ల హౌజింగ్ కాలనీలో ప్లాట్లు ఇచ్చేదాని గురించి శాసనసభ వ్యవహారాల మంత్రిగారు చొరవ తీసుకుని చేయిస్తే బావుంటుంది. వీటికి నాకు అర్హత లేదేమో కానీ, నూతనంగా ఎన్నికైన సభ్యులు ఎక్కువగా ఉన్నారు కాబట్టి, వారికి యిస్తే బావుంటుంది. అలాగే, సెక్షన్94 ప్రకారం బయ్యారం స్టీల్ ప్లాంటుకు సంబంధించిన అంశాలను కూడా ప్రభుత్వం పరిశీలించవలసి ఉంటుంది. ఫిస్కల్ ఇన్సెన్‌టివ్‌లు వస్తాయి, వాటి ద్వారా టాక్సుల మాఫీ మొదలైనవన్నీ ఉంటాయి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ఇది మాండేటరీ. దీనిని తప్పకుండా ఇవ్వవలసిందే. దానిని కూడా మీరు పర్స్యూ చేస్తే బావుంటుంది. ఇక మరొక అంశం ఏమిటంటే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా మనకు వచ్చే విద్యుత్తుకు సంబంధించిన అంశం కరక్టుగా లేదు, దీనిని అందరం గమనిస్తున్నాం. దాదాపు 54 శాతం ఇచ్చేది ప్రక్కన పెడితే, కృష్ణపట్నం ద్వారా వచ్చే విద్యుత్తును కూడా వాళ్ళు కరక్టుగా ఇవ్వడం లేదు. కనుక మనకు గోదావరి, కృష్ణా వాటర్ మేనేజ్‌మెంట్ బోర్డులు ఉన్నట్లుగానే పవర్‌మేనేజ్‌మెంట్ బోర్డును కేంద్రప్రభుత్వంతో మాట్లాడి ఏర్పాటు చేసుకుంటే బావుంటుంది. ఇక సెక్యూరిటీ గురించి ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చి ఉన్నారు కాబట్టి, దానిని నేను ఎక్కువ

అడగదలచుకోలేదు. కానీ, అధ్యక్ష, రాజేంద్రగారిని అభినందిస్తూ, వారిని ఒక్క విషయంలో నేను యాక్సెప్ట్ చేయను. కేవలం టిఆర్‌స్ పార్టీ మాత్రమే ప్రజలకు సేవ చేస్తుందని, ఇంక ఎవరూ చేయరనే మాట కరక్టు కాదు. తెలంగాణా సాధించడంలో కూడా సమిష్టి వ్యవహారం ఉండేది. చివరగా తెలంగాణా సాధన కొరకు కృషిచేసిన శ్రీమతి సోనియా గాంధీగారిని వారు వాస్తవంగా యాక్సెప్ట్ చేశారా? తెలంగాణా ప్రజలందరూ ఒకటే అనే సమిష్టి భావనతో మీరు ముందుకు వెళితే, మీకు మేలు జరుగుతుంది. మేమే ఉన్నాము అంటే మటుకు ప్రజలు దానిని సరైన రీతిలో తీసుకోరు. ఈ విషయాన్ని నేను ప్రారంభంలోనే చెప్పాను. బడ్జెట్‌కు సంబంధించిన అంశంలో మనకు ఎక్కువ సమయం లేకపోయినప్పటికీ, ఇప్పుడు 10 నెలల బడ్జెటును ప్రజెంట్ చేశారు. జూన్ నెల నుంచి ఏమి జరిగిందనే విషయాల గురించి నేను లోతుకు పోదలచుకోలేదు. ప్రధానంగా, తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత మొట్టమొదటి బడ్జెట్ కనుక వాళ్ల ఆలోచనల ద్వారా మంచి ఉద్దేశ్యంతోనే ఉన్నట్లు కనిపిస్తున్నారు కనుక వారి ఆలోచనకు మేమేదో ఆటంకం అవుతున్నామన్న భావన కాకుండా, స్వచ్ఛమైన అనుమానాలు, స్వచ్ఛమైన ఇబ్బందులు ఇందులో ఉన్నప్పటికి కూడా ఇప్పుడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు మేము మద్దతు తెలుపుతున్నాము.

## TELANGANA APPROPRIATION BILL, 2014 (AS PASSED BY THE ASSEMBLY ) (L.A.BILL NO. 3 OF 2014)

MR.CHAIRMAN: Now the question is:

"That the Telangana Appropriation Bill, 2014 (As passed by the Assembly) (L.A. Bill No. 3 of 2014) be taken into consideration"

(Pause)

Motion was carried and the Telangana Appropriation Bill, 2014 (As passed by the Assembly) (L.A. Bill No. 3 of 2014) Bill was considered.

## CLAUSES 2, 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.CHAIRMAN: There are no amendments to the Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That there are no amendments to the Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title and they do stand part of the Bill"

(Pause)

Motion was carried and the Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI E. RAJENDER: I beg to move:

"That the Telangana Appropriation Bill, 2014 (as passed by the Assembly) (L.A. Bill No. 3 of 2014) be passed".

MR.CHAIRMAN: The question is:

"That the Telangana Appropriation Bill, 2014(as passed by the Assembly) (L.A. Bill No. 3 of 2014) be passed"

(Pause)

Motion was carried and the Telangana Appropriation Bill, 2014 (as passed by the Assembly) (L.A. Bill No. 3 of 2014) was passed.

MR. CHAIRMAN: Now statistics for the second session held from **05.11.2014 to 28.11.2014**

రెండవ సమావేశపు గణాంక వివరముల పట్టిక

| | | | |
|---|---|---|---|
| 1 | No. of days for which the Council sat | …. | 11 |
| 2 | No. of Hours for which the Council worked | … | 49 Hrs. 44 Mts. |
| 3 | No. of Starred Questions answered / Deemed answered | … | 59 |
| 4 | No. of answers to Starred Questions on the placed Table of the House on 28.11.2014 | … | 73 |
| 5 | No. of answers to Un-starred Questions placed on the Table of the House on 28.11.2014 | … | 9 |
| 6 | No. of answers to Short Notice Questions answered / Deemed answered | … | 4 |
| 7 | No. of answers to Short Notice Questions placed on the Table of the House on 28.11.2014 | … | 3 |
| 8 | No. of Resolutions adopted | … | 2 |
| 9 | No. of Bills Passed | … | 3 |

Now with the consent of the House, the House is adjourned *sine die.*

**(The House, Then with the consent of the House, adjourned sine die at 7.10 p.m.)**

“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”